ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విశాఖపట్నం

: fb.com/vaartha Digital

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupati, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

3-2-2026 మంగళవారం సంపుటి: 31 సంచిక: 363 పేజీలు: 16 వెల: 6.50



దేశభక్తులెవరో ప్రజలకు తెలుసు

రాహుల్ వ్యాఖ్యలపై లోక్‌సభలో రగడ

స్పీకర్ జోక్యం, వైక్‌కట్ చేసిన ఓంబిర్లా

5

ప్రకటించిన ట్రంప్

వాణిజ్య ఒప్పందానికి ఓకే



# భారత్‌పై సుంకాలు 18%కి తగ్గింపు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:** భారత్ అమెరికాలమధ్య వాణిజ్యడీల్‌కు పరస్పర అంగీకారం కుదిరిందని, ఇపుడు ప్రతీకార సుంకాలను తగ్గిస్తున్నట్లు ట్రంప్‌ప్రకటించారు.ప్రస్తుతం భారత్‌పై విధించిన 25 శాతం సుంకాలను 18శాతానికి తగ్గిస్తామని ఆయనట్రూత్ సోషల్‌మీడియాలో ప్రకటించారు. అంతకుముందే ట్రంప్ ప్రధానిమోడీతో ఫోన్‌లోమాట్లాడారని భారత్‌లోని అమెరికా రాయబారి సెర్గియోగోర్ వెల్లడించారు. ఆయన తన ఎక్స్‌పోస్టులో స్టేట్యూన్డ్ అటూ ఆసక్తికర వ్యాఖ్యలు కూడాచేసారు. అయితే ఇరువురునేతలు ఏవిషయంపై మాట్లాడారన్న వివరాలు వెల్లడికాలేదు. బహుశా భారత్ అమెరికావాణిజ్య ఒప్పందంపైనే అయింటుందన్న ప్రచారంజరిగింది. అనుకున్నట్లుగానే ట్రంప్ తన సోషల్‌మీడియాలో భారత్ అమెరికాలమధ్య వాణిజ్యఒప్పందానికి అంగీకారం కుదిరిందని, ప్రస్తుతం భారత్ దిగుమతులపై విధించిన 25 శాతం సుంకాలను 18శాతానికి తగ్గిస్తున్నట్లు ప్రకటించారు. ఓపక్క భారత్‌యూరోప్‌ల మధ్య >>2



సోమవారం మీడియాతో ద.మ రైల్వే జిఎం సంజయ్ కుమార్ శ్రీవాస్తవ



రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్

## ఆంధ్రప్రదేశ్‌లో రైల్వేకు రూ.10,134 కోట్లు

### పురోగతిలో రూ. 92,649 కోట్ల పనులు

### వివరాలు వెల్లడించిన ద.మ రైల్వే జిఎం శ్రీవాస్తవ


**హైదరాబాద్ (తార్నాక), ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రైల్వే ప్రాజెక్టుల అభివృద్ధి కోసం 2026- 27 సంవత్సరానికి గరిష్ట స్థాయిలో రూ. 10,134 కోట్ల నిధుల కేటాయింపు జరిగిందని రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు. రైల్వేలకు కేటాయింపులతో కూడిన కేంద్ర బడ్జెట్‌ను ఫిబ్రవరి 1న పార్లమెంట్‌లో సమర్పించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా కేంద్ర రైల్వే, సమాచార ప్రసార శాఖ, ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖల మంత్రి అశ్విని వైష్ణవ్, న్యూఢిల్లీ నుండి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు సంబంధించిన కేటాయింపుల ముఖ్యాంశాలపై సోమవారం వర్చువల్ గా విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ మరియు ఇతర సీనియర్ రైల్వే అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ 2026- 2027 సంవత్సరానికి గాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రికార్డు స్థాయిలో రూ. 10,134 కోట్ల బడ్జెట్ కేటాయింపులు మంజూరు అయ్యాయని తెలియజేశారు. 200914 సంవత్సరాల్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వార్షిక సగటు బడ్జెట్ వ్యయం రూ.886 కోట్లు మాత్రమే అని ఆయన పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి బడ్జెట్ కేటాయింపులు ఉమ్మడి రాష్ట్రానికి 2009- 14 మధ్యకాలంలో జరిగిన >>2

# తప్పుచేస్తే శిక్ష తప్పదు

రాష్ట్రంలో హింసను రెచ్చగొట్టేందుకు వైసిపి కుట్ర

ఆ పార్టీ ఉచ్చులో పడకండి

ఇసుకను మొత్తం దోచింది వైసీపీయే



తిరుమల లడ్డూ కల్తీలో అడ్డంగా దొరికిన వైసీపి

అధిక పెట్టుబడులు సాధించడమే అజెండా

టిడిపి సీనియర్ నేతలతో సిఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్

**విజయవాడ,ఫిబ్రవరి2,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రానికి ఎక్కువగా పెట్టుబడులను సాధించి అభివృద్ధి చేయాలన్నదే మన ప్రధాన అజెండా అని సీఎం చంద్రబాబు మంత్రులకు తేల్చి చెప్పారు. దీనిని చెడగొట్టేందుకు వైఎస్సార్సీపీ శతవిధాలా యత్నిస్తోందని చంద్రబాబు వ్యాఖ్యానించారు. తప్పు చేసిన ప్రతీ ఒక్కరినీ చట్టపరంగా శిక్షి ంచి తీరుతామని సీఎం హెచ్చరించారు. అంబటి రాంబాబు, జోగి రమేష్ బూతు మాటలపై టీడీపీ శ్రేణుల నిరసనలు ఉద్రిక్తతకు దారితీసిన నేపథ్యంలో తెలుగుదేశం సీనియర్ నేతలతో చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలో హింసను ప్రేరేపించ టానికి వైఎస్సార్సీపీ కుట్రలు పన్నుతోందని సీఎం చంద్రబాబు ధ్వజమెత్తారు. అధికారం కోల్పోయామనే అసహనంతో ఆ పార్టీ నేతలు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ, వారు చేసిన పాపాల నుంచి పక్కదారి పట్టించాలని చూస్తున్నారని సీఎం దుయ్యబట్టారు. వైఎస్సార్సీపీ ట్రాప్‌లో మనవాళ్లు పడకుండా జాగ్రత్త తీసుకోవాలని సూచించారు. కార్యకర్తలు సంయమనం పాటించేలా సీనియర్ మంత్రులు, నేతలు బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని వైఎస్సార్సీపీ ట్రాప్‌లో పడొద్దని హితవు పలికారు. పార్టీ సిద్ధాం తాలు ప్రజల మేలు కోసమే అనేది క్యాడర్‌కు స్పష్టం చేయాలని నేతలను ఆదేశించారు. హింస, విధ్వంసం, అవినీతి పునాదులతో పుట్టిన వైఎస్సార్సీపీ ట్రాప్‌లో పడితే వారికీ మనకూ తేడా ఉండదని సీఎం చంద్రబాబు వివరించారు. మన పార్టీ సిద్ధాంతాలు ప్రజల మేలు కోసమే అనేది క్యాడర్‌కు స్పష్టం చేయాలని ఆదేశిం చారు. తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంలో వైఎస్సార్సీపీ అడ్డంగా దొరికిపోయిందని సీఎం చంద్రబాబు అన్నారు. రాష్ట్ర ప్రజలంతా ఆ పార్టీని ఛీదరించుకుంటున్నారని తెలియజేశారు. చేసిన పాపాలను దారి మళ్లించాలనేది వైఎస్సార్సీపీ కుట్ర >>2



## జోగి రమేష్‌కు భద్రత కల్పించండి

### హైకోర్టు ఆదేశం

**విజయవాడ,ఫిబ్రవరి2,ప్రభాతవార్త ప్రతినిధి:** వైసిపి సీనియర్ నేత, మాజీ మంత్రి జోగి రమేష్ ఇంటికి భద్రత కల్పించాలని ఏపీ హైకోర్టు ఆదేశించింది. ఈ కేసులో బాధ్యులను గుర్తించి చర్యలు తీసుకోవాలని, ఎవ్వరిపై కేసులు నమోదు చేసింది వెల్లడించాలని కోరింది. బాధితుల వాదన,సాక్ష్యాలను పరిగణనలోనికి తీసుకోవాలని సూచించింది. తన భద్రత విషయమై ఎపి హైకోర్టును ఆశ్రయించారు. కృష్ణా జిల్లా ఇబ్రహీంపట్నం లోని తన నివాసంపై >>2

# వైసిపి ట్రాప్‌లో పడొద్దు

### ప్రత్యర్థులపై సిద్ధాంతపరంగానే విమర్శలు చేయండి

### త్వరలో 32 మందితో క్రమశిక్షణ కమిటీ

### అరవ శ్రీధర్‌పై త్రిసభ్య కమిటీ.. నివేదిక ప్రకారం చర్యలు: డి.సిఎం పవన్




**విజయవాడ,ఫిబ్రవరి 2,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రత్యర్థి రాజకీయపక్షాలపై సిద్ధాంతపరంగానే విమర్శలు చేయాలని,సున్నిత పరిస్థితులకు ఆస్కారం కల్పించవద్దని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ జనసేన కార్యకర్తలకు మార్గదర్శనం చేసారు. వైఎస్సార్సీపీ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఎందుకు తిప్పికొట్టడం లేదు. మహిళల విషయంలో పార్టీ శ్రేణులు జాగ్రత్తగా ఉండాలి. మహిళలకు మీ చేయి తగిలినా రేప్ చేశారని వైసీపీ నేతలు ప్రచారం చేస్తారు. వైఎస్సార్సీపీ నేతల ట్రాప్‌లో చిక్కుకోవద్దు. అన్నింటికీ నేనే మాట్లాడితే ఎమ్మెల్యేలు, మంత్రులు ఉన్నది ఎందుకు? జనసేన నేతలు మాత్రం సిద్ధాంతపరంగా, సబ్జెక్ట్ పరంగా మాట్లాడాలన్నారు.. త్వరలో 32 మందితో క్రమశిక్షణ కమిటీ ఏర్పాటు చేస్తామని పవన్ కల్యాణ్ అన్నారు. జనసేన కార్యవర్గ సమావేశంలో పార్టీ నేతలపై అధినేత పవన్ కల్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్సార్సీపీ తప్పుడు ప్రచారాన్ని ఎందుకు తిప్పి కొట్టడం లేదని నేతలను ప్రశ్నించారు. వైఎస్సార్సీపీ నేతల ట్రాప్‌లో పడొద్దని నేతలను పవన్ హెచ్చరించారు. మహిళల విషయాలలో చాలా జాగ్రత్తగా ఉండాలని, ఆడపిల్లలకు తమ చేయి తగిలినా రేప్ చేశారని ప్రచారం చేస్తారన్నారు. అన్నింటికీ తానే మాట్లాడితే ఇక ఎమ్మెల్యేలు, మంత్రులు, పొలిటికల్ అఫైర్స్ కమిటీ సభ్యులు ఎందుకని ప్రశ్నించారు. శ్రీవారి లడ్డూ ప్రసాదం కల్తీని ప్రజలకు వివరించి వైఎస్సార్సీపీ తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని జనసేన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో తీర్మానించినట్లు ఆ పార్టీ రాజకీయ వ్యవహారాల ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. చుక్క పాలు లేకుండా నెయ్యి సరఫరా చేసి భక్తుల మనోభావాలు దెబ్బ తీసిన వైఎస్సార్సీపీ నేతలు సిగ్గు లేకుండా >>2

# ఇది జంగిల్ రాజ్యమా!

### చంద్రబాబు సర్కార్ దుర్మార్గాలను జాతీయ స్థాయికి తీసుకెళ్తాం

### మీడియాతో సజ్జల, బొత్స, పేర్నినాని



సోమవారం తాడేపల్లిలో మీడియాతో సజ్జల తదితరులు

**విజయవాడ,ఫిబ్రవరి2,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రాన్ని జంగిల్ రాజ్ చేశారని, చంద్రబాబు సర్కారు దుర్మార్గాలను జాతీయ స్థాయిలో తీసుకెళ్తామని పార్టీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి, మండలిలో విపక్షనేత బొత్స సత్యనారాయణ.ఇతర వైయస్సార్ సీపీ కీలకనేతలు స్పష్టం చేశారు. పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు అందుబాటులో ఉన్న సీనియర్ నేతలు తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో సమావేశమయ్యారు. పార్టీస్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి, మండలిలో విపక్షనేత బొత్స సత్యనారాయణ ఆధ్వర్యంలో నేతలు భేటీ అయ్యారు. దాదాపు రెండున్నర గంటలు జరిగిన ఈ సమావేశంలో మాజీ మంత్రులు అంబటి రాంబాబు, జోగి రమేష్ ఇళ్లపై దాడులు, అంబటిపై హత్యాయత్నం ఘటనలపై చర్చ జరిగింది. రాష్ట్రంలో శాంతి కప్పకూలిపోయాయి. రాష్ట్రం జంగిల్‌రాజ్‌గా మారిపోయింది. చంద్రబాబు దుర్మార్గాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. రాష్ట్రంలో పరిణామాలను జాతీయ స్థాయిలోనూ వివరించాలి. ఎండగట్టాలి. తిరుమల శ్రీవారి భక్తుల మనసులను చంద్రబాబు గాయపర్చారు. ఇప్పటికీ తప్పులు సరిదిద్దుకోవడంలేదు. చంద్రబాబుకు ఏ మాత్రమైనా పాపభీతి ఉంటే, వెంటనే క్షమాపణ చెప్పాలి. చంద్రబాబు తప్పులను ప్రశ్నిస్తున్నందుకు వైయస్సార్‌సీపీపై మరోసారి కుట్ర చేశారు. మూడు రోజుల వ్యవధిలో ముగ్గురు మాజీ మంత్రులు, ఇద్దరు మాజీ ఎమ్మెల్యేలపై దాడులు చేశారు. అంబటి రాంబాబుపై హత్యాయత్నం చేశారు. భయపెడితే తనను ఎవ్వరూ ప్రశ్నించరని చంద్రబాబు అనుకుంటున్నారు. కానీ, అది ఆయన అవివేకం. రాష్ట్రంలో వ్యవస్థలను చంద్రబాబు పూర్తిగా దెబ్బతీశారు. ముఖ్యంగా పోలీసు వ్యవస్థ పూర్తిగా చెడిపోయింది. రక్షణకోసం గంటలతరబడి ఫోన్లు చేసినా పోలీసు అధికారులు స్పందించడం లేదు. ఇక సామాన్యులకు ఏం రక్షణ కల్పిస్తారు? పైగా బాధితులపైనే కేసులు పెడుతున్నారు. అంబటి రాంబాబుఇంటిపై ఆస్థాయిలో దాడి జరిగినా, ఇప్పటివరకూ ఒక్క కేసు కూడా నమోదు చేయలేదు. >>2



## ప్రతీ కుటుంబానికి రూ.25లక్షల వైద్య బీమా

### మంత్రి సత్యకుమార్

**ఎస్.కోట (విజయనగరంజిల్లా), ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా రాష్ట్రంలో సమర్థవంతమైన, సంపూర్ణమైన ఆరోగ్యవ్యవస్థను ఏర్పాటు చేయడానికి కృషి చేస్తున్నామని రాష్ట్ర వైద్యారోగ్య శాఖామంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. ప్రతీ కుటుంబానికి రూ. 25 లక్షల విలువైన వైద్య బీమాను కల్పించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రూపకల్పన చేశారని >>2

# ఆంధ్ర టూ ఒరిస్సా రైస్.. ఒరిస్సా టూ ఆంధ్ర గంజా!



అక్రమంగా పట్టుబన్న గంజాయితో పోలీసులు

### రహస్యంగా అక్రమ రవాణా...

### కరవైన అధికారుల నిఘా

**సాలూరు, (పార్వతీపురం మన్యం జిల్లా ) పిబ్రవరి 2 ప్రభాతవార్త :** సర్కార్ ద్వారా పేదలకు అందవలసిన టన్నుల కొలది పీడీఎస్ బియ్యం ఆంధ్ర నుంచి ఒరిస్సాకు అక్రమంగా రవాణా అయిపోతున్నాయి. బంగారు భవిష్యత్ ఉన్న యువత జీవితాలను నాశనం చేసే గంజాయి ఒరిస్సా నుంచి ఆంధ్రతో పాటు ఇతర రాష్ట్రాలకు హద్దులు దాటి రవాణా సాగిపోతుంది. దీని వెనుక పెద్ద రాకెట్ నడుస్తోందని తెలుస్తోంది. ఇంత జరుగుతున్న ఇటు బియ్యం రవాణాన్ని గాని, అటు గంజాయి రవాణాన్ని పోలీస్, విజిలెన్స్, ఎక్సైజ్ అధికారులు నియంత్రించలేకపోతుండడం పలు అనుమానాలు రేకెత్తుతున్నాయి. అక్రమార్కులకు పోలీసులే తెరవెనుక స్నేహ హస్తం అందిస్తున్నారా? లేదంటే అక్రమ రవాణా దారులు పోలీసులకు చిక్కకుండా తప్పించుకుంటున్నారా అనేఅనుమానాలు వ్యక్తమవుతున్నాయి. బియ్యం, గంజాయి అక్రమ రవాణా నిత్యం సాగుతున్న అధికారులు అప్పుడప్పుడు మాత్రమే >>2



## ఎపికి హైస్పీడ్ రైల్ నెట్‌వర్క్

### అమరావతి నుంచి హైదరాబాద్‌కు గంటలోపే ప్రయాణం!

**విజయవాడ.ఫిబ్రవరి 2,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో హైస్పీడ్ రైల్ నెట్‌వర్క్ అందుబాటులోకి వస్తున్నాయి.ఏ ఇతర రాష్ట్రంలో లేనట్లుగా వేగవంతమైన రైళ్ళు విజయవాడ.విశాఖ తదితర నగరాలకు నడమ ప్రయాణం చేయనున్నాయి.ఏపీ మీదుగా ప్రధాన నగరాలకు పలు బుల్లెట్ రైళ్ళు రానున్నాయి.దేశంలోని వివిధ నగరాల మధ్య ఏడు హైస్పీడ్ రైల్ కారిడార్లను >>2

03-02pg2exHMNWJQE.qxd:03-02pg2exHMNWJQE.qxd 1/1/02 7:52 AM Page 1






న్యూఢిల్లీలోని అనుసంధాన్ భవన్‌లో కేంద్ర బడ్జెట్2026పై ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్

# భద్రత కల్పించండి

>> టిడిపి కార్యకర్తలు దాడి చేశారని ఆరోపిస్తూ .. తనకు భద్రత కల్పించాలని కోరుతూ ఆయన లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. మరోవైపు ఆయన కుమారుడు జోగి రోహిత్ కుమార్ కూడా హైకోర్టులో మరో లంచ్ మోషన్ పిటిషన్ వేశారు. తమ ఇంటిపై దాడి జరిగే అవకాశం ఉందని పోలీసులకు ముందుగానే సమాచారం ఇచ్చినా వారు స్పందించలేదని రోహిత్ తన పిటిషన్‌లో ఆరోపించారు. గుంపులుగా వచ్చిన వ్యక్తులు దాడి చేస్తుంటే, అక్కడే ఉన్న పోలీసులు నిలువరించకుండా కేవలం ప్రేక్షకపాత్ర పోషించారని పేర్కొన్నారు. తమకు, తమ కుటుంబ సభ్యులకు ప్రాణహాని ఉందని, వెంటనే భద్రత కల్పించేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. దాడికి సంబంధించిన ఫొటోలు, వీడియోలను ఆధారాలుగా కోర్టుకు సమర్పిస్తున్నట్లు పిటిషన్‌లో తెలిపారు. ఈ రెండు పిటిషన్లపై ఉన్నత న్యాయస్థానం ఈ అంశంపై విచారణ చేపట్టింది, విచారణ సందర్భంలో ఫిర్యాది తరపు న్యాయవాది. ప్రభుత్వ న్యాయవాదుల వాదనలు న్యాయస్ధాన విన్న మీదట జోగి రమేష్ ఇంటికి, ఆయనకు భద్రత కల్పించాలని ఆదేశించింది.

# ఇది జంగిల్ రాజ్యమా!

>> సమావేశంలో బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న దుర్మార్గాలు నా 30 సంవత్సరాల రాజకీయ జీవితంలో ఎప్పుడూ చూడలేదు. రాజకీయంగా ప్రశ్నించే వారిపై చంద్రబాబు దుర్మార్గాలకు పాల్పడుతున్నారు. ఎవరో ఏదో చేస్తారని భయపడే రోజులు లేవు. అలా భయపడేవారెవరూ ఇక్కడ లేరు. ప్రభుత్వ దుర్మార్గాలపై పార్టీ కార్యక్రమాలు చేపడతాం. పెట్రోలు బాంబులు వేయడం అనే విష సంస్కృతిని చంద్రబాబు మళ్లీ తెచ్చారు. ఇది ప్రజల్లోకి తీసుకెళ్తాం. తిరుమల లడ్డూపై చంద్రబాబు తప్పుడు వ్యాఖ్యలు దేశమంతా తప్పుపడుతోంది. క్షమాపణ చెప్పకుండా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ వైయస్సార్ సీపీ నేతలపై దాడులకు తెగబడుతున్నారు. అంబటి రాంబాబు ఇంటిపై విడతల వారీగా ఐదున్నర గంటల పాటు దాడులకు తెగబడ్డారంటే ఎంత దారుణంగా పోలీసులు వ్యవహరించారో అర్థం అవుతోంది. మరుసటి రోజే జోగి రమేష్ ఇంటిపై దాడికి పాల్పడ్డారు. వపోలీసుల సమక్షంలోనే గంటల తరబడి దాడులు జరగడం శృతి మించిన అరాచకాలకు నిదర్శనమన్నారు. విడదల రజిని, బొల్లా బ్రహ్మనాయుడుపై దాడుల ఘటనల్లోనూ పోలీసులు తీవ్ర నిరక్ష ్యంగా వ్యవహరించారు. ఇవన్నీ కలిపి కోర్టుల్లో దావా వేస్తాం. ఇంకా విషయాన్ని జాతీయ మానవ హక్కుల సంఘం (ఎన్‌హెచ్చార్సీ) దృష్టికి కూడా తీసుకెళ్తాం. లడ్డూ విషయంలో చంద్రబాబు క్షమాపణచెప్పే వరకు వదిలిపెట్టేది లేదు. ఫ్లెక్సీలపై పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదులు మంగళవారం కూడా కొనసాగుతాయి. కారుమూరు నాగేశ్వరరావు. సుప్రీంకోర్టు ఆదేశాలను సైతం ఉల్లంఘించి పోస్టర్లు వేస్తూ, జంతుకొవ్వు ఆరోపణలు నిజమని నమ్మించే కుట్రలు చేస్తున్నారు. గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ అంబటి రాంబాబు పూజలు నిర్వహించి రోడ్డుపై వెళ్తుంటే టీడీపీ క్యాడర్ రెచ్చగొట్టిందని, ఇన్సిడెంట్‌లో అలా మాట్లాడకుండా ఉండాల్సిందని రాంబాబు ఒప్పుకున్నా టీడీపీ దౌర్జన్యం చేసింది. ఏమీ తిట్టకపోయినా తనను తిట్టారంటూ రాజకీయం చేసే వ్యక్తి చంద్రబాబు. ప్రభుత్వంపై గట్టిగా ప్రశ్నించే వారు ఎప్పుడు దొరుకుతారా అని చంద్రబాబు, లోకేష్ ఎదురు చూస్తున్నారు. మా పార్టీ క్యాడర్‌ను భయపెట్టాలనే లోకేష్ పన్నాగం పన్నారు. అయినా మేమంతా చాలా ధైర్యంగా నిలబడ్డాం. ఇంకా నిలబడతాం. ఈ సమావేశంలో మాజీ మంత్రులు పేర్ని నాని, గుడివాడ అమర్నాథ్, మేరుగు నాగార్జున, కారుమూరు నాగేశ్వరరావు, మాజీ ఎంపీ మార్గాని భరత్, నేతలు కరణం ధర్మశ్రీ, దేవినేని అవినాష్, పూనూరు గౌతమ్ రెడ్డి, వరికూటి అశోక్ బాబు, దూలం నాగేశ్వరరావు, ముదునూరి ప్రసాదరాజు, నూరి ఫాతిమ, విజయవాడ మేయర్ రాయన భాగ్యలక్షి ్మ, ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, మొండితోక అరుణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# రైల్వేకు రూ.10,134 కోట్లు

>> సగటు కేటాయింపులతో పోలిస్తే 11 రెట్లు పెరిగిందని తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రూ. 92,649 కోట్ల కోట్ల విలువైన వివిధ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు అమలు చేయబడుతున్నాయని, ఆంధ్రప్రదేశ్‌లో ని రైల్వే నెట్‌వర్క్ ఇప్పుడు 100శాతం విద్యుదీకరణ చెందిందని తెలియజేశారు. మంత్రి దేశవ్యాప్తంగా ఏడు హై స్పీడ్ రైలు కారిడార్లను ప్రకటించారు. ఈ ఏడింటిలో, హైదరాబాద్ – బెంగళూరు మరియు హైదరాబాద్ – చెన్నై అనే రెండు హై స్పీడ్ రైలు కారిడార్లు ప్రధానంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుండా వెళ్తాయి. దీనితో రాష్ట్ర ప్రజలకు అపారంగా ప్రయోజనం చేకూరుస్తాయి. ఈ రెండు హై స్పీడ్ రైలు కారిడార్లు ప్రయాణ సమయాన్ని గణనీయంగా తగ్గించడంలో సహాయపడ తాయి. ఈ కారిడార్లు ఆర్థిక వృద్ధి కారిడార్లుగా పనిచేస్తూ విద్య, ఆరోగ్యం, వ్యాపారం మొదలైన వాటికి సౌకర్యం కల్పిస్తాయి. ఈ హై స్పీడ్ రైళ్ల ప్రవేశంతో హైదరాబాద్ – బెంగళూరు మధ్య ప్రయాణ సమయం 2 గంటలు మరియు హైదరాబాద్ – చెన్నై మధ్య ప్రయాణ సమయం 2 గంటల 55 నిమిషాలుగా ఉంటుందని అంచనా. ఆంధ్రప్రదేశ్‌లో ప్రధాన ప్రాజెక్టులలో పెట్టుబడులపై నిరంతర దృష్టి సారించడంవలన రాబోయే సంవత్సరాల్లో మౌలిక సదుపాయాల వృద్ధికి, మెరుగైన అనుసంధానాన్ని వైపు ముందుకు నడిపించే ఒక ముఖ్య మైన శక్తిగా రైల్వే బడ్జెట్ నిలుస్తుందని మంత్రి వెల్లడించారు.

## భారత్‌పై సుంకాలు 18%కి తగ్గింపు

>> వాణిజ్య ఒప్పందం ఖరారుకావడంతో అమెరికాకు సైతం కదలిక వచ్చింది. భారత్ తమకు అత్యంత ఆత్మీయమిత్రుడని, భారత్‌తో వాణిజ్యానికి నిరంతరం ప్రాధాన్యతనిస్తామంటూ అమెరికా వాణిజ్యమంత్రి, విదేశాంగమంత్రులు వంటివారుప్రకటనలిచ్చారు. ట్రంప్ అయితే ఒకసారి మోడీ తనకు మంచి మిత్రుడని, గొప్ప నాయకుడని, విజన్‌కలిగిన నాయకుడంటూ ప్రశంసలు కురిపించిన సంగతి తెలిసిందే. సోమవారం ఉదయం భారత ప్రధానిమోడీతో ఫోన్‌లోసంభాషించానని, భారత్‌లాంటి దేశానికి శక్తివంతమైన నాయకుడని, ప్రజలందరి గౌరవాభిమానాలున్న నాయకుడితో సుదీర్ఘ సంభాషణ జరిపానని అన్నారు. వాణిజ్యం, రష్యాతో ఉక్రెయిన్ యుద్ధం ముగింపు వంటి కీలక అంశాలు కూడా చర్చకు వచ్చాయని, మోడీ రష్యా చమురు కొనుగోలు నిలిపివేతకు అంగీకరించారని, అమెరికా, వెనిజులాలనుంచి ఎక్కువశాతం కొనుగోలుచేస్తామని అంగీకరించారని ట్రంప్ తన సోషల్‌మీడియాలో వివరించారు. ప్రధానిమోడీ విజ్ఞప్తిమేరకు తాను ట్రేడ్‌డీల్‌కు ఇరువురం పరస్పరం అంగీకరించామని, అంతేకాకుండా తక్షణమే 25 శాతం సుంకాలను 18శాతానికి తీసుకువస్తున్నట్లుట్రంప్ ప్రకటించారు.

## ‘సిట్’ కుంభకోణం కేసు: సిఎం చంద్రబాబుకు ఊరట

### అనుబంధ ఛార్జిషీటులో ఆయనపేరు చేర్చని ఇడి

**విజయవాడ, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో తీవ్ర ప్రకంపనలు సృష్టించిన స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కుంభకోణం కేసులో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి భారీ ఊరట లభించింది. ఈ కేసులో మనీలాండరింగ్ కోణంలో దర్యాప్తు చేస్తున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ), తాజాగా దాఖలు చేసిన అనుబంధ చార్జిషీట్‌లో ఆయన పేరును నింది తుడిగా చేర్చలేదు. నిధుల దుర్వినియోగం, మనీలాండరింగ్ కార్యకలాపాల్లో చంద్రబాబు పాత్ర ఉన్నట్లు తమ దర్యాప్తులో ఎలాంటి ఆధారాలు లభించలేదని ఈడీ స్పష్టం చేసింది. విశాఖపట్నంలోని ప్రత్యేక పీఎంఎల్ఏ కోర్టులో ఈడీ ఈ సప్లిమెంటరీ చార్జిషీట్‌ను దాఖలు చేసింది. ఈ చార్జిషీట్‌ను జనవరి 28న కోర్టు విచారణకు స్వీకరించింది. డిజైన్‌టెక్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ , దాని ఎండీ వికాస్ వినాయక్ ఖన్వేల్కర్, సీమెన్స్ ఇండియా మాజీ ఎండీ సౌమ్యాద్రి శేఖర్ బోస్ (సుమన్ బోస్) నిందితులుగా పేర్కొన్న ఈడీ. చంద్రబాబుకు క్లీన్ చిట్ ఇచ్చింది. ఇదే కేసుకు సంబంధించి ఏపీ సీఐడీ చంద్రబాబును అరెస్ట్ చేయడం, ఆయన 53 రోజుల పాటు జ్యుడీషియల్ కస్టడీలో ఉండటం తెలిసిందే. అయితే, గత నెలలోనే ఏపీ సీఐడీ ఈ కేసులో చంద్రబాబుపై ఆరోపణలు సరికాదని పేర్కొంటూ విజయవాడ కోర్టులో క్లోజర్ రిపోర్ట్ దాఖలు చేసింది. కోర్టు దానిని ఆమోదించడంతో సీఐడీ కేసు మూసివేతకు గురైంది. సీఐడీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగానే దర్యాప్తు చేపట్టిన ఈడీ కూడా ఇప్పుడు చంద్రబాబు పాత్ర లేదని చెప్పడంతో ఆయనకు పూర్తిస్థాయిలో ఊరట లభించినట్లయింది. ఈడీ తాజా నిర్ణయంపై టీడీపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. దీనిపై స్పందించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, ఇది చంద్రబాబు నిష్కళంక రాజకీయ జీవితానికి లభించిన “గొప్ప నైతిక విజయం“ అని అభివర్ణించారు. సత్యం, న్యాయం వైపు నిలబడే నాయకుడు చంద్రబాబు అని ఈ తీర్పు మరోసారి నిరూపించిందని ఆయన అన్నారు. కాగా, ఈ కేసులో ఇతర నిందితులపై పీఎంఎల్ఏ కోర్టులో విచారణ కొనసాగనుంది. ఈ కేసులో ఇప్పటివరకు ఈడీ మొత్తం రూ.54.74 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసింది.

## వారం - వర్జ్యం

03-02-2026, మంగళవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
మాఘమాసం, ఉత్తరాయణం
శిశిర ఋతువు, కృష్ణపక్షం, శ్రవణ కార్తె
విదియ రా.12.45
మఖ రా.10.15
వర్జ్యం : ఉ.6.15-7.52
దు.ఉ.8.56-9.42, 2) రా.10.40-11.26
శుభసమయం:ఉ.5.15-6.00, సా.6.15-7.15
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం:** ఎంత చేసిన సంతృప్తి చెందని ఒక వర్గాన్ని దూరంగా ఉంచాలని కృత నిశ్చయానికి వస్తారు. శ్రమ అధికం.

**వృషభం:** నరఘోష అధికంగా ఉంటుంది. సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. కోపతాపాలకు దూరంగా వుండండి.

**మిథునం:** ముఖ్యమైన పనులలో సన్నిహితుల సహాయం అందుతుంది. ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం.

**కర్కాటకం :** అంతరంగిక చర్చలు జరిగే చోట కొత్తవారికి చోటు కల్పించకండి. విద్యా, ఉద్యోగావకాశాలు పొందుతారు.

**సింహం:** ముఖ్యంగా ఆర్థిక విషయాలలో గోప్యతకు ప్రాధాన్యతనిస్తే లాభపడగలుగుతారు. క్రయ విక్రయాలలో లాభాలు.

**కన్య:** ఏకపక్ష నిర్ణయాలు ఎంతమాత్రం లాభించవు. ఖర్చులను నిలువరించ లేకపోతారు. కొత్త మిత్రులు పరిచయమవుతారు.

**తుల :** గాడి తప్పుతున్నాయని భావించిన అంశాలపైన దృష్టిని సారించి ఒకింత అనుకూల ఫలితాలు పొందుతారు.

**వృశ్చికం:** మీరు చేయాలి అనుకున్న కార్యక్రమాలను వెంటనే అమలు చేయడానికి కొన్ని ప్రతిబంధకాలు ఏర్పడతాయి.

**ధనుస్సు:** కాలయాలపనే తప్ప లాభనష్టాలు ఏర్పడవు. అలసటకు లోనవుతారు. ప్రయాణాలు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉంటుంది.

**మకరం:** బంధువుల సలహాలను పరిగణనలోనికి తీసుకోరు. దేవాలయ సందర్శనం చేస్తారు. వాహనసౌఖ్యం కలదు.

**కుంభం:** భూముల క్రయవిక్రయాలలో నిదానం అవసరం. ఓ మంచిపని చేసి చెడ్డవారవుతారు. వివాదాలకు దూరంగా వుండండి.

**మీనం :** ఇరువర్గాల మధ్య ఏర్పడిన విభేదాలను పరిష్కరించవలసిన గురుతర బాధ్యత మీపై పడుతుంది. వస్త్ర లాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# తప్పుచేస్తే శిక్ష తప్పదు

>> అని, పెట్టుబడులు సాధించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలన్నదే మన ప్రధాన అజెండా అని గుర్తు చేశారు. కానీ అది వైఎస్సార్సీపీ నేతలకు నచ్చడం లేదని, అందుకే అడ్డుకునేందుకు నానావిధాలా కుట్రలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పు చేసిన ప్రతి ఒక్కరినీ చట్టపరంగా శిక్షి ంచి తీరుతామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. రాష్ట్రంలో అలజడులు సృష్టించేందుకే వైఎస్సార్సీపీ నేతలంతా బూతు పురాణం ఎత్తుకున్నారని కార్యకర్తల టెలీకాన్ఫరెన్స్‌లో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, పూర్వ అధ్యక్షుడు అచ్చెన్నాయుడులు సీఎం చంద్రబాబు మాటలతో ఏకీభవిస్తూ వ్యాఖ్యానించారు. తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంలో వైఎస్సార్సీపీ అడ్డంగా బుక్ అయిందని ఆక్షేపించారు. రాష్ట్ర ప్రజలంతా వైఎస్సార్సీపీని చీదరించుకుంటున్నారని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. లడ్డూ కల్తీ వ్యవహారాన్ని డైవర్ట్ చేయడానికే వైఎస్సార్సీపీ నేతలు బూతులు మాట్లాడుతున్నారన్న నేతలు, వైఎస్సార్సీపీ ట్రాప్‌లో తెలుగుదేశం నేతలు, కార్యకర్తలు పడకూడదని సూచించారు. గత 20 నెలలుగా రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతోందని వివరించారు. అన్ని వర్గాల వారు కూటమి పాలనపై సంతోషంగా ఉన్నారని మంత్రులు తెలిపారు. పెట్టుబడుదారులు పెద్ద ఎత్తున రాష్ట్రానికి వస్తున్నారని వెల్లడించారు. వైఎస్సార్సీపీ నేతలు ఇక చేసేదేమీ లేక బూతులు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కార్యకర్తలను కావాలనే రెచ్చగొట్టి లా అండ్ ఆర్డర్ సమస్య సృష్టించాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న అలజడులు చూసి ఏపీకి ఎవరూ రాకుండా చేయాలన్నది వైఎస్సార్సీపీ నేతల కుట్రని నేతలు దుయ్యబట్టారు. వైఎస్సార్సీపీ కవ్వింపు చర్యల పట్ల అంతా అప్రమత్తంగా ఉండాలని పార్టీ శ్రేణులకు పల్లా శ్రీనివాసరావు, అచ్చెన్నాయుడులు సూచించారు. సీఎం చంద్రబాబు స్పందిస్తూ రాజధాని అమరావతి నిర్మాణం ఆపేసి ఏపీ బ్రాండ్‌ను దెబ్బతీసింది వైఎస్సార్సీపీ అని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరోపించారు. పోలవరం ప్రాజెక్టును గాలి కొదిలేసి డయాఫ్రాం వాల్‌ను దెబ్బతీసేశారన్నారు. వరదలు వస్తున్నా పట్టించుకోకుండా ప్రాజెక్టును నిర్వీర్యం చేశారన్నారు. ప్రభుత్వ టెర్రరిజంతో పరిశ్రమల్ని పారిపోయేలా చేసింది వైఎస్సార్సీపీ అని ఆరోపించారు. తద్వారా మన యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు ఇక్కడ లేకుండా పోయాయన్నారు. ఈ పరిస్థితుల్లో మనం విధ్వంసం నుంచి వికాసం వైపుకు వెళ్తున్నాం. అమరావతి ఈ 20 నెలల్లోనే ఎంతో అభివృద్ధి చెందింది. త్వరలోనే అనేక భవనాలు అందుబాటులో వస్తున్నాయి. రహదారి కనెక్టివిటీ పెరిగిందన్నారు. విద్యా. వైద్యం, పారిశ్రామీకరణ. పెట్టుబడుల విషయంలో మంచి ఫలితాలు సాధిస్తున్నామన్నారు. దాంతో వైఎస్సార్సీపీ తట్టుకోలేక పోతుందన్నారు. మనం చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి విస్తృతంగా ప్రజల్లోకి వెళ్ళాలన్నారు, ఇక బడ్జెట్‌లో ఏపీకి పలు కేటాయింపులు జరిగాయన్నారు. ముఖ్యంగా ప్రత్యామ్నయ విద్యుత్తు ప్రాజెక్టులు తాజా బడ్జెట్ ద్వారా పెరగనున్నాయన్నారు, దేశంలో సుమారు కోటి సౌర విద్యుత్తు ఫలకాలను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలోనే ఇప్పటికే రాష్ట్రంలో విశాఖపట్నంలో ఖితేలియాడే సోలార్ ప్లాంట్లఖిను ఏర్పాటు చేశారు. అయితే తాజాగా కేంద్రం ప్రకటించిన బడ్జెట్ ద్వారా రాష్ట్రంలో చేపట్టిన విద్యుత్ ప్రాజెక్టులకు భారీగా లబ్ధి కలుగనుంది. ఏడాదిగా రాష్ట్రంలో పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టుల ఏర్పాటుపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. రాబోయే ఐదు సంవత్సరాలలో 1.60 గిగావాట్ల పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టులు ఏర్పాటు చేయాలన్నది రాష్ట్ర ప్రభుత్వ యోచన. ఈ మేరకు కేంద్ర బడ్జెట్‌లో కేటాయింపులతో రాష్ట్రానికి గరిష్ఠ ప్రయోజనం దక్కనుంది. మినీ సౌర విద్యుత్ ప్రాజెక్టుల ఏర్పాటును పీఎం కుసుమ్ పథకం రెండో దశలో ఫీడర్ స్థాయిలో కేంద్రం ప్రోత్సహిస్తోంది. దీనికి కేంద్ర బడ్జెట్‌లో దాదాపు రూ.5,000 కోట్లు కేటాయించారు. రాష్ట్రంలో ఈ పథకం కింద 4 లక్షల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు అవసరమైన విద్యుత్ కోసం ఫీడర్ స్థాయిలో మినీ సౌర విద్యుత్ ప్రాజెక్టులు ఏర్పాటు చేయాలన్నది రాష్ట్ర ప్రభుత్వ ఆలోచన. ఈ ప్రాజెక్టుల ద్వారా సుమారు 2,000 మెగావాట్ల పునరుత్పాదక విద్యుత్ అందుబాటులోకి వస్తుంది. పీఎం కుసుమ్ మొదటి దశలో సుమారు 2.93 లక్షల వ్యవసాయ కనెక్షన్లకు విద్యుత్‌ను అందించేందుకు ఫీడర్ స్థాయిలో మినీ సౌర ప్రాజెక్టులను ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది. ఈ ప్రాజెక్టుల ఏర్పాటుకు టెండర్ల ప్రక్రియ పూర్తిచేసి, గుత్తేదారులకు పనులు అప్పగించింది. పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన అమలుకు కేంద్రం రూ.22,000 కోట్లు బడ్జెట్‌లో ప్రతిపాదించింది. రాష్ట్రంలో ఒక నెలకు 200 యూనిట్లు, అంతకంటే తక్కువ విద్యుత్‌ను వినియోగించే బీసీ వర్గాలకు దాదాపు 27.59 లక్షల విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. కనెక్షన్లు ఉన్న వారికి రూఫ్‌టాప్ విద్యుత్ ప్రాజెక్టులను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. కేంద్రం ఇచ్చే సబ్సిడీతో పాటు అదనంగా మరో రూ.20 వేలు ప్రోత్సాహకంగా అందించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. రాష్ట్రంలో సుమారు 21 లక్షల మంది ఎస్టీ, ఎస్సీ విద్యుత్ వినియోగదారులకు రూఫ్ టాప్ ప్రాజెక్టుల ద్వారా సౌర విద్యుత్‌ను అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా ఇప్పటికే దాదాపు 7.5 లక్షల రూఫ్ టాప్ ప్రాజెక్టుల ఏర్పాటుకు టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి, గుత్తేదారులకు దీనికి సంబంధించిన పనులను కూడా అప్పగించింది. పీపీఏలను రద్దు చేయటం ద్వారా కరెంటు వాడుకోకుండా 9 వేల కోట్లు డబ్బులు కట్టాల్సి వచ్చిందని సీఎం చంద్రబాబు అన్నారు. కరెంటు ఉన్నా ఎక్కువ రేటుకు బహిరంగ మార్కెట్‌లో వేలంలో కొని వినియోగదారులపై భారం వేశారన్నారు. ఒక వ్యక్తి అధికారంలో ఉండి చేసిన తప్పులకు ఇప్పుడు ప్రజలంతా ట్రూఅప్ కింద విద్యుత్ బిల్లులపై అదనపు చెల్లింపులు చేయాల్సిన పరిస్థితి వచ్చిందని విమర్శించారు. ఇసుక మొత్తం దోపిడీ చేసింది వైఎస్సార్సీపీ అని, వారి నిర్వాకం వల్ల నిర్మాణ రంగం దెబ్బతిందన్నారు. మద్యం అయితే ఇక చెప్పాల్సిన పని లేకుండా అక్రమాలు, దోపిడీ చేశారన్నారు. ఒక్క మద్యం షాపులోనూ ఆన్‌లైన్‌లో నగదు తీసుకోలేదన్నారు. మనం అభివృద్ధిని అందరికి వివరిద్దామన్నారు.

# ఎపికి హైస్పీడ్ రైల్ నెట్‌వర్క్

>> ఏర్పాటు చేస్తున్నట్లు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఈ సందర్భంగా ప్రకటించారు. వీటిలో అత్యధిక భాగంగా ఆంధ్రాలోని అన్ని ప్రధాన నగరాలను కలుపుకుంటూ ముందుకు దూసుకుని వెళ్తాయి. ఉంటుంది. హైస్పీడ్ రైల్ కారిడార్ పూర్తయితే వాటిపై బుల్లెట్ రైళ్లు గంటకు గరిష్ఠంగా 320 కిలోమీటర్ల వేగంతో పరుగులు పెడతాయి. అమరావతి నుంచి హైదరాబాద్‌కు గంటలోపే చేరుకోవచ్చు. అలాగే అమరావతి నుంచి తిరుపతి, చెన్నైలకు రెండు గంటల్లోపు చేరుకునే అవకాశం ఉంటుంది. హైదరాబాద్‌బెంగళూరు కారిడార్‌లో కర్నూలు, అనంతపురం నుంచి ఇటు హైదరాబాద్‌కు కానీ, అటు బెంగళూరుకు కానీ గంటలోపు ప్రయాణంతో చేరుకోవచ్చు. చెన్నై- బెంగళూరు కారిడార్‌లో చిత్తూరు నుంచి ఇటు చెన్నై కానీ, అటు బెంగళూరు కానీ కేవలం అరగంటలో చేరుకునే అవకాశం ఉంటుంది. దేశంలో మరే రాష్ట్రానికి ఈ స్థాయిలో హైస్పీడ్ రైల్ నెట్‌వర్క్ ప్రతిపాదన అనేది లేదు, ఏపీ మీదుగా వెళ్లే హైదరాబాద్‌అమరావతి- చెన్నై, హైదరాబాద్- బెంగళూరు, చెన్నై- బెంగళూరు కారిడార్లు ఉన్నాయి. ఏపీ, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటకలలో కలిపి మొత్తం 1,671 కి.మీ. మేర నిర్మించే ఈ కారిడార్లలో అత్యధికంగా ఆంధ్రప్రదేశ్ లోనే 857 కి.మీ. ఇవి మన రాష్ట్రంలోని ప్రధానంగా 11 జిల్లాల మీదుగా వెళ్తాయి. ఈ కారిడార్లతో విజయవాడ నుంచి విశాఖ వైపు మినహా మిగిలిన దక్షి ణ కోస్తా, రాయలసీమ జిల్లాలకు హైస్పీడ్ రైల్ నెట్‌వర్క్ వచ్చినట్లు అవుతుంది. హైదరాబాద్–అమరావతి–చెన్నై హైస్పీడ్ రైల్ కారిడార్ అమరావతి మీదుగా, కొత్తగా నిర్మించనున్న విమానాశ్రయానికి సమీపం నుంచి వెళ్లనుంది. దీనిని తెలంగాణ, ఏపీ, తమిళనాడుల్లో కలిపి మొత్తం 760 కిలోమీటర్ల మేర నిర్మించనుండగా, ఇందులో ఏపీలో 504 కిలోమీటర్లు ఉంటుంది. ఏపీలోని పల్నాడు, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లాల మీదుగా ఇది వెళ్తుంది. దాచేపల్లి, అమరావతి, గుంటూరు, చీరాల, ఒంగోలు, కావలి, నెల్లూరు, గూడూరు, తిరుపతి వద్ద సైతం స్టేషన్లను నిర్మిస్తారు. ఈ ప్రాజెక్ట్‌కు రూ.1.90 లక్షల కోట్లు వ్యయమవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ కారిడార్, ఇందులోని స్టేషన్లకు కలిపి మొత్తం 1,873.7 హెక్టార్ల భూమి అవసరం పడుతుంది. మరో 90.31 హెక్టార్ల అటవీ భూమినీ సేకరించాల్సి ఉంటుంది. హైదరాబాద్‌బెంగళూరు కారిడార్ కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల మీదుగా వెళ్తుంది. ఇందులో కర్నూలు, డోన్, గుత్తి, అనంతపురం, కియా కార్ల పరిశ్రమకు సమీపంలోని దుద్దేబండ, హిందూపురంలలో స్టేషన్లను నిర్మిస్తారు. ఈ లైన్ తెలంగాణ, ఏపీ, కర్ణాటకలో కలిపి మొత్తం 605 కి.మీ. మేర నిర్మించనున్నారు. ఒక్క ఏపీలోనే 263 కిలోమీటర్లుగా ఉండనుంది. ఈ ప్రాజెక్ట్‌కు రూ.1.51 లక్షల కోట్లు వ్యయమవుతుందని ప్రాథమికంగా అంచనా వేశారు. దీనికోసం ఏపీలోని 988.62 హెక్టార్ల భూమి, 4.21 హెక్టార్ల అటవీ భూమి సేకరించాల్సి ఉంటుంది. చెన్నై- బెంగళూరు మధ్య 306 కి.మీ. మేర హైస్పీడ్ రైల్ కారిడార్‌ను నిర్మించనున్నారు. ఇందులో ఏపీలోని చిత్తూరు జిల్లాల్లో సుమారు 90 కిలోమీటర్లు ఉండనుంది. దీని ఎలైన్‌మెంట్ ఇంకా ఖరారు కావాల్సి ఉంది. ప్రస్తుతానికి చిత్తూరులో రైల్వే స్టేషన్ నిర్మాణానికి ప్రతిపాదించారు. మరో స్టేషన్ కూడా వచ్చే అవకాశం ఉంది. ఈ కారిడార్ నిర్మాణానికి ఎంత వ్యయమవుతుంది? ఎంత భూమి అవసరం అనే వివరాలతో డీపీఆర్ తయారవుతోంది. కారిడార్‌ను తిరుపతి మీదుగా కూడా వెళ్లేలా చూడాలని సీఎం చంద్రబాబు రైల్వేను కోరారు. కేంద్ర పరిశీలనలో ఈ అంశం ఉంది.



పశ్చిమ బెంగాల్‌లో జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియపై చర్చించడానికి సోమవారం న్యూఢిల్లీలోని ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ను కలవడానికి వెళ్తున్న బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ

# ఆంధ్ర టూ ఒరిస్సా రైస్.. ఒరిస్సా టూ ఆంధ్ర గంజా!

>> అక్రమార్కులను పట్టుకున్నట్లు, కేసులు నమోదు చేస్తున్నట్లు మీడియాకు వివరించడం పై సర్వత్ర ఆశ్చర్య వ్యక్తం అవుతుంది. ఇదిలా ఉండగా పట్టణంలోని ఎక్కడపడితే అక్కడ శివారు ప్రాంతాల్లోనూ గంజాయి వినియోగదారుల సంఖ్య పెరుగుతున్న పోలీస్ అధికారులు వాటి నియంత్రణకు పెద్దగా దృష్టి పెట్టలేదని విమర్శలు వినిపిస్తున్నాయి.

**చేతులు మారుతున్న పిడిఎఫ్ బియ్యం:**
సాలూరు పట్టణంతోపాటు మండలంలోని పలు గ్రామాల్లో కూడా ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్)కు సంబంధించిన బియ్యం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా చేతులు మారుతుంది. పిడిఎస్ బియ్యం కేవలం పేదల వినియోగానికి మాత్రమే పంపిణీ చేస్తుండగా చేతుల భారీ భారీ స్థాయిలో అక్రమ రవాణా జరిగిపోతుంది. కొంతమంది రేషన్ డీలర్లతో పాటు పలువురు అక్రమార్కులు చేతులు కలిపిఈ రేకటి నడిపిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. దీని నియంత్రించడంలో రెవెన్యూ అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు కూడా లేకపోలేదు. పిడిఎస్ బియ్యం లారీ, బస్, ఆటోల ద్వారా ఒరిస్సాకు తరలిపోతుందనే విషయం జగమెరిగిన సత్యం. ఎందుకంటే డిపో బియ్యంవిడిపించుకొని అక్కడే డీలర్లకు అమ్మడంతో అక్కడి నుండి బ్లాక్ మార్కెట్ కు చేరుతుందనేది ఓపెన్ సీక్రెట్.

**మాస్ ఏరియా గల్లీల్లో గంజాయి పేకెట్స్ దందా**
ఒరిస్సా హద్దులుదాటి గంజా పలురకాలుగా ఆంధ్రలోకి అక్రమంగా రావడం ఇతర రాష్ట్రాలకు జిల్లాలకు తరలించి స్మగ్లర్స్ సొమ్ము చేసుకోవడం నిత్య కృత్యం గా మారిందని బాహాటంగా వినిపిస్తుంది. సాలూరు పట్టణం లో పేకట్ల రూపంలో గంజాయి దొరుకుతుందనేది సమాచారం. గుర్తు తెలియని వ్యక్తులు ఒరిస్సా నుండి అక్రమంగా బ్యాగుల్లో గంజా ప్యాకెట్లు పెట్టుకుని పట్టణంలో ఉన్న మాస్ ఏరియాలోకి వచ్చి వ్యాపారం సాగిస్తున్నారని వినికిడి. గంజాయి మత్తులో పడి కొంతమంది యువకులు తమ జీవితాలను నాశనం చేసుకోవడం తో తల్లి దండ్రులు తీవ్ర ఆవేదన చెందు తున్నారు. పోలీసులు, విజిలెన్స్, ఎక్సైజ్ అధికారులు ఇప్పటికైనా ప్రత్యేక దృష్టి సారించి బియ్యం గంజాయి అక్రమ రవాణా దార్లపై ఉక్కు పాదం మోపాలని స్థానికులు కోరుతున్నారు.

# వైసిపి ట్రాప్‌లో పడొద్దు

>> మాట్లాడుతున్నారని మండిపడ్డారు. దీనిపై జనసేన నేతలు బాధ్యత తీసుకుని ఖండించాలన్నారు.
కేంద్ర బడ్జెట్‌ను స్వాగతిస్తూ మరో తీర్మానం చేసినట్లు మనోహర్ చెప్పారు. రైల్వేకోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ విషయం సమావేశంలో చర్చకు వచ్చిందని త్రిసభ్య కమిటీ నివేదిక ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. వ్యక్తిగత విషయాలతో పార్టీకి చెడ్డపేరు తెచ్చేలా ఎవరూ ప్రవర్తించవద్దని పవన్ గట్టిగా ఆదేశించినట్లు మనోహర్ చెప్పారు. ఓటు రాజకీయాల కోసం ప్రజల్లో చీలిక తెచ్చేందుకు వైఎస్సార్సీపీ ప్రయత్నిస్తోందని, ఆ ఉచ్చులో పడొద్దని జనసేన నేతలకు స్పష్టం చేశారు.

**త్వరలో 32 మందితో క్రమశిక్షణ కమిటీ ఏర్పాటు**
సమావేశంలో తన ప్రసంగాన్ని పవన్ కల్యాణ్ కొనసాగిస్తూ నేతలను వారి కుటుంబ సభ్యులను ఇష్టం వచ్చినట్టు మాట్లాడతారని జాగ్రత్తగా ఉండాలని పవన్ కల్యాణ్ హెచ్చరించారు. సిద్ధాంత, సబ్జెక్ట్ పరంగా మాట్లాడాలని సూచించారు. త్వరలో 32 మందితో క్రమశిక్షణ కమిటీ ఏర్పాటు చేస్తామన్న పవన్ జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీలో మార్పులు చేస్తామన్నారు. వ్యక్తిగత వ్యవహారాల విషయంలో జాగ్రత్తగా ఉండాలని, తమ వల్ల పార్టీకి నష్టం కలుగుతుందని పవన్ అన్నారు. శాంతి భద్రతల సమస్యలు రాకుండా చూడాలన్న అధినేత భౌతిక దాడులు జనసేన విధానం కాదన్నారు. విమర్శలకు విషయంతోనే సమాధానం చెబుదామన్న పవన్ మంగళగిరిలోని దిరీ కన్వెన్షన్‌లో నిర్వహించిన కార్యవర్గ సమావేశాన్ని కొనసాగించాలని పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్‌కు చెప్పి అక్కడినుంచి వెళ్లిపోయారు.

# రూ.25లక్షలవైద్య బీమా

>> మంత్రి వెల్లడించారు. రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై సాధికారతా సంబంధాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్‌తో ఆయన ఎస్‌కోట ఏరియా ఆసుపత్రి నూతన భవనాన్ని, రాహి హెల్త్‌కేర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 5 పడకల డయాలసిస్ కేంద్రాన్ని మంత్రి సత్యకుమార్ యాదవ్ సోమవారం ప్రారంభించారు. సుమారు రూ.12.60కోట్లతో నిర్మించిన ఈ భవనం ద్వారా ఈ ఏరియా ఆసుపత్రిని 50 పడకల నుంచి 100 పడకలకు అప్‌గ్రేడ్ చేశారు. అదేవిధంగా ఇక్కడినుంచి పాలకొల్లు సీతంపేట డయాలసిస్ కేంద్రాన్ని వర్చువల్‌గా మంత్రి ప్రారంభించారు. కిడ్నీరోగి ప్రసాద్‌తో మాట్లాడి, ప్రభుత్వనుంచి అందుతున్న సేవలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ, కిడ్నీ రోగులను ఆదుకొనేందుకు ప్రభుత్వం అన్నివిధాల కృషి చేస్తోందని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా కిడ్నీ రోగులకోసం 65 పిఎం ఎన్డిపి కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. ఒక్కో కిడ్నీ రోగికి ఏడాదికి సుమారు రూ.20వేలు ఖర్చు చేయడమే కాకుండా, నెలకు రూ.10వేలు పింఛన్ కూడా అందిస్తున్నామని చెప్పారు. ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాలను కల్పించడంతోపాటు, సిబ్బందిని, వైద్యుల సంఖ్యను పెంచామని తెలిపారు. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌ను సాధించేదుకు రూపొందించిన వైద్య బీమా పథకం ద్వారా రాష్ట్రంలో సుమారు లక్షా, 43వేల కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందని చెప్పారు. దేశంలోనే ఎక్కడా లేనివిధంగా ఈ పథకాన్ని ముఖ్యమంత్రి రూపొందించారని తెలిపారు. స్త్రీశక్తి పథకం వల్ల మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం, సాధికారత వచ్చిందని, సామాజిక సంబంధాలు కూడా మెరుగుపడ్డాయని చెప్పారు. రోగులను తమ కుటుంబ సభ్యులుగా భావించి, మెరుగైన సేవలను అందించాలని వైద్యులను, సిబ్బందిని మంత్రి కోరారు. సేవలపట్ల ఉదాసీనత ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.
మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, ఆధునీకరించిన ఎస్.కోట ఏరియా ఆసుపత్రి వల్ల రోగులు వైద్యం కోసం జిల్లా కేంద్రానికి, కెజిహెచ్‌కు వెళ్లే శ్రమ తప్పిపోయిందని అన్నారు. 2019లోనే 100 పడకల ఆసుపత్రి మంజూరైనా, గత ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శించిందని చెప్పారు. తాము అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే భవనాన్ని పూర్తిచేసి అందుబాటులోకి తెచ్చామని అన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. కిడ్నీరోగులకు నెలకు రూ.10వేలు చొప్పున పింఛన్ అందిస్తున్నామని చెప్పారు.
జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ, ఈ ఏరియా ఆసుపత్రిని 50 నుంచి 100 పడకల ఆసుపత్రిగా మార్పు చేయడం వల్ల, చుట్టుప్రక్కల సుమారు 4లక్షల మందికి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని తెలిపారు. అదేవిధంగా డయాలసిస్ కేంద్రం ద్వారా కిడ్నీ రోగులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. అంతేకాకుండా 24 గంటలూ వైద్య సేవలు అందుతాయన్నారు.

# సంక్లిష్ట సమయంలో ఆయన 'మార్క్' పాలన సాధ్యమయ్యేనా!?

## ధార్మికసంస్థ టిటిడి నూతన ఇఒగా ముద్దాడ రవిచంద్ర రేపు బాధ్యతలు



తిరుమల, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త ప్రతినిధి: దేశంలో అత్యున్నత హోదా అధికారవర్గాల్లో ఐఎఎస్, ఐపిఎస్ కేడర్ అధికారులుగా వివిధ శాఖల్లో పనితీరు సాగించడం వారి అనుభవం, అవగాహన బట్టి ఉంటుంది. అయితే అదే కేడర్‌లో హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో కార్యనిర్వహణాధికారి (ఇఒ)గా, సంయుక్త కార్యనిర్వహణాధికారి (జెఇఒ)గా, ముఖ్య నిఘా భద్రత అధికారి(సివిఎస్ఒ)గా పాలన చేయడం అందుకు భిన్నంగా ఉంటుంది. ప్రభుత్వ పరిపాలనలో అటు ప్రజలతో ఇటు ప్రభుత్వంలోని క్రిందిస్థాయి ఉద్యోగులతో సానుకూల దృక్పథంతో, సమయానుకూలంగా మెలగడం ఒక ఎత్తయితే టిటిడిలో ఇఒ హోదాలో శ్రీవారి భక్తులతో మమేకమై ఉద్యోగులతో కలసి బోర్డుతో సమన్వయంగా పనిచేయాల్సి ఉండటం కత్తిమీద సాములాంటిదే. ఏ చిన్న తేడా వచ్చినా, బేధాభిప్రాయం కలిగినా ఆ హోదాలో ఉన్న అధికారికి అందరి సహకారం దూరమతుంది. అంతటి సున్నితమైన పదవి టిటిడిలో ఇఒ, అదనపు ఇఒ, జెఇఒ స్థానాలు. ఇక్కడ ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలన్నా, వాటిని ఆమోదించాలన్నా బోర్డు సూచనలతో బాటు సుదీర్ఘ అనుభవం ఉన్న ఉద్యోగుల సలహాలు కూడా వినడం ప్రధానం. మరీ అలాంటిది ఇప్పటివరకు పలు హోదాల్లో వివిధ చోట్ల పనితీరు సాగిస్తూ, ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావడంలో తనదైన మార్కు సాధించిన సీనియర్ ఐఎఎస్ అధికారి, ప్రస్తుతం ముఖ్యమంత్రి కార్యాలయంలో ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి హోదాలో సేవలందిస్తున్న ముద్దాడ రవిచంద్ర టిటిడి ఇఒగా నియమితులు కావడం తెలిసిందే. ఆయన తొలిసారిగా బుధవారం ఉదయం తిరుమల ఆలయంలో స్వామివారి చెంత సంప్రదాయంగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఆయన సోమవారం హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును కలసి ఇఒగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. సిఎం నుండి టిటిడి పరిపాలన, ప్రస్తుతం ఉన్న పరిస్థితులపై తగిన సూచనలు తీసుకున్నారు. మంగళవారం(నేడు) మధ్యాహ్నం తిరుపతికి చేరుకుంటున్న ముద్దాడ తిరుమలకు చేరుకుని రాత్రికి ఇక్కడే బసచేస్తారు. బుధవారం ఉదయం ఆయన ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని కుటుంబసమేతంగా దర్శించుకున్న తరువాత ఆలయంలోపల ఇఒగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో జిల్లా కలెక్టర్‌గా 2008-2009 మధ్యకాలంలో పనిచేసిన అనుభవం ఉన్నప్పటికీ జిల్లాకు సుపరిచితులే. మంచి అధికారిగా కూడా పేరుంది. అప్పట్లోనే ఉద్యోగుల పాలిట పక్షపాతిగా సమస్యల పరిష్కారంలో సున్నితత్త్వంతో వ్యవహరించారనేది అధికారవర్గాల సమాచారం. ఈ నేపథ్యంలో ఆయన టిటిడి ఇఒగా వస్తుండటం, ముక్కుసూటి అధికారిగా అధికారవర్గాల్లో నానుడి ఉండటంతో ఈ పదవిలో ఆయన తన పాలన అనుభవంతో రాణించాల్సిన అవసరం ఎంతైనా ఉంటుంది.

- సంక్లిష్ట సమయంలో...

ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో కార్యనిర్వహణాధికారిగా (ఇఒ) హోదాలో ఆత్మస్థైర్యంతో, ముక్కుసూటితనంతో అటు బోర్డుతో సమన్వయంగా మెలగి ప్రభుత్వం ఆదేశించిన అంశాలను సమర్థవంతంగా అమలుచేయడం ప్రధానం. ప్రస్తుతం తిరుమలలో కల్తీనెయ్యి వ్యవహారంలో దీర్ఘకాలంగా పనిచేస్తున్న అధికారుల ప్రమేయం ఉందనేది సిబిఐసిట్ ఇచ్చిన నివేదిక. దీన్ని అమలుచేయడంలో ముద్దాడ ఒకింత ముక్కుసూటిగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది. ఇందుకు బోర్డు కూడా ఆయనకు సహకారం అందించాల్సిన పరిస్థితి. అదేగాక బోర్డు ఇప్పటికే తీసుకున్న పలు నిర్ణయాలు, ఆమోదించిన కీలక అంశాల అమలుపై నూతన ఇఒ రవిచంద్ర పట్టుకలిగిన అధికారిగా అడుగువేయాల్సి ఉంటుంది. టిటిడి పాలనలో సుప్రీమ్ అయిన టిటిడి ధర్మకర్తల మండలి ఛైర్మన్, సభ్యులతో సఖ్యతగా వ్యవహరించి పలు కీలక విషయాలను ముందుకు నడిపించాల్సిన అవసరం ఉంటుంది. అలిపిరిలో బేస్‌క్యాంప్, ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్ అమలుపై కూడా సమీక్షించుకుని తదుపరి చర్యలు తీసుకోవాల్సి ఉంది. టిటిడిలో పూర్తిస్థాయిలో క్రిందిస్థాయి అధికారులతో, ఉద్యోగులను సమన్వయం చేసుకుంటూ పాలన సాగించగలిగితే ఇఒగా ముద్దాడ సఫలీకృతులవుతారు. తిరుమల పవిత్రతను కాపాడటంలో ఎక్కడా ఎలాంటి ఒత్తిళ్ళకు తలొగ్గరాదని, నిబంధనలు అమలయ్యేలా చూడాలని చంద్రబాబు నిర్దేశం చేసినట్లు తెలుస్తోంది. కొన్ని అనూహ్య నిర్ణయాలను అమలుచేయడంలో ఇఒ కీలకపాత్ర వహించాల్సి ఉంటుంది. అలాంటిది కొన్ని నిర్ణయాలను అమలు చేయడానికి, అన్యమత ఉద్యోగులపై కీలకనిర్ణయం తీసుకునేందుకు కూడా ఇఒగా ఆయన ఒకింత అధ్యయనం అవసరం. 2019-24 మధ్యకాలంలో వైసిపి మద్దతుదారులైన కొందరు ఉద్యోగులను, అధికారులను బదిలీ చేయాలనే నిర్ణయాలను కూడా ముద్దాడ సమర్థవంతంగా అమలుచేయాల్సి ఉంది. కొందరు అధికారుల, ఉద్యోగుల తీరుతో విసిగిపోయిన ప్రస్తుత టిటిడి బోర్డు ఆదేశాలను తూచ తప్పక పాటించడంలో నేర్పరిగా ఎలా నెట్టుకొస్తారనేది చూడాల్సిందే.

### శ్రీవారి చెంత సేవచేసే భాగ్యం అదృష్టమే

- మరింత బాధ్యతను గుర్తుచేసింది
- నేడు టిటిడి నూతన ఇఒ ముద్దాడ రాక

తిరుమల, ఫిబ్రవరి 2 పభాతవార్త ప్రతినిధి: హిందూ పుణ్యక్షేత్రం తిరుమల ఆలయ పవిత్రతను కాపాడటంతోబాటు సాధారణ భక్తులకు మరింత మెరుగ్గా సేవలందించేందుకు సాంకేతికత వినియోగంపై అవగాహన కలిగించుకుని పాలన సాగించడంపై దృష్టి పెడతానని టిటిడి నూతన ఇఒగా నియమితులైన ముద్దాడ రవిచంద్ర అభిప్రాయం. ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీర్వాదబలం, తన పూర్వజన్మ సుకృతం, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నమ్మకంతోనే ఇఒగా నియమించడం జరిగిందని తెలిపారు. దేవుని చెంత పనిచేసే అవకాశం తనలో మరింత బాధ్యతను గుర్తుచేయడమేనన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ధన్యవాదాలు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తుల సూచనలు స్వీకరించి టిటిడి సేవలు మెరుగుపరచడంపై ఒకింత దృష్టి సారించనున్నారు. గతంలోనూ తిరుమలకు కుటుంబంతో కలసి వచ్చానని గుర్తుచేసుకున్నారు. కాగా 2026-27 వార్షిక బడ్జెట్‌పై కూడా ముద్దాడ మార్కుపాలన చూపాల్సి ఉంది.

## ఎస్వీ ఆయుర్వేద వైద్యశాలలో టిటిడి జెఇఒ డాక్టర్ శరత్ తనిఖీలు



# శ్రీవారి వైద్య సేవకుల సౌకర్యాలపై ఆరా

తిరుపతి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త ప్రతినిధి: ధార్మికసంస్థ టిటిడిలో త్వరలో ప్రారంభించనున్న శ్రీవారి వైద్య సేవకులకు అవసరమైన సౌకర్యాల కల్పనపై చర్యలు చేపట్టినట్లు టిటిడి జెఇఒ (వైద్యం, విద్య) డాక్టర్ ఎ.శరత్ వెల్లడించారు. ఎస్వీ ఆయుర్వేద వైద్యశాల, స్విమ్స్, ఎస్వీ వేదిక్ యూనివర్శిటీలోని అవసరమైన భవనాల నవనీకరణలో భాగంగా అధికారులతో కలిసి ఆయన సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జేఇఒ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సూచనల మేరకు టిటిడిలో శ్రీవారి వైద్య సేవకు అవసరమైన వైద్య రంగంలోని వివిధ విభాగాల నిపుణులకు అవసరమైన వసతి సౌకర్యం కల్పించేందుకు వీలుగా ఎస్వీ ఆయుర్వేద వైద్యశాల, స్విమ్స్, ఎస్వీ వేదిక్ యూనివర్శిటీలోని వసతి గదులను పరిశీలించామ న్నారు. సంబంధిత వైద్యులు వైద్య సేవ చేసేందుకు వీలుగా వారం రోజులపాటు బస చేసేందుకు వసతి గదుల నవనీకరణ, మౌలిక సౌకర్యాలు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. తిరుపతి, తిరుమలలో ఉన్న టీటీడీ ఆస్పత్రుల్లో ముఖ్యంగా అశ్విని ఆసుపత్రి, ఆయుర్వేద, స్విమ్స్, బర్డ్, చిన్న పిల్లల ఆసుపత్రుల్లో రోగులకు సేవ చేసేందుకు శ్రీవారి వైద్య సేవను త్వరలోనే ప్రారంభించేందుకు వీలుగా చర్యలు చేపట్టామ న్నారు. వైద్య రంగానికి చెందిన వివిధ విభాగాల వైద్య నిపుణు లు సేవలు అందించేందుకు ముందుకు వచ్చారని డాక్టర్ శరత్ తెలిపారు. ఇప్పటికే టిటిడిలోని వివిధ విభాగాలలో శ్రీవారి సేవకులు వారం రోజుల సేవకు నాలుగు వేల మంది నిస్వార్థంగా సేవలు అందిస్తున్నారన్నారు. శ్రీవారి సేవను వైద్య, విద్య, ఐటీ రంగాలకు విస్తరించేందుకు చర్యలు చేపట్టామన్నారు. టీటీడీ సీఎంఒ డాక్టర్ కుసుమ కుమారి, ఎస్వీ ఆయుర్వేద కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రేణు దీక్షిత్, బర్డ్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటరెడ్డి, స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్, టిటిడి సిపిఆర్ఒ డాక్టర్ తలారిరవి, ఎస్ఇలు వేంకటేశ్వర్లు, మనోహరం, నరసింహమూర్తి, ఆర్ఎంఒ భరత్, వైద్యులు పాల్గొన్నారు.

# ముగ్గురిపై చిరుతపులి దాడి

## బొందలవాడలో భయం.. భయం

అనంతపురం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త బ్యూరో: అనంతపురం జిల్లా నార్పల మండలం బొందలవాడ గ్రామంలో సోమవారం చిరుతపులి దాడిచేసి ముగ్గురిని గాయపర్చిన సంఘటన చర్చనీయాంశంగా మారింది. బొందలవాడ గ్రామానికి చెందిన కోనంకి నాయుడు, లక్ష్మిదేవి, అంకె నారాయణ స్వామి అనే వ్యక్తులపై చిరుతపులి దాడి చేయడంతో వారు గాయపడ్డారు. ఈ సంఘటనతో ఒంటరిగా ఎవరు పొలాలకు వెళ్లరాదని కట్టెలు, కటార్లు తీసుకునే బయటకు వెళ్లాలని బొందలవాడలో అధికారులు చాటింపు వేశారు. పొలానికి పురుగుల మందు పిచికారి చేయడానికి పొలం వద్దకు వెళ్లిన కోనంకి నాయుడుపై చిరుతపులి దాడి చేయడంతో మెరుగైన చికిత్స కోసం అనంతపురం ఆసుపత్రికి తరలించారు. అదే విధంగా గ్రామంలో ఇంటి పనులు చేస్తుండగా వెనకాల నుంచి చిరుత లక్ష్మిదేవిపై దాడి చేసింది. ఈ విధంగా బొందల వాడ గ్రామంలో ముగ్గురిపై చిరుత దాడి చేయడంతో అటవిశాఖ అధికారులు గ్రామంలోకి వచ్చి అందరు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరికలు జారీ చేశారు. చిరుతలు సంచరించిన వాటి అడుగుజాడలను పరిశీలించి చిరుతను పట్టుకునేందుకు ప్రయత్నం చేస్తామని అటవీశాఖ అధికారులు చెబుతున్నారు.



## బంగ్లాదేశ్ చెర నుంచి మత్స్యకారులకు విముక్తి

శ్రీకాకుళం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త: బంగ్లాదేశ్ నౌకాదళం చెరలో చిక్కుకున్న తొమ్మిది మంది విజయనగరం జిల్లా మత్స్యకారుల విడుదల వ్యవహారం సుఖాంతమైంది. రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు తన శాఖాపరంగా తీసుకున్న ప్రత్యేక శ్రద్ధ, దౌత్యపరమైన ఒత్తిడి కారణంగా మత్స్యకారులు సోమవారం క్షేమంగా విశాఖ తీరానికి చేరుకున్నారు. అధికారులు వారికి స్వాగతం పలికారు. మూడు నెలలుగా సాగుతున్న ఉత్కంఠకు తెరపడటంతో వారి సంబరాలు మిన్నంటాయి. వారిని నివాసాలకు చేరుకున్నారు. గత అక్టోబర్‌లో మత్స్యకారులు అన్యదేశంలో బందీలుగా చిక్కుకుపోయారన్న వార్త తెలియగానే మంత్రి అచ్చెన్నాయుడు అత్యంత వేగంగా స్పందించారు. కేవలం ఆదేశాలకే పరిమితం కాకుండా, ప్రతి దశలోనూ వ్యక్తిగత పర్యవేక్షణ చేశారు. మత్స్యశాఖ మంత్రిగా అధికారులను వెంటనే అప్రమత్తం చేసి, పడవ రిజిస్ట్రేషన్ వివరాలు, మత్స్యకారుల చిరునామాలను సేకరించి కేంద్ర విదేశాంగ శాఖకు నివేదించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు వద్దకు స్వయంగా సమస్యను వివరించారు. మత్స్యకారుల దీనస్థితిని వివరించి కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు లేఖ రాయించడంలో కీలక పాత్ర పోషించారు. మూడు నెలల కాలంలో విడుదల కావడంలో మంత్రి అచ్చెన్నాయుడు చేసిన కృషి అభినందనీయమని మత్స్యకారులు తమ సంతోషాన్ని పంచుకున్నారు. భారత కోస్ట్‌గార్డ్, బంగ్లాదేశ్ అధికారులతో మత్స్యశాఖ ఉన్నతాధికారులు నిరంతరం టచ్‌లో ఉండేలా చూస్తూ, విడుదల ప్రక్రియలో ఎదురైన సాంకేతిక అడ్డంకులను తొలగించారు. బంగ్లాదేశ్ సరిహద్దుల నుంచి విడుదలైన మత్స్యకారులు సోమవారం ఉదయం విశాఖ చేరుకున్నారు. తమను సురక్షితంగా రప్పించడంలో అహర్నిశలు కృషి చేసిన మత్స్యశాఖ మంత్రి అచ్చెన్నాయుడుకు మత్స్యకారుల కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ మత్స్యశాఖ మంత్రిగా మా మత్స్యకారుల క్షేమమే మాకు ప్రథమ ప్రాధాన్యం. బంగ్లాదేశ్‌లో ఉద్రిక్తతలు ఉన్నా, కేంద్ర ప్రభుత్వ సాయంతో వారిని రప్పించగలిగాం. ఆపదలో ఉన్న మత్స్యకారులను ఆదుకోవడంలో ఈ ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు.

# తనకేం జరిగినా లోకేష్‌దే బాధ్యత

- నన్ను మట్టుపెట్టాలని ఇంటిపై దాడి
- ఏం జరిగినా ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తూనే ఉంటా
- తేల్చి చెప్పిన మాజీ మంత్రి జోగి రమేష్




విజయవాడ, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త ప్రతినిధి: భవిష్యత్తులో తనకు, తన కుటుంబానికి ఏ హాని జరిగినా దానికి మంత్రి నారా లోకేష్ పూర్తి బాధ్యుడని, మాజీ మంత్రి జోగి రమేష్ వ్యాఖ్యానించారు. తన ఇంటిపై ఆదివారం జరిగిన దాడి కూడా లోకేష్ ఆదేశాలతోనే ఎంపీ కేశినేని చిన్ని నేతృత్వంలోనే జరిగిందని మాజీ మంత్రి స్పష్టం చేశారు. ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలోని తన నివాసంలో పార్టీ ఉమ్మడి కృష్ణా జిల్లా నాయకులతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. పోలీసుల అండతో వారి సమక్షంలోనే టీడీపీ గూండాలు పెట్రోల్ బాంబులతో దాడి చేసి తనని, తన కుటుంబాన్ని భౌతికంగా లేకుండా చేయాలన్న కుట్ర చేశారని జోగి రమేష్ వెల్లడించారు. తన దైవం తిరుమలేశుడు అని, తన నాయకుడు వైయస్ జగన్ అని చెప్పారు. మరి ఆ జగన్‌గారిపై నిందలేస్తే ఎలా ఊర్కుంటామని అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించే గొంతులు నొక్కాలని చూస్తున్నారని, తమను ఎలా, ఎంత వేధించినా ఎక్కడా వెనక్కు తగ్గబోమని జోగి రమేష్ తేల్చి చెప్పారు.

### దాడులతో వైయస్సార్సీపీని భయపెట్టలేరు

"వరుస దాడులతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులను భయపెట్టాలని చూస్తున్నారు. కొన్ని వందల మంది తెలుగుదేశం పార్టీ గూండాలను నా ఇంటి మీదకు పంపించి దాడి చేశారు. పోలీసుల సమక్షంలోనే జరిగిన ఈ దాడిని ప్రజాస్వామ్యంపై, వెనుకబడిన వర్గాల మీద జరిగిన దాడిగానే చూడాలి. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తుంటే ఈ ప్రభుత్వం ఓర్వలేక పోతుంది. ప్రజలకు వాస్తవాలు తెలుస్తున్నాయని వణికిపోతున్నారు. జోగి రమేష్ లాంటి వెనుకబడిన తరగతులకు చెందిన నాయకులను కేసులతో బెదిరించి, దాడులతో భయపెట్టి, జైళ్లకు పంపి మానసికంగా వేధిస్తే వైయస్సార్సీపీ తరఫున గొంతు వినిపించేందుకు ముందుకురారు అనేది వారి ఆలోచన. అందుకే ఇలాంటి భయోత్పాతం సృష్టించారు. బ్లేడ్ బ్యాచ్, గంజాయి బ్యాచ్‌ని రంగంలోకి దించి నా ఇంటిపై పెట్రోల్ బాంబులతో దాడి చేసి నిప్పంటించారు. నన్ను, నా కుటుంబ సభ్యులను బతికుండగానే సజీవ దహనం చేసే కుట్రకు ఈ ప్రభుత్వం ఏమాత్రం వెనుకాడలేదు. జగన్ ప్రోత్సాహంతో వైయస్సార్సీపీలో బీసీలు ఎదుగుతుంటే చంద్రబాబు చూసి ఓర్వలేకపోతున్నాడు. తాను తప్పు చేసినట్టు ఎలాంటి ఆధారాలు లేని అక్రమ కేసులో మూడు నెలలు జైలుకు పంపినా వారి కక్ష తీరలేదు. నెల్లూరు, విజయవాడ, మదనపల్లె జైళ్లలో అక్రమంగా నిర్బంధించి చంద్రబాబు, లోకేష్ రాక్షసానందం పొందారు. నేను ఏ తప్పూ చేయలేదని దుర్గమ్మ ఆలయంలో ప్రమాణానికి సిద్ధమని చెప్పాను. నార్కో అనాలిసిస్ టెస్టుకు సిద్ధమని సవాల్ చేశా. సీబీఐ ఎంక్వయిరీ అడిగాను. అవన్నీ చేయకుండా చేతిలో అధికారం ఉంది కదా అని అక్రమంగా నన్ను, నా కుమారుడిని, తమ్ముడిని జైలుకు పంపి ఇబ్బంది పెట్టారు. జైలు నుంచి వచ్చాక వైయస్సార్సీపీ తరఫున గళం వినిపిస్తుంటే చంద్రబాబుకి నచ్చడం లేదు. చివరకు నేను ఆరాధించే తిరుమల వెంకటేశుడి లడ్డూ ప్రసాదంపై తప్పుడు ప్రచారం చేస్తుంటే తట్టుకోలేకపోయాను. లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిసిందని టీడీపీ ఫ్లెక్సీలు వేసి శ్రీవారి ప్రతిష్టను దిగజార్చుతుంటే మనసు కన్నీరు పెట్టింది. రాజకీయ లబ్ధి కోసం వైయస్ జగన్ గారి వ్యక్తిత్వాన్ని హననం చేసే కుట్రలపై తిరగబడ్డాను. కానీ తిరుమల లడ్డూ ప్రసాదంపై కూటమి నాయకుల తప్పుడు ప్రచారాన్ని ఖండిస్తూ వారిని విమర్శిస్తే దాడులు చేస్తారా? లోకేష్‌కి చిప్ దొబ్బింది అని ప్రశ్నించడం తప్పా? ఇదెక్కడి ప్రజాస్వామ్యం?. పక్కా ప్రణాళికతోనే ఇనుప రాడ్లు, కర్రలు, పెట్రోల్ బాంబులతో దాడులు చేశారు. డిసిపి ఉన్నం రామకృష్ణ, సిఐ, ఇతర పోలీస్ సిబ్బంది సమక్షంలో వారి అండతోనే తెలుగుదేశం గూండాలు మా ఇంటిపై ఈ దాడులకు తెగబడ్డారు. మాకు రక్షణ కల్పించాల్సిన పోలీసులు దాడులు చేసే వారికి ఎస్కార్టుగా నిలబడ్డారు" అని జోగి రమేష్ ఆరోపణలు గుప్పించారు. మీడియా సమావేశంలో పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్, మాజీ ఎంపీలు మోదుగుల వేణుగోపాల్‌రెడ్డి, మార్గాని భరత్, మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్‌మోహన్‌రావు, ఎమ్మెల్సీ మొండితోక అరుణ్‌కుమార్, విజయవాడ మేయర్ రాయన భాగ్యలక్ష్మి తో, పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

# 10 తర్వాత పూర్తి స్థాయిలో ఇండిగో విమానాల కార్యాచరణ

- రూ.50 కోట్ల గ్యారెంటీకి డిజిసిఎ ఆదేశం
- ఎంపి రఘునాథరెడ్డి ప్రశ్నకు పౌర విమానయాన శాఖ స్పష్టం



రాజంపేట, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త: ఈనెల 10 తర్వాత మినహాయింపులు లేకుండా కార్యాచరణ అవసరాలను తీర్చ దానికి తగినంత పైలట్లు, సిబ్బంది ఉంటారని ఇండిగో అధికారికంగా డైరెక్టరేట్ జనరల్ అఫ్ సివిల్ ఏవియేషన్ (డిజిసిఎ)కి హామీ ఇచ్చింది. తాత్కాలిక సడలింపులు ముగిసిన తర్వాత కార్యాచరణ స్థిరత్వాన్ని కొనసాగించాలని ఆదేశించినట్లు పౌర విమానయాన మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి మొహుల్ మురళీధర్ పేర్కొన్నారు. పార్లమెంట్ ప్రశ్నోత్తరాల సందర్భంగా రాజ్యసభ సభ్యులు ఎంపీ మేడా రఘునాథరెడ్డి ఇండిగో సంస్థ ఎదుర్కొంటున్న విమాన అంతరాయాలపై డైరెక్టరేట్ జనరల్ అఫ్ సివిల్ ఏవియేషన్ తన విచారణను పూర్తి చేసిందా అని ప్రశ్నించారు. అంతేకాకుండా ఏ మేరకు చర్యలు తీసుకున్నారని ప్రశ్నించారు. అందుకు మంత్రి లిఖిత పూర్వక సమాధానంలో గత ఏడాది డిసెంబర్ 3, 5 మధ్య ఇండిగో చేసిన పెద్ద ఎత్తున జాప్యాలు, సర్వీసుల రద్దుల కారణంగా, 1937 ఎయిర్‌క్రాఫ్ట్ రూల్స్‌లోని 133తి నిబంధన కింద ఆదేశాలను పాటించనందుకు 22.20 కోట్ల ఒకేసారి ఆర్థిక జరిమానా విధించినట్లు తెలిపారు. దీర్ఘకాలిక దిద్దుబాటు చర్యలను నిర్ధారించడానికి డీజీసీఏ రూ.50 కోట్ల బ్యాంక్ గ్యారెంటీని అందించాలని ఇండిగోను ఆదేశించామన్నారు. పరిహారం చెల్లింపు ప్రక్రియ కూడా జరిగినట్టు తెలిపారు. బాధిత ప్రయాణీకులకు వాపసు, పరిహార మొత్తాలను సకాలంలో చెల్లించడానికి వీలుగా ఆన్లైన్ ట్రావెల్ ఏజెంట్లు పనిచేస్తాయన్నారు. విమాన రాకపోకలు, ప్రయాణీకుల డిమాండ్ పెరుగుదల నుండి ఉత్పన్నమయ్యే అవసరాలను తీర్చడానికి, గరిష్ట సమయాల్లో విమాన రాకపోకలను బలోపేతం చేయడానికి, కొత్త విమానాశ్రయాల అభివృద్ధి, ఇప్పటికే ఉన్న విమానాశ్రయ మౌలిక సదుపాయాల విస్తరణ, మార్పు, అప్‌గ్రేడ్‌లు ఎప్పటికప్పుడు చేస్తున్నట్లు తెలిపారు. వీటిలో కొత్త టెర్మినళ్ల నిర్మాణం, ఉన్న టెర్మినళ్ల విస్తరణ, ఆధునీకరణ, రన్‌వేలు, అప్రాన్‌లను బలోపేతం చేయడం జరుగుతుందన్నారు. భూమి లభ్యత, సాంకేతికఆర్థిక సాధ్యాసాధ్యాలు, ఆర్థిక వనరుల లభ్యత, సమర్థ నియంత్రణ అధికారుల నుండి అవసరమైన అనుమతులు వంటి అంశాలకు లోబడి, ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియాతో సహా సంబంధిత విమానాశ్రయ నిర్వాహకులు, డెవలపర్లు అభివృద్ధి పనులను చేపడతారు మంత్రి సమాధానమిచ్చారు.

# తిరుమల సమాచారం



## తిరుమలేశుని సేవలో జాతీయ అంధుల క్రికెట్ జట్టు

తిరుమల, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త ప్రతినిధి: ఏడుకొండల శ్రీవేంకటేశ్వర స్వామిని తమ హృదయాలతో దర్శనం చేసుకుని, సకల శుభాలు కలగాలని ఆశీస్సులందుకున్నామని భారత జాతీయ అంధుల క్రికెట్ టీమ్ దీపిక తెలిపారు. తిరుమలలో తమకు చక్కటి ఏర్పాట్లతో ఆ స్వామి దర్శనం కలిగిందని, చాలా సంతోషంగా ఉందన్నారు. ఆలయ అధికారులు వీరికి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందించారు.

## శ్రీవారి ఆశీస్సులతో అద్భుతంగా న్యూజిలాండ్ సిరీస్

### భారత క్రికెట్ జట్టు ఫీల్డింగ్ కోచ్ దిలీప్



తిరుమల, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త ప్రతినిధి: కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో భారత క్రికెట్ జట్టుకు మంచి రోజులు వచ్చాయని, ఇటీవల న్యూజిలాండ్ సిరీస్ అద్భుతంగా జరిగిందని భారత క్రికెట్ జట్టు ఫీల్డింగ్ కోచ్ దిలీప్ ఆనందం వ్యక్తం చేశారు. బ్యాటింగ్‌తోబాటు బౌలింగ్, ఫీల్డింగ్ అద్భుతంగా ఆడారన్నారు. ఇదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో మరిన్ని విజయాలు అందుకుంటామని విశ్వాసం వెలిబుచ్చారు. సిరీస్ నుండి తిరుమలకు వచ్చిన వెంటనే తనకు ఆ దేవదేవుని దర్శనం కలిగిందని, చాలా సంతోషంగా ఉందన్నారు. ఆలయ అధికారులు చక్కగా సేవలందించారన్నారు. సోమవారం ఉదయం తిరుమలకు వచ్చిన భారత క్రికెట్ జట్టు ఫీల్డింగ్ కోచ్ దిలీప్ ఉదయం విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ అధికారులు దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందించారు. ఆలయం వెలుపల క్రికెట్ అభిమానులు ఫోటోలు దిగారు.



## వెంకన్న సేవలో విద్యాదీశతీర్థస్వామి

తిరుమల, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త ప్రతినిధి: భగవంతుని నామస్మరణతోనే అంతా శుభాలు కలుగుతాయని వ్యాసరాజమఠం మఠాధిపతి విద్యాదీశతీర్థస్వామి తెలిపారు. సోమవారం ఉదయం శిష్యులతో కలసి ఆలయం వద్దకు విచ్చేసిన స్వామివారికి టిటిడి ఇన్‌ఛార్జి ఇఒ, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం ఆలయమర్యాదలతో మహద్వారం వద్ద స్వాగతం పలికారు. స్వామి ఆలయం లోపలకు చేరుకుని తొలుత ధ్వజస్తంభానికి నమస్కరించారు. ఆనంద నిలయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఇన్‌ఛార్జి ఇఒ వెంకయ్యచౌదరి, సివిఎస్ఒ మురళీకృష్ణ, ఆలయ పేష్కార్ రామకృష్ణ, పారుపత్తేదార్ గురురాజారావు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు రూ.10 లక్షలు విరాళం

తిరుమల, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త ప్రతినిధి: ఆ దేవుని దర్శనార్థం తిరుమలకు వచ్చిన భక్తులకు ఆకలి అనేది తెలియకుండా రుచిగా శుచిగా అన్నప్రసాదాలు అందిస్తున్న ఎస్వీ అన్న ప్రసాదం ట్రస్ట్‌కు దాతలు విరాళాలందిస్తున్నారు. సోమవారం సాయంత్రం హైదరాబాద్‌కు చెందిన సాయిసిద్ధార్థ ఎంటర్‌ప్రైజెస్ సంస్థ ప్రతినిధులు టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడును కలసి రూ.10.51లక్షల విరాళం డిడిని అందజేశారు.



## జాతీయస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో పద్మావతి వర్సిటీకి పతకం

యూనివర్సిటీ(తిరుపతి), ఫిబ్రవరి 2 ప్రభాతవార్త: ఇటీవల తమిళనాడులో జరిగిన జాతీయస్థాయి బాల్ బ్యాడ్మింటన్ 9వ ఫెడరేషన్ నేషనల్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ మహిళా జట్టు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి మూడవ స్థానం కైవసం చేసుకుంది. అందులో తిరుపతి పద్మావతి మహిళా యూనివర్సిటీలో బిపిఎడ్ మొదటి సంవత్సరం చదువుతున్న పి.రమ్య అత్యుత్తమ ప్రదర్శన కనబరిచినట్లు యూనివర్సిటీ వ్యాయామ విభాగ అధిపతి ఆచార్య జి. సరోజినీ తెలిపారు.


इंडियन बैंक Indian Bank

ఇండియన్ బ్యాంక్

జోనల్ కార్యాలయం, విశాఖపట్నం, 3వ అంతస్తు, సాయి ట్రేడ్ సెంటర్, ద్వారకా నగర్, 2వ లేన్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 530016.

AMTZ విశాఖపట్నం బ్రాంచ్ కార్యాలయం ప్రాంగణం కొరకు టెండర్స్‌ను ఆహ్వానించుటకు నోటీసు

AMTZ (ఆంధ్రప్రదేశ్ మెడ్ టెక్ జోన్), విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530031 పరిధిలోని సుమారు 1100 నుండి 1200 చ।అ।ల విస్తీర్ణంతో ఉన్న కార్పెట్ ఏరియా. గ్రౌండ్ ఫ్లోర్ కలిగి పార్కింగ్ సౌకర్యంతో 15 సంవత్సరాలు లీజు ప్రాతిపదికన ఇవ్వడానికి (సిద్ధంగా ఉన్న భవనం / నిర్మాణంలో ఉన్న ప్రాంగణాలు) యజమానుల నుండి ప్రభుత్వ రంగ బ్యాంక్ అయిన ఇండియన్ బ్యాంక్ 2 బిడ్ సిస్టమ్ (టెక్నికల్ & ఫైనాన్షియల్ బిడ్) వారి ఇండియన్ బ్యాంక్ ఏర్పాటు చేయడానికి టెండర్లను ఆహ్వానిస్తుంది.

పైన తెలిపిన చిరునామా నుండి టెండర్ ఫారాలను ఇండియన్ బ్యాంకు DD/IOI ద్వారా రూ.250/- (తిరిగి ఇవ్వబడదు) చెల్లించవలెను. బిడ్‌లను సమర్పించడానికి చివరి తేది:17.02.2026. టెండర్ వివరాల కొరకు మా వెబ్‌సైట్: www.indianbank.bank.in. నందు సందర్శించవచ్చును. ఏ కారణం తెలియజేయకుండా ఏ టెండరునైనా అంగీకరించు లేదా తిరస్కరించు లేదా రద్దు చేయు పూర్తి హక్కు బ్యాంక్ వారి కలిగియున్నారు.

సం/-జోనల్ మేనేజర్, ఇండియన్ బ్యాంక్, జోనల్ ఆఫీస్, విశాఖపట్నం

3-2P□g7exHMNWJQE.qxd:3-2P□g7exHMNWJQE.qxd 1/1/02 7:50 AM Page 1





## కన్నుల పండువగా పెనుగంచిప్రోలు శ్రీతిరుపతమ్మ వారి కల్యాణం

జగ్గయ్యపేట, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త: ఉభయ తెలుగు రాష్ట్రాలో పేరెన్నికగన్న ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని సుప్రసిద్ధ పెనుగంచిప్రోలు శ్రీగోపయ్య సమేత లక్ష్మీతిరుపతమ్మ వారి కళ్యాణం పండు వెన్నెల్లో కమనీయంగా శోభిల్లింది. ఆదివారం రాత్రి జరిగిన ఈవేడుకను సందర్శించేందుకు వేలాదిగా భక్తులు క్షేత్రానికి తరలివచ్చారు. మునేటి తీరాన నిండు పౌర్ణమి వెన్నెల కిరణాల్లో వేద మ ంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ భారీగా ఏర్పాటుచేసిన కళ్యాణ వేదికపై అమ్మవారి కళ్యాణం కనులారా చూసి తరించాలని తహతహలాడిన భక్తజన సందోహంతో ప్రాంగణం కిటకిటలాడింది. ట్రస్టీ చైర్మన్ చుంచు రమేష్, ఉప కమిషనర్, ఆలయ కార్యనిర్వహణాధికారి బి మహేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలో కెడిసిసి బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్-స్వర్ణకుమారి దంపతులు, జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్-శ్రీదేవి దంపతులు, మాజీ హోంమంత్రి వసంత నాగేశ్వరరావు కూడా పాల్గొని అమ్మవారిని సేవించారు. అమ్మవారి దివ్య కటాక్షం నియోజకవర్గ ప్రజలందరి కుటుంబాలపై వర్షించాలని, ప్రతి ఇల్లు సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని నేతలు అమ్మవారిని ప్రార్ధించారు. మధ్యాహ్నం అమ్మవారి జలబిందెల మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. సిఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పెనుగంచిప్రోలు ఎస్ఐ, సర్కిల్ పోలీసు సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

## ఎపిలో ప్రపంచ స్థాయి డిజిటల్ వర్సిటీ

### ఏలూరు ఎంపి పుట్టా మహేష్ ప్రశ్నకు సమాధానమిచ్చిన కేంద్ర మంత్రి

విజయవాడ, ఫిబ్రవరి 2 ప్రభాతవార్తప్రతినిధి: ప్రపంచ స్థాయి నాణ్యమైన విద్యను వారి ఇంటి వద్దకే అందించేందుకే డిజిటల్ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసినట్లు కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి సుకాంత మజుందార్ వెల్లడించారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు సోమవారం లోక్ సభలో కేంద్ర మంత్రి సమాధానం ఇచ్చారు. ఎలక్ట్రానిక్స్ కింద పనిచేసే స్వయంప్రతిపత్తి గల సంస్థ అయిన నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్ఐఇఎల్ ఐటి), అక్టోబర్ 2025లో "ఎన్ఐఇఎల్ఐటి డిజిటల్ యూనివర్సిటీ (ఎన్‌డియు) ప్లాట్ ఫామ్"ను ప్రారంభించిన సంగతి తెలిసిందే. దీని కార్యక్రమాలపై ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి సుకాంత మజుందార్ సమాధానం ఇస్తూ 'ఎన్ఐ ఇఎల్ఐటి డిజిటల్ యూనివర్సిటీ ప్లాట్‌ఫామ్' అనేది ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ, క్లౌడ్ కంప్యూటింగ్ వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగాలలో ఆన్‌లైన్ మరియు మిశ్రమ నైపుణ్యఆధారిత కోర్సులను అందించడానికి ఒక డిజిటల్ లెర్నింగ్ ప్లాట్‌ఫామ్ అని పేర్కొన్నారు. సెమీకండక్టర్ డిజైన్, సైబర్ సెక్యూరిటీ, సైబర్ ఫోరెన్సిక్స్, ఇండస్ట్రీ 4.0 మరియు ఇతర అభివృద్ధి చెందుతున్న డొమైన్‌లలో రియల్‌టైమ్ ప్రయోగాల కోసం ఈ ప్లాట్‌ఫామ్ వర్చువల్ ల్యాబ్‌లను కూడా కలిగి ఉన్నట్లు తెలిపారు. ఈ డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లోని కోర్సులు నేషనల్ స్కిల్ క్వాలిఫికేషన్ ఫ్రేమ్‌వర్క్‌కి అనుగుణంగా ఉంటాయి. క్రెడిట్‌లను విజయవంతంగా పూర్తి చేసిన తర్వాత అకడమిక్ బ్యాంక్ ఆఫ్ క్రెడిట్స్‌కి బదిలీ చేయబడతాయి. ప్రస్తుతం ప్లాట్‌ఫామ్‌లో 100 కంటే ఎక్కువ కోర్సులు అందుబాటులో ఉన్నాయని చెప్పిన కేంద్ర మంత్రి, వీటిని దేశవ్యాప్తంగా వి।నిలి।గి యొక్క 56 కేంద్రాల నెట్‌వర్క్ ద్వారా అందిస్తున్నట్లు వివరించారు. అంతేగాకుండా కోర్సులను నేర్చుకోవడంతో పాటు వారు తిరిగి నైపుణ్యాన్ని పెంచుకోవడం మరియు ఉపాధికి అవకాశాలను పొందటానికి 'స్వయం ప్లస్' ప్లాట్‌ఫామ్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. స్వయం ప్లస్ ద్వారా ఇప్పటివరకూ ప్రముఖ పరిశ్రమలతో 89 కంటే ఎక్కువ అవగాహన ఒప్పందాలపై సంతకం చేసినట్లు, 4.84 లక్షల మంది తమ నైపుణ్య పెంపుదల కోసం దీనిలో పేర్లు నమోదు చేసుకున్నట్లు ఎంపీ పుట్టా మహేష్‌కు ఇచ్చిన సమాధానంలో కేంద్ర మంత్రి వెల్లడించారు.

## ప్రపంచంలోనే ఎత్తైన కాంటిలివర్డ్ వీల్ లండన్ ఐ అమరావతిలో ఏర్పాటుకు చర్యలు



### లండన్‌లో మంత్రి నారాయణ బృందం పర్యటన

విజయవాడ, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త ప్రతినిధి: అమరావతిని ప్రపంచంలోనే టాప్ 5 నగరాల్లో ఒకటిగా నిర్మించాలనే లక్ష్యంతో ముందుకెళ్తుంది ప్రభుత్వం. అమరావతి నగర ప్రణాళిక నుంచి అన్ని ప్రాజెక్టల నిర్మాణాల విషయంలో ఎంతో పగడ్బందీగా ముందుకెళ్తుంది. ప్రపంచంలోని వివిధ దేశాల్లో ఉన్న ఉత్తమ మోడల్స్‌ను అమరావతి నిర్మాణంలో పరిగణనలోకి తీసుకుంటుంది. అమరావతి నిర్మాణాన్ని స్వయంగా పర్యవేక్షిస్తున్న పురపాలక శాఖ మంత్రి నారాయణ వివిధ దేశాల్లో అధ్యయనం చేసి ముఖ్యమంత్రి చంద్రబాబుతో చర్చించిన తర్వాత అక్కడి మోడల్స్ ను అమరావతిలో అమలుచేసేలా చర్యలు తీసుకుంటున్నారు. తాజాగా ఇంగ్లాండ్ రాజధాని లండన్‌లో అధికారులతో మంత్రి నారాయణ కలిసి పర్యటిస్తున్నారు. ముఖ్యంగా అమరావతిలో నిర్మించ తలపెట్టిన అంతర్జాతీయ స్పోర్ట్స్ సిటీ, టూరిజం ప్రాజెక్ట్ లను ఈ పర్యటనలో అధ్యయనం చేస్తున్నారు. లండన్ పర్యటనలో భాగంగా ముందుగా సిటీ ఆఫ్ లండన్ కార్పొరేషన్ ప్లానింగ్ అండ్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ డైరెక్టర్ గిన్ రిచర్డ్స్‌తో మంత్రి బృందం సమావేశమైంది. లండన్ నగరం మాస్టర్ ప్లాన్, అభివృద్ధి ప్రణాళికలు, రవాణా సౌకర్యాల గురించి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా గిన్ రిచర్డ్స్ వివరించారు. లండన్ సిటీ మినియేచర్ ద్వారా నగర నిర్మాణం గురించి వివరించారు. మధ్యాహ్నం లండన్‌లోని బాటర్సీ పవర్ స్టేషన్ ను మంత్రి బృందం సందర్శించింది. దశాబ్దాల పాటు విద్యుత్ ఉత్పత్తిని చేసి మూతపడిన ఒక పవర్ స్టేషన్‌ను ప్రపంచ ప్రసిద్ధ పర్యాటక కేంద్రంగా మార్చి టూరిస్టులను ఆకట్టునేలా మార్పులు చేసారు. థేమ్స్ నది ఒడ్డున అత్యంత సుందరంగా ఆహ్లాదకర వాతావరణంలో ఐకానిక్ భవనాలతో పర్యాటకులకు గమ్యస్థానంగా బాటర్సీ పవర్ స్టేషన్‌ను తీర్చిదిద్దారు. ఇక్కడ ఏర్పాటుచేసిన బోటింగ్‌తో పాటు రివర్ ఫ్రంట్ అభివృద్ధితో పర్యాటకంగానే కాకుండా వాణిజ్య కేంద్రంగా మారింది. అమరావతిలో కూడా టూరిజం ప్రాజెక్టలను పెద్ద ఎత్తున అభివృద్ధి చేయాలని భావిస్తున్న ప్రభుత్వం థేమ్స్ రివర్ ఫ్రంట్‌ను పరిగణనలోకి తీసుకునే అవకాశాలపై మంత్రి నారాయణ చర్చించారు. అక్కడి నుంచి థేమ్స్ నది ఒడ్డున ఉన్న 443 అడుగుల ఎత్తైన లండన్ ఐ వీల్‌ను మంత్రి నారాయణ బృందం సందర్శించింది. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన కాంటిలివర్డ్ అబ్జర్వేషన్ వీల్ ఇది. ఇదే తరహా వీల్ ను అమరావతిలో కృష్ణా నది ఒడ్డున ఏర్పాటుచేయాలని ఇప్పటికే ప్రభుత్వం సూచనప్రాయంగా అంగీకరించింది. లండన్ ఐ పనితీరును అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు మంత్రి నారాయణ. థేమ్స్ నది ఒడ్డున ఉన్న మరికొన్ని టూరిజం ప్రాజెక్టలను మంత్రి నారాయణ బృందం సందర్శించింది.

# బయల్పడిన 14వ శతాబ్దంనాటి నాగేశ్వరాలయం

- పరశురాముడు ప్రతిష్టించిన శివలింగం గుర్తింపు
- పెన్నా ఇసుకలో దాగిన శైవ వైభవం తిరిగి వెలుగులోకి
- ఆనం కృషితో నాగేశ్వరాలయానికి పూర్వ వైభవం
- నూతన ఆలయ నిర్మాణానికి రూ.1.50 కోట్లు మంజూరు



చేజర్ల (నెల్లూరు) ఫిబ్రవరి 2 ప్రభాతవార్త: శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా చేజర్ల మండలంలో పెరుమాళ్ళపాడు గ్రామం సమీపంలో పెన్నా నది ఇసుక మేటల్లో కలిసిపోయిన పురాతన నాగేశ్వర స్వామి ఆలయానికి మళ్లీ పూర్వ వైభవం రానుంది. రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ప్రత్యేక చొరవతో నూతన ఆలయ నిర్మాణానికి రూ.1 కోటి 50 లక్షలు నిధులు మంజూరవ్వడంతో శైవ భక్తుల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరుస్తున్నాయి.

రెండు నెలల తవ్వకాల్లో వెలుగు చూసిన చరిత్ర దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో గత రెండు నెలలుగా చేపట్టిన తవ్వకాల్లో అత్యంత ప్రాచీనమైన శైవక్షేత్ర అవశేషాలు వెలుగులోకి వచ్చాయి. ఈ తవ్వకాల్లో పరశురాముడు ప్రతిష్టించిన శివలింగం గుర్తించబడింది. ఈ శివలింగాన్ని గ్రామస్తులు తరతరాలుగా నాగేశ్వర స్వామిగా పూజిస్తూ వచ్చారని పూర్వికులు చెబుతున్నారు. గ్రామ పెద్దల కథనాల ప్రకారం ఈ ఆలయం 14వ శతాబ్దానికి చెందినది. పెన్నా నదిలో కాలక్రమేణా ఇసుక మేటలు ఏర్పడటం, పడమటి గాలుల తీవ్రత పెరగడంతో సుమారు 200 సంవత్సరాల క్రితం అప్పటి గ్రామస్తులు ఆ ప్రాంతాన్ని వదిలి నదీ తీరానికి కొంత దూరంలో నూతన గ్రామాన్ని నిర్మించుకున్నారు. అప్పటి నుంచే ఆలయం క్రమంగా ఇసుకలో కూరుకుపోయింది.

### వందల ఎకరాల ఆలయ భూములు

ఈ నాగేశ్వరాలయానికి అప్పట్లో వందల ఎకరాల భూములు ఉన్నాయని గ్రామస్తులు చెబుతున్నారు. కాలక్రమంలో ఆలయ ప్రాధాన్యత తగ్గడంతో ఈ చారిత్రక క్షేత్రం గుర్తింపును కోల్పోయింది. కరోనా సమయంలో పెన్నా నది తీర ప్రాంతంలో సంచరిస్తున్న గ్రామ యువకులు ఈ పురాతన నాగేశ్వర స్వామి ఆలయ అవశేషాలను గుర్తించారు.

అప్పట్లో కొంత ఇసుకను తొలగించగా ఆలయ శిఖరం బయటపడింది. అప్పటి నుంచి గ్రామస్తులంతా ఐక్యంగా ఆలయ పునర్నిర్మాణం కోసం కృషి చేస్తున్నారు. వారి విజ్ఞప్తిని మంత్రి ఆనం దృష్టికి తీసుకెళ్లగా, ఆయన స్పందించి వెంటనే చర్యలు చేపట్టారు.

### విగ్రహాల దర్శనానికి భక్తుల వెల్లువ

తాజాగా జరిపిన తవ్వకాల్లో నాగేశ్వర స్వామి, నందీశ్వరుడు, పార్వతి అమ్మవారు, విఘ్నేశ్వర స్వామి విగ్రహాలు వెలుగులోకి రావడంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భారీగా తరలివస్తున్నారు. ఈ అరుదైన పురాతన విగ్రహాలను దర్శించుకునేందుకు భక్తులు ఉత్సాహంగా ముందుకు వస్తున్నారు.

### నూతన ఆలయానికి స్థలం మంజూరు

మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఈ ఆలయం పట్ల ప్రత్యేక దృష్టి సారించి దేవాదాయ శాఖ నుంచి నూతన ఆలయ నిర్మాణానికి స్థలం కూడా మంజూరు చేశారు. త్వరలోనే శాస్త్రోక్తంగా, ఆధునిక సౌకర్యాలతో నూతన నాగేశ్వర స్వామి ఆలయం నిర్మించనున్నారు. శైవక్షేత్రంగా మళ్లీ పెరుమాళ్ళపాడు. శతాబ్దాల చరిత్రను తనలో దాచుకున్న నాగేశ్వరాలయం పునరుద్ధరణతో పెరుమాళ్ళపాడు ప్రాంతం మరోసారి ప్రఖ్యాత పర్యాటక క్షేత్రంగా మారనుంది.

## 3 ఇండిస్ట్రియల్ కారిడార్లకు కేంద్రం భారీగా నిధులు

విజయవాడ, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలో మూడు పారిశ్రామిక కారిడార్లకు కేంద్ర నిధులు కేటాయించింది. మొత్తం 14 ఇండస్ట్రియల్ కారిడార్లకు 2026-27 బడ్జెట్ కేటాయింపుల్లో రూ.3,000 కోట్లు ప్రతిపాదన చేసారు. అందుల రాష్ట్రంలో అభివృద్ధి చేస్తున్న విశాఖ- చెన్నై (వీసీఐసీ), చెన్నై- బెంగళూరు (సీబీఐసీ), హైదరాబాద్- బెంగళూరు (హెచ్‌బీఐసీ) కారిడార్లకు కేంద్రం నుంచి భారీగా నిధులు అందనున్నాయి. నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ అండ్ ఇంప్లిమెంటేషన్ ట్రస్ట్ (నిక్‌డిక్ట్) భాగస్వామ్యంతో 14 పారిశ్రామిక కారిడార్లకు కేంద్రం అభివృద్ధి చేస్తోంది. వాటికి 2026-27 బడ్జెట్ కేటాయింపుల్లో రూ.3,000 కోట్లు ప్రతిపాదించింది. సీబీఐసీ పరిధిలోని నెల్లూరు క్రిస్ సిటీని రూ.621 కోట్ల వ్యయంతో నిక్‌డిక్ట్ భాగస్వామ్యంతో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేస్తోంది. ఇప్పటికే రూ.531 కోట్లను కేంద్రం విడుదల చేసింది. మిగిలిన పనుల పూర్తికి రూ.90 కోట్లు బడ్జెట్ కేటాయింపుల నుంచి తీసుకునే అవకాశం ఉంది. ఓర్వకల్లు నోడ్‌ను (హెచ్‌బీఐసీ) నిక్‌డిక్ట్ భాగస్వామ్యంతో రూ.1,014 కోట్లతో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేస్తోంది. ఇప్పటికే రూ.500 కోట్లను అధికారులు ఖర్చు చేశారు. పనులు పూర్తి చేసేందుకు ఇంకా రూ.514 కోట్లు అవసరం. వైఎస్సార్ కడప జిల్లాలోని కొప్పర్తి నోడ్ (వీసీఐసీ)ను రూ.872 కోట్లతో ప్రతిపాదించింది. ఇప్పటికే రూ.300 కోట్లు నిక్‌డిక్ట్ విడుదల చేసింది. పనులు కొనసాగించేందుకు ఇంకా రూ.572 కోట్లు అవసరం ఉన్నట్లు తెలిసింది. దేశవ్యాప్తంగా 100 ప్లగ్ అండ్ ప్లే ఇండస్ట్రియల్ పార్కులు అభివృద్ధి చేయాలని కేంద్రం నిర్ణయించింది. ఈ పథకం కింద రాష్ట్రంలో కనీసం 30 పార్కులు అభివృద్ధికి కేంద్రం నుంచి నిధులు పొందేలా అధికారులు ప్రయత్నిస్తున్నారు.

### ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య

సీతారామపురం (నెల్లూరు) ఫిబ్రవరి 2 ప్రభాతవార్త: కుటుంబ కలహాల నేపధ్యంతో ఒ వ్యక్తి సీలింగ్ ప్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాలుపడిన ఘటన సీతారామపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సీతారామపురం ఇంచార్జి ఎస్ఐ శ్రీనివాసులు తెలిపిన వివరాల మేరకు సీతారామపురం మండలంలోని సింగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన పశువుల చెన్నయ్య (45) వ్యవసాయం పనులు చేస్తుండేవాడు. కొన్ని రోజులుగా ఇంట్లో గొడవలు జరగుతున్నాయని, ఈక్రమంలో ఆదివారం రాత్రి మరోసారి కుటుంబంలో గొడవలు జరగడంతో మనస్థాపనకు గురైన చెన్నయ్య తన ఇంట్లో సీలింగ్ ప్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాలుపడ్డాడని ఎస్ఐ తెలిపారు. సమాచారం రావడంతో వెంటనే తన సిబ్బందితో ఘటనాస్థలానికి చేరుకొని వివరాలు స్వీకరించామన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడుకి భార్య నలుగురు పిల్లలున్నారు.

## అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలి: కలెక్టర్



ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ లక్ష్మీశా

విజయవాడ, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త: రెవెన్యూ క్లినిక్, ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా వస్తున్న అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశా అధికారులను ఆదేశించారు. సమస్యల పరిష్కారంలో అలసత్వాన్ని సహించేదిలేదని హెచ్చరించారు. సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా స్థాయిలో ప్రజాసమస్యల పరిష్కారవేదిక, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. పిజిఆర్ఎస్ నాన్ రెవెన్యూ కింద 136 అర్జీలు రాగా వీటిలో పురపాలకశాఖ 36, పోలీస శాఖ 21, పంచాయతీరాజ్‌కు 20 అర్జీలు ఉన్నాయి. డిఆర్‌డిఏ 10, గృహనిర్మాణానికి 6 అర్జీలు, ఇతర శాఖలకు సంబంధించి 75 అర్జీలు వచ్చాయి. ఈకార్యక్రమంలో జేసి ఇలక్కియా, డిఆర్వో నరసింహం, ఆర్డీఓ కావూరి చైతన్య తదితరులు పాల్గొన్నారు.

### +రైజ్‌తో మహిళలకు చేయూత

రూరల్ ఇంక్యూబేషన్ స్కిల్లింగ్ అండ్ ఆంత్రపెన్యూర్‌షిప్ సెంటర్ (రైజ్) ద్వారా వ్యాపారరంగంలో రాణించాలనుకునే మహిళలకు చేయూత నిస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశా తెలపారు. ఇంబ్రహింపట్నం మండలం గుంటుపల్లిలోని రైజ్ కేంద్రాన్ని సోమవారం కలెక్టర్ సందర్శించారు. ఈకేంద్రంలో మహిళలకు స్కిల్ డెవలప్‌మెంట్, మార్కెటింగ్, ఫైనాన్స్, సోషల్ మీడియా ప్లాట్‌ఫాం వినియోగం వంటి అంశాలపై శిక్షణనిస్తున్నట్లు వివరించారు. ఈఅవకశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమాజంలో బాల్యవివాహాలను నివారించేందుకు ప్రజల్లో సరైన అవగాహన కల్పించాల్సి ఉందని కలెక్టర్ లక్ష్మీశా పేర్కొన్నారు. వాసవ్య మహిళామండలి బాల్యవివాహ విముక్తి రధాన్ని కలెక్టర్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాల్యవివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని పిలుపునిచ్చారు. బాల్యవివాహాలను నివారించేందుకు ప్రచార రథం ఏర్పాటు చేసిన వాసవ్యమహిళామండలి సభ్యులను అభినందించారు.

## ఇక పారిశ్రామిక వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక



### మరో వినూత్న కార్యక్రమానికి ఎస్‌పిడిసిఎల్ శ్రీకారం

తిరుపతి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుపతిపరిపాలన కేంద్రంగా ఆంధ్రప్రదేశ్‌లోని తొమ్మిది జిల్లాల్లో విద్యుత్ పంపిణీ చేస్తున్న ఎస్పీడిసిఎల్ సంస్థ పారిశ్రామిక వినియోగదారుల సమస్యల పరిష్కారానికి ఒక వేదిక నిర్వహిస్తోంది. ఈ వినూత్న కార్యక్రమానికి ఎస్పీడిసిఎల్ సిఎండి శివశంకర్ లోతేటి త్వరలోనే శ్రీకారం చుట్టనున్నారు. ఇప్పటికే గృహ విద్యుత్ వినియోగదారుల, రైతుల సమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారం 'డయల్ యువర్ ఎస్పీడిసిఎల్ సిఎండి"తో సమస్యలు నేరుగా తెలుసుకుని పరిష్కరించే వీలుకలిగింది. ఇది సత్ఫలితాలనివ్వడంతో ఇకపై పారిశ్రామిక వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక నిర్వహించేందుకు కార్యాచరణ సిద్ధం చేశారు. ఎస్‌పిడిసిఎల్ సంస్థ పరిధిలోని నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, కడప, అన్నమయ్య, అనంతపురం, సత్యసాయి, కర్నూలు, నంద్యాల జిల్లాల్లోని పారిశ్రామిక విద్యుత్ వినియోగదారుల సమస్యల సత్వర పరిష్కారానికై ఈ ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామన్నారు. ఇప్పటికే విద్యుత్ వినియోగదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు వీలుగా "డయల్ యువర్ సిఎండి", "డయల్ యువర్ ఎస్ఈ", "కరెంటోళ్ళ జనబాట"లాంటి వినూత్న కార్యక్రమాలు విజయవంతం కావడం విశేషం. పారిశ్రామిక రంగాన్ని కూడా ప్రోత్సహించడంలో భాగంగా పారిశ్రామిక విద్యుత్ సమస్యల్ని త్వరితగతిన పరిష్కరించేందుకు వీలుగా "పారిశ్రామిక వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక"ను ప్రతినెలా మొదటి బుధవారం ఉదయం 10:30గంటల నుండి 11:30గంటల వరకు ఆయా జిల్లాల్లోని సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయాల్లోనూ, ప్రతి మూడవ బుధవారం ఉదయం 10:30గంటల నుంచి 11:30గంటల వరకు ఎస్పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో నిర్వహిస్తామన్నారు. పారిశ్రామిక వినియోగదారులు సంబంధిత జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్లును నేరుగా కలిసి తమ విద్యుత్ సమస్యలను తెలియజేయాలని సూచించారు. జిల్లా స్థాయిలోని సూపరింటెండింగ్ ఇంజనీర్ పరిధిలో మొదటి బుధవారం పరిష్కారానికి నోచుకోని పారిశ్రామిక విద్యుత్ సమస్యలను మూడవ బుధవారం తిరుపతిలోనిఎస్పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో సిఎండిని నేరుగా కలిసి సమస్యల్ని విన్నవించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యుత్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపడుతామని తెలిపారు. ఈ సదవకాశాన్ని పారిశ్రామిక విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## కేంద్ర ప్రజావ్యతిరేక విధానాలపై మార్చి 24న చలో ఢిల్లీ

### సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు

విజయవాడ, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త ప్రతినిధి: కేంద్రం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేకత విధానాలు, పార్లమెంటులో చేస్తున్న ప్రజావ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని కోరుతూ మార్చి 24న సిపిఎం ఆధ్వర్యాన చల్లో ఢిల్లీ కార్యక్రమం నిర్వహిస్తామని, అంతకుముందు మార్చి 9 తేదీ నుండి 20వ తేదీ వరకూ దేశవ్యాప్త ప్రచారం నిర్వహిస్తామని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు తెలిపారు. సిపిఎం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ సమావేశాల సందర్భంగా విజయవాడ వచ్చిన ఆయన సోమవారం మీడియాతో మాట్లాడారు. పార్లమెంటులో కేంద్ర ఆర్థికశాఖ మంత్రి బడ్జెట్ మోసం చేసిదిగా ఉందని అన్నారు. నిధులకు కోతపెట్టారని, సంక్షేమ పథకాలను విస్మరించారని పేర్కొన్నారు. గతంలో ఆర్థిక వ్యవస్థ ఆశాజనకంగా, శరవేగంగా ముందుకు పోతోందని గొప్పగా చెప్పారని, అది బడ్జెట్లో కనబడటం లేదని అన్నారు. పోలవరం ప్రాజెక్టుకు గత బడ్జెట్లో రూ.5000 కోట్లుకుపైగా కేటాయించారని, ఈసారి రూ.3320 కోట్లు కేటాయించారని, అమరావతికి గతబడ్జెట్ నుండి నిధులు కేటాయిస్తే ఈసారి అప్పులు ఇస్తున్నట్లు చూపించి మోసపూరితంగా వ్యవహరించారని తెలిపారు. ఎన్‌డిఏలో తెలుగుదేశం, జనసేన భాగస్వామిగా ఉన్నప్పటికీ నిధుల కేటాయింపులో తీవ్ర అన్యాయం జరిగిందని తెలిపారు. రాష్ట్ర విభజన తరువాత నుండి కేంద్రంలో ఎన్‌డిఏ అధికారంలో ఉందని, ఇప్పటికి అనేక రూపాల్లో మోసం చేస్తోందని అన్నారు. కేంద్రంలో కీలకపాత్ర నిర్వహిస్తుదన్న చంద్రబాబు, పవన్‌కల్యాన్ తమ ప్రభావాన్ని వినియోగించుకుని నిధులు రాబట్టాలని అన్నారు. ఈ బడ్జెట్లో ఎందుకు రాబట్టలేకపోయారో ప్రజలకు చెప్పాలన్నారు. రాజకీయాల్లో విమర్శలు, ప్రతి విమర్శలూ సహజమని కానీ భౌతికదాడులు నిర్వహించడం అభ్యంతరకమని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు అన్నారు. వైసిపి నాయకులు అంబటి రాంబాబు అసభ్యంగా మాట్లాడారని వార్తలు వచ్చాయని, వాటిని సిపిఎంగా తీవ్రంగా ఖండించామని తెలిపారు. అలాగే ఆయన ఇంటిపై దాడి జరిగిందని అది కూడా తీవ్రమైన విషయమని పేర్కొన్నారు. విమర్శలు చేశారనే పేరుతో భౌతికదాడులు చేయడం అభ్యంతరకరమని తెలిపారు.

## ఉపాధికి ఊపిరి తీశారు




- విబి జిరామ్‌జి దిక్కుమాలిన పథకం
- జిరామ్‌జికి చంద్రబాబు మద్దతు దుర్మార్గం
- ఎపి కాంగ్రెస్ అధ్యక్షురాలు వై.ఎస్. షర్మిల

అనంతపురం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త బ్యూరో: కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి ఊపిరి తీసింది. ఉపాధిహామీ పథకం స్థానంలో బిజెపి అమల్లోకి తెచ్చిన గ్రాంజీ చట్టంతో కూలీలకు పని దొరకదని గ్రామాల్లో మళ్లీ వలసలు పెరుగుతాయి. ఈ పరిస్థితుల్లో జాతీయ ఉపాధిహామీ పథకం కోసం ప్రజలు ఉద్యమించాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్. షర్మిల విజ్ఞప్తి చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన గ్రాంజీ పథకానికి చంద్రబాబు మద్దతు ఇవ్వడం దుర్మార్గమని మండిపడ్డారు. రాష్ట్రం నెత్తిన భారం వేసే గ్రాంజీ పథకానికి మీరు ఎందుకు మద్దతు ఇస్తున్నారని ఆమె సీఎం చంద్రబాబుని ప్రశ్నించారు. అనంతపురం జిల్లా నార్పల మండలం బండ్లపల్లి గ్రామంలో మంద్రేగా పరిరక్షణ యాత్రను సోమవారం సాయంత్రం ఎపి కాంగ్రెస్ అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిల ప్రారంభించారు. బండ్లపల్లి వేదికగా ఉపాధిహామీ పథకాన్ని అమలు చేసిన శిలాఫలకాన్ని కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల పరిశీలించి శ్రామికులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి మాట్లాడుతూ 2006 ఫిబ్రవరి 2వ తేదిన ఉపాధిహామీ పథకాన్ని సోనియాగాంధీ, అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ చేతులు మీదుగా ప్రారంభమైంది. వైఎస్ రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు ప్రజలకు ఏం కావాలో అన్ని పథకాలు అమలు చేశారు. అందులో భాగంగా కరువుకు నిలయమైన అనంతపురం జిల్లా నుంచే దేశంలో తొలిసారిగా ఉపాధిహామీ పథకం అమలు చేసిన ఘనత వైఎస్.రాజశేఖర్‌రెడ్డిదే అన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఉపాధిహామీ పథకం బాగా నడిచిందని అప్పట్లో ఉపాధిహామీ పథకం అంటే గ్రామాల్లో పండుగని ఆమె అభిప్రాయ పడ్డారు. ఇతర రాష్ట్రాలకు, దేశాలకు కాంగ్రెస్ అమలు చేసిన ఈ పథకం ఆదర్శంగా నిలిచిందన్నారు. కేంద్రం ప్రభుత్వం తీసుకొచ్చిన విబి జీరామ్‌జీ పథకాన్ని వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమానికి శ్రీకారం చుట్టిందని ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జెడి శీలం, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై.మధుసూదన్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ముఖ్యులు కోటా సత్యం, దాదాగాంధీ, శంకర్ తదితరులు పాల్గొన్నారు. బండ్లపల్లి గ్రామానికి పెద్ద ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు.

## ఎసిబికి చిక్కిన హెడ్ కానిస్టేబుల్ సుబ్బారావు

పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త: పశ్చిమ గోదావరి జిల్లా తణుకు పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఏసీబీ అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు. చీటింగ్ కేసు వ్యవహారంలో లంచం డిమాండ్ చేసిన హెడ్ కానిస్టేబుల్ సుబ్బారావు రూ.25,000 లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన సంఘటన తణుకు పట్టణంలో సంచలనంగా మారింది. కేసు పరిష్కారం పేరుతో బాధితుడిని భయపెట్టి మొత్తం రూ.25,000 లంచం డిమాండ్ చేసినట్లు సమాచారం. ఏసీబీ అధికారులు పక్కా ప్రణాళికతో మెరుపు దాడి చేసి, లంచం స్వీకరిస్తున్న సమయంలో సుబ్బారావును రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ప్రస్తుతం సుబ్బారావును ఏసీబీ అధికారులు విచారిస్తూ, కేసుకు సంబంధించిన మరిన్ని వివరాలు సేకరిస్తున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పి మాట్లాడుతూ 2025 సంవత్సరంలో బాధితులు జక్కంశెట్టి మావుళ్లేశ్వరరావు ఉద్యోగం ఇప్పిస్తానని తమను మోసం చేసినట్లు కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా కలెక్టర్ ఆదేశాల మేరకు తణుకు టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేశారు. తణుకు పట్టణ సీఐ కొండయ్య నిందితుడు మావుల్లేశ్వరరావు కేసును క్రిమినల్ కేసుగా మారుస్తానని చెప్పినట్లు తనతో హెడ్ కానిస్టేబుల్ సుబ్బారావు బెదిరించినట్లు బాధితుడు మావుళ్ళేశ్వరరావు తెలిపాడన్నారు. చీటింగ్ కేసు తీసివేయడానికి, క్రిమినల్ కేసు పెట్టకుండా ఉండడానికి సిఐకి ఇవ్వాలని హెడ్ కానిస్టేబుల్ సుబ్బారావు తనను 30,000 లంచం అడిగారని, చర్చల ద్వారా 25 వేలకు కుదుర్చుకుని ఏసీబీ అధికారులను ఆశ్రయించినట్లు డిఎస్పి వివరించారు. సీఐ కొండయ్యని కూడా ప్రశ్నిస్తామని సిబిఐ అధికారులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నన్నెవరూ వేధించడం లేదు!

### మమ్మల్ని విడదీయాలని చూస్తున్నారు: విచారణలో మహిళా కమీషన్‌కు సుష్మా వివరణ

చంద్రగిరి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త: నన్నెవరూ వేధించడంలేదని సుష్మా మహిళా కమీషన్ చైర్మన్ రాయపాటి శైలజకు వెళ్ళడించారు. తన కుమార్తె కనిపించడంలేదని గుంటూరుకు చెందిన జాన్సీవాణి రాష్ట్ర మహిళా కమీషన్‌కు ఫిర్యాదు చేశారు. వివరాల్లోకెళితే గుంటూరుకు చెందిన సుష్మా శ్రీనివాస మంగాపురంకు చెందిన మోహన్ ప్రేమించి పెళ్ళి చేసుకున్నారు. బుచ్చినాయుడుపల్లి మోహన్‌రెడ్డి కాలనీలో కాపురం పెట్టారు. ఆ సమయంలో కొంత ఘర్షణలు జరిగినప్పటికీ సర్దుకున్నాయి. అయితే గత డిశంబర్‌లో సుష్మా తన తల్లికి ఫోన్‌చేసి రెండేళ్ళుగా తన భర్త ఇంట్లో బంధించి వేధిస్తున్నట్లు చెప్పిందని అదే నెలలో జాన్సీవాణి మహిళా కమీషన్‌కు చేసిన ఫిర్యాదు మేరకు సోమవారం మహిళా కమీషన్ ఇక్కడికి విచ్చేసి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ రవిప్రకాష్‌రెడ్డి కమీషన్ ఎదుట సుష్మాకు వీడియో కాల్ చేసి విచారణ చేయడంతో తనను ఎవరూ వేధించడం లేదని, తన భర్త నుండి వేరు చేయాలని చూస్తున్నారంటూ వివరణ ఇవ్వడంతో మహిళా కమీషన్ మిన్నకుండిపోయారు. ఈ క్రమంలో జాన్సీవాణి తన కుమార్తె తనతో వాట్సాప్ చాటింగ్ చేస్తూ డబ్బులు పంపాలని కోరిందని వివరించారు. ఆ మేరకు ఇప్పటి వరకు రూ.30 లక్షలు ఫోన్ పే ద్వారా పంపినట్లు తెలిపారు. కాగా వీడియో కాల్ విచారణలో భర్తకు భయపడి ఆ విధంగా చెప్పివుండవచ్చుననీ, సుష్మా మోహన్ దంపతులు ఎక్కడ వున్నారో గుర్తించి ఆ మేరకు వారిని వ్యక్తిగతంగా విచారణ చేయగలితే వాస్తవాలు వెలుగులోకి రాగలవనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతున్నది.

3-2Pg5.qxd:3-2Pg5.qxd 1/1/02 7:26 AM Page 1



# పాక్ నుంచి వలస వచ్చిన కుటుంబీకులకు ఇళ్లు



## ప్రభుత్వానికి సుప్రీంకోర్టు ఆదేశం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:** పాకిస్తాన్ నుంచి వలస వచ్చి, ఇక్కడే ఉండిపోయిన కుటుంబాలకు ప్రభుత్వం ఇండ్లు ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ మేరకు కేంద్రానికి ఆదేశాలు జారీ చేసింది. పాకిస్తాన్ నుంచి కొంతకాలం క్రితం వలస వచ్చిన హిందువులు ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో తాత్కాలికంగా నివాసాలు ఏర్పాటు చేసుకుని జీవిస్తున్నారు. ముఖ్యంగా మజ్నూ కా తిలా ప్రాంతంలోని, సిగ్నేచర్ బ్రిడ్జి వద్ద ఎక్కువగా నివసిస్తున్నారు. అయితే, వీరి నివాసాలను తొలగించేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. ఆక్రమణల పేరుతో తొలగించేందుకు ప్రయత్నిస్తుండటంతో నిత్యం భయంతో బతుకుతున్నారు. ఈ నేపథ్యంలో వీరికి భారత ప్రభుత్వం పౌరసత్వం కల్పించడంతోపాటు, ఇండ్లు మంజూరు చేసేలా ఆదేశించాలని కోరుతూ సుప్రీంలో పిటిషన్లు దాఖలయ్యాయి. దీనిపై విచారణ జరిపిన కోర్టు తాజాగా కీలక ఆదేశాలిచ్చింది. జస్టిస్ ఎంఎం సుందరేశ్, జస్టిస్ ఎన్ కోటేశ్వర్ సింగ్ ఆధ్వర్యంలోని బెంచ్ సోమవారం ఈ వ్యాఖ్యలు చేసింది. పాక్ నుంచి వచ్చిన హిందూ దళితులకు కేవలం భారత పౌరసత్వం ఇస్తే సరిపోదని, గౌరవంగా బతికేలా ఇండ్లు కూడా ఇవ్వాలని కేంద్రాన్ని ఆదేశించింది. అలాగే, ఇతర పునరావాస చర్యలకు కూడా కోర్టు ఆదేశించింది. దీనికి సంబంధించి నాలుగు వారాల్లోగా సమాధానం తెలపాలని సూచించింది. ఆక్రమణల తొలగింపు లేదా అభివృద్ధి పనుల కోసం నివాసాల్ని తొలగిస్తే దళితులు ఇబ్బంది పడతారని కోర్టు అభిప్రాయపడింది. వీరి నివాసాల తొలగింపును ఆపేయాలని సూచించింది. ప్రస్తుతం ఈ ప్రాంతంలో 250 కుటుంబాలు పాక్ నుంచి వచ్చి జీవిస్తున్నాయి. దాదాపు వెయ్యి మంది వరకు ఉంటారని అంచనా. కొన్నేళ్లుగా ఉంటున్న వీరికి సరైన జీవన భద్రత లేకుండా పోయింది.

# ఫాస్టాగ్ వ్యవస్థలో హైవేస్ అథారిటీలో సంస్కరణలు

## వాహన వివరాలు ధృవీకరణ బాధ్యత బ్యాంకులదే..

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 2:** ఫాస్ట్‌ట్యాగ్ విధానంలో జాతీయ రహదారుల ప్రాధికార సంస్థఎన్‌హెచ్ఎఐ ఒక కీలకమైన సంస్కరణలు తెచ్చింది. ఇందులో భాగంగానే ఫాస్టాగ్ యాక్టివేషన్ సమయంలో వాహన వివరాలను ధృవీకరించే పూర్తి బాధ్యతను బ్యాంకులకే అప్పగించింది. ఇప్పటివరకు వాహన యజమానులు అన్ని చెల్లుబాటుఅయ్యే పత్రాలు సమర్పించి ఫాస్ట్‌ట్యాగ్ పొందిన తర్వాత ఈకెవైవి(నోయువర్ వెహికల్) పూర్తి చేసుకోవాల్సి ఉండేది. దాంతో యాక్టివేషన్ ఆలస్యం కావడం, టోల్ ప్లాజాల వద్ద ఇబ్బందులు ఎదురవడం, రిఫండ్స్ నిలిచిపోవడం వంటి సమస్యలు ఎదురయ్యేవి. కొత్త విధానంతో ఫాస్ట్‌ట్యాగ్ జారీ తర్వాత ప్రత్యేకంగా ఈకేవైవీ పూర్తి చేయాల్సిన అవసరం లేదు. బ్యాంకులు ముందుగానే వాహన పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి ధృవీకరిస్తాయి. ఫలితంగాఫాస్టాగ్ జారీ ప్రక్రియ వేగంగా జరుగుతుంది. ఇది లక్షల మంది వాహన వినియోగదారులకు మేలు చేస్తుంది. ఈకేవైవీ సడలింపు కేవలం కొత్తగా జారీ అయ్యే ఫాస్ట్‌ట్యాగ్‌లకు మాత్రమే కాకుండా ఇప్పటికే జారీ చేసిన వాటికి కూడా వర్తిస్తుంది. కాబట్టి ఇకపై కేవైవీ తప్పనిసరి కాదు.

# దేశభక్తులెవరో ప్రజలకు తెలుసు!

## రాహుల్ వ్యాఖ్యలపై లోక్‌సభలో రగడరగడ

### ప్రచురితం కాని పుస్తకాన్ని ప్రస్తావించవద్దన్న రాజ్‌నాథ్, అమిత్ షా

### స్పీకర్ జోక్యం, మైక్ కట్‌చేసిన ఓం బిర్లా

### రాజ్యసభలోనూ గందరగోళం, పలుమార్లు వాయిదా



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:** లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ ప్రసంగిస్తూ, మాజీ సైన్యాధ్యక్షుడు జనరల్ ఎంఎం నరవాణే రాసిన పుస్తకంలోని అంశాలను ప్రస్తావించడం రాజకీయ దుమారానికి దారితీసింది. సభకు పదే పదే అంతరాయం కలిగించింది. సభ నియమాలను ఉటంకిస్తూ, విడుదల కాని పుస్తకం నుండి గాంధీ చదవడంపై రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, కిరణ్ రిజిజుతో సహ సీనియర్ మంత్రులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇదే సమయంలో లోక్‌సభలో విధానపరమైన, ప్రవర్తనా నియమాల నియమం 349(ఐ)ని ప్రస్తావిస్తూ, స్పీకర్ ఓం బిర్లా గాంధీని పుస్తకం నుండి కోట్ చేయవద్దని ఆదేశించారు. అయినప్పటికీ, రాహుల్‌గాంధీ ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ, దాని ఆధారంగా కారవాన్ మ్యాగజైన్ కథనాన్ని ప్రస్తావించడం కొనసాగించారు, దీంతో అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య తీవ్ర వాగ్వివాదానికి దారితీసింది. ఒక సమయంలో, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మాట్లాడుతూ, చైర్ తీర్పును ధిక్కరించే సభ్యులతో ఎలా వ్యవహరించాలో కూడా సభ చర్చించాలని అన్నారు. 349వ నియమం ప్రకారం సభలో సభ్యులు పాటించాల్సిన నిబంధనలు ఉన్నాయి. క్లాజు (ఐ) ప్రకారం సభ వ్యవహారాలకు సంబంధించి తప్ప సభ్యుడు ఏ పుస్తకం, వార్తాపత్రిక లేదా లేఖ చదవకూడదు". పుస్తకం, దాని విషయాల గురించి తాను ప్రస్తావించడం రాష్ట్రపతి ప్రసంగానికి సంబంధించినదని, కాంగ్రెస్ దేశభక్తిని ప్రశ్నిస్తున్న బిజెపి ఎంపీ తేజస్వి సూర్య ఆరోపణలకు ప్రతిస్పందనగా అని గాంధీ వాదించగా, సీనియర్ మంత్రులు తాను ఒక పత్రిక వ్యాసం లేదా ప్రచురించని పుస్తకం నుండి కోట్ చేయలేనని వాదించారు. ఎవరు దేశభక్తులో ఎవరు కాదో ఈ దేశ ప్రజలకు తెలుసని రాహుల్‌గాంధీ అన్నారు, భారతదేశం–చైనా మధ్య 2020 సైనిక ప్రతిష్టంభనకు సంబంధించిన భాగాలను చదవడానికి ప్రయత్నించే ముందు. రాజ్‌నాథ్ సింగ్ అభ్యంతరం వ్యక్తం చేయడంతో మళ్లీ రభస చోటుచేసుకుంది. పుస్తకం ప్రచురించబడిందా అని అడిగారు, ప్రచురించబడని రచన నుండి కోట్ చేయడం సరికాదని వాదించారు. పుస్తకం కాపీని కూడా సమర్పించమని రాహుల్‌గాంధీని రాజ్‌నాథ్ సింగ్ కోరారు. ప్రతిపక్ష నేత తన ప్రసంగం కొనసాగిస్తూ, "భారత భూభాగంలోకి నాలుగు చైనా ట్యాంకులు ప్రవేశించాయి" అని ప్రస్తావించగా, రాజ్‌నాథ్ సింగ్ తన సీటు నుండి లేచి మరోమారు అభ్యంతరం వ్యక్తంచేశారు, దీంతో రాహుల్‌కు అండగా, కె.సి. వేణుగోపాల్ జతకలిశారు. అమిత్ షా జోక్యం చేసుకుంటూ, "పత్రికలు ఏదైనా రాయవచ్చు... పుస్తకం ప్రచురించబడలేదని ఆయన చెబుతున్నారు. పుస్తకం ప్రచురించబడకపోతే, దానిని ఎలా కోట్ చేయవచ్చు?" అని అన్నారు."సభను తప్పు దారి పట్టించ చడానికి ప్రయత్నించవద్దు... ఇక్కడ అనవసర మైన విషయాలు చెప్పకూడదు. అతను ఉటంకిస్తున్న ఈ పుస్తకం ప్రచురించబడలేదు" అని సింగ్ అన్నారు. సభ "నియమాలు, ప్రక్రియ మరియు సంప్రదాయం" ప్రకారం పనిచేస్తుందని బిర్లా రాహుల్ గాంధీకి పదేపదే గుర్తు చేశాడు, కానీ రాహుల్ పుస్తకంలోని ప్రస్తావిస్తూ ప్రసంగించడానికి ప్రయత్నించగా, స్పీకర్ మైక్ కట్ చేశారు. దీంతో సభలో మరోమారు గందరగోళం నెలకొంది. సభను కొద్దిసేపు వాయిదా వేశారు. సభ తిరిగి సమావేశమైనప్పుడు, ఇలాంటి దృశ్యాలు కనిపించినప్పుడు ప్రతిపక్ష నేత మళ్ళీ ఈ అంశాన్ని లేవనెత్తారు. "ఇది జాతీయ భద్రతకు సంబంధించిన విషయం. చైనా దళాలు.. బలగాలు మన బలగాల ముందు ఉన్నాయి. మన బలగాలకు తూర్పు లడఖ్‌లో కైలాష్ శ్రేణి ఉంది.. చైనా దళాలు.." అని రాహుల్ గాంధీ అన్నారు, సింగ్ మరోసారి అభ్యంతరం వ్యక్తం చేశారు.ఒక సభ్యుడు ఒక పాయింట్ ఆఫ్ ఆర్డర్‌ను లేవనెత్తుతున్నాడని షా లేవనెత్తాడు, నిషికాంత్ దూబేను ప్రస్తావిస్తూ, ఆయన రూల్ 349(ఐ)ని ఉదహరించారు. కాంగ్రెస్ హయాంలో సల్మాన్ రష్దీ ది సాటానిక్ వెర్సెస్‌ను నిషేధించిందని, బిజెపి నాయకులు అటల్ బిహారీ వాజ్‌పేయి, ఎల్‌కె అద్వానీ పుస్తకం గురించి చర్చించడానికి అనుమతించలేదని ఎత్తి చూపారు."ఒక పరిమితి ఉంది" అని రిజిజు అభ్యంతరం వ్యక్తం చేశారు. అయినా పరిస్థితిలో మార్పు రాకపోవడంతో సభ రేపటికి వాయిదా పడింది. రాజ్యసభలో రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానాన్ని నామినేటెడ్ సభ్యుడు, బిజెపి నాయకుడు సి. సదానందన్ మాస్టర్ ప్రవేశపెట్టడంతో ప్రతిపక్ష సభ్యుల నుండి, ముఖ్యంగా సిపిఐ(ఎం) సభ్యుల నుండి తీవ్ర నిరసన వ్యక్తమైంది. 1994లో రాజకీయ ప్రేరేపిత దాడిలో రెండు కాళ్లను కోల్పోయిన కేరళకు చెందిన మాజీ ఉపాధ్యాయుడు,ఆర్ఎస్ఎస్ కార్యకర్త అయిన మాస్టర్, సభలో కూర్చున్నప్పుడు తన కృత్రిమ అవయవాలను తన పక్కన ఉన్న టేబుల్‌పై ఉంచారు. సిపిఐ(ఎం) ఎంపి జాన్ బ్రిట్టాస్ వెంటనే సభలో కృత్రిమ అవయవాల ప్రదర్శనను వ్యతిరేకిస్తూ, వస్తువులను ప్రదర్శించకూడదనే నియమాలను ఉటంకిస్తూ ఒక పాయింట్ ఆఫ్ ఆర్డర్‌ను లేవనెత్తారు. చైర్మన్ ఆందోళనను అంగీకరించారు. వాటిని తొలగించమని సభ్యుడిని ఆదేశిస్తానని సూచించారు, కానీ "మీరు (మిస్టర్ బ్రిట్టాస్) సభలో ప్లకార్డులు ప్రదర్శిస్తున్నప్పుడు కఠినతను పాటించాలన్నారు.

# బీహార్‌లో 150కి పైగా కాకులు మృతి



**పాట్నా, ఫిబ్రవరి 2:** బీహార్‌లోని నౌగాచియా ప్రాంతంలో సుమారు 150కుపైగా కాకులు మరణించడంతో నామూనాలు సేకరించి ల్యాబ్స్‌కు పంపారు. బర్డ్ ఫ్లూ కారణంగా ఆ కాకుల చనిపోయినట్లు నిర్ధారణ అయింది. దీంతో జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. స్థానికులకు హెచ్చరికలు జారీ చేసింది. బీహార్‌లోని భాగల్పూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. గతనెల 11న నౌగాచియా సబ్‌డివిజన్‌లో మార్నింగ్ వాకింగ్‌కు వెళ్లిన వారు వందలాది కాకులు మరణించడాన్ని గమనించారు. ఇతర పక్షులు కూడా అలాంటి స్థితిలో ఉండటం చూశారు. ఆందోళన చెందిన స్థానికులు అధికారులకు సమాచారం ఇచ్చారు. అటవీ శాఖ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మరణించిన పక్షులను సురక్షితంగా తొలగించారు. అటవీ, పశుసంవర్ధక శాఖల సంయుక్త బృందం కలిసి సీరం నమూనాలు సేకరించారు. పరీక్ష కోసం పాట్నా, భోపాల్‌లోని ఉన్నత స్థాయి ప్రయోగశాలలకు పంపారు. బర్డ్ ఫ్లూ వైరస్ కారణంగా ఆ కాకులు మరణించినట్లు నిర్ధారణ అయ్యింది. మరోవైపు భాగల్పూర్ జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. ప్రభావిత జోన్ పరిధిలోని 10 కిలోమీటర్ల వరకు శానిటైజేషన్ డ్రైవ్ చేపట్టింది. చుట్టుపక్కల ప్రాంతంలోని కోళ్ల ఫారాల నుంచి నమూనాలను సేకరిస్తున్నారు. బర్డ్ ఫ్లూపై నిఘా, పర్యవేక్షణను ముమ్మరం చేశారు. అయితే ప్రజలు ఆందోళన చెందవద్దని అధికారులు తెలిపారు.

**బర్డ్‌ఫ్లూ అనుమానంతో పరీక్షలకు పంపిన నమూనాలు**

అనారోగ్యం చెందిన లేదా మరణించిన పక్షులను తాకవద్దని సూచించారు. పక్షుల మరణాలు గుర్తించిన వెంటనే సమాచారం ఇవ్వాలని కోరారు. బర్డ్ ఫ్లూపై అప్రమత్తంగా ఉండాలని సూచనలు జారీ చేశారు.

# ఆర్మీజవాన్‌ను కారు బాయ్‌నెట్‌పై కిలోమీటరు ఈడ్చుకెళ్లిన దుండగులు!

**భోపాల్,ఫిబ్రవరి 2:** రిటైర్డ్ ఆర్మీ జవాన్‌ను కారు బానెట్‌పై డ్రైవర్ ఈడ్చుకెళ్లాడు. గాయపడిన రిటైర్డ్ ఆర్మీ జవాన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్‌లో ఈ సంఘటన జరిగింది. ఆదిత్య పురంలోని గణేష్ కాలనీలో రిటైర్డ్ సైనికుడు కళ్యాణ్ కిషోర్ కాంత్ శర్మ నివసిస్తున్నారు. ముందురోజు రాత్రి 11 గంటల సమయంలో తన బంధువుతో కలిసి బయట డిన్నర్ తర్వాత కారులో ఇంటికి తిరిగి వెళ్తున్నారు. భిండ్ రోడ్డులోని రద్దీగా ఉండే ఆదిత్య హోటల్ సమీపంలో రిటైర్డ్ జవాన్ కళ్యాణ్ కిషోర్ కాంత్ కారు మరో కారును స్వల్పంగా రాసుకున్నది. అందులో ఉన్న ఇద్దరు వ్యక్తులు ఆయనను తిట్టారు. గొడవకు దిగడంతో పాటు మాజీ జవాన్, ఆయన బంధువును కొట్టారు. మరోవైపు ఇది చూసి జనం గుమిగూడారు. దీంతో అక్కడి నుంచి కారులో పారిపోయేందుకు ఆ వ్యక్తులు సిద్ధమవ్వగా అడ్డుకునేందుకు కళ్యాణ్ కిషోర్ కాంత్ ప్రయత్నించారు. కారు ముందు ఆయన నిల్చొని ఉన్నప్పటికీ ముందుకు దూకించారు. అయితే అదుపుతప్పిన మాజీ జవాన్ ఆ కారు బానెట్‌పై పడ్డారు. దానిని గట్టిగా పట్టుకుని ప్రమాదకరంగా వేలాడారు. అయినప్పటికీ కారును వారు ఆపలేదు. సుమారు కిలోమీటరు దూరం వరకు అలాగే ఈడ్చుకెళ్లారు. ఆ తర్వాత సడన్ బ్రేక్ వేయడంతో మాజీ జవాన్ కళ్యాణ్ కిషోర్ కాంత్ రోడ్డుపై పడ్డారు. కారులోని వ్యక్తులు అక్కడి నుంచి పారిపోయారు. తీవ్రంగా గాయపడిన రిటైర్డ్ ఆర్మీ జవాన్ కళ్యాణ్ కిషోర్ కాంత్ వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేశారు. సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలించారు. ఆ కారును స్వాధీనం చేసుకున్నారు. ఒక నిందితుడ్ని అరెస్ట్ చేశారు. మరో నిందితుడి కోసం వెతుకుతున్నట్లు పోలీస్ అధికారి తెలిపారు. రిటైర్డ్ ఆర్మీ జవాన్‌ను కారు బానెట్‌పై ఈడ్చుకెళ్లిన వీడియో క్లిప్ వైరల్ అయ్యింది.

# జమ్ముకాశ్మీర్‌లో భూకంపం - రిక్టర్‌స్కేలుపై 4.8గా గుర్తింపు

**శ్రీనగర్, ఫిబ్రవరి 2:** జమ్ముకశ్మీర్‌లో సోమవారం ఉదయం భూప్రకంపనలు చోటుచేసుకున్నాయి. ప్రాథమిక సమాచారం మేరకు ఈ తీవ్రత రిక్టర్ స్కేలుపై 4.8గా నమోదైంది. ఈ ఉదయం గం.5:35 ప్రాంతంలో భూప్రకంపనలు సంభవించాయి. ఒక్కసారిగా భూమి కంపించడంతో జనం భయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. బుద్గామ్ జిల్లాలో 33.9 డిగ్రీస్ నార్త్.. 74.76 డిగ్రీస్ ఈస్ట్ కోఆర్డినేట్స్ వద్ద 10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రాన్ని గుర్తించినట్లు జర్మన్ రీసెర్చ్ సెంటర్ ఫర్ జియోసైన్స్(జీఎఫ్‌జెడ్) తెలిపింది. భూకంపం సంభవించిన సమయంలో ఎపిక్ సెంటర్ ప్రాంతంలో మేఘాలు కమ్మేశాయి. ఉష్ణోగ్రత మైనస్ 0.9 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోయింది. తేమ శాతం 95 శాతంగా ఉండగా, పశ్చిమ దిశగా సెకనుకు 1 మీటరు వేగంతో తేలికపాటి గాలి వీచింది. భూప్రకంపనల కారణంగా 4 కిలోమీటర్ల దూరంలో ఉన్న చారర్ ఐ షరీఫ్, 13 కిలోమీటర్ల దూరంలో ఉన్న పుల్వామా, 21 కిలోమీటర్ల దూరంలో ఉన్న శ్రీనగర్, సోపియాన్‌లో భూమి కంపించింది. నిపుణుల అంచనాల ప్రకారం.. ఈ భూప్రకంపనల వల్ల విడుదలైన భూకంప శక్తి సుమారు 12 రెట్లు ఎక్కువ ఉన్నట్లు అంచనా. సుమారు 278 మెగావాట్ అవర్స్ లేదా 239 టన్నుల టిఎన్‌టి పేలుడుశక్తికి సమానంగా ఈ ప్రకంపనలున్నాయి. ఈ విద్యుత్‌అయస్కాంతశక్తి స్థాయి సహజంగా ప్రజలను నిద్రలేపేస్థాయిలో ఉండటంతోపాటు వారిన భయాందోళనలకు గురిచేస్తుంది. నేషనల్ సీస్మాలజీ సెంటర్‌ప్రకారం సోమవారంఉదయం అండమాన్ నికోబార్ దీవుల్లోను భూప్రకంపనలు సంభవించాయి. తెల్లవారుఝామున 3.31 గంటలప్రాంతంలో కంపించడంతో రిక్టర్‌స్కేలుపై 4.6గా నమోదయింది. నికోబార్ ప్రాంతంలో పదికిలోమీటర్ల లోతున ఈ భూకంపం కేంద్రీకృతం అయినట్లు సీస్మాలజీ అధికారులు తెలిపారు.



# పాక్‌భద్రతా దళాలపై ఫిదాయీల దాడులు

## 200 మందిని మట్టుబెట్టినట్లు బలోచ్ ప్రకటన

**క్వెట్టా, ఫిబ్రవరి 2:** పాక్ భద్రతా దళాలు ఇపుడు వణికిపోతున్నాయి. పరేషన్ హెరోఫ్ పదం పేరుచెపితేనే కలవరపడుతున్నారు. ఈ దాడుల్లో అత్యంత భయానకమైన అంశం ఏమిటంటే తొలిసారిగా మహిళా ఫిదాయిన్లు ఆత్మాహుతి బాంబర్లు ముందుండి దాడులు చేయడం. ఈ భారీ ఆపరేషన్‌లో సుమారు 200 మంది పాక్ సైనికులను మట్టుబెట్టినట్లు బీఎల్ఏ సంచలన ప్రకటన చేసింది.బీఎల్ఏకి చెందిన అత్యంత ప్రమాదకరమైన "మజీద్ బ్రిగేడ్"ఈ దాడులకు నాయకత్వం వహించింది. శక్తిమంతమైన ఐఈడీ పేలుళ్లు, ఆత్మాహుతి దాడులతో పాక్ సైనిక స్థావరాలను ఛిన్నాభిన్నం చేశారు. ఈ ఆపరేషన్‌లో 11 మంది మహిళా ఫిదాయిన్లు తమను తాము పేల్చుకుని పాక్ సైన్యానికి భారీ నష్టం చేకూర్చినట్లు తెలుస్తోంది. పాక్ సైన్యానికి చుక్కలు చూపించిన ఈ పోరులో తమ యోధులు కూడా ప్రాణాలు కోల్పోయారని బీఎల్ఏ ప్రకటించింది. మరణించిన 18 మందిలో 11 మంది మజీద్ బ్రిగేడ్ ఆత్మాహుతి సభ్యులు కాగా, మిగిలిన వారు ఫతే స్క్వాడ్ మరియు ఎస్టీఓఎస్ విభాగానికి చెందిన వారని వెల్లడించింది. దశాబ్దాలుగా సాగుతున్న బలూచ్ పోరాటంలో మహిళలు ఇలా ప్రత్యక్షంగా ఆత్మాహుతి దాడులకు దిగడం పాక్ రక్షణ విభాగాన్ని ఆందోళనలో పడేసింది.

# డొనాల్డ్ ట్రంప్ సంస్థకు కనకవర్షం



## అధ్యక్షుడి కుటుంబంతో స్పైషేక్ డీల్!

**వాషింగ్టన్, ఫిబ్రవరి 2:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ క్రిప్టో కరెన్సీకి ప్రాధాన్యం ఇస్తున్న సంగతి తెలిసిందే. ఆయన రెండోసారి బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆ కరెన్సీ విలువ దూసుకెళ్లింది కూడా. ఆ వ్యాపారంలో ట్రంప్ కుటుంబానికి కనకవర్షం కురుస్తోంది. ఇప్పటికే పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసిం మునీర్‌తో డీల్ కుదుర్చుకోగా.. యుఎఇతో జరిగిన ఒప్పందం గురించి తాజాగా వెల్లడైంది. సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. 2025లో ట్రంప్ ప్రమాణస్వీకారానికి ముందు వరల్డ్ లిబర్టీ ఫైనాన్షియల్ సంస్థతో యుఎఇలోని అబుదాబీ రాజ కుటుంబానికి చెందిన షేక్ తహనూన్ బిన్ జయేద్ అల్ నహ్యాన్ ప్రతినిధులు ఒప్పందం చేసుకున్నారు. 500 మిలియన్ డాలర్లతో 49 శాతం వాటా కొనుగోలు చేశారని ఆ కథనాలు వెల్లడించాయి. కొనుగోలుదారులు సగం ముందస్తుగా చెల్లిస్తారు. అందులో ట్రంప్ కుటుంబసభ్యులకు 187 మిలియన్ల డాలర్లు వెళ్తాయి. ఈ డీల్‌పై అధ్యక్షుడి కుమారుడు ఎరిక్ ట్రంప్ కూడా సంతకం చేశారు. ఈ ఒప్పందం కారణంగా అమెరికా నుంచి యుఎఇకి ఎఐ హార్డ్‌వేర్ అందనుంది. అంతకుముందు జోబైడెన్ హయాంలో దీనికోసం ప్రయత్నించినా వీలు కాలేదు. స్పై షేక్‌గా పేరుపొందిన షేక్ తహనూన్.. యుఎఇ అధ్యక్షుడి సోదరుడు. అలాగే జాతీయ భద్రతా సలహాదారు. ప్రభుత్వానికి చెందిన వెల్త్‌ఫండ్‌కుకు అధిపతి కూడా. డొనాల్డ్ ట్రంప్ కుమారులు ఎరిక్, డొనాల్డ్ జూనియర్, అల్లుడు జేరెడ్ కుష్నర్‌లు కలిసి 2024లో వరల్డ్ లిబర్టీ ఫైనాన్షియల్ సంస్థను ప్రారంభించారు. దీంతోపాటు ఎరిక్, డొనాల్డ్ జూనియర్‌లు అమెరికన్ బిట్ కాయిన్ ఇన్‌కార్పొరేటెడ్ పేరిట ఓ బిట్‌కాయిన్ మైనింగ్ కంపెనీని ఏర్పాటు చేశారు. వరల్డ్ లిబర్టీ ఫైనాన్షియల్ ప్రతినిధులు గత యేడాది ఏప్రిల్‌లో పాక్‌కు వచ్చి ఆర్మీ చీఫ్ ఆసిం మునీర్ సమక్షంలో 'పాకిస్థాన్ క్రిప్టో కౌన్సిల్‌'తో ఒప్పందం చేసుకున్నారు.

# శబరిమలైలో చిత్రం షూటింగ్‌పై విజిలెన్స్ నివేదిక



## నిబంధనలు ఉల్లంఘించి షూటింగ్ జరిగిందని వెల్లడి

**పతనంతిట్ట,ఫిబ్రవరి 1:** ప్రముఖ పుణ్యక్షేత్రం శబరిమలలో మరో వివాదం రాజుకుంది. ఇప్పటికే బంగారం చోరీ కేసు ఆరోపణలతో వార్తల్లో ఉన్న ఈ ఆలయంలో, ఇప్పుడు నిబంధనలకు విరుద్ధంగా సినిమా షూటింగ్ జరిపినట్లు దేవస్వోం విజిలెన్స్ విచారణలో వెల్లడైంది. పవిత్ర సన్నిధానం పరిసరాల్లో ఆంక్షలు ఉల్లంఘించి చిత్రీకరణ జరిపినట్లు తేలింది. దేవస్వం విజిలెన్స్ ఎస్పీ సునీల్ కుమార్ సమర్పించిన నివేదిక ప్రకారం, ఒక సినిమా చిత్రీకరణను పంపానది పరిసరాలతో పాటు ఇతర ప్రాంతాల్లో పలు రోజుల పాటు నిర్వహించారు. అత్యంత పవిత్రమైన మకరవిళక్కు రోజున సైతం శబరిమల ఆలయ సముదాయానికి సమీపంలోని ఒక కొండపై చిత్రీకరణ జరిపినట్లు నివేదిక స్పష్టం చేసింది. సన్నిధానంలో ఎలాంటి షూటింగ్ జరపలేదని చిత్ర దర్శకుడు అనురాజ్ మనోహర్ గతంలో చేసిన వాదనలను ఈ నివేదిక తోసిపుచ్చింది. ఈ చిత్రీకరణపైఇప్పటికే దర్శకుడిపై కేసు నమోదైంది. ఆంక్షలు ఉన్న ప్రాంతాల్లో చిత్రీకరణ జరిగినప్పటికీ, దీనికి పోలీసుల నుంచి ఎలాంటి అనుమతి పొందినట్లు విజిలెన్స్ నివేదికలో ప్రస్తావన లేకపోవడం గమనార్హం. షూటింగ్‌కు సంబంధించిన వీడియో ఆధారాలతో కూడిన ఈ నివేదికను ట్రావెన్‌కోర్ దేవస్వం బోర్డు (టీడీబీ) అధ్యక్షుడు కె. జయకుమార్‌కు అందజేశారు. ఈ నివేదిక ఆధారంగా తదుపరి చర్యల కోసం బోర్డు న్యాయ నిపుణుల సలహాను కోరింది. చిత్రీకరణ సమయంలో జరిగిన ఉల్లంఘనలను గుర్తించి, సమగ్ర నివేదిక ఇవ్వాలని న్యాయ విభాగాన్ని అధ్యక్షుడు ఆదేశించారు. న్యాయసలహా అందిన తర్వాతే బాధ్యులపై పరిపాలనాపరమైన లేదా చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉంది. మండలమకరవిళక్కు యాత్ర సమయంలో భక్తుల రద్దీ, ఆలయ పవిత్రత దృష్ట్యా కఠినమైన నియమాలు అమల్లో ఉండగా ఈ ఘటన జరగడం వివాదాన్ని మరింత పెంచింది.

# సంక్షిప్తంగా..

## చైనాలో నలుగురికి మరణశిక్ష



**బీజింగ్, ఫిబ్రవరి 2:** చైనాలో మరో నలుగురికి మరణశిక్ష అమలైంది. మయన్మార్ కేంద్రంగా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న గ్యాంగ్‌ల్లోని సభ్యులకు ఈ శిక్షను అమలుచేసినట్లు షెంజెన్ ఇంటర్మీడియెట్ పీపుల్స్ కోర్టు వెల్లడించింది. హత్యలు, టెలికాం మోసం, డ్రగ్ ట్రాఫికింగ్‌తోపాటు ఆరుగురు చైనీయుల మరణానికి కారణమైనట్లు తేలడంతో గతేడాది కోర్టు ఈ శిక్ష విధించింది. ఆన్‌లైన్ మోసాలతోపాటు వివిధ కేసులు ఎదుర్కొంటున్న గ్యాంగ్‌లపై చైనా కొంతకాలంగా తీవ్ర చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా మయన్మార్‌కు చెందిన 11 మంది సభ్యుల నేర ముఠాకు మరణశిణను అముల చేసినట్లు ఇటీవల స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి.

## దలైలామాకు గ్రామీ అవార్డు.. తీవ్రంగా ఖండించిన చైనా



**బీజింగ్, ఫిబ్రవరి 2:** టిబెట్ బౌద్ధమత గురువు దలైలామాకు గ్రామీ అవార్డు ఇవ్వడాన్ని చైనా తీవ్రంగా ఖండించింది. ఆయన ఈ గుర్తింపును ఉపయోగించుకుని చైనా వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడటాన్ని వ్యతిరేకిస్తున్నట్లు పేర్కొంది. బెస్ట్ ఆడియో బుక్, నెరేషన్ అండ్ స్టోరీటెల్లింగ్ రికార్డింగ్ జాబితాలో దలైలామా ఈ అవార్డును సొంతం చేసుకున్నారు. 90 యేళ్ల వయసులో తొలి గ్రామీ అవార్డును అందుకుని అందరి దృష్టినీ ఆకర్షించారు. ఈ వ్యవహారంపై చైనా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి లిన్ జియాన్ ఓ మీడియా సమావేశంలో స్పందించారు. ఆయన పూర్తిగా ఆధ్యాత్మికపరమైన వ్యక్తి కాదని ఆరోపించారు. మతం ముసుగులో చైనా వ్యతిరేక వేర్పాటువాద కార్యకలాపాలకు పాల్పడుతున్న రాజకీయ ప్రవాసి అని పేర్కొన్నారు.

## బంగ్లా మాజీ ప్రధాని షేక్ హాసీనాకు పదేళ్ల జైలుశిక్ష



**ఢాకా, ఫిబ్రవరి 2:** బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హాసీనాకు పదేళ్ల జైలు ఖరారు చేశారు. ఆమె మేనల్లుడు రద్వాన్ ముజిబ్ సిద్దిక్, మేనకోడళ్లు తులిప్ రిజ్వానా సిద్దిక్, అజ్మినా సిద్దిక్‌లకు కూడా రెండు వేర్వేరు అవినీతి కేసుల్లో శిక్ష పడింది. రాజుక్ న్యూటౌన్ ప్రాజెక్టుకు సంబంధం ఉన్న ప్లాట్ల కేటాయింపులో అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసులో అవినీతి జరిగినట్లు షేక్ హాసీనాతోపాటు ఆమె బంధువులపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఢాకాలోని కోర్టు–4కు చెందిన ప్రత్యేక జడ్జి రాబిల్ ఆలమ్ సోమవారం ఆ కేసులో తీర్పును వెలువరించారు. ఒక్కొక్క కేసులో అయిదేళ్ల చొప్పున, మొత్తంగా హాసీనాకు పదేళ్ల జైలుశిక్ష ఖరారు చేశారు. తులిప్ సిద్దిక్‌కు నాలుగేళ్లు, ఇక హాసీనా మేనకోడళ్లకు ఒక్కొక్కరికి ఏడేళ్ల శిక్షను వేశారు.

## రష్యా దాడిలో 15 మంది ఉక్రెయిన్ పౌరుల మృతి

**క్వీవ్, ఫిబ్రవరి 2:** యుద్ధాన్ని ముగించేందుకు చర్చలు జరుగుతున్నప్పటికీ ఉక్రెయిన్‌పై రష్యా దాడులు కొనసాగుతున్నాయి. తాజాగా నిప్రో నగరంపై రష్యా డ్రోన్ దాడి జరిపింది. ఈ దాడిలో బస్సులో ప్రయాణిస్తున్న 15 మంది ప్రాణాలు కోల్పోగా మరో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. మృతులంతా గని కార్మికులేనని అధికారులు గుర్తించారు. దాడికి గురైన బస్సు తమ సంస్థకు చెందినదేనని ఉక్రెయిన్‌లో అతిపెద్ద విద్యుత్ ఉత్పత్తి సంస్థ డీటీఈకే వెల్లడించింది. నిప్రోపెట్రోవ్స్క్ ప్రాంతంలోని డీటీఈకే గనులను లక్ష్యంగా చేసుకుని రష్యా పెద్దఎత్తున దాడులకు పాల్పడిందని సంస్థ ఆరోపించింది. షిఫ్ట్ ముగించుకుని ఇంటికి వెళ్తున్న సమయంలో కార్మికుల బస్సుపై డ్రోన్ దాడి జరిగినట్లు తెలిపింది.

## బడ్జెట్‌లో కేరళకు అన్యాయం అంటూ ఎంపిల నిరసన

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:** కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ ఆదివారం లోక్‌సభలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై కేరళకు చెందిన ప్రతిపక్ష ఎంపీలు నిరసన వ్యక్తంచేశారు. సోమవారం పార్లమెంట్ ఆవరణలో నిరసనకు దిగారు. కేంద్ర బడ్జెట్ పూర్తిగా కేరళ వ్యతిరేక బడ్జెట్ అని మండిపడ్డారు. బడ్జెట్‌లో కేరళకు అన్యాయం జరిగిందని, బడ్జెట్‌లో కేరళ పేరు కూడా ప్రస్తావించకపోవడం దారుణమని అన్నారు. కేరళకు ఆయుర్వేద యూనివర్సిటీ కేటాయిస్తారని ఆశించామని, కేంద్ర మంత్రి ఆయుర్వేద యూనివర్సిటీని స్థాపించనున్నట్లు ప్రకటించినా, అది ఎక్కడ అనే విషయం మాత్రం వెల్లడించలేదని అన్నారు.

3-2P□g6exHMNWJQE.qxd:3-2P□g6exHMNWJQE.qxd 1/1/02 7:27 AM Page 1





# పోలవరం ప్రాజెక్టుకు అడ్వాన్సుగా రూ.3,320 కోట్లు

● రాజధాని అమరావతికి రూ.1,561 కోట్లు ● కేంద్ర బడ్జెట్‌లో నిధుల కేటాయింపు
● రవాణా, పర్యాటకరంగాలకు ఊతం ● పల్లె ప్రగతికి భారీగా నిధులు మంజూరు

విజయవాడ, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త ప్రతినిధి: పోలవరం జాతీయ ప్రాజెక్టుకు వచ్చే 2026-27 ఆర్థిక సంవత్సరంలో కేంద్ర బడ్జెట్‌లో ముందస్తు చెల్లింపు( అడ్వాన్సు గా)కింద రూ.3,320 కోట్లు కేటాయించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వచ్చిన మూడు కేంద్ర బడ్జెట్లలోనూ కలిపి పోలవరం ప్రాజెక్టుకు ఇచ్చిన నిధులు రూ.11,850 కోట్లు. ఈ నిధులన్నీ కేంద్రం ప్రాజెక్టుకు అడ్వాన్సుగా కేటాయించినవే. అంటే పనులు చేయక ముందే రాష్ట్ర సింగిల్ నోడల్ ఖాతాకు కేంద్రం నిధులు బదిలీ చేస్తోంది. 2025-26లో రూ.5,936 కోట్లు కేటాయించింది. ఇందులో 2024-25, 2025-26 ఆర్థిక సంవత్సరాల్లో రాష్ట్రం రూ.4,318.96 కోట్లు ఖర్చు చేసింది. అడ్వాన్సుగా ఇచ్చిన నిధుల్లో 80శాతం ఖర్చు చేశారు. అయినప్పటికీ మూడో విడత అడ్వాన్సు నిధులు విడుదల చేయాలంటూ పోలవరం ప్రాజెక్టు అధికారులు జనవరిలో కేంద్రానికి ప్రతిపాదనలు పంపారు. అవి ఈ నెలలో రానున్నాయి. 2024-25లో కేంద్రం అడ్వాన్సుగా ఇచ్చిన రూ.5,512.40 కోట్లనే రాష్ట్రం వినియోగించడంతో గత బడ్జెట్‌లో కేటాయించిన 5,936 కోట్ల అవసరం పడలేదు. దీంతో ఆ కేటాయింపును రూ.3,017.40 కోట్లకు కేంద్రం తాజాగా సవరించింది. దీనిలో ప్రస్తుతం రూ.1,500 కోట్లు ఇచ్చి, అవి ఖర్చు చేసిన వెంటనే మరో రూ.1,500 కోట్లు ఇస్తామని చెబుతోంది. 2026-27 బడ్జెట్‌లో రూ.3,320కోట్లు కేటాయింపు చూపారు. తాజా కేటాయింపులతో పోలవరం ప్రాజెక్టుకు తొలి దశలో +41.15 మీటర్ల ఎత్తుకు నీళ్ల నిలబెట్టేలా పునరావాసం, పూర్తిస్థాయి ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన నిధులు ఇచ్చినట్లవుతుంది. తొలిదశలో ప్రాజెక్టును పూర్తి చేసేందుకు అవసరమైన రూ.12,157 కోట్లు కేంద్రం 2024జూన్ తర్వాత మంజూరు చేసింది. తాజా బడ్జెట్ కేటాయింపులు కూడా కలిపి ఇంతవరకు రూ.11,850 కోట్లు ఇచ్చినట్లవుతుంది. తొలి దశకు ఇక కేంద్రం కేటాయించాల్సింది కేవలం రూ.306 కోట్లే.

**రాజధాని అమరావతికి రూ.1,561 కోట్లు**

కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి ప్రాధాన్యం లభించింది. రాజధాని అమరావతి నిర్మాణానికి కేంద్ర బడ్జెట్‌లో రూ.1561 కోట్లు కేటాయించారు. ఇందులో ఏడీబీ నుంచి రూ.1128.91 కోట్లు, ప్రపంచ బ్యాంకు సంస్థ ఐబీఆర్‌డీ నుంచి రూ. 432.09 కోట్లు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి, రాజధాని నిర్మాణాన్ని పట్టాలెక్కించిన కొన్ని నెలలకే ఏడీబీ, ప్రపంచబ్యాంకు సంయుక్తంగా రూ.15 వేల కోట్ల రుణం మంజూరు చేశాయి. వాటిలో ఆ బ్యాంకులు ఇవ్వనున్న రూ.13,500 కోట్లు కాగా కేంద్రం మ్యాచింగ్ గ్రాంట్‌గా రూ.1500 కోట్లు సమకూర్చనుంది. కేంద్రం ఇచ్చే రూ.1500 కోట్లలో 750 కోట్లు ఇప్పటికే విడుదల అయ్యాయి. ఇవే కాకుండా రాష్ట్ర పర్యాటక రంగానికి ప్రోత్సాహమిచ్చేలా అరకులో ట్రెక్కింగ్, హైకింగ్ మార్గాలు ఏర్పాటు చేస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి అభివృద్ధి చేయనున్నట్లు బడ్జెట్లో తెలిపింది. పులికాట్ సరస్సులో పక్షుల్ని మరింత దగ్గర్నుంచి వీక్షించేందుకు వీలుగా బర్డ్ వాచింగ్ ట్రైల్స్‌కు ప్రాధాన్యం కల్పించనుంది. గ్రామీణ రహదారుల ప్రాజెక్టుకు ఏఐఐబీ నుంచి రూ.500.99 కోట్లు, ఏపీ సహజ వ్యవసాయ సాగు ప్రాజెక్టు కోసం జీఐకా నుంచి రూ.155.32 కోట్లు. రహదారులు, వంతెనల పునర్నిర్మాణ ప్రాజెక్టు కోసం ఎన్‌డీబీ నుంచి రూ.350 కోట్ల నిధులు రానున్నాయి. కేంద్ర నౌకాయాన శాఖ నుంచి విశాఖపట్నం పోర్టు ట్రస్టుకు రూ.450 కోట్లు కేటాయించారు. ఇందులో రూ.250 కోట్లు అంతర్గత వనరుల నుంచి, రూ.200 కోట్లు ఇతర మార్గాల నుంచి సమకూరుస్తారు. గత ఏడాది కేటాయించిన రూ. 730 కోట్లతో పోలిస్తే ఇది తక్కువే! రాజధాని అమరావతి నిర్మాణానికి కేంద్ర బడ్జెట్‌లో రూ.1,561 కోట్లు కేటాయించారు. కీలక ప్రాజెక్టులైన పోలవరానికి నిధులు కేటాయించారు. 2025-26 బడ్జెట్లో పోలవరం ప్రాజెక్టుకు రూ. 5,936 కోట్లు కేటాయించినా అందాక సవరించి రూ. 3,017.20 కోట్లకు తగ్గించారు. 202627 బడ్జెట్లో రూ.3,320.39 కోట్లు కేటాయించారు.

## రాష్ట్రాన్ని రావణకాష్టంలా మార్చొద్దు

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య**



విజయవాడ, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రాన్ని రావణకాష్టంలా మార్చొద్దని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. ప్రజా సమస్యలను పక్కదారి పట్టించే విధంగా టిడిపి, వైసిపి పార్టీలు పరస్పర దూషణలు, దాడులకు తెగబడుతున్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చంద్రబాబు నాయుడు, వైఎస్ జగన్మోహన్ రెడ్డి, పవన్ కళ్యాణ్, నారా లోకేష్ సొత్తుకాదన్నారు. ప్రజలు ఇచ్చినది అధికారం, ప్రతిపక్షాలు గ్రహించాలని గుజ్జుల ఈశ్వరయ్య టిడిపి, వైసిపికి హితవు పలికారు.. ఈ మేరకు ఈశ్వరయ్య నేడొక ప్రకటన విడుదల చేశారు. మహనీయులు పరిపాలించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పేరును మచ్చతెచ్చే విధంగా ఏపీలో నాటకీయ పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఇటీవల జరిగిన ఘటనలు చూస్తుంటే ప్రజాస్వామ్యం తలదించుకునే పరిస్థితి ఏర్పడుతోంది. ప్రజా సమస్యల్ని గాలికొదిలేసి కనీస అవగాహన లేకుండా తిరుపతి లడ్డూ వంటి ఆధ్యాత్మిక అంశాన్ని రాజకీయ అస్త్రంగా మార్చి, పరస్పర దూషణలకు పాల్పడడం ఆయా నేతల అవివేకానికి నిదర్శనమని మండిపడ్డారు. రాజకీయాల్లో హుందాతనంగా వ్యవహరించాల్సి ఉండిపోయి వ్యక్తిగత దూషణలు, మహిళలను అవమానకరంగా మాట్లాడడం, పగ ప్రతీకారాలు, దాడులు, ప్రతి దాడులకు ఆస్కారమివ్వడం విచారకరమన్నారు.

## కేంద్ర బడ్జెట్‌లో ఎపికి తీవ్ర అన్యాయం

**రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల**



విజయవాడ, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త ప్రతినిధి: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు తీవ్ర అన్యాయం జరిగిందని ఎపి కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆరోపించారు. ఎన్డీయే ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక భాగస్వామిగా ఉన్నప్పటికీ, రాష్ట్ర ప్రయోజనాలు కాపాడటంలో విఫలమయ్యారని, 50 లక్షల కోట్ల రూపాయల భారీ బడ్జెట్‌లో ఎపికి లభించింది గుండు సున్నా అని ఆమె విమర్శించారు. ఇది ఐదు కోట్ల ఆంధ్రులను దగా చేసిన బడ్జెట్ అని, రాష్ట్ర ఆత్మగౌరవాన్ని కేంద్రం అణగదొక్కిందని ఆరోపించారు. ఈ బడ్జెట్‌పై ఆమె తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. "విభజన హామీలలో ఒక్కదానికీ దిక్కులేదు. ప్రత్యేక హోదా ఊసే లేదు. వెనకబడిన ఉత్తరాంధ్రకు, రాయలసీమకు ఎలాంటి భరోసా ఇవ్వలేదు. రాష్ట్ర జీవనాడి పోలవరానికి నిధులు కేటాయించకుండా జీవం తీశారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌పై కనికరం చూపలేదు, కడప స్టీల్ ప్లాంట్ వైపు కన్నెత్తి చూడలేదు. మెట్రో రైలు, పారిశ్రామిక కారిడార్ల ప్రస్తావనే లేదు" అని షర్మిల దుయ్యబట్టారు.

## చంద్రబాబుకు జగన్ క్షమాపణ చెప్పాలి

**టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య**



విజయవాడ, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త ప్రతినిధి: స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టిడిపి అధినేత చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి, ఆయన జీవితంలోని 53 విలువైన రోజులను గత జగన్ ప్రభుత్వం దొంగిలించిందని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య తీవ్రంగా విమర్శించారు. చంద్రబాబుపై కేవలం రాజకీయ కక్షతోనే తప్పుడు కేసు బనాయించారని, ఇందుకు జగన్ బహిరంగంగా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. సోమవారం నాడు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. కక్షపూరిత రాజకీయాల్లో భాగంగానే అప్పటి ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబుపై స్కిల్ డెవలప్‌మెంట్ పేరుతో తప్పుడు కేసు నమోదు చేశారన్నారు. ఇప్పటికైనా జగన్‌కు నైతిక విలువలు ఉంటే చంద్రబాబుకు, ఆయన కుటుంబానికి, టిడిపి కార్యకర్తలు, అభిమానులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని వర్ల రామయ్య డిమాండ్ చేశారు.



మీడియాతో మాట్లాడుతున్న ముప్పా తిరుమల కృష్ణబాబు

## ఆర్టీసీ ఎండీగా ఎంటి కృష్ణబాబు

విజయవాడ, ఫిబ్రవరి 2 ప్రభాతవార్తప్రతినిధి: ఎపిఎస్ ఆర్టీసీ ఎండీగా ముప్పా తిరుమల కృష్ణబాబు బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం రవాణా, రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్న కృష్ణబాబుకు రాష్ట్ర ప్రభుత్వం అదనపు బాధ్యతలను అప్పగించింది. అనంతరం ఆర్టీసీ ఉన్నతాధికారులతో సమీక్ష చేపట్టి పలు అంశాలపై సమీక్షించి మార్గదర్శనం చేశారు. ఆర్టీసీలో సమస్యల పరిష్కారం, అభివృద్ధి ప్రణాళికలపై కృష్ణబాబు అధికారులతో చర్చించారు. ఏపీఎస్ ఆర్టీసీలో కొత్త బస్సుల కొనుగోలు, బస్టాండ్ల అభివృద్ధి కోసం తీసుకోవాల్సిన చర్యలపై ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, ప్రయాణికుల సౌకర్యార్థం ఆర్టీసీలో ఈ ఏడాది మొత్తం 2,500 బస్సులు ప్రవేశపెడతామని ఆర్టీసీ ఎండీ కృష్ణబాబు తెలిపారు. కేంద్రం ద్వారా వచ్చే 1,050 ఎలక్ట్రిక్ బస్సులను ఈ ఏడాది చివరికల్లా రోడ్డెక్కించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వీటికి అదనంగా రాష్ట్ర ప్రభుత్వం మరో 1,480 ఎలక్ట్రిక్ లేదా సీఎన్‌జీ బస్సులు కొనుగోలుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు.

## ప్రముఖ న్యూస్ రీడర్ జోలెపాళ్యం మంగమ్మ కన్నుమూత



హైదరాబాద్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త: ప్రముఖ న్యూస్ రీడర్ జోలెపాళ్యం మంగమ్మ (92)కన్నుమూశారు.
ఆదివారం చిత్తూరు జిల్లా మదనపల్లెలోని తన స్వగృహంలో మృతిచెందారు. ఆల్ ఇండియా రేడియోలో మొట్టమొదటి మహిళా న్యూస్ రీడర్‌గా ప్రసిద్ధురాలు. తెలుగు రచయిత్రి. కేంద్ర సమాచార శాఖ, విదేశాంగ శాఖల్లో కీలక పదవులను మంగమ్మ గారు నిర్వహించారు. ఇండియన్ హిస్టరీ కాంగ్రెసలో లైఫ్ మెంబర్‌గా, అనిబీసెంట్ ఎడ్యుకేషనల్ ట్రస్టు ఉపాధ్యక్షురాలిగా, గాంధీ ఆర్గనైజేషన్ ఫర్ రూరల్ డెవల్‌పమెంట్ అధ్యక్షురాలిగా, లోక్‌అదాలత్‌లో సభ్యురాలిగా వివిధ హోదాల్లో సేవలందించారు.
ఈమె మదనపల్లెలో లక్ష్మమ్మ, సుబ్బయ్య దంపతులకు జన్మించారు. ఆలిండియా రేడియో నిర్వహించిన పరీక్షల్లో ఉత్తీర్ణురాలై, తెలుగు రేడియో తొలి మహిళా న్యూస్‌రీడర్‌గా పనిచేశారు. ఢిల్లీ విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పట్టాను పొందిన మంగమ్మకు తెలుగు, ఇంగ్లీషు, ఫ్రెంచ్, తమిళ, హిందీ భాషలలో ప్రావీణ్యం ఉంది. ఈమె ఆలిండియా రేడియో న్యూఢిల్లీలో ఎడిటర్‌గా, న్యూస్ రీడర్‌గా పనిచేసారు. బహుభాషల్లో ప్రావీణ్యం గల మంగమ్మ ఆంగ్ల, తెలుగు భాషల్లో మూడువందలకు పైగా వ్యాసాలు రాసారు. అనేక పుస్తకాలను ప్రచురించారు.

## కబ్జా తొలగించేశారు

● రెవెన్యూ అధికారులపై ప్రశంసలు ● 'వార్త' కథనానికి స్పందన



ఆక్రమణ స్థలంలో కబ్జాదారులు ఏర్పాటు చేసిన ఫెన్సింగ్‌ను తొలగిస్తున్న దృశ్యం

రణస్థలం (శ్రీకాకుళం జిల్లా), ఫిబ్రవరి 2 ప్రభాత వార్త: శ్రీకాకుళం జిల్లా రణస్థలం మండల కేంద్రం జెఆర్‌పురం వెంకటేశ్వరకాలనీ 16వ జాతీయ రహదారికి అనుకొని ఉన్న రణస్థలం రెవెన్యూలో సర్వేనెంబరు 4/3లో విలువైన ప్రభుత్వ స్థలాన్ని వైసీపీ నాయకులు కబ్జా చేసిన కథనాన్ని సోమవారం 'వార్త' పత్రికలో ప్రభుత్వ స్థలం దర్జాగా కబ్జా అని ప్రచురితమైంది. ఈ కథనంపై రెవెన్యూ యంత్రాంగం స్పందించి తహసీల్దార్ ఎస్ కిరణ్‌కుమార్ ఆదేశాల మేరకు రణస్థలం గ్రామ రెవెన్యూ అధికారి వై.జగన్నాథం, గ్రామ సర్వేయర్ సౌజన్య ఆక్రమణ స్థలంలో కబ్జాదారులు ఏర్పాటు చేసిన రేకుల ఫెన్సింగ్‌ను తొలగించారు. రెవెన్యూ అధికారులు రేకుల ఫెన్సింగ్‌ను తొలగించిన మరొక్షణంలోనే కబ్జాదారులు మళ్లీ రేకుల ఫెన్సింగ్‌ను ఏర్పాటు చేశారు. దింతో రెవెన్యూ అధికారులు కబ్జాదారులను హెచ్చరించి అప్పటికప్పుడే ఆక్రమణ స్థలంలో ఏర్పాటు చేసిన రేకుల ఫెన్సింగ్‌ను జేసీబీతో తెలగించారు. అంతేకాకుండా మరల స్థలంలో రేకుల ఫెన్సింగ్‌ను ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆక్రమణ చేసిన స్థలానికి వైసీపీ నాయకులు ఏర్పాటు చేసిన రేకుల ఫెన్సింగ్‌ను పట్టువదలకుండా రెవెన్యూ అధికారులు తొలగించడంపై స్థానికులు ప్రశంసలు కురిపిస్తున్నారు.




సోమవారం వార్త దినపత్రికలో ప్రచురితమైన కథనం

## సిఎం చంద్రబాబుకు ముద్రగడ లేఖ

**కాపు కులాన్ని టార్గెట్ చేస్తున్నారంటూ మండిపాటు**



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: మాజీమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్రగడ పద్మనాభరెడ్డి ముఖ్య మంత్రి చంద్రబాబుకు ఘాటు లేఖ రాశారు. రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుందని, రాష్ట్రంలో ఎమర్జెన్సీ పాలన విధించాలని ప్రధానిని కోరమని, ముఖ్యంగా కాపు ఓట్లతో గద్దెనెక్కి కాపు సామాజిక వర్గంపై కూటమి ప్రభుత్వం విషం కక్కుతుందని లేఖలో స్పష్టం చేశారు. వైసీపీ మాజీ మంత్రులు విడుదల రజిని, అంబటి రాంబాబు, జోగి రమేష్ లపై పోలీసులు దాడులు చేయడం ఎంతవరకు సమంజసమని ముద్రగడ ప్రశ్నించారు. తిరుమల శ్రీవారి లడ్డూ తయారీలో జంతువుల కొవ్వు పదార్థాలు లేవని సిబిఐ రిపోర్టు ఇచ్చిందని దానిని కప్పిపుచ్చుకోవడానికి కూటమి నేతలు పడుతున్న పాట్లు ప్రజలు గమనిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పాలన గాడి తప్పి విధ్వంసకరంగా మారిందని, రాష్ట్రంలో ఎమర్జెన్సీ పాలన విధించినట్లయితే ప్రతిపక్ష పార్టీలను చంద్ర బాబు పరిపాలన ముగిసేంతవరకు జైలులో పెట్టడానికి ఉపయోగపడుతుందని ముద్రగడ అభిప్రాయం తమ లేఖ ద్వారా వ్యక్తం చేశారు.

## బాయిలర్ అటెండెంట్ మొదటి, రెండవ తరగతి పరీక్షలకు దరఖాస్తుల ఆహ్వానం

విజయవాడ, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త ప్రతినిధి: ప్రభుత్వ బాయిలర్ల శాఖలో బాయిలర్ అటెండెంట్ పరీక్షల నిర్వహణకు నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని చైర్‌పర్సన్, కమిటీ ఆఫ్ ఎగ్జామినర్స్, బాయిలర్ల సంచాలకులు బి. ఉమామహేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఏడాది మే/జూన్ నెలల్లో నిర్వహించబోయే మొదటి, రెండవ తరగతి పరీక్షల నిర్వహణకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుచున్నామన్నారు. అర్హతలు, విద్యార్హత, వయస్సు, పని అనుభవం వంటి పూర్తి వివరాల కోసం వెబ్‌సైట్ అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించగలరన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు పైన పేర్కొన్న వెబ్‌సైట్ నుండి దరఖాస్తు ఫారాలను డౌన్‌లోడ్ చేసుకోవచ్చున్నారు. పరీక్షలు నిర్వహించే తేదీలు, పరీక్షా కేంద్రాల వివరాలను త్వరలో ప్రకటిస్తామన్నారు. పూర్తి చేసిన దరఖాస్తులను మార్చి 31వ తేదీ సాయంత్రం 05:00 గంటల లోపుగా సమర్పించాల్సి ఉంటుందని చైర్‌పర్సన్, కమిటీ ఆఫ్ ఎగ్జామినర్స్, బాయిలర్ల సంచాలకులు ఆ ప్రకటనలో తెలియజేశారు.

## రాంబాబు నోరు అదుపులో పెట్టుకో

**మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి హెచ్చరిక**



రాయచోటి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త: అంబటి రాంబాబు నోరు పదవులు పెట్టుకోకపోతే ఇక తాము ఉపేక్షించమని, వైసిపి నాయకులను, కార్యకర్తలను, ఆ పార్టీ సానుభూతిపరులను మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి హెచ్చరించారు. సోమవారం రాయచోటిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశంలో రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్య మంత్రి చంద్రబాబుని విమర్శించే స్థాయి అర్హత రాంబాబుకు లేదన్నారు. కేవలం జగన్ రెడ్డి మెప్పుకోసం ముఖ్యమంత్రి చంద్రబాబును నోటికొచ్చి నట్లు మాట్లాడటం సమంజసమా అని నిలదీశారు. ఎవరైనా సరే ప్రజా స్వామ్యబద్ధంగా ఉంటే మంచిదని అభిప్రాయపడ్డారు. ఇలాంటి సంఘటనలు పునరావతమైతే తగిన రీతిలో బుద్ధిచెప్తామని వారిని హెచ్చరించారు.

## రాజాంలో భారీ చోరీ



రాజాం (విజయనగరం జిల్లా), ఫిబ్రవరి 2 ప్రభాతవార్త: విజయనగరం జిల్లా రాజాం జిఎంఆర్ కేర్ హాస్పిటల్‌లో సేవలు అందిస్తున్న చిన్నపిల్లలు వైద్యనిపుణులు డాక్టర్ నగేష్ ఇంట్లో చోరీ జరిగింది. ఎవరూ లేని సమయం చూసి దుండగులు చోరీకి పాల్పడినట్లు తెలుస్తుంది. సుమారు కోటి రూపాయలకు పైగా విలువచేసే బంగారు ఆభరణాలు, వెండి, నగదు చోరీకి గురైందంటూ పోలీసులకు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు అనుమానిత వ్యక్తులను విచారణ చేస్తున్నారు. డాగ్, క్లూస్ టీం ద్వారా ఆధారాలు సేకరించామని డిఎస్పీ రాఘువులు తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 1200 గ్రాముల బంగారం, కేజీ వెండి అపహరించారని తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం

నాగలాపురం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త: తిరుపతి జిల్లా నాగలాపురం మండలం కృష్ణాపురం వద్ద రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకుల సంఘటన స్థలంలోనే మృతి చెందారు. సోమవారం వేకువ జామున చెన్నై వైపు నుంచి తిరుపతి వైపుకు బైక్‌కి వెళుతున్న నింద్ర దళితవాడకు చెందిన నాగరాజు సోనూ(20), రామగిరికి చెందిన సంజయ్ వాళ్లిద్దరు మిత్రులు తమిళనాడులోని అమెజాన్ సంస్థలో పని చేస్తున్నారు. ఆదివారం రాత్రి నాగలాపురం పట్టణంలోని కల్యాణ మండపంలో ఓ వివాహానికి హాజరై తిరుగు ప్రయాణంలో అతి వేగంగా బైక్ నడిపి రోడ్డు పక్కన ఉన్న చింత చెట్టును బలంగా ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో ఇద్దరికి బలమైన గాయాలై సంఘటనా స్థలంలోనే ఇద్దరు మృతి చెందారు. పుత్తూరు డిఎస్పీ రవికుమార్ సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి గల కారణాన్ని నాగలాపురం ఎస్ఐ ద్వారా అడిగి తెలుసుకున్నారు. అక్కడి నుంచే ఆర్‌అండ్‌బీకి ఫోన్ ద్వారా డిఎస్పీ సమాచారాన్ని తెలియజేసి ఈ ప్రదేశాన్ని డేంజర్ జోన్‌గా తీసుకుని స్పీడ్ బ్రేకర్లను వేయాలని కోరారు. సంఘటనా స్థలంలో నాగలాపురం ఎస్ఐ సునీల్, కృష్ణాపురం సర్పంచ్ మహేంద్రన్, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## పోక్సో కేసులో నిందితుడికి యావజ్జీవ కారాగార శిక్ష

**ఎస్పీ పర్యవేక్షణలో స్పీడీ ట్రయల్ మానిటరింగ్ సిస్టం విజయవంతం**

పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త: మైనర్ బాలికపై అమానుషంగా లైంగిక దాడికి పాల్పడిన నిందితుడికి జీవిత కాల కఠిన కారాగార శిక్షతోపాటు, పదివేలు జరిమానా, 5 లక్షల 80 వేల భారీ నష్టపరిహారం విధిస్తూ భీమవరం ఫోక్సో కోర్టు చారిత్రాత్మక తీర్పునిచ్చింది. ఈ కేసు త్వరగా పరిష్కారం కావడానికి తాము అవలంబించిన స్పీడ్ ట్రయల్ మానిటరింగ్ సిస్టం ఉపయోగపడిందని పశ్చిమగోదావరి జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి తెలిపారు. వివరాల్లోకెళితే గత 2023 అక్టోబర్ నెలలో దసరా సెలవుల నిమిత్తం ఉండి గ్రామం పడవలవాని పేటకు వచ్చిన ఓ మైనర్ బాలికపై మేనత్త కొడుకు నల్లూరి నాగాంజనేయులు (23) బలవంతంగా పలుమార్లు లైంగిక దాడికి పాల్పడటమే కాకుండా ఈ విషయం ఎవరికైనా చెబితే చంపేస్తానని బెదిరించాడు. మహేంద్ర బాలిక శెలవుల అనంతరం హాస్టల్కు వెళ్లి అనారోగ్య పాలవడంతో వార్డెన్ ద్వారా ఈ విషయం వెలుగులోకి వచ్చింది దీంతో డిసెంబరు 15 2023 తేదీన ఉండి పోలీసులకు ఫిర్యాదు చేయగా నిందితుని అదుపులోనికి తీసుకుని రిమాండ్ విధించారు. ఈ క్రమంలో ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న డిఎస్పి నున్న మురళీకృష్ణ, ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి సూచనల మేరకు స్పీడ్ ట్రయల్ మానిటరింగ్ సిస్టం ద్వారా ఈ కేసును వేగవంతంగా పరిష్కరించారు. ఈ కేసు పరిష్కారానికి కృషి చేసిన భీమవరం డిఎస్పి రఘువీర్ విష్ణు, ఆకివీడు సీఐ జగదీష్, ఉండి ఎస్ఐ నజీరుల్లాను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## అంబటి! నోరు జాగ్రత్త: కంచర్ల శ్రీకాంత్



కుప్పం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త: మాజీ మంత్రి అంబటి రాంబాబు నోటికి వచ్చినట్లు మాట్లాడితే చూస్తూ ఊరుకునేది లేదని ప్రభుత్వవిప్, కడ పిఎసి ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఎన్టీఆర్ భవన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, రెస్కో ఛైర్మన్ ప్రతాప్, మండల అధ్యక్షుడు రాజగోపాల్ తదితరులతో కలసి మాట్లాడారు. ఒక సీనియర్ ముఖ్యమంత్రిని, ఆయన తల్లిని అవమానించేలా అంబటి మాట్లాడడం దారుణమన్నారు. సిఎం చంద్రబాబు నాయుడు గురించి అనుచితంగా మాట్లాడితే ఎలా ఉంటుందో రాష్ట్రంలో ఏం జరిగిందో చూసే ఉంటారన్నారు. ఇలాంటివారిని ప్రోత్సహించే మాజీ సిఎం వైఎస్ జగన్ మానసిక స్థితి ఏంటో అర్థమవుతుందన్నారు. ఈదఫా ఆయనకు 11 సీట్లు కూడా దక్కవన్నారు. వైఎస్ జగన్ రాజకీయాల్లో ఉండేందుకు అనర్హుడని పేర్కొన్నారు. తిరుమల పరకామణిలో చోరీ జరిగితే సైతం ఆయన తేలిగ్గా తీసుకున్నారని నేడు బూతులు మాట్లాడే నేతలకు వత్తాసు పలుకుతున్నారన్నారు. రాజకీయాల్లో ఉంటే ప్రజాహిత రాజకీయాలు చేయాలన్నారు. ఇండియా టుడే, సీ ఓటర్ సర్వేలు కూటమి ప్రభుత్వంకు రెండుశాతం ఆదరణ పెరిగిందని పేర్కొనడంతో జగన్ జీర్ణించుకోలేక పోతున్నారన్నారు. సిఎం చంద్రబాబునాయుడు కుప్పంలో ప్రతి మూడు నెలలకు ఓసారి వచ్చి అభివృద్ధిలో పురోగతి చూపుతున్నారన్నారు. ఇ-సైకిళ్ల పంపిణీలో గిన్నిస్ రికార్డు స్థాపించారని ఇది చరిత్ర అన్నారు. కుప్పంలో 7కోట్లతో స్కిల్‌డెవలప్‌మెంట్ సెంటర్ ప్రారంభించారన్నారు. వీటితో పాటు 635కోట్లతో పలు పరిశ్రమల ఏర్పాటుకు ఒప్పందాలు జరిగాయన్నారు. ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం మాట్లాడుతూ రాజకీయ భవిష్యత్తు ఉండదనే ఫ్రస్టేషన్‌లో జగన్ ఉన్నారన్నారు. ఆయన చర్యలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. సమావేశంలో కడ సభ్యులు రామచంద్ర, సుగుణమ్మ, వెంకీ, నేతలు డా॥ వెంకటేష్, మణి, రాజేంద్ర, బగ్గిడి వెంకటేష్, మునెప్ప, సతీష్ పాల్గొన్నారు.

## యువశక్తిని ప్రతిబింబించేలా కేంద్ర బడ్జెట్

**భాజపా రాష్ట్ర అధికార ప్రతినిధి జల్లి మధుసూదన్**



చిత్తూరురూరల్, ఫిబ్రవరి 2ప్రభాతవార్త: యువశక్తిని సరైన విధంగా ఉపయోగించుకోవడంతో పాటు వారికి భారీ ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించడం, సామాన్య ప్రజల సంక్షేమంను దృష్టిలో పెట్టుకొని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ పార్లమెంట్‌లో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బడ్జెట్ రూపొందించి ప్రవేశపెట్టారని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి జల్లిమధుసూదన్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా భాజపా కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ స్టాండర్డ్ డిడక్షన్‌ను పెంచడం ద్వారా మధ్యతరగతికి ఊరటనిచ్చారనీ, విదేశీ విద్య, వైద్యం, ప్రయాణాలపై పన్ను తగ్గింపుతో కుటుంబాలపై భారం తగ్గుతుందన్నారు. అలాగే ఆదాయపు పన్ను చట్టాన్ని సరళీకృతం చేస్తూ కొత్తవిధానం అమలు చేయడం పారదర్శకతకు నిదర్శనమని, రైతుల ఆదాయం పెంచేదిశగా వ్యవసాయరంగానికి మరింత ప్రాధాన్యం ఇవ్వడం హర్షనీయమన్నారు. ముఖ్యంగా మౌలిక సదుపాయాల విస్తరణకు అదనపు నిధులు కేటాయించడం ద్వారా రహదారులు, రైల్వే అభివృద్ధి వేగవంతం అవుతుందని, దేశ భద్రత మరింత బలోపేతం చేయడానికి రక్షణరంగంలో స్వదేశీ తయారిని ప్రోత్సహిస్తూ వ్యయం పెంచడం, డిజిటల్ సాంకేతికత, కృత్రిమ మేధ, రోబోటిక్స్ రంగాలకు ప్రోత్సాహకాలు ఇవ్వడం యువతకు కొత్త అవకాశాలు తెస్తుందన్నారు. 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చే లక్ష్యంతో రూపొందించిన ఈ బడ్జెట్ యువశక్తి బడ్జెట్ అని, దేశాన్ని వికసిత్ భారత్ దిశగా తీసుకెళ్లే కీలక అడుగు అని ఆయన స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు జగదీశ్వరనాయుడు, మాజీ రాజ్యసభ సభ్యురాలు దుర్గా రామక్రిష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు రవికుమార్, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ బాబు, మార్కెట్ కమిటీ డైరెక్టరు మోహన్‌నాయుడు, సీనియర్ నాయకులు చిట్టిబాబు, రాజేంద్రనాయుడు, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు చిట్టిబాబు, మండల అధ్యక్షులు షణ్ముగం, లతీఫ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

3- 2 pg 9.qxd:3- 2 pg 9.qxd  1/1/02  7:28 AM  Page 1





## సహజంగా మెరవండి!

పండుగల వేళ, పెళ్లి సమయాల్లో అమ్మాయిలకు మోము కాంతులీనాలంటే.. ముఖానికి మేకప్ తప్పనిసరి. అలాగని అందరికీ ఒకే తరహా నప్పదు. ముఖ్యంగా కొట్టొచ్చినట్లు కనబడే రంగులు, జిగేల్మనిపించేలా ఐడ్స్, బోల్డ్‌గా తీర్చిదిద్దిన పెదాలను కొందరు మెచ్చుకున్నారు. ఇలాంటివారికి కనీస మేకప్ చక్కని ఎంపిక. అందంగా మందంగా ఉండే ఫౌండేషన్‌కి బదులు టింటెడ్ మాయిశ్చరైజర్ని ఎంచుకోవాలి. ముఖ్యంగా ముక్కు, చెంపలు, నుదురు వంటి చోట్ల తక్కువగా రాసి... తడి స్పాంజ్‌తో బ్లెండ్ చేయాలి. తర్వాత కళ్లకింద కన్సీలర్ కొద్దిగా రాసి అంతటా పరవాలి. ఆపై కళ్లకు సన్నగా ఐలైనర్ గీయండి. ఐషాడోగా న్యూడ్, లైట్ బ్రౌన్షేడ్లను వేస్తే కళ్లెంతో ఆకర్షణీయంగా కనిపిస్తుంది. చివరిగా బుగ్గలపై పీచ్ బ్లష్, పెదాలకు న్యూడ్, పింక్, కోరల్ లిప్స్టిక్ లు వేస్తే చాలు. సింపుల్గా, సహజంగా మెరిసిపోతారు. □

## జుట్టు పెరిగేందుకూ మసాజ్ !

గోరు వెచ్చని నూనెతో మాడుకు నెమ్మదిగా మర్దన చేసుకుంటుంటే ఎంత హాయిగా ఉంటుందో కదూ! ఈ విధంగా మర్దన చేసుకోవడం వల్ల కేవలం మాడుకు రక్తప్రసరణ సక్రమంగా జరగడమే కాకుండా జుట్టు ఎదుగుదల కూడా బాగుంటుంది. ఈ క్రమంలో మర్దన చేసుకోవడం వల్ల కలిగే ఇతర లాభాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గుర్తించి తెలుసుకుందాం.



**కుదుళ్లకు పోషణ అందిస్తూ....** మాడుకు మర్దన చేసేటప్పుడు ఉపయోగించే నూనె జుట్టుకు పోషణనందించే జొజోబా లేదా బాదం వంటిదైతే మంచిది. దీనివల్ల కుదుళ్లకు రక్తప్రసరణ సాఫీగా జరగడమే కాకుండా కురులకు పోషణ కూడా లభిస్తుంది. ఇలా తరచూ మర్దన చేయడం వల్ల జుట్టు ఎదుగుదల బాగుంటుంది.

**కురులు మెరిసేలా...** నూనెతో తరచూ మర్దన చేసుకోవడం వల్ల కురులు మిలమిలా మెరుస్తాయి. అలాగే ఒత్తుగా కూడా కనిపిస్తాయి. చివర్లు చిట్లడం వంటి సమస్యలను దూరంగా ఉంచడం లోనూ మసాజ్ ఉపయోగ పడుతుంది.



**చుండ్రు రానీయ కుండా..** తరచూ మర్దన చేసుకోవడం ద్వారా తలలో చుండ్రు చేరకుండా జాగ్రత్త పడచ్చు. శిరోజాలు ఆరోగ్యంగా ఉండటమే కాకుండా ప్రకాశవంతంగా మెరుస్తుంటాయి.

**ముఖం ప్రకాశవంతంగా....** తలకు మర్దన చేస్తే ముఖం ఎందుకు ప్రకాశవంతంగా కనిస్తుందాని ఆశ్చర్యపోతున్నారా? మాడుకు మృదువుగా మర్దన చేయడం వల్ల ఒత్తిడి తగ్గి రక్తప్రసరణ సక్రమంగా ఉంటుందని చెప్పుకున్నాం కదా! అలాగే తలకు మర్దన చేయడం వల్ల ముఖానికి కూడా రక్తప్రసరణ సవ్యంగా జరిగి మోము కాంతివంతంగా మారుతుంది.

**ఈ జాగ్రత్తలు...** మర్దన చేసే క్రమంలో ఎక్కువ మొత్తంలో నూనె ఉపయోగించి, ఆ తర్వాత సరిగా శుభ్రం చేసుకోకపోతే తల జిడ్డుగా మారడమే కాదు.. కేశ సంబంధిత సమస్యలను కూడా కొనతెచ్చు కున్నట్లు అవుతుంది. మర్దన చేసే క్రమంలో స్ట్రోక్స్ సరిగా ఇవ్వకపోతే తలనొప్పి వచ్చే అవకాశం ఉంటుంది. 3. చేతివేళ్లతో మర్దన చేసుకుంటాం కాబట్టి వాటికి గోళ్లు లేకుండా జాగ్రత్త పడాలి. లేదంటే అవి మాడుకు గీసుకుపోయే అవకాశం ఉంటుంది. తలకు మర్దన చేసుకున్న తర్వాత ముఖానికి కూడా కాస్త మృదువుగా మసాజ్ చేసుకుంటే మరిన్ని సత్ఫలితాలు పొందవచ్చు. □

## ప్రకృతి సేద్యంలో శిక్షణ ఇస్తూ..



ప్రమాదం తర్వాత ఎదురైన మానసిక వేదన నుంచి బయటపడేందుకు ఆమె ఎంపిక మార్గం మొక్కల్ని పెంచడం. అదే అనుభవం ఆమెను సేంద్రియ వ్యవసాయం వైపు అడుగులు వేసేలా చేసింది. పాతికేళ్ల నుంచి ప్రకృతి సేద్యం చేస్తూనే ఆసక్తి ఉన్న వారికి శిక్షణ కూడా ఇస్తున్నారు కె.ఎస్. శ్రీజ. కొన్ని గాయాలు పైకి కనిపించకపోయినా మనిషిని మానసికంగా కుంగదీస్తుంటాయి. అలాంటి పరిస్థితినే ఎదుర్కొన్నారు. కేరళకి చెందిన 53 ఏళ్ల శీజ. 2014లో జరిగిన రోడ్డు ప్రమాదంలో కన్నబిడ్డ కాలుని కోల్పోయాడు. చికిత్స కోసం తరబడి తమిళనాడు లో ఉండాల్సి వచ్చింది. అప్పుడే ఆమెకు సేంద్రియ వ్యవసాయ నిపుణురాలు పాటియమ్మతో పరిచయం ఏర్పడింది. ఆమె దగ్గర వ్యవసాయంలో మెలకువలు నేర్చుకున్నారు శ్రీజ కేరళ తిరిగొచ్చిన తర్వాత మొక్కలను పెంచడం హాబీగా మార్చుకున్నారీమె. ప్రస్తుతం ఇంటి తోట, టెర్రస్‌తోపాటు మరో ఎకరం భూమిలో సేంద్రియ పద్ధతిలో సాగుచేస్తున్నారు. ఇందుకోసం అనేక వర్క్‌షాపులూ, కోర్సులూ పూర్తిచేశారు. బెండ, వంగ, దోస, గుమ్మడి, బీట్రూట్తోపాటు, మిరియాలను పండిస్తున్నారు. వీటితోపాటు అరటి, పనస, జామ, యాపిల్, మల్బరీ, డ్రాగన్ ఫ్రూట్, ఆపిల్ పండ్ల మొక్కల్ని కూడా పెంచుతున్నారు. సాధారణంగా సేంద్రియ వ్యవసాయంలో పశువుల ఎరువులు వాడుతుంటారు. కానీ, శీజ మాత్రం పెడకు బదులుగా కోడి పెంటను వినియోగిస్తున్నారు. వీటిలో ఉండే నత్రజని మొక్కలకి పోషణని అందించడంతోపాటు దిగుబడిని పెంచుతాయంటారీమె. డ్రిప్ ఇరిగేషన్, ప్రిసిషన్ ఫార్మింగ్ పద్ధతిలో భూమిని సాగుచేసేదాన్ని, కానీ, అడవి జంతువుల దాడులు, వాతావరణ మార్పులు పంటలకు ఎన్నో సవాళ్లను తెచ్చేవి. అయినా నేను వెనక్కి తగ్గలేదు. తెలివిగా సమస్యలను పరిష్కరించా. ఒక మహిళ ఒంటరిగా ఏం చేయగలదు అనే ప్రశ్నలకు పచ్చని ప్రకృతితో సమాదానం చెప్పా నంటారీమె. అంతటితో ఆగిపోలేదు శీజ. ఆసక్తి ఉన్న విద్యార్థులకు, గ్రామస్థులకు సాగుపాఠాలు చెబుతున్నారు. షీ గార్డెన్ పేరుతో యూట్యూబ్లో ఎంతోమంది మహిళలను వ్యవసాయం దిశగా అడుగులు వేస్తున్నారు. మన ఆరోగ్యం మన ఆహారంతో ముడిపడి ఉందని నమ్మే శీజ భవిష్యత్తులో తన సాగును మరింత విస్తరింపజేయాలని కోరుకుంటున్నాను అని చెప్పారు.

## ఆదర్శ మార్గాలు

ఆదర్శ మార్గాలు కాలాన్ని దైవంగా భావిస్తూ సాగడానికి, కుటుంబ వ్యవస్థ సవ్యంగా నడపటానికి రామాయణ, భారత, భాగవతాది ఇతిహాస పురాణాల్లో ఎన్నో ఉదాహరణలు కనిపిస్తాయి. రాముడు సోదరులతో సఖ్యంగా ఉన్న తీరు, తమ్ములు అన్నను గౌరవించిన తీరు. ఇవన్నీ ప్రతి తరంలోనూ పెద్దలు ముందు తాము తెలుసుకుని, అనుసరించి చిన్నలకు చెబుతుండాలి. యాగరక్షణకు శ్రీరాముణ్ణి మాత్రమే పంపమని విశ్వామిత్రుడు దశరథుణ్ణి కోరితే.. లక్ష్మణుడు స్వచ్ఛం దంగా అన్న సేవకోసం అడవులకు బయల్దేరాడు. కైకేయి ఆదేశం మేరకు శ్రీరాముడు అరణ్యా లకు వెళ్తుంటే.. సొంత సుఖాలను వదులుకొని లక్ష్మణుడు పద్నాలుగేళ్లు అన్నను వెన్నంటే ఉన్నాడు. మహా భారతంలో యక్ష ప్రశ్నల సందర్భం కూడా సోదర బంధాన్ని ప్రతిబింబిస్తుంది. యక్షమాయ వల్ల భీమార్జున నకుల సహదేవులు మరణించినప్పుడు ధర్మరాజు యక్షప్రశ్నలకు సరైన సమాధానాలు చెప్పాడు. దానికి మెచ్చిన యక్షుడు మరణించిన వారిలో ఒక్కరిని మాత్రమే బతికిస్తానన్నాడు. ధర్మరాజు నకులుణ్ణి కోరుకున్నాడు. అంతులేని బలపరానరకమవంతులైన భీమార్జునులను కాదని,నకులుణ్ణే ఎందుకు కోరావని-యక్షుడు అడిగాడు. కుంతికి జన్మించిన వారిలో తాను బతికే ఉన్నానని, సవతి తల్లి మాద్రి కొడుకుని కూడా బతికించడం తన బాధ్యత కనుక అలా కోరానన్నాడు ధర్మరాజు. ఆయన మాటల్లో ధర్మం కుటుంబానికి ఇచ్చిన ప్రాధాన్యత, సోదరబంధ సౌందర్యం కనిపించడంతో.. యక్షుడు సంతోషించాడు, అందరినీ బతికించాడు. ఇవి కొన్ని ఉదాహరణలే ఇలా కుటుంబ సభ్యులందరూ ఒకరి కష్టంలో ఒకరు పాలు పంచుకోవటం, సుఖసంతోషాల్లో కలిసి ఆనందించటం అనే తత్త్వం ప్రపంచ వ్యాప్తంగా పెరగాలి. కాలం విలువను తెలుసుకుని జీవితాన్ని సార్థకం చేసుకోవాలననదే ఆధ్యాత్మిక వేత్తల లక్ష్యం. ఈ లక్ష్య సాధనలోనే అనంతమైన ఆనందం,విశ్వశాంతి ఇమిడి ఉన్నాయి. □



## అటుకుల బూరెలు



బియ్యప్పిండితో చేసే బూరెలు అందరికీ తెలుసు కానీ.. అటుకులతో చేసినవి ఎప్పుడూ తిని ఉండరు కదూ! మరి అటుకుల బూరెలు రుచి చేసి చూదాం. ఎంతో సులువుగా చేసే ఈ బూరెలు మహా రుచిగా ఉంటాయి. కప్పు అటుకులకు అర కప్పు బెల్లం, చారెడు గోధుమ పిండి, పావు చెంచా యాలకుల పొడి, రెండు స్పూన్ల నెయ్యి, వేయించేందుకు నూనె అవసరమౌతాయి. ఎలా చేయాలంటే అటుకులను కచ్చాపచ్చా దంచాలి. బెల్లం కరిగించి.. అందులో అటుకులు, గోధుమ పిండి, యాలకుల పొడి, నెయ్యి వేయాలి. సన్న సెగ మీద ఉండలు కట్టకుండా కలియ తిప్పుతూ రెండు నిమిషాలయ్యాక దించేయాలి. ఈ మిశ్రమాన్ని చల్లారనిచ్చి.. చిన్న ఉండలుగా చేసి బూరెలుగా ఒత్తుకునికాగిన నూనెలో బంగారు రంగు వచ్చేదాకా వేయించి తీయాలి. అంతే అటుకుల చిట్టి బూరెలు తయారైపోతాయి. మీరూ చేసి చూడండి.తప్పకుండా నచ్చుతాయి. □

## ప్రసవం తర్వాత ఆఫీసుకు !



ఆఫీసులో తీసుకున్న ప్రతి సెలవులు మహిళకు పూర్తయ్యాయి. విధుల్లో చేరాల్సిన సమయం దగ్గరపడటంతో ఆమెకు ఒత్తిడి మొదలైంది. ఇలా ఆఫీసు పని పునః ప్రారంభించాల్సినప్పుడు ఆందోళన పడకుండా ప్రణాళికతో అడుగు ముందుకెలా వేయాలో నిపుణులు చెబుతు న్నారు.తల్లిగా కొత్త బాధ్యత లు, వాటితోపాటు తిరిగి ఆఫీసు పని... ఈ రెండిం టినీ సమన్వయం చేయడం ఒత్తిడితో కూడుకున్నది. దీనికితోడు భావోద్వేగాలనూ బ్యాలెన్స్ చేయాలి. వీటన్నింటినీ ప్రణాళికగా దాటాలి. ముందు ఆఫీసులో విధులు సాఫీగా సాగేలా అక్కడి వాతావరణం ఉందో లేదో తెలుసుకోవాలి. జాయిన్ అవ్వాల్సిన తేదీని కన్ఫమ్ చేసుకోవడం, అలాగే ప్రసూతి సెలవు మరి కొన్నాళ్ల పాటు కొనసాగించడానికి లేదా ఇంటి నుంచే కొద్ది రోజులు విధులు నిర్వహించే అవకాశం వంటివి ఉన్నాయేమో ప్రయత్నించాలి. అలా ఇంటి నుంచి చేయడానికి ఛాయిస్ ఉంటే గడువులోపల ఓ కార్యాచరణ ప్రణాళిక వేసుకోవాలి. రోజూవారీ చేసే పనుల సమయాలను మార్చడం, ఆఫీసు విధుల కంటూ సమయాన్ని కేటాయించి చూడాలి. పాపాయి నిద్ర సమయాన్ని మార్చి చెక్ చేయాలి. తనకు ఆహారం అందించడంలో ఇతరుల సాయం తీసుకోవ డం వంటి ఏర్పాట్లు చేసుకోవాలి.

**ఆఫీసుకు వెళ్లాలంటే...** ఇంట్లో పెద్దవాళ్లుంటే పాపాయి అవసరాలు, సమయానికి అలవాటు చేయాలి. అలాకాకుండా డేకేర్ తప్పనిసరి అంటే వాటి వివరాలు సేకరించాలి. అక్కడి పరిస్థితిని నేరుగా వెళ్లి చూడాలి. విధులకు వెళ్లేలోపే రెండుమూడు రోజులు ముందుగా పాపాయిని డేకేర్‌లో ఉంచి చూడాలి. అక్కడి వాతావరణం పాపాయి కి సౌకర్యంగా ఉందోలేదో తెలుస్తుంది. బాగుం దంటే కొనసాగిం చొచ్చు. అయితే కేర్ సెంటర్లో దింపిన తర్వాత వేరొకరి సంరక్షణలో పాపాయిని వదిలినట్లుగా మనసుకు అనిపిస్తుంది. □



## ప్రేక్షకులకు కృతజ్ఞతలు : నిర్మాత బెల్లం రామకృష్ణారెడ్డి



పుష్యమి ఫిలిం మేకర్స్ బ్యానర్ పై బెల్లం సుధారెడ్డి సమర్పణలో బెల్లం రామకృష్ణా రెడ్డి రచనా దర్శకత్వంలో స్వీయ నిర్మాతగా రూపొందిన చిత్రం "దేవగుడి". ఈ సినిమాలో ఈ అభినవ శౌర్య, నరసింహ, అనుశ్రీ, రఘు కుంచె ప్రధాన పాత్రల్లో నటించారు. "దేవగుడి" సినిమా ప్రేక్షకుల ముందుకొచ్చి ఘన విజయాన్ని సాధించింది. అన్ని వర్గాల ప్రేక్షకుల ఆదరణతో ఈ సినిమా సక్సెస్ ఫుల్‌గా ప్రదర్శితమవుతోంది. ఈ నేపథ్యంలో చిత్ర సక్సెస్ మీట్ ను హైదరాబాద్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దర్శక నిర్మాత బెల్లం రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ మా "దేవగుడి" సినిమాకు సపోర్ట్ చేసిన మీడియా మిత్రులకు, మూవీకి ఘన విజయాన్ని అందించిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు చెబుతున్నాం. అన్నారు.హీరో అభినవ్ శౌర్య మాట్లాడుతూ, కొన్నేళ్లుగా హీరో కావాలని నేను కన్న కలను, పడిన శ్రమను "దేవగుడి" సినిమాకు వస్తున్న స్పందనతో మర్చిపోయాను. నరసింహ తోషి మాట్లాడుతూ "దేవగుడి" సినిమాకు విజయాన్ని ఇచ్చిన ప్రేక్షకులకు థ్యాంక్స్.హీరోయిన్ అనుశ్రీ మాట్లాడుతూ , ఒక తెలుగు అమ్మాయిగా "దేవగుడి" చిత్రంతో హీరోయిన్‌గా మీ ముందుకు వచ్చాను. తిరుపతిలో మా సినిమా చూసి బయటకు వస్తుంటే శ్వేతా రెడ్డి అని ఆడియెన్స్ పిలుస్తున్నారు.నటుడు రఘుకుంచె మాట్లాడుతూ, మంచి కంటెంట్ ఉంటే తప్పకుండా చిన్న సినిమాను కూడా ఆదరిస్తామని తెలుగు ఆడియెన్స్ "దేవగుడి" విజయంతో మరోసారి ప్రూవ్ చేశారు.

## 'డోంట్ ట్రబుల్ ది ట్రబుల్' షూటింగ్ స్టార్ట్



ఫహాద్ ఫాజిల్ తన మొదటి స్ట్రెయిట్ తెలుగు సినిమా చిత్రీకరణను ప్రారంభించారు. 'డోంట్ ట్రబుల్ ది ట్రబుల్' షూటింగ్‌ను ఆదివారం (ఫిబ్రవరి1)న గ్రాండ్‌గా ప్రారంభించారు. అయితే ఈ క్రమంలో హైదరాబాద్‌లో వేసిన సెట్‌కి ఆయన అభిమానులు భారీగా వచ్చారు. వెర్సటైల్ యాక్టర్ ఫహాద్ ఫాజిల్ తన మీద అభిమానంతో వచ్చిన ఫ్యాన్స్‌ను చూసి హ్యాపీగా ఫీలయ్యారు. అభిమానుల సందోహం మధ్యే ఆయన తన షూటింగ్‌ను ప్రారంభించారు.అలాగే షూటింగ్ నుంచి కాసేపు విరామం తీసుకుని ఫహాద్ ఫాజిల్ తన అభిమానుల్ని పలకరించారు. అభిమానుల ప్రేమ, ఉత్సాహాన్ని గుర్తించి అక్కడకు వచ్చిన వారిని హృదయపూర్వకంగా పలకరించాడు. 'ప్రేమలు' సినిమాతో పంపిణీదారుగా ఎస్ ఎస్ కార్తికేయ భారీ విజయాన్ని అందుకున్న సంగతి తెలిసిందే. ఇక షోయింగ్ బిజినెస్ బ్యానర్ ద్వారా నిర్మాతగా మారారు. అర్కా మీడియావర్క్స్, షోయింగ్ బిజినెస్ సంయుక్తంగా నిర్మిస్తోన డోంట్ ట్రబుల్ ది ట్రబుల్'చిత్రంతో నిర్మాతగా ఎస్ఎస్ కార్తికేయ ఎంట్రీ ఇవ్వబోతోన్నారు. డైరెక్టర్ శశాంక్ యేలేటి ఈ మూవీని బలమైన భావోద్వేగ అంశాలు, కంటెంట్ బేస్డ్‌గా, ఫాంటసీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కించనున్నారు. ఫహాద్ ఫాజిల్ ఈ ప్రాజెక్టుకు ప్రధాన ఆకర్షణ కానున్నారు. రిఫ్రెషింగ్, ఓ ప్రత్యేకమైన సినిమాటిక్ అనుభవాన్ని అందించేలా సినిమాని రూపొందిస్తున్నారు.

## 'హనీ' ఈవెంట్‌లో హీరో నవీన్ చంద్ర



నవీన్ చంద్ర, దివ్య పిళ్లై ప్రధాన పాత్రల్లో కరుణ కుమార్ రచన, దర్శకత్వం వహించిన సైకలాజికల్ హారర్ మూవీ హనీ. ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రవి పీట్ల, ప్రవీణ్ కుమార్ రెడ్డి నిర్మించిన ఈ చిత్రాన్ని శేఖర్ స్టూడియోస్ సమర్పిస్తోంది.సైకాలజికల్ డెప్త్, సోషల్ రిలవెన్స్, హారర్ అంశాలతో రూపొందిన హనీ ఫిబ్రవరి 6న థియేటర్ లో రిలీజ్ అవుతుంది.హీరో నవీన్ చంద్ర మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ట్రైలర్ కి చాలా అద్భుతమైన రెస్పాన్స్ రావడం చాలా ఆనందంగా ఉంది. ఈ సినిమా ఫిలిం మేకింగ్ ప్రాసెస్ నేను చాలా ఎంజాయ్ చేశాను. ఇది మోత్ టాక్ తో నిలబడే సినిమా. డైరెక్టర్ కరుణ కుమార్ మాట్లాడుతూ,అందరికి నమస్కారం. నా ప్రతి ప్రయత్నాన్ని ఆదరిస్తున్న మీడియా మిత్రులకు ధన్యవాదాలు. ఈసారి కొత్త ప్రయత్నం చేశాను. సాహిత్యం కోసం చీకటి అనే కథ రాశాను. దాన్ని సినిమా తీద్దామని మా నిర్మాతలు వచ్చారు. రాజా రవీంద్ర మాట్లాడుతూ, డైరెక్టర్ కథ చెప్పినప్పుడు నచ్చింది కానీ ఎలా తీస్తారో అని అనిపించింది చెప్పిందానికంటే చాలా అద్భుతంగా తీశారు. హీరోయిన్ దివి మాట్లాడుతూ, కరుణ కుమార్‌తో పని చేయాలని నాకు ఎప్పటినుంచో ఉండేది. పలాస సినిమా సమయంలో కలిశాను. కానీ కుదరలేదు. ఆయన నుంచి కాల్ వచ్చిన వెంటనే వెళ్లాను. హీరోయిన్ దివ్యపిళ్లై మాట్లాడుతూ, డైరెక్టర్ ఈ కథ చెప్పినప్పుడు భయపడ్డాను. చాలా కొత్త కథ ఇది. నాకు ఈ అవకాశం ఇచ్చిన కరుణ కుమార్‌కి రవికి థాంక్యూ అని అన్నారు.

## 'దక్షిణ కాళీ' చిత్రంలో అమ్మవారిగా అర్చన

సుబ్బు, ప్రియాంక హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా 'దక్షిణ కాళీ. ఈ చిత్రానికి కథను అందించి శ్రీనిధి క్రియేషన్స్ బ్యానర్ పై నిర్మిస్తున్నారు సత్యవాణి మీసాల. డివోషనల్ కథతో తెరకెక్కిస్తున్నారు దర్శకుడు తోట కృష్ణ. ఈ సినిమా ఈ నెల 6న తెలుగు, తమిళ,కన్నడలో వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. తాజాగా ఈ చిత్ర సాంగ్స్ లాంఛ్ ఈవెంట్‌ను హైదరాబాద్ ఫిలింఛాంబర్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ప్రముఖ దర్శకుడు వి సముద్ర, నిర్మాతలు తుమ్మలపల్లి రామసత్యనారాయణ, ప్రసన్నకుమార్ పాల్గొన్నారు. పాటల విడుదల అనంతరం దర్శకుడు వి సముద్ర మాట్లాడుతూ 'దక్షిణ కాళీ' సినిమా పాటలు, ట్రైలర్ చాలా బాగున్నాయని అన్నారు అన్నారు. నిర్మాత తుమ్మలపల్లి రామసత్యనారాయణ మాట్లాడుతూ, కొత్త సినిమాలు ఇండస్ట్రీకి రావాల్సిన అవసరం ఉందన్నారు. 'దక్షిణ కాళీ' సినిమా కంటెంట్ చూస్తుంటే తప్పకుండా విజయం సాధిస్తుందని నమ్మకం కలుగుతోంది అన్నారు. దర్శకుడు తోట కృష్ణ మాట్లాడుతూ, అమ్మవారి మహిమలు తెలిపేలా దక్షిణ కాళీ చిత్రాన్ని రూపొందించామని అన్నారు. ఈ చిత్రానికి దర్శకత్వంతో పాటు ఓ కీలక పాత్రలో నటించానని తెలిపారు. ప్రేక్షకుల్ని నిరాశపరచకుండా, వాళ్లు కోరుకునే అన్ని అంశాలతో సినిమా ఆకట్టుకుంటుందని ఆయన అన్నారు.



## 'వన్ బై ఫోర్' సక్సెస్ మీట్ లో మూవీ టీమ్

తేజస్ గుంజల్ ఫిలిమ్స్, రోహిత్ గుంజల్ ఫిలిమ్స్ బ్యానర్లపై వెంకటేష్ పెద్దపాలెం, అపర్ణ మల్లిక్, హీనా సోని హీరో, హీరోయిన్స్‌గా నటించిన యాక్షన్ క్రైమ్ డ్రామా చిత్రం "వన్ బై ఫోర్" (వన్/4). బ్లాక్ బస్టర్ బాహుబలి చిత్రానికి అసోసియేట్ డైరెక్టర్‌గా పనిచేసిన బాహుబలి పళని కె ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. రంజన రాజేష్ గుంజల్, రోహిత్ రాందాస్ గుంజల్ సంయుక్తంగా ఈ మూవీ ని నిర్మించారు. డైరెక్టర్ బాహుబలి పళని మాట్లాడుతూ మా "వన్ బై ఫోర్" (వన్/4) సినిమాను ప్రేక్షకులు బ్లాక్ బస్టర్ చేశారు. ప్రతి థియేటర్ లో కలెక్షన్స్ బాగున్నాయి. కంటెంట్ బాగుంటే చిన్న చిత్రానికి కూడా మంచి విజయం అందిస్తామని ప్రేక్షకులు మరోసారి ప్రూవ్ చేశారని అన్నారు



ప్రొడ్యూసర్ రంజన రాజేష్ గుంజల్ మాట్లాడుతూ ఎంటర్ టైన్ మెంట్ తో పాటు మంచి మెసేజ్ ఉన్న మా"వన్ బై ఫోర్" (వన్/4) సినిమాను ప్రేక్షకులు ఆదరిస్తున్నారు. స్ట్రాంగ్ కంటెంట్ ఉండటం వల్లే ఈ విజయం దక్కింది. ప్రొడ్యూసర్ రోహిత్ రాందాస్ గుంజల్ మాట్లాడుతూ తెలుగు సినిమాలపై అభిమానంతో మేము ముంబై నుంచి టాలీవుడ్ కు వచ్చాం. మా తొలి ప్రయత్నంలోనే మంచి విజయం దక్కింది. మేము ఈ చిత్రం ద్వారా ఇవ్వాలనుకున్న సందేశం ప్రేక్షకులకు రీచ్ అయ్యింది. కలెక్షన్స్ బాగున్నాయి. హీరో వెంకటేష్ పెద్దపాలెం మాట్లాడుతూ "వన్ బై ఫోర్" (వన్ /4) సినిమా కోసం మేమంతా ఎంతో కష్టపడ్డాం. బయట ఇండస్ట్రీలోని ఇతర పెద్ద సినిమాల వల్ల రిలీజ్ విషయంలోనూ ఇబ్బందులు ఎదుర్కొన్నాం. కానీ మా ప్రొడ్యూసర్స్ పట్టుదలగా ఈ అడ్డంకులన్నీ దాటుకుని సినిమాను విడుదల చేశారు.

## 'లగ్గం టైం'ని చూసి మనస్ఫూర్తిగా నవ్వుతూ వెళ్తారు

**నిర్మాత కె. హిమబిందు**

రాజేష్ మేరు, నవ్య చిట్యాల జంటగా కె. యశ్వంత్ కుమార్ సమర్పణలో 20 సెంచ్యూరీ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ మీద కె. హిమ బిందు నిర్మించిన చిత్రం'లగ్గం టైం'. ఈ మూవీకి ప్రజోత్ కె వెన్నం దర్శకత్వం వహించారు. ఈ సినిమాని ఫిబ్రవరి 6న రిలీజ్ చేయబోతున్నారు. ఈ క్రమంలో జరిగిన ప్రీ రిలీజ్ ఈవెంట్ ఈ కార్యక్రమంలో హీరో రాజేష్ మేరు మాట్లాడుతూ,'లగ్గం టైం' కథ కంటే ముందు నేను విన్న కథలన్నీ కూడా రక్తపాతంతో కూడుకున్నవే. కానీ ఈ కథ విన్న వెంటనే సినిమాని చేయాలని అనిపించింది. ఎంతో కష్టపడి ఈ మూవీని తీశాం. అని అన్నారు. నిర్మాత కె. హిమబిందు మాట్లాడుతూ, ఎన్నో కష్టాలు, ఎంతో ఖర్చు పెట్టి ని 'లగ్గం టైం' నిర్మించాం. మా సినిమాని ఫిబ్రవరి 6న రిలీజ్ చేయబోతోన్నాం అని అన్నారు.దర్శకుడు ప్రజోత్ కె వెన్నం మాట్లాడుతూ, 'లగ్గం టైం' మూవీని టీం అంతా కలిసి చాలా బాగా తీశాం. మేమంతా కొత్త వాళ్లం. అలా అందరం కొత్త వాళ్లమే సినిమాని తీసినప్పుడు ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటాం. అని అన్నారు. ఎడిటర్ విశ్వనాథ్ కూచనపల్లి మాట్లాడుతూ,నాకు ఎక్కువ గా ప్రేమ కథా చిత్రాలంటే ఇష్టం. కానీ ఇంతవరకు హారర్, థ్రిల్లర్ సినిమాలు చేశాను.'లగ్గం టైం'కి పని చేయడం ఆనందంగా ఉంది. సంగీత దర్శకుడు పవన్ మాట్లాడుతూ,'లగ్గం టైం'లో మంచి పాటలుంటాయి. ఇందులోని మెలోడీస్ అందరినీ ఆకట్టుకుంటాయిని అన్నారు.



03-02pg10fV.qxd:03-02pg10fV.qxd 1/1/02 7:40 AM Page 1






# విజేతగా హర్యానా థండర్స్

## ఢిల్లీ వారియర్స్‌పై 5-4 తేడాతో విక్టరీ

**న్యూఢిల్లీ:** ఢిల్లీ దంగల్ వారియర్స్‌తో హోరాహోరీగా జరిగిన చివరి పోరులో హర్యానా థండర్స్ ప్రో రెజ్లింగ్ లీగ్ 2026 టైటిల్‌ను కైవసం చేసుకుని విజేతగా నిలిచింది. ఎనిమిది బౌట్‌ల తర్వాత స్కోరు 4-4తో సమంగా ఉండటంతో, చివరి మహిళల 62 కిలోల పోటీ కీలకమైంది. పారిస్ ఒలింపిక్ రజత పతక విజేత ఇరినా కొలియాడెంకో ఒత్తిడిలో మాస్టర్‌క్లాస్‌ను అందించడంతో నాటకీయంగా 5-4 విజయంతో హర్యానా థండర్స్ విజే టైటిల్‌ను సాధించింది. ఈ పోటీల్లో 74 కిలోల పురుషుల బౌట్‌లో అపజయం లేని తురాన్ బేరామోవ్ ద్వారా ఢిల్లీ ప్రారంభంలోనే 8-1 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. మహిళల విభాగంలో (76 కిలోల) హర్యానా స్పందించి అండర్20 వరల్డ్ ఛాంపియన్ కాజల్ ధోచాక్ యూరోపియన్ ఛాంపియన్ అనస్తాసియా అల్పీవాను 3-1తో ఓడించి టైను సమం చేసింది. పురుషుల బౌట్‌లో (65) ఢిల్లీ కెప్టెన్ సుజీత్ కల్కల్ ప్రపంచ ఛాంపియన్‌షిప్ రజత పతక విజేత తుమూర్ ఓచిర్ తుల్గాను 8-6 తేడాతో ఓడించడంతో జోరు మళ్లీ మారింది. హర్యానా ప్రపంచ ఛాంపియన్ అయిన యుయి సుసాకి ద్వారా సారికపై 2-2తో నిలిచింది. పురుషుల విభాగంలో (86) ఢిల్లీ జట్టు రోనక్ 4-3తో ఆధిక్యంలో నిలిపాడు.

హర్యానా పట్టు వదలకుండా నేహా సంగ్వాన్ (57) మహిళల బౌట్‌లో అంజలిని ఓడించి 4-4తో మరోసారి స్కోరును సమం చేయడంతో ఫైనల్స్ ఆశను సజీవంగా ఉంచింది. దీంతో నిర్ణయాత్మక (62) మహిళల బౌట్‌లో ఇరినా కొలియాడెంకో పారిస్ ఒలింపిక్ రజత పతక విజేత అంజలిని ఓడించడంతో 16-0 టెక్నికల్ సుపీరియారిటీ విజయాన్ని సాధించి హర్యానా థండర్స్ టైటిల్‌ను కైవసం చేసుకుంది.







# స్క్వాష్ ఓపెన్‌లో..

## ఛాంపియన్‌గా అనాహత్

**న్యూఢిల్లీ:** స్క్వాష్ ఆన్ ఫైర్ ఓపెన్-2026లో భారత్ టీనేజ్ అథ్లెట్ ఏస్ అనాహత్ సింగ్ ఘనమైన ఫామ్‌ను కొనసాగించి తన కెరీర్‌లో 15వ టైటిల్‌ను గెలుచుకుంది. అమెరికాలోని వాషింగ్టన్‌లో జరిగిన ఆమె తొలి పిఎస్ఎ స్క్వాష్ టూర్ టోర్నమెంట్‌ను గెలుచుకుని ఛాంపియన్‌గా నిలిచింది. అంతకుముందు ఆమె 14 పిఎస్ఎ ఛాలెంజర్ టైటిళ్లను కైవసం చేసుకుంది. ఈ టీనేజర్ ఇంగ్లాండ్‌కు చెందిన టాప్ సీడ్ మరియు ప్రపంచ 10వ ర్యాంక్ క్రీడాకారిణి జార్జినా కెనెడ్డీని 12-10, 11 -5, 11-7 తేడాతో ఓడించింది. 17 ఏళ్ల ఆమె ఇప్పుడు పిఎస్ఎ ర్యాంకింగ్స్‌లో ప్రపంచంలోని టాప్ 20లో చోటు దక్కించుకునే అవకాశం ఉంది. మహిళల సింగిల్స్‌లో ఈ ఘనత సాధించిన అతి పిన్న వయస్కురాలైన ఆసియా క్రీడాకారిణి, మరియు మూడవ భారతీయురాలిగా నిలిచింది. అనాహత్ ఇక్కడ టోర్నమెంట్ అంతటా అద్భుతమైన ప్రదర్శన కొనసాగించి ప్రపంచ టైటిల్‌ను గెలుచుకునే ముందు ఉన్నత ర్యాంక్ ఉన్న ప్రత్యర్థులపై మూడు విజయాలు సాధించింది. ఆమె తదుపరి వారం చికాగోలో జరిగే విండీ సిటీ ఓపెన్ 2026 యొక్క పిఎస్ఎ ప్లాటినం ఈవెంట్‌లో కఠినమైన పరీక్షను ఎదుర్కొనబోతోంది.

# టాటా స్టీల్ చెస్.. కీమర్‌తో గుకేష్ డ్రా



**న్యూఢిల్లీ:** టాటా స్టీల్ చెస్ విజ్క్ ఆన్ జీ-2026లో భారతదేశపు అగ్రశ్రేణి గ్రాండ్ మాస్టర్ల దారుణమైన ప్రదర్శన ముగిసింది. ఈ టోర్నమెంట్‌లో పాల్గొన్న నలుగురు గ్రాండ్ మాస్టర్లలో ఒక్కరు కూడా టాప్ 8 లో చోటు దక్కించుకోలేకపోయారు. చివరి రోజు జరిగిన మ్యాచ్‌లో ప్రస్తుత ప్రపంచ ఛాంపియన్, భారత్ గ్రాండ్ మాస్టర్ దొమ్మరాజు గుకేష్ తన ప్రత్యర్థి విన్సెంట్ కీమర్‌తో జరిగిన మ్యాచ్‌ను డ్రా చేసుకున్నాడు. గుకేష్ 13 ఆటలలో 3 విజయాలు, 3 ఓటములు, 7 డ్రాలతో 6.5 పాయింట్లతో 9వ స్థానంలో నిలిచాడు. చివరి మ్యాచ్ రోజున, గుకేష్ కఠినమైన ఆట నుండి బయటపడ్డాడు. తెల్లటి పావులతో జర్మనీకి చెందిన కీమర్‌తో జరిగిన మ్యాచ్‌లో 57మూవ్‌ల డ్రాను ముగించాడు. మరోపక్క చివరి రోజున ఎరిగైసి అర్జున్ పేలవమైన ప్రదర్శన కొనసాగింది, అతను తన చివరి గేమ్‌లో ఉజ్బెకిస్తాన్‌కు చెందిన నోడిర్‌బెక్ అబ్దుసాటోరోవ్‌తో జరిగిన మరో ఓటమిని ఎదుర్కొన్నాడు. తన టోర్నమెంట్‌ను అర్జున్ కేవలం 4.5/13 పాయింట్లతో రెండవ చివరి స్థానంలో ముగించాడు. దీంతో ఇప్పుడు లైవ్ క్లాసికల్ రేటింగ్‌లలో ప్రపంచ టాప్ 10 నుండి దిగజారిపోయాడు. ఇక మరో గ్రాండ్ మాస్టర్ అరవింద్ చిదంబరం కూడా చివరి రౌండ్‌లో స్లోవేనియాకు చెందిన వ్లాదిమిర్ ఫెడోసీవ్ చేతిలో ఓటమితో 4.5/13 పాయింట్లతో టోర్నమెంట్‌ను ముగించాడు. అలాగే డిఫెండింగ్ ఛాంపియన్ ప్రజ్ఞానందా రమేష్ బాబు డచ్ గ్రాండ్ మాస్టర్ జోర్డాన్ వాన్ ఫారెస్ట్ తో జరిగిన మ్యాచ్ లో డ్రాగా ముగిసి 5.5/13 పాయింట్లతో 11వ స్థానంతో సరిపెట్టుకున్నాడు.



# జాతీయ షూటింగ్ పంజాబ్ క్లీన్ స్వీప్

న్యూఢిల్లీ: నేషనల్ క్యాపిటల్ రీజియన్‌లోని డాక్టర్ కర్ణి సింగ్ షూటింగ్ రేంజ్స్‌లో జరుగుతున్న షాట్‌గన్ 1, 2లో హర్విరాజ్ సింగ్, హరజీజ్ సింగ్ అత్వాల్, గుర్ఫతే సింగ్ సంధు వరుసగా మొదటి మూడు స్థానాలను కైవసం చేసుకోవడంతో జూనియర్ పురుషుల స్కీట్ టి2 ఫైనల్‌లో పంజాబ్ షూటర్లు పోడియంను క్లీన్ స్వీప్ చేశారు. ట్రయల్స్ 2 ఫైనల్‌లో గెలవడానికి ఒక పాయింట్ అవసరం కావడంతో అనంత్‌జీత్ సింగ్ నరుకా జ్యోతిరాదిత్య సింగ్ సిసోడియాను ఓడించింది, అయితే యశస్వి రాథోడ్ మహిళల ట్రయల్స్ 2లో కేవలం ఒక షాట్ మాత్రమే మిస్ చేసుకుని అగ్రస్థానాన్ని దక్కించుకుంది. హోరాహోరీగా జరిగిన ఫైనల్లో, 120 స్కోరుతో అగ్రస్థానంలో నిలిచిన అనంత్ 36 షాట్‌లు కొట్టగా, జ్యోతిరాదిత్య కూడా 34వ లక్ష్యం వరకు పరిపూర్ణ స్కోరును కొనసాగించాడు. కానీ 35 హిట్‌లతో ఫైనల్స్‌ను ముగించడానికి తన చివరి షాట్‌ను మిస్ చేశాడు. అభయ్ సింగ్ సెఖోన్ 30 హిట్‌లతో మూడో స్థానాన్ని దక్కించుకున్నాడు. మహిళల ఫైనల్లో యశస్వి రాథోడ్ కేవలం ఒక లక్ష్యాన్ని మాత్రమే కోల్పోయి 35 పాయింట్లతో అగ్రస్థానాన్ని దక్కించుకుంది. పరినాజ్ 33 హిట్స్‌తో ముగించగా, ఒలింపియన్ మహేశ్వరి చౌహాన్ 29 పాయింట్లతో మూడవ స్థానంలో నిలిచింది. ట్రయల్స్ 1లో 121 స్కోరుతో పరినాజ్ అగ్రస్థానంలో ఫైనల్‌కు అర్హత సాధించగా, 119 స్కోరుతో గణేమత్ సెఖోన్ తర్వాతి స్థానంలో నిలిచింది. యశస్వి రాథోడ్ 117 స్కోరుతో మూడవ స్థానంలోనూ, దర్శన రాథోడ్ 116 స్కోరుతో నాల్గవ స్థానంలోనూ, రైజా ధిల్లాన్ మరియు మహేశ్వరి చౌహాన్ 115 స్కోరుతో ఐదు మరియు ఆరు స్థానాల్లోనూ నిలిచారు.

## వాణిజ్యం



# మారుతిసుజుకి ఆల్‌టైమ్ రికార్డు సేల్స్!

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 2:** మారుతిసుజుకి ఇండియా జనవరి నెల అమ్మకాలు 12శాతంపెరిగాయి. దేశీయంగా డిమాండ్ తగ్గినా ఎగుమతులు పెరిగాయి. దేశంలోని చిన్నకార్ల తయారీ దిగ్గజంగా ఉన్న మారుతి జనవరి నెలలో 2,36,963 యూనిట్లు విక్రయించింది. ఎగుమతులు కూడా 88శాతంపెరిగాయి. ఆల్‌టైమ్ రికార్డుస్థాయికి పెరిగాయి. 51,020యూనిట్లుగా ఉన్నాయి. దేశీయంగా అమ్మకాలు తేలికపాటి వాణిజ్య వాహనాలు స్వల్ప వృద్ధితో ఉన్నాయి. 0.4శాతంపెరిగి 1,85,943 యూనిట్లు విక్రయిస్తే ప్యాసింజర్ వాహణాలు 0.5శాతంపెరిగి 1,74,529 యూనిట్లకు చేరాయి. జిఎస్టీ రేట్ కట్స్ చిన్నకార్ల విక్రయాలకు మరింత మద్దతునిచ్చాయి. ఒరిజినల్ ఎక్విప్‌మెంట్ ఉత్పత్తిదారులు అంటే ఒఇఎంలు కూడా స్వల్పంగా 2శాతంపెరిగి 7643యూనిట్లకు చేరాయి. ఏప్రిల్‌నుంచి జనవరి వరకూ మొత్తం అమ్మకాలు 8శాతంపెరిగి 19.8లక్షల యూనిట్లుగా ఉన్నాయి. ఇయర్‌టు డేట్ దేశీయ అమ్మకాలు కూడా 15.28 లక్షలయూనిట్లుగా ఉన్నాయని, ఎగుమతులు 3.6 లక్షలయూనిట్లు ఉన్నట్లు తెలిపింది. అలాగే డిసెంబరు త్రైమాసికంలోకూడా భారీ ఆదాయం సాధించింది. 29శాతం రాబడులు పెరిగి రూ.49,892 కోట్లకు చేరాయి. నాలుగుశాతం నికరలాభాలుపెరిగి రూ.3794 కోట్లు ఆర్జించింది. మారుతిషేర్లు09.7శాతం దిగువన అంటే రూ.14,100గా ట్రేడ్ అయ్యాయి. వార్షికపద్ధతిలోచూస్తే కంపెనీ స్టాక్ సెన్సెక్స్‌లో ఏడుశాతం ఎగువన ఉంది.

# వారం ప్రారంభంలో లాభాల బోణీ

## సెన్సెక్స్, నిఫ్టీ కంపెనీల షేర్లు పైపైకి..

**ముంబయి,ఫిబ్రవరి 2:** దేశీయ స్టాక్ సూచీలు వారం ప్రారంభంలో సానుకూలంగా ముగిసాయి. సెన్సెక్స్ 902.12 పాయింట్లుపెరిగి 81,625.06వద్ద స్థిరపడితే నిఫ్టీ 50 సూచీ 262.95 పాయింట్లుపెరిగి 25,088.40 పాయింట్లవద్దస్థిరపడింది. ప్రారంభంలో కొంతమేర అమ్మకాలు ఉన్నప్పటికీ ఇంట్రాడే తర్వాతనుంచి షేర్లు లాభపడ్డాయి. బడ్జెట్ రోజున నిఫ్టీసెన్సెక్స్ రెండూ కూడా 10 లక్షలకోట్లమేర టర్నోవర్ నష్టపోయిన సంగతి తెలిసిందే. నిఫ్టీ50 సూచీలో టాటామోటార్స్ ప్యాసింజర్ వాహనాలు,



ఆదానిపోర్టులు సెజ్, ఆసియన్ పేయింట్స్ రెండుశాతంమేర పెరిగాయి. శ్రీరామ్‌ఫైనాన్స్, మ్యాక్స్ హెల్త్‌కేర్ ఇన్‌స్టిట్యూట్ భారీగా నష్టపోయాయి. మూడుశాతం వరకూ నష్టాలు ఎదుర్కొన్నాయి. మార్కెట్లపరంగాచూస్తే కొంతమేర ప్రతికూలతే కనిపించింది. 1282 షేర్లు పెరిగితే 2116 షేర్లుక్షీణించాయి. 142 స్థిరంగా కొనసాగాయి. ఎంపికచేసిన రంగాల్లోనే కొనుగోళ్లుపెరిగినట్లు మార్కెట్ నిపుణులు చెవుతున్నారు. బ్రెంట్‌ముడిచమురు 4.34శాతం క్షీణించి బ్యారెల్‌కు 66.31 డాలర్లుగా నడించింది. ద్రవ్యోల్బణ ఒత్తిడులు సడలి భారత వాణిజ్యం సమతూకంలోకి వచ్చింది. ఈక్విటీ మార్కెట్లకు కొంత ఉపశమనం కలిగింది. ఉత్పత్తిరంగం, గ్లోబల్ డేటా సెంటర్స్ వ్యవసాయం, పర్యాటకరంగాలకు బడ్జెట్‌లోకేటాయింపులు మార్కెట్లకు బలాన్నిచ్చాయి. డాలరుతో రూపాయి కొంతమేర పటిష్టం అయింది. 37 పైసలు పెరిగి 91.56గా నడిచింది. ముడిచమురు ధరలు తగ్గడం సహజంగానే బడ్జెట్‌ప్రభావం ఉంటుందని అందరికీ తెలిసిందే. ఇక కంపెనీలపరంగా యాక్సిస్‌బ్యాంకు, ఇన్ఫోసిస్, టిసిఎస్, ట్రెంట్ టైటాన్‌షేర్లు నష్టాల్లోకి వెళ్లాయి. ఇక పసిడిధరలపరంగాచూస్తే అంతర్జాతీయ మార్కెట్‌లోఔన్స్ బంగారం 4680 డాలర్లవద్దట్రేడ్ అవుతోంది. ఇక బిఎస్ఇలో అయితే 2039 షేర్లు పెరిగితే 2220 షేర్లు క్షీణించగా 169 కంపెనీలుమాత్రం స్థిరంగాకొనసాగాయి.



# వెండి బంగారం ధరల్లో భారీ పతనం

**ముంబయి,ఫిబ్రవరి 2:** బంగారం, వెండి ధరలు భారీగా పతనమయ్యాయి. ఆల్ టైమ్ గరిష్ఠ స్థాయికి చేరిన తర్వాత, గత నాలుగైదు రోజులుగా పసిడి, వెండి ధరలు నేలచూపులుచూస్తున్నాయి. ఈ క్రమంలో ఇవాళ ఒక్కరోజే బంగారం ధర రికార్డు స్థాయిలో పడిపోయింది. ఈ పరిణామం పెట్టుబడిదారులకు షాక్ ఇవ్వగా, కొనుగోలుదారులకు ఊరటనిచ్చింది. సోమవారం హైదరాబాద్ మార్కెట్లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర ఏకంగా రూ.9,050 తగ్గి రూ.1,51,530కి చేరింది. అలాగే, 22 క్యారెట్ల తులం బంగారం ధర రూ.8,300 తగ్గి రూ.1,38,900 వద్ద ట్రేడ్ అయింది. దేశ రాజధాని ఢిల్లీలో కూడా దాదాపు ఇదే పరిస్థితి కొనసాగింది. అక్కడ 24 క్యారెట్ల పసిడి ధర రూ.1,51,680గా నమోదైంది. బంగారం బాటలోనే వెండి ధరలు కూడా కొనసాగుతున్నాయి. కిలో వెండి ధర ముందురోజుతో పోలిస్తే ఏకంగా రూ.50,000 పతనమైంది. ప్రస్తుతం హైదరాబాద్, ఢిల్లీ మార్కెట్లలో కిలో వెండి ధర రూ.3 లక్షల వద్ద ఉంది. కొద్ది రోజుల క్రితం కిలో వెండి ధర రూ.4.25 లక్షల వరకు చేరడం గమనార్హం. ఇటీవల రికార్డు గరిష్ఠాలకు చేరడంతో పెట్టుబడిదారులు భారీ ఎత్తున లాభాల స్వీకరణకు (ప్రాఫిట్ బుకింగ్) మొగ్గు చూపడమే ఈ పతనానికి ప్రధాన కారణంగా బులియన్ మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఈ ధరల పతనం పెట్టుబడిదారులను ఆందోళనకు గురిచేస్తుండగా, కొనుగోలు చేయాలనుకునే వారికి ఊరటనిస్తోంది.




# ఒరాకిల్‌కు కృత్రిమమేధ షాక్

## 30 వేలమంది సిబ్బందిపై పడుతున్న వేటు!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:** ఐటీసహా వివిధ రంగాల్లో ఉద్యోగాల తొలగింపునకు కృత్రిమమేధ ప్రధాన కారణంగా మారుతోంది. ఇప్పుడు ఏఐ ప్రభావంతో మరో సంస్థ కూడా భారీ సంఖ్యలో సిబ్బందిని తొలగించేందుకు సిద్ధమవుతోంది. ఒరాకిల్ సంస్థ ఏకంగా 30వేల వరకు ఉద్యోగాల్ని తొలగించేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. దీనికి కారణం ఓపెన్ఏఐ. ఇన్వెస్ట్‌మెంట్ బ్యాండ్ టీడీ కోవెన్ ప్రకారం ఓపెన్ఏఐ సంస్థతో ఒరాకిల్ 300 బిలియన్ డాలర్ల ఒప్పందం కుదుర్చుకుంది.ఈ డీల్‌తో భారీ స్థాయిలో ఏఐ డేటా సెంటర్లను ఏర్పాటు చేయాలనుకుంటోంది. కంపెనీ ఖర్చులు తగ్గించుకునేందుకు ఏకంగా 20వేలనుంచి 30వేల మంది సిబ్బందిని తొలగించేందు ఒరాకిల్ రెడీ అవుతోంది. దీనివల్ల కంపెనీకి 8 బిలియన్ డాలర్ల నుంచి 10 బిలియన్ డాలర్ల వరకు మిగులుతుంది. ఓపెన్ఏఐతో ఒప్పందమే ఒరాకిల్ సంస్థను ఆర్థిక ఇబ్బందుల్లోకి నెడుతోంది. గడిచిన రెండు నెలల్లోనే 58 బిలియన్ డాలర్లు ఒరాకిల్ కోల్పోయింది.

# ప్రభుత్వరంగ బ్యాంకుల్లో 49%కి విదేశీ పెట్టుబడులు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 2:** దేశంలోని ప్రభుత్వరంగ బ్యాంకుల్లో విదేశీ ఇన్వెస్టర్లు 49శాతంవాటా వరకూ పెట్టుబడులు పెట్టేందుకు కేంద్రం నిబంధనలు సడలిస్తోంది. ప్రభుత్వ రంగ బ్యాంకులు ఆర్థికవృద్ధిని సాధించాలంటే ప్రైవేటురంగ భాగస్వామ్యం తప్పనిసరి అని పెట్టుబడుల ఉపసంహారణశాఖ చెపుతోంది. రుణం జిడిపి నిష్పతిని 56 శాతం నుంచి 150శాతానికి పెంచాల్సిన అవసరం ఉందని ఫెడరల్‌బ్యాంకింగ్ కార్యదర్శి నాగరాజు వెల్లడించారు. భారతీయ స్టేట్‌బ్యాంకు, మరో ఇతర 11 ప్రభుత్వ బ్యాంకుల్లో విదేశీ పెట్టుబడుల వాటా 20శాతానికి మాత్రమే కట్టడి అయి ఉంది. ఈ సారి బడ్జెట్‌కు ముందునుంచే ప్రభుత్వం వ్యూహాత్మక నియంత్రణ పట్టును పెంచుకోవాలనిచూస్తోంది. ప్రైవేటురంగ బ్యాంకుల్లో 74శాతం విదేశీపెట్టుబడులకు ఉన్న అనుమతులు ప్రభుత్వరంగంలో మాత్రం 20శాతానికే కట్టుబడి ఉన్నాయి.

# పెట్టుబడుల మళ్లింపుతో వెండి ఇటిఎఫ్‌ల భారీ పతనం

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 2:** బంగారంధరలతోపాటే వెండికి కూడా బడ్జెట్‌షాక్ తగిలింది. అంతర్జాతీయ మార్కెట్లలో భారీ పతనం దేశీయ మార్కెట్‌పైనా చూపింది. వెండి ఇటిఎఫ్‌లపై కూడా ఈప్రభావం కనిపిస్తోంది. గతవారాంతానికి 20శాతం పతనం అయితే ఒక్క సోమవారం రోజే 19శాతం పతనం అయింది.రిటైల్ ఇన్వెస్టర్లకు కాసులు కురిపించిన సిల్వర్ ఈటీఎఫ్‌లు పడిపోవడంతో ఇన్వెస్టర్లు కలవరం వ్యక్తంచేస్తున్నారు. భారత ఎంసిఎక్స్‌లో కిలో వెండి మార్చి కాంట్రాక్టుధర రూ.2.27 లక్షలుగా ఉంది.



గతవారంలో ఈ ధర రూ.4,20,048గా కొనసాగింది. గరిష్టాలతోపోలిస్తే కిలో వెండి సుమారురూ.2 లక్షలమేర పతనం అయింది. ఈప్రభావంతోనే వెండి ఈటిఎఫ్‌లు కూడా క్షీణించాయి. టాటా సిల్వర్ ఈటిఎఫ్ 19.15, ఎస్‌బిఐ సిల్వర్ ఈటిఎఫ్ 14.98, ఆదిత్యబిర్లా సన్‌లైఫ్ ఇటిఎఫ్ 14.6 శాతం చొప్పున క్షీణించాయి. గ్రోసిల్వర్ ఈటిఎఫ్ 16.17, జెరోధా సిల్వర్ ఈటిఎఫ్ 15.41, నిప్పన్ ఇండియా ఈటిఎఫ్ 15.69, ఐసిఐసిఐప్రుడెన్షియల్ సిల్వర్ ఈటిఎఫ్ 14.05శాతం, కోటక్ సిల్వర్ ఈటిఎఫ్ 17.38శాతం హెచ్‌డిఎఫ్‌సి సిల్వర్ ఈటిఎఫ్ 16.65శాతం మోతీలాల్ ఓస్వాల్ సిల్వర్ ఈటిఎఫ్ 16.02శాతం చొప్పున పతనం అయ్యాయి. డాలర్ విలువలు బలపడటం, ట్రెజరీ బాండ్లపై రాబడులు పెరుగుతుండటంతో ఇన్వెస్టర్లు బులియన్‌రంగంనుంచి కరెన్సీ బాండ్ల మార్కెట్‌వైపు పెట్టుబడులను మళ్లించడంతో పసిడి, వెండిధరల్లో భారీ క్షీణత కనిపించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.

ong-7_ong-7.qxd 2/3/2026 12:21 AM Page 1



విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త



# గాజువాకలో తీర్థ మహోత్సవ కోలాహలం



**వైభవంగా శ్రీ సీతారామ ఉమా లింగేశ్వర స్వామి పరసభక్తులతో పోటెత్తిన పురవీధులు.. అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు**

**గాజువాక, జనవరి 2,ప్రభాతవార్త**

కొత్త గాజువాకలో వెలసిన శ్రీ సీతారామ ఉమా లింగేశ్వర స్వామి తీర్థ మహోత్సవం (పరస) భక్తిశ్రద్ధల మధ్య ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం అత్యంత వైభవంగా జరిగింది. ఆధ్యాత్మికత, వినోదం కలగలిసిన ఈ వేడుకను వీక్షించేందుకు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలిరావడంతో గాజువాక పురవీధులన్నీ జన సంద్రాన్ని తలపించాయి. ఈ ఉత్సవాలకు గాజువాక ఎమ్మెల్యే శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై, ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమాలను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పురాతన సంప్రదాయాలను ప్రతిబింబించే ఇలాంటి తీర్థ మహోత్సవాలు ప్రజల మధ్య ఐక్యతను, ఆధ్యాత్మిక చింతనను పెంపొందిస్తాయని అన్నారు. స్వామివారిని దర్శించుకునేందుకు పలువురు ప్రముఖులు తరలివచ్చారు. గాజువాక వైకాపా ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు తిప్పల నాగిరెడ్డి, చింతలపూడి వెంకట రామయ్య, తిప్పల గురుమూర్తి రెడ్డితో పాటు పలువురు కార్పొరేటర్లు, రాజకీయ నేతలు ఉత్సవాల్లో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.

మిగతా 10..లో

# గీతంపై విష ప్రచారం

- గీతం యూనివర్సిటీలో చదువుకున్న విద్యార్థులు ప్రపంచంలోనే అన్ని రంగాల్లో ఉన్నారు
- విశాఖ ఐటీ అభివృద్ధిలో గీతం కీలకపాత్ర పోషిస్తుంది
- కోవిడ్ సమయంలో మూడు వేల మందికి చికిత్స
- గీతం చైర్మన్ మతుకుమిల్లి శ్రీభరత్



**విశాఖపట్నం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**

గీతం విద్యా సంస్థ తోపాటు తనపై వైసీపీ నాయకులు, వారి అనుకూల మీడియా విషపూరిత ప్రచారం గత కొద్ది రోజులుగా చేస్తున్నాయని గీతం అధ్యక్షుడు, విశాఖ ఎంపీ ఎం.శ్రీభరత్ వ్యాఖ్యానించారు. గీతం విశ్వవిద్యాలయ భూము లపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ఎక్స్ లో చేసిన ట్వీట్కు శ్రీభరత్ స్పందించారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడు దల చేశారు. మాజీ ముఖ్యమంత్రి వాస్తవాలకు దూరంగా, ఉద్రిక్తతను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం బాధాకరమన్నారు. వైసీపీ నుంచి ఎటువంటి సహాయం ఆశించడం లేదని, అయితే 2020 దసరా సెలవుల సమయంలో అర్ధరాత్రి గీతం ప్రహరీ కూల్చిన తరువాతైనా వర్సిటీపై జగన్ ఆలోచన మారుతుందని ఆశించానన్నారు. గీతం వర్సిటీకి కేటాయించబోయే 54.79 ఎకరాల భూమి రూ.ఐదువేల కోట్లు అని వైసీపీ నేతలు చెబుతున్నారని, తమ క్యాంపసక్కు ఆనుకుని రాజీవ్ స్వగృహ హౌసింగ్ ప్రాజెక్టులో ప్లాట్లు విభజించి గజం రూ.60వేల నుంచి రూ.65వేలకు విక్రయించారన్నారు. సాధారణంగా ఎకరాకు 3వేల గజాల విస్తీర్ణం ఉంటుందని, ఈ లెక్క నఎకరా రూ.19.5 కోట్లుగా పేర్కొంటూ అలా లెక్కించినా 54.79 ఎకరాలు రూ. వెయ్యి కోట్లకు మించదని శ్రీభరత్ వివరించారు. సీఎం చంద్రబాబు నాయుడు హయాంలో విశాఖలో భూమి విలువ ఐదు రెట్లు పెరిగిందని జగన్, వైసీపీ నాయకులే చెబుతున్నారని దీనిని బట్టి కూటమి ప్రభుత్వ హయాంలో విశాఖ శరవేగంగా అభివృద్ధి చెందిందని వారు ప్రశంసించినట్టేనన్నారు. మీ కేటాయింపులపై మాట్లాడరేం? గీతం క్యాంపస్ కు కిలోమీటరు దూరంలో టీఎస్ స్ఐబీ స్కూలుకు ఎకరా రూ.కోటి చొప్పున 11 ఎకరాలను 2023లో అప్పటి సీఎం జగన్ ప్రభుత్వం కేటాయించిందని, ఎకరా రూ.100 కోట్లు అయితే అతి తక్కువ ధరకు ఎందుకు ఇచ్చారని ప్రశ్నించారు. అయినా అంతర్జాతీయ పాఠశాలకు భూములు ఇవ్వడాన్ని తాను స్వాగతిస్తానన్నారు. మూడేళ్లైనా ఇప్పటివరకు పాఠశాల పనులు ప్రారంభించలేదని, దీనిపై వైసీపీ నేతలు ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. 2020లో ప్రభుత్వం స్వాధీనం చేసుకుని, ఫెన్సింగ్ వేసిన భూములను ఉచితంగా ఇస్తు న్నారన్న ఆరోపణల్లో వాస్తవంలేదని ఎంపీ స్పష్టంచేశారు. జీవీఎంసీ ఎన్వోసీ మాత్రమే ఇస్తుంది తప్ప భూమి ధర నిర్ణయించే అధికారం ఉండదని సీఎంగా పనిచేసిన జగన్కు తెలియనది కాదన్నారు. ఈ అధికారం క్యాబినెట్కు మాత్రమే ఉంటుందన్నారు. ప్రభుత్వం నిర్ణయించే ధర చెల్లించేందుకు గీతం సిద్ధంగా ఉందని, ఉచితంగా ఏనాడూ కోరలేదన్నారు. అయినా అబద్ధాలు చెబుతున్నారని, సహాయం చేయకపోయినా ఫర్వాలేదుగానీ, సమాజానికి మేలు చేస్తున్న గీతంపై దురుద్దేశ పూరిత దాడులు చేయవద్దని కోరారు. కొవిడ్ సమయంలో వైసీపీ ప్రభుత్వానికి గీతం ఆస్పత్రిపై నమ్మకం ఉండడంతోనే కొవిడ్ ఆస్పత్రిగా ప్రకటించారని, రెండోవేవ్లో మూడువేల మంది రోగులకు చికిత్స అందించామని శ్రీభరత్ గుర్తుచేశారు. ఐటీకి ఊతమిచ్చేలా... భవిష్యత్తులో విశాఖలో ఐదులక్షల ఐటీ ఉద్యోగాలు సృష్టి లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తున్న నేపథ్యంలో మానవవనరులు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలతయారీలో గీతం కీలకపాత్ర పోషిస్తుందనే ఆశాభావం వ్యక్తంచేశారు.

## రాష్ట్రంలో వెనుకబడిన వర్గాల గృహాలకు

# రూఫ్‌టాప్ సోలార్ ద్వారా లబ్ధి

- ఏపీలో దేశానికే ఆదర్శంగా నిలిచే యుటిలిటీ ఆధారిత సోలారీకరణ ప్రాజెక్టు
- ఏపీఈపీడీసీఎల్ సీఎండీ ఇమ్మడి పృథ్వీ తేజ్




**విశాఖపట్నం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్‌లో యుటిలిటీ లెడ్ అగ్రిగేషన్ మోడల్ ద్వారా రూఫ్‌టాప్ సౌర విద్యుత్ అమలుపై సామర్థ్య వృద్ధి వర్క్‌షాప్ సోమవారం విశాఖపట్నంలోని ..సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ ఎనర్జీ ట్రాన్సిషన్‌లో నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఈపీడీసీఎల్) చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ పృథ్వీ తేజ్ ఇమ్మడి, ఐఏఎస్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో కేంద్ర నూతన మరియు పునరుత్పాదక శక్తి మంత్రిత్వ శాఖ (ఎంఎన్ఆర్ఈ) డైరెక్టర్ ఆదిత్య ప్రతాప్ సింగ్, ఐపీఎస్, ఎంఎన్ఆర్ఈ సైంటిస్ట్‌డ్డీ విక్రమ్ ధాకా, ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఎనర్జీ స్పెషలిస్ట్ జిగర్ భట్, నాబార్డ్ డీజీఎం దేవబ్రత త్రిపాఠి, కేపీఎంజీ భాగస్వామి అభిషేక్ షా, ఎంఎన్ఆర్ఈ ఉన్నతాధికారులు, ప్రాజెక్ట్‌కు సంబంధించిన ఈపీసీ సంస్థల ప్రతినిధులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎండీ పృథ్వీ తేజ్ మాట్లాడుతూ, భారతదేశ వాతావరణ మార్పు కట్టుబాట్లలో భాగంగా కేంద్ర ప్రభుత్వం పీఎం-సూర్య ఘర్: ముఫ్త్ బిజ్లీ యోజన కింద ఒక కోటి గృహాలకు సౌర విద్యుత్ అందించేందుకు ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. ఈ జాతీయ లక్ష్యానికి అనుగుణంగా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సబ్సిడీ పొందుతున్న, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు రూఫ్‌టాప్ సౌర విద్యుత్ అందించేందుకు దేశంలోనే ప్రత్యేకమైన ముందడుగు వేసిందని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు 94 వేల వినియోగదారులకు 328 మెగావాట్ల సామర్థంతో రూఫ్‌టాప్ సౌర విద్యుత్ వ్యవస్థలు ఏర్పాటు అయ్యాయని, అందులో ఏపీఈపీడీసీఎల్ పరిధిలోనే 44,452 కనెక్షన్లకు 142 మెగావాట్ల సామర్థం గల ప్లాంట్లను ఏర్పాటు చేసామని పేర్కొన్నారు. సౌర విద్యుత్ వినియోగాన్ని వేగవంతం చేసేందుకు గ్రామ, మండల, డివిజన్, జిల్లా స్థాయిల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు, ఇంటింటి ప్రచారాలు, కరపత్రాల పంపిణీ చేపట్టామని చెప్పారు. వినియోగదారులకు అనుకూలంగా అప్లికేషన్ ఫీజు, నెట్ మీటరింగ్ చార్జీల మినహాయింపు, ఒకే చోట అన్ని ప్రక్రియలు పూర్తయ్యే విధానాన్ని అమలు చేస్తున్నామని వివరించారు. దరఖాస్తు నుంచి కమిషనింగ్ వరకు అవసరమైన అన్ని రుసుములు ఒకే దశలో వసూలు చేయడం ద్వారా పారదర్శకత, సౌలభ్యం కల్పిస్తున్నామని తెలిపారు. ఈపీసీ సంస్థలు పీఎం సూర్య ఘర్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేసిన అనంతరం సగటున 3-4 రోజుల్లో అనుమతులు మంజూరు చేస్తున్నామని, గరిష్ఠంగా వారం రోజుల్లో ప్రక్రియ పూర్తవుతోందన్నారు. ప్రస్తుతం రోజుకు సుమారు 250 రూఫ్‌టాప్ సౌర కనెక్షన్లు, అంటే 600-750 కిలోవాట్ల సామర్థ్యం ఏర్పాటు చేస్తున్నామని, త్వరలోనే దీన్ని రోజుకు 1 మెగావాట్టుకు పెంచగలమన్న విశ్వాసం వ్యక్తం చేశారు. వినియోగదారుల ఆధ్వర్య మోడల్‌లో ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు భాగస్వామ్యం కావడంలో ఉన్న పరిమితులను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం, యుటిలిటీ లెడ్ మోడల్ ను ప్రవేశపెట్టి మిగిలిన మూలధన వ్యయాన్ని రాష్ట్ర సబ్సిడీ బడ్జెట్ ద్వారా భరించేందుకు నిర్ణయించిందన్నారు. ఈ పథకం కింద ఇప్పటికే నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పొందుతున్న అర్హులైన గృహ వినియోగదారులు లబ్ధి పొందనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం కింద సుమారు 6 లక్షల వినియోగదారులకు - 1,200 మెగావాట్ల సామర్థంతో టెండర్లు ఆహ్వానించగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 2 లక్షల రూఫ్‌టాప్ సౌర కనెక్షన్లు (400 మెగావాట్లు) లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. లబ్ధిదారులలో మెజారిటీ నుంచి ఇప్పటికే అంగీకార పత్రాలు పొందామని చెప్పారు. డివిజన్ వారీ క్లస్టర్ విధానంలో టెండర్లు కేటాయించి, మొత్తం ..41 ఈపీసీ సంస్థలకు లెటర్ ఆఫ్ అవార్డ్ (లివీతి)..లు జారీ చేసినట్టు తెలిపారు. ఇప్పటికే పలు డివిజన్లలో సామగ్రి సరఫరా ప్రారంభమైందని చెప్పారు. గౌరవ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఈ ప్రాజెక్టును ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనే పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఎక్కువ భాగం ప్యాకేజీలు ఏప్రిల్ 2026 నాటికి, మిగిలినవి మే 2026 నాటికి పూర్తిచేయడానికి చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ఏపీఈపీడీసీఎల్ ఇంజినీర్ల సామర్థ్యం, ఈపీసీ భాగస్వాముల సమన్వయంతో ఈ ప్రాజెక్టు విజయవంతమై, దేశవ్యాప్తంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సౌర విద్యుత్ సాధికారతకు జాతీయ మోడల్‌గా నిలుస్తుందని సిఎండీ విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ వర్క్‌షాప్‌లో ఏపీఈపీడీసీఎల్ డైరెక్టర్ టి.వి. సూర్య ప్రకాశ్, టి. వనజ, ఎస్. హరిబాబు, చీఫ్ జనరల్ మేనేజర్లు ఎల్. దైవ ప్రసాద్, బి. అశోక్ కుమార్, 11 జిల్లాల సూపరింటెండింగ్ ఇంజినీర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు, ఉన్నతాధికారులు మరియు ఈపీసీ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## బంగ్లాదేశ్ చెర నుంచి జిల్లా

# మత్స్యకారులు విముక్తి!

- క్షేమంగా ఇళ్లకు చేరిన మత్స్యకారులు కుటుంబాల్లో ఆనందం
- విడుదలకు కేంద్ర ప్రభుత్వంతో నిరంతర సంప్రదింపులు జరిపిన మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- విశాఖలో ఘన స్వాగతం పలికి.. నిత్యావసర సరుకులు అందజేత

**విశాఖపట్నం, విజయనగరం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త**

బంగ్లాదేశ్ నౌకాదళం చెరలో చిక్కుకున్న తొమ్మిది మంది విజయనగరం జిల్లా మత్స్యకారుల వ్యవహారం సుఖాంత మైంది. రాష్ట్ర వ్యవసాయ, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తమ శాఖా పరంగా తీసుకున్న ప్రత్యేక శ్రద్ధ, దౌత్యపరమైన ఒత్తిడి కారణంగా మత్స్యకారులు సోమవారం క్షేమంగా విశాఖ తీరానికి చేరుకున్నారు. అధికారులు వారికి స్వాగతం పలికారు. మూడు నెలలుగా సాగుతున్న ఉత్కంఠకు తెరపడటంతో వారి కుటుంబాల సంబరాలు మిన్నంటాయి. వారంతా సోమవారం క్షేమంగా నివాసాలకు చేరుకున్నారు. గత అక్టోబర్లో మత్స్యకారులు పొరుగు దేశంలో బందీలుగా చిక్కుకుపోయారన్న వార్త తెలియగానే మంత్రి అచ్చెన్నాయుడు అత్యంత వేగంగా స్పందించారు. కేవలం ఆదేశాలకే పరిమితం కాకుండా, ప్రతి దశలోనూ వ్యక్తిగత పర్యవేక్షణ చేశారు. మత్స్యశాఖ మంత్రిగా అధికారులను వెంటనే అప్రమత్తం చేసి, పడవ రిజిస్ట్రేషన్ వివరాలు, మత్స్యకారుల చిరునామాలను సేకరించి కేంద్ర విదేశాంగ శాఖకు నివేదించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు వద్దకు స్వయంగా సమస్యను వివరించారు. మత్స్యకారుల దీనస్థితిని వివరించి కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు లేఖ రాయించడంలో కీలక పాత్ర పోషించారు. మూడు నెలల కాలంలో విడుదల కావడంలో మంత్రి అచ్చెన్నాయుడు చేసిన కృషి అభినందనీయమని మత్స్యకారులు మత సంతోషాన్ని పంచుకున్నారు. భారత కోస్ట్‌గార్డ్, బంగ్లాదేశ్ అధికారులతో మత్స్యశాఖ ఉన్నతాధి కారులు నిరంతరం టచ్‌లో ఉండేలా చూస్తూ, విడుదల ప్రక్రియలో ఎదురైన సాంకేతిక అడ్డంకులను తొలగించారు. బంగ్లాదేశ్ సరిహద్దుల నుంచి విడుదలైన

మిగతా 10..లో

# వైసీపీ గుర్తింపు రద్దు చేయాలని ఈసీకి లేఖ

- బూతుల సంస్కృతి ఆ పార్టీ డి.ఎన్.ఎ.లోనే ఉంది
- తప్పు చేసిన వారిని శిక్షిస్తే కులాన్ని ఆపాదిస్తే ఎలా? :భీమిలి ఎమ్మెల్యే గంటా



**విశాఖపట్నం, ఫిబ్రవరి 2: ప్రభాతవార్త**

బూతుల సంస్కృతి వైసీపీ డీఎన్ఏలోనే ఉందని, సభ్య సమాజం తలదించుకునేలా వ్యవహరిస్తున్న ఆ పార్టీ గుర్తింపును రద్దు చేయాలని ఎలక్షన్ కమిషన్ కు లేఖ రాయనున్నట్టు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. ఎంవీపీ కాలనీ క్యాంప్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలోనే సీనియర్ నాయకుడైన సీఎం చంద్రబాబు నాయుడిని ఉద్దేశించి వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి ఉపయోగిస్తున్న పదజాలాన్ని విన్న ప్రజలు సిగ్గుతో తలదించుకుంటున్నారని పేర్కొన్నారు. జగన్మోహన్‌రెడ్డి వివిధ సందర్భాల్లో చేసిన వ్యాఖ్యలను ల్యాప్ టాప్‌లో ప్రదర్శించారు. ఎలాంటి నాయకుడికైనా వైసీపీలోకి చేరగానే హేయమైన భాష అలవడుతుం దన్నారు. ఇలాంటి ఘోరమైన భాషను వాడిన జగన్.. వైసీపీ నాయకుల నోళ్లను కంట్రోల్ చేస్తారని తాను అనుకోవడం లేద న్నారు. జగన్మోహన్ రెడ్డి సతీమణి భార తిపై సోషల్ మీడియాలో తప్పుడు పోస్టు పెట్టిన వారిని టీడీపీ నుంచి సస్పెండ్ చేసిన విషయాన్ని గుర్తుచేశారు. రాజకీయాల్లో ఉన్నప్పుడు సరైన భాషను వాడాలని, సంస్కార హీనంగా బూతులు వాడే వైసీపీ నేతలు చరిత్ర హీనులుగా నిలిచిపోతారని హెచ్చరించారు. వై.ఎస్. రాజశేఖరరెడ్డి సీఎంగా ఉండగా చంద్ర బాబుపై చేసిన వ్యాఖ్యలను అసెంబ్లీ సాక్షిగా హుందాగా వెనక్కి తీసుకున్నారని పేర్కొన్నారు. తప్పు చేసిన వారిని శిక్షిస్తే కులాన్ని ఆపాదించి రాజకీయం చేయడం సహేతుకం కాదని చెప్పారు. 23 మంది సభ్యులున్న టీడీపీ నుంచి అయిదారుగురిని లాగేస్తే ప్రతిపక్ష హోదా పోతుందని సీఎం హోదాలో అసెంబ్లీ సాక్షిగా చెప్పిన జగన్మోహన్ రెడ్డి కేవలం 11 స్థానాల్లోనే గెలిచినా.. హోదా ఎలా అడుగుతున్నారని ప్రశ్నించారు. కార్యక్రమంలో పార్టీ నాయ కులు చిక్కాల విజయ్ బాబు, గంటా నూకరాజు, మొల్లి లక్ష్మణరావు, పిల్లా వెంకట్రావు, గరే గుర్నాథ్ పాల్గొన్నారు.

# సమస్యలకు సత్వరమే పరిష్కారం చూపాలి: కమీషనర్



**విశాఖపట్నం, ఫిబ్రవరి 2: ప్రభాతవార్త**

మెట్రోపాలిటన్ కమిషనర్ వి. తేజ్‌భరత్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించి అర్జీదారులనుంచి నుండి వచ్చిన ఫిర్యాదులను స్వయంగా స్వీకరించి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకొన్న దరిమిలా నిర్దేశించిన కాలపరిమితిలోగా సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని విభాగాధిపతులకు ఆదేశాలు జారీ చేశారు. ఈరోజు మొత్తం 12 ఫిర్యాదులు అందాయని, వాటిలో ప్రణాళికా విభాగానికి చెందినవి 7, ఎస్టేట్ 4, పరిపాలన విభాగానికి చెందినవి 1ఉన్నాయని తెలిపారు. ఈ సమావేశంలో కార్యదర్శి మురళీకృష్ణ, ప్రధాన ప్రణాళికాధికారిణి శిల్పా, పరిపాలనాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా భావనా ఋషి భద్రావతి కళ్యాణం..

- కోలాటాలతో కళకళలాడిన పురవీధులు..
- పత్రితో ఊరేగింపు భారీగా అన్నసమారాధన మొక్కుబడులు చెల్లించుకున్న భక్తులు



**(నక్కపల్లి, ప్రభాతవార్త)**

పద్మశాలీల కులదైవం భావనాఋషి శూళాల సంబరం వేలాది మంది భక్తుల నడుమ అంగరంగ వైభవంగా జరిగింది. ముందుగా పట్టణంలోని పలివెల వీధిలో ప్రభఊరేగింపు నిర్వహించారు. పత్రి తెచ్చి పూజించారు. ఈ సంబరంలో ఆకర్షణగా నిలిచే శక్తులు నాలుకపై శూళాలు వేసి శరభ శరభ అంటూ మాఢవీధుల్లో చేసిన నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన వేలాది మంది భక్తులు, పద్మశాలీల సంఘం జిల్లా నాయకులు స్వామివారిని దర్శించి విశేషంగా మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఆలయం వద్ద భక్తులు బారులు తీరారు. ఈ సంబరం సందర్భంగా శక్తి వేషాలు, మహిళల కోలాటాలు, చిన్నా రులు ప్రత్యేకంగా ప్రదర్శించిన నృత్యాలు విశేషంగా భక్తులు ఆకట్టుకున్నాయి. స్వామివారిని పట్టణానికి చెందిన పలువురు రాజకీయ ప్రముఖులు దర్శించుకున్నారు. భక్త మార్కండేయ భావనాఋషి సేవాసంఘం వలు చర్యలు చేపట్టింది. వారుచేసిన ఏర్పాట్లుపై భక్తులు పెద్దఎత్తున సంతోషం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా, జిల్లా నలుమూలల నుంచి వచ్చిన వేలాదిమంది భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నసమారాధన కార్యక్రమం లో పెద్ద ఎత్తున. భక్తులు చేరుకొని ప్రసా దాలు స్వీకరించారు. ఆలయ ప్రాంగణమంతా శరభ శరభ అంటూ మారుమ్రోగింది. వలివెలవీధి, అవ్వారు వీధి, అద్దాల వీధి, విద్యుత్ కాంతులతో భక్తులను ఆకట్టుకొనగా, ఆలయకమిటీ ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను భక్తులు తిలకించారు. ఊహించిన విధంగా భారీ మందు గుండు సామగ్రి సంబరం సందర్భంగా కాల్చారు. పెద్దఎత్తున సాగిన ఈ శులాల సంబరం జయప్రదం చేసిన భక్తులకు పద్మశాలీకుల సంఘం పెద్దలు, ఆలయ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

# చట్టాన్ని గౌరవించాలి - సంయమనం పాటించాలి

- టీడీపీ శ్రేణులకు పల్లా శ్రీనివాసరావు స్పష్టమైన ఆదేశాలు



**విశాఖపట్నం, ఫిబ్రవరి 2: ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, అలాగే జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సూచనలతో రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు టెలికాన్ఫిరెన్స్ నిర్వహించారు. నిన్న జరిగిన సంఘటనపై పార్టీ జాతీయ అధ్యక్షులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారని తెలిపారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో చట్టాలను కాలరాస్తూ, చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుని అరాచక పాలన సాగించారని ఆయన గుర్తు చేశారు. అయితే అలాంటి పాలనను వ్యతిరేకించాం. కానీ ఇప్పుడు మనమే చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం సరైన మార్గం కాదని ఆయన స్పష్టంగా చెప్పారు. సోషల్ మీడియాలో జరుగుతున్న పోలికలు, ప్రేరణలకు లోనై స్పందించాల్సిన అవసరం లేదని సూచించారు. తెలుగుదేశం పార్టీకి స్పష్టమైన నిబద్ధత, ప్రజాస్వామ్య విలువలు ఉన్నాయని తెలిపారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు చట్టాన్ని గౌరవించే వారిగా సమాజంలో మంచి గుర్తింపు సంపాదించుకున్నారని, అదే మన పార్టీకి ఉన్న బలమైన బ్రాండ్ ఇమేజ్ అని ఆయన స్పష్టం చేశారు. కేంద్ర బడ్జెట్ కూడా వికసిత్ భారత్ లక్ష్యాలకు, స్వరాంధ్ర 2047 దిశగా రూపొందించబడిందని తెలిపారు. అమరావతికి రూ.1088 కోట్లు, పట్టణాభివృద్ధికి రూ.452 కోట్లు, గ్రామీణ రోడ్లకు రూ.500 కోట్లు, గూగుల్, రిలయన్స్ డేటా సెంటర్లకు పన్ను రాయితీలు, అరుదైన ఖనిజాల అభివృద్ధికి రూ.1000 కోట్లు కేటాయించారని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని పల్లా శ్రీనివాస్ గారు పిలుపునిచ్చారు. వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ,.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, మంత్రి నారా లోకేష్ మార్గనిర్దేశంలో తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజల తరఫున పోరాడడం, సమస్యలపై ఉద్యమించడం అనే సంప్రదాయాన్ని

మిగతా 10..లో

## ఏసీబీ వలలో సచివాలయ అడ్మిన్

- రూ. 16 వేలు లంచం తీసుకుంటూ దొరికిపోయిన గణేష్
- పన్నుల మార్పిడి కోసం డిమాండ్..
- పక్కా వ్యూహంతో పట్టుకున్న అధికారులు

10..లో



ong-10_ong-10.qxd 2/3/2026 12:21 AM Page 1



**మొదటి పేజీ తరువాయిలు**

## చట్టాన్ని గౌరవించాలి - సంయమనం పాటించాలి

టీడీపీ 44 సంవత్సరాలుగా కొనసాగిస్తోందని చెప్పారు. 2019లో వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలో ఎన్నడూ చూడని పాలన చూశామని, ఆ సమయంలో పార్టీగా, నాయకులుగా, కార్యకర్తలుగా తీవ్ర ఇబ్బందులు పడ్డారు. టీడీపీని రాజకీయంగా అంతమొందించాలనే ఉద్దేశంతో కేసులు పెట్టారని, జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు గారిని జైలుకు పంపినా పార్టీ వెనక్కి తగ్గలేదన్నారు. రాష్ట్రాన్ని కాపాడాలి, భవిష్యత్తును నిలబెట్టాలి అనే లక్ష్యంతో చంద్రబాబు గారు వీరోచితంగా పోరాడారన్నారు. గత ఐదేళ్ల దుర్మార్గపు రాజకీయాలు, అరాచకాలు చూసిన ప్రజలు 2024లో కూటమి ప్రభుత్వానికి అధికారాన్ని అప్పగించారు. టీడీపీ అధికారంలోకి వస్తే రాష్ట్రాన్ని మళ్లీ పునర్నిర్మిస్తుందని నమ్మి ప్రజలు పట్టం కట్టారు. అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర పరిస్థితి చాలా దయనీయంగా ఉండటంతో, రాష్ట్రాన్ని గాడిలో పెట్టగలమా అనే ఆందోళన కూడా వచ్చిందన్నారు. అయితే అనుభవజ్ఞుడైన చంద్రబాబు నాయుడు గారు నాయకుడిగా ఉండటం మన అదృష్టమని, దీనికి తోడుగా కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఉండటం, ప్రధాని మోదీ గారు ఆంధ్రప్రదేశ్‌కు హితంగా సహకరించడం వల్ల కేవలం 20 నెలల్లోనే రాష్ట్రం ఊహించని విధంగా గాడిలో పడిందన్నారు.పోలవరం ప్రాజెక్టును 2027 నాటికి పూర్తి చేయాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామని, కేంద్ర సహకారంతో అమరావతిని చట్టబద్ధ రాజధానిగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. విశాఖలో గూగుల్ డేటా సెంటర్, రైల్వే జోన్ వంటి కీలక ప్రాజెక్టులు వస్తున్నాయని, రాష్ట్రాన్ని పారిశ్రామికంగా బలోపేతం చేసే దిశగా అడుగులు పడుతున్నాయన్నారు. కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయం, పాడి పరిశ్రమ, మత్స్య రంగం, గ్రామీణాభివృద్ధి, మధ్యతరగతి, రైల్వే కారిడార్ అభివృద్ధికి గణనీయమైన సహాయం అందిందన్నారు.చంద్రబాబు నాయుడు గారు నలభై ఏళ్ల రాజకీయ జీవితంలో నీతి, నిజాయితీలకు మారుపేరన్నారు. ఆయనపై పెట్టిన తప్పుడు కేసులను కోర్టులు పలుమార్లు కొట్టివేశాయని, స్కిల్ కేసులో 52 రోజులు జైలులో పెట్టినా, చివరకు ఎలాంటి లావాదేవీలు జరగలేదని ఈడీ కూడా క్లీన్ చిట్ ఇచ్చిందని గుర్తు చేశారు. ఇది పూర్తిగా రాజకీయ కక్షతో చేసిన కుట్ర అని స్పష్టమైందన్నారు. జరిగిన కొన్ని సంఘటనలపై బాధ ఉన్నా, ప్రతిచర్య పేరుతో హింసకు దిగడం సరైనది కాదన్నారు. పల్నాడు, పలమనేరు, గుంటూరు వంటి ప్రాంతాల్లో అలజడులు సృష్టించే ప్రయత్నాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు సమర్థంగా అరికట్టారన్నారు. కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నాలను అణిచివేస్తూ శాంతిభద్రతలను కాపాడుతున్నామన్నారు.వైసీపీ నాయకుల దుర్భాష ప్రజలకు అసహ్యం కలిగిస్తోందని, రాజకీయ నాయకులు ఇలా మాట్లాడాలా అని ప్రజలే ప్రశ్నిస్తున్నారని అన్నారు. సీనియర్ నాయకులపై బూతులు మాట్లాడడం జుగుప్సాకరమని కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేసినా, చట్టప్రకారం చర్యలు తీసుకోవడమే సరైన మార్గమని చెప్పారు. దాడులు, హింస తెలుగుదేశం పార్టీ సంస్కృతి కాదని, ప్రజాస్వామ్య విలువలతోనే ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. తిరుపతి లడ్డూ కల్తీ వ్యవహారంలో వైసీపీ దొరికిపోవడంతో, దాన్ని దారి మళ్లించేందుకే ఇలాంటి నీచమైన కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ఆ ఉచ్చులో పడకుండా ప్రతి ఒక్కరూ ఓపికతో వ్యవహరించాలని, రాష్ట్రానికి నష్టం కలగకుండా జాగ్రత్త పడాలని కోరారు. తప్పు చేసిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తప్పకుండా తీసుకుంటామని మంత్రి అచ్చెంన్నాయుడు స్పష్టం చేశారు.

## గాజువాకలో తీర్థ మహోత్సవ కోలాటం



తీర్థంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ముఖ్యంగా పల్సర్ ఝాన్సీ బృందం చేసిన నృత్య ప్రదర్శన యువతను, భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. తీర్థం ప్రాంగణంలోని స్టాల్స్, వినోద క్రీడలు చిన్నారులను, మహిళలను అలరించాయి. రాత్రి 11 గంటల వరకు సాగిన ఈ వేడుకలతో గాజువాక ప్రాంతం ఆధ్యాత్మిక శోభతో మెరిసిపోయింది.

## మత్స్యకారులు విముక్తి

*మత్స్యకారులు సోమవారం ఉదయం విశాఖ చేరుకున్నారు. తమను సురక్షితంగా రప్పించడంలో అహర్నిశలు కృషి చేసిన మత్స్యశాఖ మంత్రి అచ్చెన్నాయుడికి మత్స్యకారుల కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మా అచ్చెన్నాయుడు గారే మాకు పెద్ద దిక్కుగా నిలబడ్డారు.. ఆయన చొరవ వల్లే ఈ రోజు మా వారు కళ్లముందు ఉన్నారని... మత్స్యకార మహిళలు భావోద్వేగానికి లోనయ్యారు.మత్స్యకారుల శ్రేయస్సే లక్ష్యంఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. మత్స్యశాఖ మంత్రిగా మా మత్స్యకారుల క్షేమమే మాకు ప్రథమ ప్రాధాన్యం. బంగ్లాదేశ్‌లో ఉద్రిక్తతలు ఉన్నా, కేంద్ర ప్రభుత్వ సాయంతో వారిని రప్పించగలిగాం. ఆపదలో ఉన్న మత్స్యకారులను ఆదుకోవడంలో ఈ ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు.*

## రైల్వే బడ్జెట్‌లో ఏపీకి రికార్డు స్థాయిలో కేటాయింపులు

- *వేగవంతంగా ప్రాజెక్టులు పురోగతిలో*
*రూ.92,649 కోట్ల విలువైన రైల్వే పనులు*
- *ఈస్ట్ కోస్ట్ రైల్వే డీఆరఎం లలిత్ బోహ్రా*

**(ప్రభాతవార్త, విశాఖపట్నం)**




రైల్వే బడ్జెట్‌లో ఏపీకి కేంద్ర ప్రభుత్వం రికార్డు స్థాయిలో కేటాయింపులు చేపట్టిందని ఈస్ట్ కోస్ట్ రైల్వే డీఆరఎం లలిత్ బోహ్రా వెల్లడించారు. సోమవారం ఇక్కడ విలేకర్లతో ఆయన మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రైల్వే మౌలిక సదుపాయాల అభివృద్ధిలో చారిత్రాత్మక పెరుగుదలను చూసిందని, రాష్ట్రవ్యాప్తంగా ప్రాజెక్టుల వేగవంతమైన అమలు మద్దతు లభించిందన్నారు. వార్షిక సగటు రైల్వే బడ్జెట్ కేటాయింపు దాదాపు 11 రెట్లు పెరిగిందని ఆయన వివరించారు. 200914 (ఆంధ్రప్రదేశ్, తెలంగాణ కలిపి) సమయంలో రూ.886 కోట్ల నుంచి 202627లో రూ.10,134 కోట్లకు పెరిగిందని వివరించారు. ఇది ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర రైలు నెట్‌వర్క్‌కు పరివర్తన దశను సూచిస్తుందన్నారు. ఈ భారీ మౌలిక సదుపాయాల ప్రయత్నంలో భాగంగా రూ.92,649 కోట్ల విలువైన రైల్వే పనులు ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో పురోగతిలో ఉన్నాయన్నారు. ఈ పెట్టుబడులు కొత్త ట్రాక్ సృష్టి, స్టేషన్ పునరాభివృది, భద్రతా మెరుగుదలలు, రాష్ట్రవ్యాప్తంగా రైలు కనెక్టివిటీ, ప్రయాణీకుల సౌకర్యాలను గణనీయంగా బలోపేతం చేయడం వంటివి ఉన్నాయన్నారు. అమృత్ స్టేషన్ పథకం కింద ఏపీలోని మొత్తం 73 రైల్వే స్టేషన్లను సమగ్ర పునరాభివృద్ధి కోసం గుర్తించారని, మొత్తం రూ.3,418 కోట్ల పెట్టుబడితో. సూళ్లూరుపేట, రాయన్‌పాడు, కాకినాడ టౌన్, మంగళగిరి, తుని అనే ఐదు స్టేషన్లలో పనులు ఇప్పటికే పూర్తయ్యాయన్నారు. ఈ స్టేషన్లు అప్‌గ్రేడ్ చేసిన ప్రయాణీకుల సౌకర్యాలను, మెరుగైన స్టేషన్ సౌందర్యాన్ని అందిస్తున్నాయన్నారు. రాష్ట్రంలో ప్రీమియం రైలు సేవల విస్తరణతో ప్రయాణీకుల ప్రయాణ సామర్థ్యం కొత్త శిఖరాలకు చేరుకుందని, ప్రస్తుతం, 8 జతల వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌లు, 8 జతల అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ సేవలు పనిచేస్తున్నాయని వివరించారు. 2014 నుంచి ఏపీ రైలు నెట్‌వర్క్ విస్తరణలో అద్భుతమైన పురోగతిని సాధించిందన్నారు. శ్రీలంక మొత్తం రైలు నెట్‌వర్క్‌ను మించి దాదాపు 1,700 కి.మీ కొత్త రైల్వే ట్రాక్‌లు నిర్మించారన్నారు. రాష్ట్రం 100 శాతం విద్యుదీకరణను సాధించిందని, 2014 నుంచి 1,949 కి.మీ రైలు మార్గాలను విద్యుదీకరించారన్నారు. మొత్తం 805 ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు నిర్మించారన్నారు. అధునాతన రైల్వే భద్రతా వ్యవస్థ కవాచ్ కింద 2,507 రూట్ కిలోమీటర్ల పనులు పురోగతిలో ఉన్నాయని, మొత్తం 3,137 రూట్ కిలోమీటర్లు మంజూరైన పొడవుకు వ్యతిరేకంగా ఇప్పటికే 130 రూట్ కిలోమీటర్లు మోహరించబడ్డాయని ఈస్ట్ కోస్ట్ రైల్వే డీఆరఎం లలిత్ బోహ్రా వివరించారు.

## గంటా శ్రీనివాసరావు కలిసిన టిడిపి జిల్లా అధ్యక్షులు తాతయ్య బాబునాయుడు

**(నక్కపల్లి, ప్రభాతవార్త)**



మాజీ మంత్రి వర్యులు, భీమిలి నియోజకవర్గ శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు ని అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు నాయుడు, ప్రధాన కార్యదర్శి లాలం కసినాయుడు లు విశాఖపట్నంలోని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా సోమవారం కలిశారు. ఈ సందర్భంగా అనకాపల్లిలో జరిగే నూతన జిల్లా పార్టీ కమిటీ ప్రమాణ స్వీకారానికి రావాలని ఆహ్వానించారు. జిల్లా పార్టీ అధ్యక్షుడు తాతయ్యబాబు, ప్రధాన కార్యదర్శి లాలం కాశీ నాయుడు మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాతో అత్యంత అనుబంధం కలిగిన మీలాంటి నాయకులు ప్రమాణ స్వీకారానికి వస్తే పార్టీ నాయకత్వంతో సంతోషిస్తుందని తాతయ్య బాబు నాయుడు తన ఆహ్వానంలో గంటా శ్రీనివాసరావు ను కోరారు.

## ప్రయాణికుల రద్దీకి తగ్గట్టుగా బస్సులు ఏర్పాటు చేయండి

**అగనంపూడి ప్రభాతవార్త**



దువ్వాడ రైల్వే స్టేషన్ నాలుగో నెంబర్ ప్లాట్ఫారం వైపు నుండి, ప్లాట్ ఫారం ఒకటి వైపు నుండి నగరంలోని పలు ప్రాంతాలకు తగినన్ని బస్సులు ఏర్పాటు చేయాలని కోరుతూ 88 వ వార్డు కార్పొరేటర్ మొల్లి ముత్యాల నాయుడు, దువ్వాడ రైల్వే యూజర్స్ అసోసియేషన్ ప్రతినిధులు కే.ఈశ్వర్ వి.జాషువా బీ.కామేశ్వరరావు కే. విజయ్ కుమార్ రైల్వే ఆర్టీసీ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. బస్సులు కొరత కారణంగా తీవ్ర రద్దీతో బస్సులు నిండిపోతుండటం తో ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు . ప్రయాణికులు ఫుట్పాత్ మీదుగా ప్రయాణించి రావాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇది తీవ్రమైన ప్రమాదాలకు దారి తీయవచ్చు అని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.దువ్వాడ రైల్వే స్టేషన్ కు 52 జతల రెగ్యులర్ రైళ్లు, మరిన్ని ప్రత్యేకమైన రైళ్లు ఆగుతున్నప్పటికీ ఎన్టిపిసి క్వార్టర్స్ నుంచి అగనమ్ పూడి, దువ్వాడ ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు, మరియు సబ్బవరం విజ్ఞాన కాలేజ్ షీలానగర్ దువ్వాడ మార్గాలలో సరైన సిటీ బస్సు సౌకర్యం లేకపోవడంతో వృద్ధులు, దివ్యాంగులు, మహిళలు, పిల్లలతో ఉన్న ప్రయాణికులు ఆటోలపై ఆధారపడి అధిక చార్జీలు చెల్లించాల్సి వస్తోంది. దువ్వాడ రైల్వే స్టేషన్ వరకు సర్వీసులు విస్తరించి,పీక్ అవర్స్ లో మరిన్ని సిటీ బస్సులు ఏర్పాటు చేయాలని,సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఈ ఈ ఎంటీ పరీక్షల్లో ఇస్లాంపేట విద్యార్థి టాపర్గా నిలిచారు

**అగనంపూడి ప్రభాతవార్త**




ఈఈఎంటి పరీక్షల్లో జిల్లా టాపర్ గా నిలిచిన ఇస్లాస్పెట జడ్పీ హైస్కూల్ పదో తరగతి విద్యార్థి జస్వంత్ సిద్ధూ 12 వేలు నగదు పారితోషికం, మెరిట్ సర్టిఫికెట్ అందుకున్నారు. అమరావతిలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో ఈఈఎంటి నిర్వాహకులు అందించారు. ఈ సందర్భంగా ఇస్లాంపేట హైస్కూల్లో నిర్వహించిన కార్యక్రమంలో జస్వంత్ సిద్దును పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి గేదెల ప్రమీల, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల జిల్లా స్థాయిలో నిర్వహించిన వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా 2000 నగదు వారితోషకం జస్వంత్ దక్కించుకున్నారన్నారు. విశాల దృక్పథం, పెద్ద మనసుతో ఆ మొత్తాన్ని పాఠశాల అభివృద్ధి కోసం అందించడం అభినందనీయం అన్నారు. విద్యార్థి, ఆయన తల్లిదండ్రుల్లో ఉన్న ఉదారతకు నిదర్శనం అన్నారు. కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు ఆనందరావు, టి శ్రీనివాసరావు, అరుణ, రామలక్ష్మి, హేమలత, రామాదేవి, బ్రహ్మానందం, రిజ్వాన్ నిజాముద్దీన్, అన్నాజీ రావు పాల్గొన్నారు.

## జీవీఎంసీ పీజీఆర్ఎస్‌లో 129 వినతులు

### :జీవీఎంసీ అదనపు కమిషనరు డి.వి.రమణమూర్తి

**విశాఖపట్నం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న"ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పీ జీ ఆర్ ఎస్) కార్యక్రమంలో జీవీఎంసీ లో అన్ని విభాగాలకు కలిపి 129 వినతులు వచ్చాయని జివిఎంసి అదనపు కమిషనరు డి.వి.రమణమూర్తి పేర్కొన్నారు. సోమవారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయం పాత సమావేశ మందిరం లో అదనపు కమిషనరు ఎస్.ఎస్.వర్మ తో కలసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనరు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న"ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జివిఎంసికి సంబంధించి 129 అర్జీలు / ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. అందులో ముఖ్యంగా భీమిలి జోన్



కు 06, మధురవాడ జోన్ కు 13, ఈస్ట్ జోన్ కు 29, వెస్ట్ జోన్ కు 05, నార్త్ జోనుకు 15, సౌత్ జోన్ కు 15, పెందుర్తి జోన్ కు 13, అగనంపూడి జోన్ కు 03, గాజువాక జోన్ కు 17, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 13 ఫిర్యాదులు అందాయని తెలిపారు. జివిఎంసి అడ్మినిస్ట్రేషన్ అండ్ అకౌంట్సు విభాగమునకు 09, రెవెన్యూ విభాగమునకు 14, ప్రజారోగ్య విభాగమునకు 08, పట్టణ ప్రణాళిక విభాగమునకు 58, ఇంజినీరింగు విభాగమునకు 33, మొక్కల విభాగమునకు 04, యుసిడి విభాగమునకు 03 కలిపి మొత్తంగా 129 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ.ఎన్.వి నరేష్ కుమార్, సిసిపి ఏ.ప్రభాకర రావు, డిసిఆర్ ఎస్.శ్రీనివాసరావు, ఎడిహెచ్ వాసుకి, స్పోర్ట్స్ డైరెక్టర్ ఇ.ఎ.రాజు, పర్యవేక్షక ఇంజనీర్లు, డిసీపీ లు, ఏసీపీ లు, కార్యనిర్వాహక ఇంజినీర్లు, రీజనల్ ఫైర్ ఆఫీసర్ కృపావరం, ఎస్టేట్ ఆఫీసర్ పి.సన్యాసినాయుడు, బయాలజిస్ట్ తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీ వలలో సచివాలయ అడ్మిన్

- రూ. 16 వేలు లంచం తీసుకుంటూ దొరికిపోయిన గణేష్
- పన్నుల మార్పిడి కోసం డిమాండ్..
- పక్కా వ్యూహంతో పట్టుకున్న అధికారులు



**గాజువాక, జనవరి 02 ప్రభాతవార్త**

గాజువాక ప్రాంతంలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు మరోసారి విరుచుకుపడ్డారు. ఇంటి పన్ను, కుళాయి పన్ను పేరు మార్పిడి కోసం లంచం డిమాండ్ చేసిన సచివాలయ ఉద్యోగిని సోమవారం రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వివరాల్లోకి వెళ్తే..... గాజువాక 74వ వార్డు నెహ్రూ నగర్ సచివాలయంలో గణేష్ అడ్మిన్ సెక్రటరీగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో, బాధితుడు పల్లా సత్తిబాబు తన పేరు మీద ఉన్న ఇంటి పన్ను, కుళాయి పన్ను రికార్డులను భార్య పేరు మీదకు మార్చాలని కోరగా, ఇందుకు గణేష్ రూ. 25 వేలు లంచం డిమాండ్ చేశారు. గణేష్ అడిగిన మొత్తంపై ఒప్పందం కుదరగా, బాధితుడు గతంలోనే రూ. 9 వేలు లంచంగా ఇచ్చారు. అయితే మిగిలిన రూ. 16 వేలు ఇస్తేనే గాని పని పూర్తి చేయనని అడ్మిన్ గణేష్ భీష్మించుకోవడంతో, విసిగిపోయిన సత్తిబాబు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. ఏసీబీ అధికారుల సూచన మేరకు సోమవారం బాధితుడు నగదును గణేష్‌కు అందజేస్తుండగా, ఏసీబీ డీఎస్పీ హర్షిత నేతృత్వంలోని బృందం సచివాలయంపై మెరుపు దాడి చేసింది. రసాయనాలు పూసిన రూ. 16 వేల నగదును స్వాధీనం చేసుకుని, గణేష్‌ను రెడ్ హ్యాండెడ్‌గా అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు నిందితుడిపై కేసు నమోదు చేసి, విచారణ జరుపుతున్నట్లు డీఎస్పీ హర్షిత తెలిపారు. సచివాలయంలో రికార్డులను పరిశీలించడంతో పాటు నిందితుడిని ఏసీబీ కోర్టులో ప్రవేశపెట్టనున్నట్లు అధికారులు వెల్లడించారు.

## పరస్పర సహకారంతో ప్రభుత్వ ఆదాయ వృద్ధికి చర్యలు

- వాణిజ్య పన్నుల శాఖ సమీక్షలో జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్

**విశాఖపట్నం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:**



జిల్లా యంత్రాంగం, వాణిజ్య పన్నుల శాఖల మధ్య సమన్వయం, పరస్పర సహకారంతో ప్రభుత్వ ఆదాయ వృద్ధికి అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. పన్నుల వసూలు ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా బాధ్యతతో పనిచేయాలన్నారు. జిల్లా అధికార యంత్రాంగం పూర్తి మద్దతుతో వాణిజ్య పన్నుల శాఖ పనితీరును మరింత బలోపేతం చేసే దిశగా అందరూ కృషి చేయాలని సూచించారు. ఈ మేరకు కలెక్టరేట్ మీటింగు హాలులో సోమవారం నిర్వహించిన సమావేశంలో పన్నుల వసూలు విధానం, పరిపాలనా సమన్వయం, శాఖ పనితీరు, వ్యాపారులు, పన్ను చెల్లింపుదారులకు అందుతున్న సేవల నాణ్యత వంటి అంశాలపై చర్చించారు.జిల్లాలోని వివిధ శాఖల పరిధిలో జరిగే అభివృద్ధి పనులు, నూతన ప్రాజెక్టులు, భవన నిర్మాణాలు, కొత్తగా ప్రారంభించే వ్యాపార, వాణిజ్య కార్యకలాపాల సమాచారాన్ని వాణిజ్య పన్నుల శాఖకు అందించాలని పేర్కొన్నారు. కొత్తగా రిజిస్టర్ అయ్యే కంపెనీలకు సంబంధించిన సమాచారాన్ని తప్పకుండా అందించాలని పరిశ్రమల శాఖ అధికారులను ఆదేశించారు. అందరు డీడీవోలు టీడీఎస్ లకు సంబంధించిన వివరాలను తెలియపరచాలన్నారు. ప్రతి ఒక్కరూ సక్రమ మార్గంలో రికార్డులు నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని చెప్పారు. సమావేశంలో భాగంగా వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్లు బీబీ వల్లీ, డా. శేషాద్రి పలు అంశాలపై మాట్లాడారు. అధికార యంత్రాంగం పూర్తిస్థాయిలో సహకారం అందించాలని విన్నవించారు. పన్నుల శాఖ అధికారులతో పాటు, వివిధ విభాగాల జిల్లాస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తీర భద్రత మనందరి బాధ్యత

- ఇండియన్ ఫ్లీట్ రివ్యూపై అవగాహన సదస్సు
- ఫిబ్రవరి 15 నుండి జరగనున్న వేడుకలు
- మత్స్యకారుల సహకారం కోరిన పోలీసులు, అధికారులు




**విశాఖపట్నం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** నగరంలో ఫిబ్రవరి 15వ తేదీ నుండి ప్రతిష్టాత్మకంగా జరగనున్న ఖిఇండియన్ ఫ్లీట్ రివ్యూఖి కార్యక్రమాన్ని పురస్కరించుకుని తీర ప్రాంత భద్రతపై మత్స్యకారులకు అవగాహన కల్పించారు. సోమవారం ఉదయం కొత్త జాలారిపేట గంగమ్మ తల్లి గుడి వద్ద మత్స్యకార అసోసియేషన్ ప్రతినిధులు, బోటు యజమానులతో పోలీసు, మత్స్య శాఖ అధికారులు సంయుక్తంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఫ్లీట్ రివ్యూ జరిగే సమయంలో భద్రతా కారణాల దృష్ట్యా నిర్దేశించిన నిషేధిత ప్రాంతాల్లోకి మత్స్యకార బోట్లు ప్రవేశించకూడదని సూచించారు. దేశ ప్రతిష్టకు సంబంధించిన ఈ కార్యక్రమం ఎటువంటి ఆటంకాలు లేకుండా విజయ వంతం కావడానికి మత్స్యకారులందరూ స్వచ్ఛందంగా సహకరించాలని కోరారు. తీర ప్రాంత భద్రత కు సంబంధించి కీలక సూచనలు చేస్తూ.. కొత్త బోట్లు లేదా అపరిచిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే కోస్టల్ పోలీస్ టోల్ ఫ్రీ నెంబర్ 1093కి సమాచారం అందించాలన్నారు. అలాగే తీవ్రవాద కార్యకలాపాలు, స్మగ్లింగ్ మరియు గంజాయి రవాణా వంటి అక్రమ చర్యలపై నిఘా ఉంచాలని, సమాచారాన్ని ఫిషరీస్ డిపార్ట్‌మెంట్ లేదా స్థానిక లా అండ్ ఆర్డర్ పోలీసులకు తెలియజేయాల న్నారు. సముద్రంపై వేటకు వెళ్లే సమయంలో అప్రమత్తంగా ఉండి దేశ భద్రతలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో సౌత్ సబ్ డివిజన్ ఏసీపీ, వన్ టౌన్ సీఐ వరప్రసాద్ , ఫిషరీస్ జేడీ డి. లక్ష్మణరావు, ఎఫ్‌డీఓ ఆశా జ్యోతి, పోర్ట్ మెరైన్ పోలీస్ స్టేషన్ సీఐ ఎస్. రమేష్,మత్స్యకార అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎం.లక్ష్మణరావు, మత్స్యకార సంఘాల పెద్దలు పాల్గొన్నారు.

### గడువులోగా అర్జీలకు

## పరిష్కారం చూపకపోతే చర్యలు తప్పవు

- *పీజీఆర్ఎస్‌లో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ హెచ్చరిక*
- *పద్మనాభం వ్యవసాయ శాఖ ఏవోకు నోటీసు ఇవ్వాలని ఆదేశాలు*



**విశాఖపట్నం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను నిర్ణీత గడువు లోపే పరిష్కరించడంలో నిర్లక్ష్యం చేస్తే అధికారులపై కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ హెచ్చరించారు. కలెక్టరేట్‌లో నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో ఆయన అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అర్జీలు తిరిగి రీఓపెన్ అయ్యే పరిస్థితి రావద్దని, సమస్యలకు నాణ్యమైన, శాశ్వత పరిష్కారం చూపాలని స్పష్టం చేశారు. గడువు దాటినా అర్జీలను పట్టించుకోని వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఘాటుగా చెప్పారు. రెవెన్యూ క్లినిక్‌లకు వచ్చే భూ సంబంధిత సమస్యల పరిష్కారంలో జాప్యం సహించబోమని పేర్కొన్న కలెక్టర్, ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం కలిగేలా రెవెన్యూ క్లినిక్‌లను అర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. గ్రామీణ మండలాల రెవెన్యూ అధికారులు భూ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని నిర్దేశించారు. ప్రజల నుంచి వినతులకు సరిగ్గా సమాధానం ఇవ్వకుండా పదేపదే రీఓపెన్ కు కారణమవుతున్న పద్మనాభం వ్యవసాయ శాఖ ఏవోకు నోటీసు ఇవ్వాలని, 48 గంటల్లోగా వివరణ తీసుకొని నివేదించాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు.అనంతరం జాయింట్ కలెక్టర్ విద్యాధరి, జీవీఎంసీ అడిషనల్ కమిషనర్ సత్యవేణిలతో కలిసి ఆయన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వివిధ సమస్యలపై ప్రజలు 444 వినతులు సమర్పించారు. వాటిలో రెవెన్యూకి సంబంధించి 154, జీవీఎంసీకి చెందినవి 105, పోలీసు 10, ఇతర శాఖలకు సంబంధించినవి 175 వినతులు ఉన్నాయి.విశాఖ ఉత్సవ్ బాగా చేశారు. ఐఎఫ్ఆర్ కు సన్నద్ధంగా ఉండండిపీజీఆర్ఎస్ సమీక్షలో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన విశాఖ ఉత్సవ్ నిర్వహణలో అధికారులు బాగా పని చేశారని, సమన్వయంతో విజయవంతంగా జరిపించారని ప్రశంసించారు. అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించినందుకు అందరినీ అభినందిస్తున్నట్లు పేర్కొన్నారు. స్వర్ణ గ్రామం స్వర్ణ వార్డు పేరుతో రూపొందించిన ఈ పోస్టర్ను గ్రామవార్డు సచివాలయ కోఆర్డినేటర్ ఉషారాణి, జిల్లా కలెక్టర్, జేసీ చేతికి ఇవ్వగా వారు ఇతర అధికారులతో కలిసి ఆవిష్కరించారు.

ong-8_ong-8.qxd 2/3/2026 12:21 AM Page 1




## ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థుల శ్రమదానం

**ఆనందపురం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** విశ్వనాథ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు సోమవారం ముచ్చెర్ల గ్రామంలో శ్రమాదానం చేశారు. నివాస ప్రాంతాలలో ఉన్న చెత్తా చెదారాలను తొలగించారు. బహిరంగ మలవిసర్జన వలన పరిశుభ్రత లోపించి అంటూ రోగాలు ప్రబలతాయని వివరించారు. ప్రతి ఇంటికి మరుగుదొడ్డు నిర్మించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించి పోలియో వ్యాక్సిన్ ప్రాముఖ్యత, హెచ్ పీవి వ్యాక్సిన్ ఉపయోగాలను ప్రజలకు వివరించారు. పాఠశాల పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించారు. ఎన్‌ఎస్‌ఎస్ పీవో ఎ. సౌధామిని, పి.దుర్గ కార్యక్రమాలను పర్యవేక్షించారు.




## విశాఖ పోలీస్ కమిషనర్ పీజీఆర్‌ఎస్‌కు 102 ఫిర్యాదులు

**(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్‌ఎస్) కార్యక్రమానికి సోమవారం 102 ఫిర్యాదులు అందాయి. సోమవారం నగర పోలీసు కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నగర పోలీసు కమిషనర్ డా. శంఖబ్రత భాగ్చి ప్రత్యక్షంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగరంలోని వివిధ సబ్‌డివిజన్లకు చెందిన ఏసీపీలు, పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్లు, ఎస్సైలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కార్యక్రమంలో పాల్గొని ఫిర్యాదులను స్వీకరించారు. 102 మంది ఫిర్యాదుదారులు తమ సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులను రాతపూర్వకంగా పోలీసు కమిషనర్‌కు అందజేశారు. ఫిర్యాదులను పరిశీలించిన సీపీ ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను వివరంగా తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా చర్చించి, ప్రతి ఫిర్యాదుపై చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని, సమస్యలను వేగంగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ పీజీఆర్‌ఎస్ కార్యక్రమంలో ప్రధానంగా కుటుంబ కలహాలు, భూ వివాదాలు, భార్యాభర్తల మధ్య గొడవలు, మోసాలకు సంబంధించిన అంశాలు, అలాగే కొన్ని సివిల్ కేసులకు సంబంధించిన ఫిర్యాదులు అందినట్లు పోలీసులు తెలిపారు. ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం అందించడమే లక్ష్యంగా పీజీఆర్‌ఎస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి పేర్కొన్నారు.




## మన సంస్కృతి సంప్రదాయాలు గొప్పవి బిజేపి నేత కేఎన్ఆర్

**గాజువాక,జనవరి 02,ప్రభాతవార్త**



మన సంస్క ృతి సంప్రదాయాలు గొప్పవని,ప్రపంచ దేశాలు మన సంస్క ృతిని,సాంప్రదాయాలను అనుసరించే స్థాయికి రావడం మన దేశం గొప్పతనమని గాజువాక బీజేపీ కన్వినర్, ఏపీ బీజేపీ మీడియా పానలిస్ట్ కర్ణంరెడ్డి నరసింగరావు స్పష్టం చేసారు. శ్రీ సీతారామ ఉమామహేశ్వర పరస గాజువాక బిసి రోడ్డులో సోమవారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవ అతిదిగా పాల్గొన్న బిజేపి రాష్ట్ర మీడియా పేనలిస్ట్ కరణంరెడ్డి నరసింగరావు మాట్లాడుతూ సనాతన



ధర్మాన్ని అనుసరించి ఇటువంటి ఉత్స వాలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. దీని ద్వారా ఎంతో మంది కళాకారులకు ,పలు వస్తువులను అమ్మే వారికి ఉపాధి లభిస్తుందని అన్నారు. వేదిక నంబర్ ఐదులో శ్రీ వెంకటేశ్వర ట్రస్ట్ ఆధ్వర్యంలో సాంస్క ృతిక సాంప్రదాయాలకు అనుగుణంగా కోలాటం కూచిపూడి భరతనాట్యం వంటి ప్రదర్శనలు చేపట్టారని అన్నారు. ఈ సందర్భంగా కళాకారులను అభినందించారు. కార్యక్రమంలో బిజేపి ధార్మిక సెల్ రాష్ట్ర కోకన్వీనర్ ఫణీంధ్ర, మంత్రి మంజుల , దొడ్డి రమణ,జిలకర్ర రమణ, భువనేశ్వరి, దుర్గా ప్రసాద్, భవాని, కృష్ణారెడ్డి ,రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం మరొకరికి ప్రాణదానం

**ఆనందపురం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త** రక్తదానం చేయడం వలన మరొకరికి ప్రాణదానం చేసిన వారిమవుతామని ఆనందపురం సీఐ వాసునాయుడు చెప్పారు. మండలంలోని దుక్కవానిపాలెం టోల్ ప్లాజా సిబ్బంది ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ వాసునాయుడు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడానికి యువత ముందుకు వచ్చి సహకరించాలన్నారు. ప్రమాద సమయంలో సకాలంలో రక్తం అందక చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారని, అలాంటి వారి ప్రాణాలు రక్త నిధులు వలన నిలబడుతున్నాయని చెప్పారు. ఈ సందర్భంగా 10 మంది రక్తదానం చేయగా లైన్స్ క్లబ్ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది రక్తాన్ని సేకరించారు. ఈ కార్యక్రమంలో టోల్ ప్లాజా మేనేజర్ తేజ్ కుమార్ గోపి, టిబిఆర్ మేనేజర్ బి వి వి కె మూర్తి, హెచ్ ఆర్ బి. రాజేష్, బాయిన ఆనంద్ పాల్గొన్నారు.



## అన్నప్రసాద పథకానికి భారీ విరాళాలు.

**గోపాలపట్నం, ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రం సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి వారి దేవస్థానంలో భక్తుల సేవానిరతి చాటుకున్నారు. స్వామివారి దర్శనార్థం వచ్చే భక్తుల ఆకలి తీర్చే అత్యున్నత సేవా కార్యక్రమమైన "శ్రీ సింహాద్రి నాథ శాశ్వత అన్నప్రసాద పథకానికి" ముగ్గురు దాతలు సోమవారం భారీ విరాళాలను అందజేశారు. విజయవాడ, కంకిపాడుకు చెందిన బి. శివశంకర్ రాజు, శ్రీమతి లక్ష్మి దంపతులు స్వామివారిపై గల అపారమైన భక్తితో రూ. 1,00,000/ (అక్షరాలా ఒక లక్ష రూపాయలు) విరాళంగా అందజేశారు. విశాఖ ఎండాడలోని వైశాఖీ స్కైలైన్ అపార్ట్‌మెంట్ నివాసి అమ్ము శ్రీకాంత్, శ్రీమతి అమ్మాజీ దంపతులు రూ. 1,01,101/ విరాళాన్ని అందజేశారు. వీరి గోత్ర నామాలతో (వార్ధులశ గోత్రం) ప్రతి ఏటా జూన్ 19వ తేదీన అన్నప్రసాద వితరణ జరుగుతుంది. సింహాద్రి నగర్‌కు చెందిన భక్తుడు కె. రామారావు తన కుటుంబ సభ్యుల (కె. సన్యాసమ్మ మరియు లేట్ సన్యాసి రావు) జ్ఞాపకార్థం రూ. 1,00,116/ నగదును విరాళంగా అందజేశారు. దాతలు దేవస్థాన ప్రోటోకాల్ కార్యాలయంలోని డొనేషన్ కౌంటర్ వద్ద నగదు చెల్లించి రశీదులు పొందారు. ప్రోటోకాల్ పర్యవేక్షణ అధికారిణి ప్రసన్నలక్ష్మి, పి ఆర్ ఓ నాయుడు మరియు సీనియర్ సహాయకులు సూర్యనారాయణ దాతలకు అధికారిక బాండ్ పత్రాలను అందజేశారు. దర్శనానంతరం ఆలయ ప్రాంగణంలో వేద పండితులు దాతలకు శాస్త్రోక్తంగా వేద ఆశీర్వచనం గావించారు. ఆలయ పర్యవేక్షణ అధికారి కె. వెంకటేశ్వరరావు దాతలందరినీ స్వామివారి శేష వస్త్రంతో ఘనంగా సత్కరించి, అప్పన్న ప్రసాదాలను అందజేశారు."అన్నదానం పరమ పుణ్యం" అనే ఆర్యోక్తిని నిజం చేస్తూ, భక్తులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి స్వామివారి నిత్య అన్నదాన కైంకర్యాల్లో భాగస్వాములు కావడం పట్ల దేవస్థాన వర్గాలు హర్షం వ్యక్తం చేశాయి. దాతలందరికీ అప్పన్న ఆశీస్సులు మెండుగా ఉండాలని ఆలయ అధికారులు ఆకాంక్షించారు.



## గుర్తింపునివ్వాలని వైద్య ఆరోగ్యశాఖ మంత్రికి ఆర్ ఎంపీల వినతిపత్రం

**ఆనందపురం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** తమకు గుర్తింపునిచ్చి ఆదుకోవాలని కోరుతూ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కు గ్రామీణ వైద్యులు వినతి పత్రం సమర్పించారు. విజయనగరం పర్యటలో ఉన్న ఆయనను ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్యం సంఘం సభ్యులు కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఆర్ఎం పీలకు గుర్తింపునిస్తూ ఇచ్చిన జీవోను పునరుద్ధించాలని, గ్రామీణ వైద్యులకు హెల్త్ ప్రొవైడర్లుగా గుర్తించి శిక్షణ ఇప్పించాలని ఆ వినతిలో కోరారు. ఈ సందర్భంగా సంఘం క్యాలండర్ ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వ్యవస్థాపకధ్యక్షుడు జంగం జోషి, గౌరవ అధ్యక్షులు మమ్ముల తిరుపతిరావు, సంఘ అడ్వైజర్ కోన ప్రకాష్, జోనల్ ప్రధాన కార్యదర్శి గెద్ద చిరంజీవి, జిల్లా మహిళా అధ్యక్షురాలు భవాని, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు వ్యక్తిత్వ వికాసానికి, నాయకత్వ లక్షణాలకు దోహదపడతాయి

### - క్రీడా దినోత్సవంలో పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ

**ఆరిలోవ, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త**

క్రీడలు వ్యక్తిత్వ వికాసానికి, నాయకత్వ లక్షణాల పెంపొందింపుకు, బాధ్యతాయుత పౌరుల రూపకల్పనకు ఎంతగానో దోహదపడతాయని నగర పోలీస్ కమిషనర్ శంఖబత్ర బాగ్చి అన్నారు. ఈ మేరకు నగరంలో ఉన్న రల్లా బెల్లా ఇంటర్నేషనల్ స్కూల్లో నిర్వహించిన క్రీడా దినోత్స వంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పోలీస్ కమిషనర్కు స్కూల్ యాజమాన్యం ఘనస్వాగతం పలికారు. క్రీడల ద్వారా విద్యార్థులకు ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, సమగ్ర వ్యక్తిత్వాన్ని పెంపొందించడంలో దోహదపడుతుందని, క్రీడల్లో విద్యార్థులను ప్రోత్స హిస్తూ ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న రల్లా బెల్లా ఇంటర్నేషనల్ స్కూల్ యాజమాన్యానికి ప్రత్యేకంగా సీ పీ అభినందించారు. ప్రిన్సిపాల్ సుభదార్శిని దలాయ్ మాట్లాడుతూ.. విద్యార్థు ల సర్వాన్నిగా అభివృద్ధి కోసం విద్యా బోధనతో పాటు క్రీడలు ఇతర సహపాఠ్య కార్యకలాపాలకు సమతుల్యత అవసరమని ఆమె తెలిపారు. ఈ వేడుకల్లో స్కూల్ విద్యార్థులతో పాటు తల్లితండ్రులు ఉపాధ్యాయులు ఎంత ఉత్సా హంగా పాల్గొన్నారు




## తూర్పులో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే వెలగపూడి శంకుస్థాపన

**ఆరిలోవ, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త**

తూర్పు నియోజకవర్గం స్థానిక 10, 13వ వార్డుల్లో సోమవారం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు. 13వ వార్డు శ్రీకాంత్ నగర్ వరల్డ్ విజన్ స్కూల్ దగ్గర బాక్స్ కల్వర్టు, గెడ్డ కాంక్రీట్ వాల్ అదే విధంగా శివాజీ నగర్లో గెడ్డ కాంక్రీట్ వాల్ కి 3 కోట్ల 34లక్షల 80 వేల రూపాయలు జీవీఎంసీ నిధులతో ఎమ్మెల్యే వెలగపూడితో పాటు వార్డు కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ, వార్డు అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఈ శాంతిరాజు, డిఈ చంద్రమోళి, జనసేన వార్డు అధ్యక్షులు నీలి పైడిరాజు, వార్డు ప్రధాన కార్యదర్శి తురకపూడి బాలస్వామి, తూర్పు ఎస్సీ సెల్ అధ్యక్షులు పట్టా నూకరాజు, అధ్యక్షులు వడిసెల శ్రీనుతదితరులు పాల్గొన్నారు. 10వ వార్డు లో... 10 వ వార్డు బిఎన్ఆర్ నగర్ లో తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు, వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి రాజశేఖర్ కలిసి జీవీఎంసీ నిధులతో సుమారు 14 లక్షల వ్యయంతో కల్వర్టు ఎక్స్టెన్షన్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు ఒమ్మి సన్యాసిరావు, వార్డు అధ్యక్షులు గాడు అప్పలనాయుడు, 12వ వార్డు అధ్యక్షులు ఒమ్మి అప్పలరాజు, వార్డు ఇంచార్జ్ మద్దిల రాజేష్, కుందూరు కొండమ్మ, బుజ్జమ్మ, ధనలక్ష్మి, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొన్న గంటా

**మధురవాడ, ఫిబ్రవరి 2: ప్రభాతవార్త**

జీవీఎంసీ మధురవాడ జోనల్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పాల్గొన్నారు. ప్రజా సమస్యల పట్ల అధికారులు స్పందిస్తున్న తీరు ఆయన పరిశీలించారు. వేదికకు వచ్చిన ప్రజలతో మాట్లాడి పరిష్కారానికి సంబంధిత అధికారులకు సూచించారు. వీధి దీపాలు, రోడ్లు, డ్రెయిన్లు, డెబ్రీస్ తొలగింపు, మంచినీటి సరఫరా తదితర అంశాలపై 39 ఫిర్యాదులు వచ్చాయి. వీటన్నింటికి సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చూపించాలని ఆదేశించారు. జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు, ఏసీపీ శాస్త్రి, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, పిల్లా వెంకట్రావు, మొల్లి లక్ష్మణరావు, గరే గుర్నాథ్, నమ్మి రమణ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

**విశాఖపట్నం 2, ఫిబ్రవరి, ప్రభాతవార్త**



ఒక ప్రైవేట్ రిసార్ట్ లో మర్రిపాలెం,ఎస్.ఇ రైల్వే హై స్కూల్ 19971998 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక చాలా ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో వారి యొక్క పాత జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ ఒకరినొకరు అభినందించుకున్నారు ఈ యొక్క కార్యక్రమంలో ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలను కూడా ఏర్పాటుచేసి వారిలో గెలుపొందిన వారికి బహుమతులను కూడా ప్రధానం చేయడం జరిగింది అందరూ వారి వారి అభిప్రాయాలను తెలియజేస్తూ ఇటువంటి ఆత్మీయ కలయికలను సంవత్స రంలో ఒక్కసారైనా జరుపుకుంటే బాగుంటుందని తెలియజేశారు. అధిక సంఖ్యలో పూర్వ విద్యార్థులందరూ పాల్గొన్నారు

## లైంగిక దాడికి కేసులో యువకునికి 20 ఏళ్లు జైలు, జరిమానా

**(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)**

బాలికపై లైంగిక దాడికి పాల్పడిన యువకునికి 20 ఏళ్లు జైలు శిక్ష 20వేల రూపాయలు జరిమానా విధిస్తూ నగరంలోని ఫోక్సో ప్రత్యేక న్యాయస్థానం న్యాయమూర్తి సోమవారం తీర్పునిచ్చారు. నిందితుడు చెల్లించిన 20వేల రూపాయల్లో పదివేల రూపాయలు బాధితులకు ఇవ్వాలని కూడా తమ తీర్పులో పేర్కొన్నారు. అలాగే పరిహారం కోసం న్యాయ సేవ ప్రాధికార సంస్థను ఆశ్రయించవచ్చును. ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ బత్తి రాజశేఖర్ అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. నిందితుడు వెంపాడ వేణు హరీష్ అలియాస్ వేణు (22) పి.ఎమ్. పాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని దుర్గా నగర్ లో ఉంటున్నాడు. వృత్తిరీత్యా ఆటో డ్రైవర్. బాధిత బాలిక (15) కూడా అదే ప్రాంతంలో ఉండేది. ఫిర్యాది కూడా దుర్గ నగర్ లో ఉంటూ ప్రాంతంలోని ఒక హోటల్ లో సహాయకారిగా పనిచేస్తుంది. ఆమెకు ఇద్దరు పిల్లలు. 2021లో పెద్ద కుమార్తెకు వివాహం జరిగింది. బాధితురాలు స్థానిక ప్రభుత్వ పాఠశాలలో 9వ తరగతి చదువుతోంది. ఈ నేపథ్యంలో 2022 ఏప్రిల్ 19వ తేదీన బాలిక తల్లి హోటల్లో పనిచేయడానికి వెళ్ళింది. ఇదే అదునుగా బాలికను నిందితుడు విజయనగరం తీసుకువెళ్లి, అక్కడ ఆమెపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. బాధితురాలు ఆమె స్నేహితులు బాధితురాలు తల్లికి విషయాన్ని చెప్పడంతో, పోలీసులకు ఫిర్యాదు మేరకు ఆరిలోవ పోలీసులు నిందితునిపై భారతీయ శిక్షాస్మృతి సెక్షన్ 376 366 ఫోక్సో చట్టం సెక్షన్ 5 6 కింద కేసు నమోదు చేశారు. అప్పటి పడమర ప్రాంత అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ సిహెచ్ శ్రీనివాసరావు కేసు దర్యాప్తు చేసి నేరాభియోగ పత్రాన్ని దాఖలు చేశారు. నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి పై విధంగా తీర్పునిచ్చారు.



## ఈమోటార్డ్ ఏపీలోని కుప్పంలో అత్యధిక ఎలక్ట్రిక్ సైకిళ్ల పంపిణీతో గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్

**విశాఖపట్నం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త**

ఈవీ రంగంలో ప్రముఖ సంస్థ ఈమోటార్డ్, చిత్తూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం, కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (కేఏడీఏ), ఐఐటీ కాన్పూర్ కలిసి ఇప్పటివరకు ఎప్పుడూ జరగని ఒక చరిత్రాత్మక ఘట్టాన్ని సాధించాయి. 24 గంటల వ్యవధిలో అత్యధిక సంఖ్యలో ఎలక్ట్రిక్ సైకిళ్లను పంపిణీ చేసి, గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ హోల్డర్ టైటిల్‌ను అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని కుప్పం ఒక మోడల్ నియోజకవర్గంగా, మౌలిక వసతులు, పరిశ్రమలు మరియు ఈమొబిలిటీ కార్యక్రమాల్లో వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంలోని నగరాల్లో ఒకటిగా నిలుస్తోంది. అయితే, ఈవీల అధిక ధరలు సరైన ఈవీ సేవల లభ్యత లేకపోవడం వల్ల దేశంలోని "భారత్" వర్గానికి చెందిన ప్రజలు ఇప్పటికీ వెనుకబడిన స్థితిలో ఉన్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి "సూపర్ సైకిల్" కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమం ద్వారా ఈమోటార్డ్ కుప్పం మరియు చిత్తూరు జిల్లాలోని 10,000కు పైగా కుటుంబాలకు శక్తినిచ్చింది. ఇందులో చిన్న వ్యాపారులు, ఎంఎస్‌ఎంఈ నిర్వాహకులు, దుకాణదారులు, పశుపాలకులు, పాల విక్రేతలు మరియు రోజువారీ ప్రయాణంపై ఆధారపడే కార్మికులు ఉన్నారు. అనేక లబ్ధిదారులకు ఇది వారి మొదటి వ్యక్తిగత వాహనంగా మారి, ఆర్థిక భారం తగ్గడంతో పాటు స్వతంత్రతను అందించింది. ఇది అధిక ప్రభావం, అధిక ప్రాధాన్యత మరియు వేగవంతమైన పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యానికి అద్భుతమైన ఉదాహరణ. చిత్తూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం మరియు కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీతో కలిసి ఇది సాధించగలిగినందుకు నాకు ఎంతో ఆనందంగా ఉంది. రీతిదీతి శిదీ ఐఏఎస్ వికాస్ మార్మట్ జీ మరియు చిత్తూరు జిల్లా కలెక్టర్ ఐఏఎస్ సుమిత్ కుమార్ జీకి ప్రత్యేక కృతజ్ఞతలు. కుప్పం చిత్తూరు వారికి వారు లభించడం నిజంగా అదృష్టం," అని ఈమోటార్డ్ సహ స్థాపకుడు సీఈఓ కునాల్ గుప్తా అన్నారు. ఈ రికార్డు ప్రయత్నం నిరంతరంగా 24 గంటల పాటు కొనసాగింది. లబ్ధిదారులు తెల్లవారుజామున 4 గంటల వరకూ వరుసలో నిలబడి తమ ఎంతో ఎదురుచూసిన ఎలక్ట్రిక్ సైకిళ్లను స్వీకరించారు. ఈ రికార్డు కోసం ఉపయోగించిన అన్ని ఎలక్ట్రిక్ సైకిళ్లను నిర్విఘ్నుల బృందం ప్రయత్నానికి ముందు 72 గంటల వ్యవధిలోనే అసెంబుల్ చేసింది. ఈ ప్రక్రియలో 1000కు పైగా బృంద సభ్యులు పాల్గొన్నారు. ఈ విజయంపై గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ సీనియర్ అజుడికేటర్ స్వప్నిల్ డాంగ్రికర్ మాట్లాడుతూ, "ఇది అత్యధిక ఎలక్ట్రిక్ సైకిళ్ల పంపిణీకి చేసిన రికార్డు ప్రయత్నం. ఇలాంటి రికార్డు ఇప్పటివరకు జరగలేదు. అందుకే ఇది కొత్త కేటగిరీగా గుర్తించబడింది. నిర్విఘ్నుల బృందానికి అభినందనలు మీరు అధికారికంగా అద్భుతం," అన్నారు. ఇది కేవలం ఆరంభం మాత్రమే. మా ఉత్పత్తి విలువ మరియు ప్రభావాన్ని గుర్తించిన దేశవ్యాప్తంగా ఉన్న నోడల్ అథారిటీలు మరియు కలెక్టర్ కార్యాలయాలతో కనీసం 20 ఇతర నివీ। చర్చలు కొనసాగుతున్నాయి. నవంబర్ 2026 నాటికి 1,00,000 సైకిళ్ల పంపిణీ లక్ష్యంగా పెట్టుకున్నాం," అని గుప్తా తెలిపారు. ఈ కార్యక్రమం కింద అందించిన ఎలక్ట్రిక్ సైకిళ్లు రోజువారీ ప్రయాణ అవసరాలకు అనుకూలంగా రూపొందించబడ్డాయి. వీటిలో తీసి చార్జ్ చేయగల బ్యాటరీ, పెడల్‌అసిస్ట్ రైడింగ్ మోడ్‌లు, ముందు సస్పెన్షన్ మరియు మెకానికల్ డిస్క్ బ్రేక్స్ ఉన్నాయి. దాదాపు శూన్యానికి సమానమైన నిర్వహణ మరియు వినియోగ ఖర్చులు ఉండటంతో, ఇవి రోజువారీ పనులు మరియు గృహ ప్రయాణాలకు ఎంతో అనుకూలంగా ఉంటాయి.

## భూ సమస్యల్ని పరిష్కరించండి

**విశాఖపట్నం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక,కలెక్టర్ ఆఫీస్ విశాఖపట్నం భూ సమస్యల్ని పరిష్కరించండి, ఎం ఎం ఎన్ పరుశు రామరాజు, అధ్యక్షులు విశాఖ జిల్లా భారతీయ జనతా పార్టీ. ఈరోజు జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పద్మనాభంలోని భూమి సమస్యల మీద, మరియు నకిలీ పత్రములు , పట్టాదారు పాసుపుస్తకాలు, సృష్టించి అధికారుల్ని మోసం చేస్తున్న భూ కబ్జా, భూమాఫియా, రౌడీలపై , తగు చర్యలు తీసుకొని అర్హులైన లబ్ధిదారులకు న్యాయం చేయాలని వినతి పత్రం పద్మనాభం తాసిల్దార్ కాకర ఆనందరావు కి, విశాఖపట్నం జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ఎం ఎం ఎన్ పరశురామరాజు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ రాష్ట్ర బిజెపి వైద్య విభాగం కన్వీనర్ రూపాకుల రవికుమార్, మహారాణి పేట మండల అధ్యక్షులు దేవర చంద్రశేఖర రావు, పొలిమేర శ్రీనివాస్, పూర్ణ మార్కెట్ గోవింద్, మరగడ గౌరీ రెడ్డి, మొదలు వారు పాల్గొన్నారు



## ఈ నెల పదిన కన్యకా పరమేశ్వరి ఆలయ తొమ్మిదివ వార్షికోత్సవం

**పద్మనాభం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త**

మండలంలో కృష్ణాపురం గ్రామంలో మండల కాంప్లెక్స్ సమీపంలో కొలువదీరిన వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయ తొమ్మదివ వార్షికోత్స వంను ఈనెల పదివ తేదీన నిర్వహించనున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా వేకువ జాము నుండి పన్నెండు గంటల వరకు అమ్మవారికి అభిషేకాలు,కుంకుమ పూజలు,విశేష పూజలు,పలు సాంస్క ృతిక కార్యక్రమాలను నిర్వహిస్తారని తెలిపారు. మద్యాహ్నం అన్న సంతర్పణ కార్యక్రమంను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ వార్షికోత్స వంను విజయవంతం చేయాలని కోరారు.



## జీవీఎంసీ నార్త్ జోన్ పీజీఆర్‌ఎస్‌కు నాలుగు వినతులు

**మాధవధార :ఫిబ్రవరి 2, ప్రభాతవార్త**

జీవీఎంసీ నార్త్ జోన్ పరిధిలో గల మాధవధార ఉడా కాలని నార్త్ జోన్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పీజీఆర్‌ఎస్‌కు 4 వినతులు వచ్చాయి. లబ్ధిదారులతో జోనల్ కమీషనర్ బొడ్డేపల్లి రాము మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు.వీటిలో రోడ్లపై ఆవులు కట్టేస్తున్నారని, డ్రైనేజీ, సౌండ్ పొల్యూషన్, వీధి దీపాలు సమస్యలు తదితర వాటిపై ఫిర్యాదులు వచ్చాయి. ఫిర్యాదులు పరిశీలించి సమస్యలు పరిష్కారం చేయాలని అధికారులను ఆదేశించారు.పిర్యాదులు పునరావృతం కాకుండా చూడాలన్నారు.ప్రతి సోమవారం మాధవధార ఉడా కాలనీ నార్త్ జోన్ కార్యాలయంలో పీజీఆర్‌ఎస్‌కు నిర్వహించనున్నట్లు తెలిపారు.జోన్ 5 సహాయ వైద్యాధికారి అప్పలనాయుడు,ఆర్ ఓ బాబురావు,ఏసీపీ తిరుపతి రావు,ఏపీడి పుణ్యవతి, సూపరిండెంట్ శ్రీనివాస్, పబ్లిక్ హెల్త్ అధికారులు, ఉన్నారు.




## హరిజన జగ్గయ్యపాలెంలో సీసీ రోడ్లు..డ్రైన్ల పనుల పరిశీలన

**గాజువాక, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**

:జీవీఎంసీ 69వ వార్డు పరిధిలోని హరిజన జగ్గయ్యపాలెం గ్రామంలో చేపడుతున్న సీసీ రోడ్లు, సీసీ డ్రైన్ల నిర్మాణ పనులను వార్డు కార్పొరేటర్ కాకి గోవింద రెడ్డి సోమవారం పరిశీలించారు. పనులు నాణ్యత ప్రమాణాలతో, నిర్ణీత గడువులో పూర్తిచేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. ప్రజలకు ఇబ్బం దులు కలగకుండా పనులు కొనసాగిం చాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెట్లి అప్పారావు, టి.రమణ, టి.కోటేశ్వరరావు, పెట్లి రవికుమార్, ఎం.ఆనంద్, జి.రామాంజనేయులు, జి.కళ్యాణ్, వంగ్లపూడి గోపీ, పి.కనకరాజు తదితరులు పాల్గొన్నారు.



## నేడు శ్రీ శ్రీశ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి వార్షికోత్సవం

ఎస్.రాయవరం,జనవరి 2, ప్రభాతవార్త



ఎస్ రాయవరం మండలం పెట్టుగోళ్లపల్లి గ్రామంలో వియ్యపు వరహాలు ఆధ్వర్యంలో మంగళవారం శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి 25వ వార్షికోత్సవం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అభయాంజ నేయ స్వామికి ప్రత్యేక పూజలు అభిషేకాలు తమలపాకులతో అర్చనలు. భజనలు పలు సాంస్కృతి కార్యక్రమాలు సమస్యల కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.

## విబిజి రామ్‌జి పథకాన్ని రద్దుచేయాలి

### వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం సత్యనారాయణ



ఎస్.రాయవరం,జనవరి 2, ప్రభాతవార్త

యస్ రాయవరం మండలం వమ్మవరం.పెద్ద గుమ్ములూరు చిన్నగుమ్ములూరు. గ్రామాలలో సోమవారం సచివాలయం కార్యదర్శులకు డిమాండ్ తో కూడిన వినతిపత్రం ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.సత్యనారా యణ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ వ్యవసాయ కూలీలకు ఉపాధి పనులు తగ్గేలా కేంద్ర బడ్జెట్ కేటాయింపులున్నాయని. పథకానికి 2026-27 బడ్జెట్ లో రూ.9,692 కోట్ల రూపాయలు కేంద్ర బడ్జెట్లో ప్రకటించిందని. కేంద్ర ప్రభుత్వం ఏడాదికి 125 పని దినాలు కల్పిస్తామని చెప్పి, వంద రోజులు పనికి సరిపడా నిధులు కేటాయించలేదని 125 రోజులకు పని కల్పించాలంటే లక్ష 30 వేల కోట్లకు పైగా కేటాయించాలి. కానీ 9 వేల కోట్లు కేటాయించింది. కొత్తగా తీసుకొచ్చిన విబిజి రామ్ జి చట్టం ప్రకారం ఈ కేటాయింపుల్లో 40 శాతం రాష్ట్ర ప్రభుత్వం తన వాటా కింద ఖర్చు చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం తన వాటా ప్రకారం నిధులు ఖర్చు చేయకపోతే కేంద్ర ప్రభుత్వం తన వాటా కింద ఇవ్వాల్సిన 60 శాతం నిధులు విడుదల చేయదని దీంతో కూలీలకు పని దినాలు తగ్గడంతో పాటు పనిచేసిన రోజులకు కూలి అందని పరిస్థితి ఏర్పడుతుందని. కేంద్రం కేటాయింపుల ప్రకారం రూ. 6,300 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించాలి. ఉపాధి పనులకు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చులు తగ్గిస్తే, కేంద్రం నుంచి రావాల్సిన నిధులు నిలిచిపోతాయని. కూలీలకు తీవ్ర నష్టం కలిగించే విబిజి రామ్ జి పథకాన్ని రద్దుచేసి, కూలీలకు మేలుచేసే గతంలో ఉన్న మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధరించాలన్నారు. కూలీల అవసరాలకు సరిపడా పనులు కల్పించేలా నిధులు కేటాయించాల న్నారు. ఈ కార్యక్రమంలో కొండమ్మ గొర్ల నాగరత్నం షేక్ నూర్ బి కర్ర అప్పారావు నాగమణి నూకరత్నం అర్జమ్మ మెట్టు కూలీలు పాల్గొన్నారు.

## గోవులు అక్రమ రవాణా.. పట్టుకున్న పోలీసులు.. కేసు నమోదు



నక్కపల్లి, ప్రభాతవార్త

గుర్తుచప్పుడు కాకుండా జాతీయ రహదారిపై ఒక బొలెరో వాహనంలో విజయనగరం జిల్లా మానాపురం నుంచి కాకినాడ జిల్లా సామర్లకోట కు తరలిస్తున్న గోవులను సోమవారం మండలం లోని వేంపాడు –కాగిత టోల్ ప్లాజా వద్ద సిఐ జూరెడ్డి మురళికి వచ్చిన సమాచారం మేరకు తనిఖీ చేసి పట్టుకున్నారు. పోలీసులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. విజయనగరం జిల్లా మానాపురం నుంచి కాకినాడ జిల్లా సామర్లకోటకు 13 ఎద్దులు ఒక ఆవు దూడను బొలెరో వాహనంలో రెండు స్టెప్పులుగా ఏర్పాటు చేసి ఎటువంటి సౌకర్యాలు ఏర్పాటు చేయకుండా అత్యంత క్రూరంగా ఉన్నట్లు వచ్చిన సమాచారం మేరకు గుర్తించమని ఎస్ఐ సన్నీ బాబు తెలిపారు. మీరు గోవులను తరలిస్తున్న వాహనాన్ని పరిశీలించగా అందులో ఒక ఎద్దు చనిపోయినట్లు గుర్తించమని తెలిపారు. ఈ గుట్టు చప్పుడు కాకుండా జాతీయ రహదారిపై అతి క్రూరంగా గోవులను అక్రమంగా తరలిస్తున్న పరిస్థితులను పరిశీలించిన మీదట బొలెరో వాహనం సీజ్ చేసి డ్రైవర్ పై సీఐ మురళి ఆధ్వర్యంలో కేసు నమోదు చేశామని ఎస్సై సన్నీ బాబు తెలిపారు. పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసి చర్యలు తీసుకుంటామని దానికి విలేకరులకు తెలిపారు.

## మానవత్వానికి నిదర్శనం - వృద్ధ దంపతులను ఆదుకున్న వైస్ ఎంపీపీ



(రాంబిల్లి ఫిబ్రవరి 2 ప్రభాతవార్త)

రాంబిల్లి మండలం లాలం కోడూరు గ్రామం లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న వృద్ధ దంపతుల పరిస్థితిని తెలుసుకున్న వైస్ ఎంపీపీ నరసింగరావు వెంటనే స్పందించి తన వంతు సహాయాన్ని అందించారు, వడ్రంగి వృత్తిపై ఆధారపడ్డ ఈ వృద్ధ దంపతులు వయసు మీద పడటంతో దివ్యాంగు కుమారుడికి వచ్చే పింఛన్‌పై ఆధారపడే జీవించేవారు, ఈ మధ్యకాలంలో కుమారుడి మృతి తో జీవనాధారం లేకుండా పోయింది, రెక్క ముక్కలపై ఆధారపడే ఆ కుటుంబంలో యజమాని కొమ్మోజు అచ్చయ్య వృత్తిపని చేయలేక ఇంటికే పరిమితమయ్యాడు, ఈ కుటుంబం పడుతున్న ఆర్థిక ఇబ్బందులు తెలుసుకున్న వైస్ ఎంపీపీ కసిరెడ్డి. నరసింగరావు సోమవారం తన కుమార్తె పుట్టినరోజు సందర్భంగా రూ 4 వేలతో పాటు 50 కిలోల బియ్యం ఆ వృద్ధ దంపతులకు అందజేశారు, అచ్చయ్యకు వృద్ధాప్య పింఛను మంజూరయ్యే వరకు తన సొంత నిధులు ప్రతినెల రూ.4 వేలు చొప్పున ఇస్తానని స్పష్టం చేశారు, సమాజంలో వృద్ధులు, నిరుపేదలు సహాయం కోరితే వెనుకడుగు వేయకుండా ముందుకు రావాలని కోరారు, వైస్ ఎంపీపీ చేసిన ఈ సహాయ కార్యక్రమాన్ని గ్రామ స్తులు అభినందించారు. జనసేన నాయకులు డి.ఎస్.ఎన్ రాజు (బుజ్జి), నాయకులు కండి పల్లి పోతురాజు, లాలం రమణ, మురళి, కోరంగి అప్పలరాజు, కసిరెడ్డి రమేష్ నాయుడు, ఫ్రెండ్స్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## కాలుష్య భయాలతో ఆర్ఎంసి ప్లాంట్ వద్ద గ్రామస్తులు నిరసన

(ఎలమంచిలి, రాంబిల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త)



రాంబిల్లి మండలం హరిపురం గ్రామం వద్ద గ్రామస్తులు ఆందోళన నిర్వ హించారు, పంచా యతీతో సంబంధం లేకుండా విఏఆర్డిఏ అనుమతులు ఉన్నా యని ఉద్యాన తోటల మధ్య నిర్మించే కాంక్రీట్ మిక్సింగ్ ప్లాంట్‌కు వ్యతిరేకంగా సోమవారం హరిపురం గ్రామ స్తులు ఆందోళన నిర్వహించారు, ఈ ప్లాంట్ వల్ల చుట్టూ ఉన్న జీడి తోటలకు నష్టం జరుగుతుందని వాపోయారు, సర్వే నెంబర్ 53లో దీన్ని నిర్మాణం ప్రారంభించారని చెప్పారు, తెదేపా రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ దూళి రంగనాయకులు గ్రామస్తులతో ఆందోళనలో పాల్గొన్నారు, గ్రామస్తులకు తెలియకుండా ఉద్యాన పంటల మధ్య కాంక్రీట్ ప్లాంట్‌కు వి.ఎం.ఆర్ డి.ఏ అధికారులు ఎలా అనుమతులు ఇచ్చింది అర్థం కావడం లేదు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, ఈ ప్లాంట్ ద్వారా వచ్చే దుమ్ము దూళితో గ్రామస్తుల ఆరోగ్యంతో పాటు పంటలపై ప్రభావం చూపుతుందని చెప్పారు, ఈ ప్లాంట్ నిర్మాణం ఇక్కడ చేయొద్దని అధికారులను కలిసి వినతి పత్రాలు ఇచ్చామన్నారు, అయినా పనులు కొనసాగుతూ ఉండడం పై ఆందోళన నిర్వహించి అడ్డుకున్నామని రైతులు చెప్పారు, మాకు స్వచ్ఛమైన గాలి కావాలి, గ్రామ ఆరోగ్యంతో చెలగాటం వద్దు, ఆర్ఎంసి ప్లాంట్ రద్దు చేయాలి అంటూ నినాదాలు చేశారు, ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి పి. శ్రీనును వివరణ కోరగా పంచాయతీ నుంచి ఆ ప్లాంటు ఏర్పాటుకు ఎటువంటి అనుమతులు ఇవ్వలేదు అన్నారు, వి.ఎం.ఆర్.డి.ఏ నుంచి తెచ్చుకున్న అనుమతులతో నిర్మాణం చేపట్టారని ఆయన వివరణ ఇచ్చారు.

## బలపం పంచాయితీ నూతన సచివాలయం ప్రారంభించిన శాసన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు

### మావోయిస్టు ప్రభావిత ప్రాంతం మారుమూల గ్రామాల్లో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన



గూడెం కొత్త వీధి/పాడేరు ఫిబ్రవరి 2 (ప్రభాతవార్త

చింతపల్లి మండలం మారుమూల మావోయిస్టు ప్రభావిత ప్రాంతం బలపం పంచాయతీలో పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు సుడిగాలి పర్యటన చేశారు. చింతపల్లి మండల ఎంపీపీ అనుషా దేవి, జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య పడాల్, సర్పంచ్ రమేష్ నాయుడు, స్థానిక వైఎస్సార్ సీపీ శ్రేణులతో కలిసి కోరుకొండ గ్రామంలో గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వం హయంలో రూ.40లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం భవనం ప్రారంచించారు. శాసన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు మాట్లాడుతూ గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తో సాకరమైందన్నారు. పాలన, ప్రభుత్వ సేవలను ప్రజల ముంగిట తెచ్చిన ఘనత వైఎస్ జగన్మోహన్ కి దక్కుతుందన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థ చారిత్రమకమన్నారు. అలాంటి వ్యవస్థను నేటి కూటమి ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసి పేర్లను, రంగులను మారుస్తూ సేవలు, పథకాలు అందకుండా చేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వ అన్యాయాలు, అక్రమాలు, అవినీతిని ప్రశ్నిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులపై అక్రమ కేసులు, భౌతిక దాడులు చేస్తున్నారన్నారు. కానీ రాష్ట్ర ప్రజలంతా సరైన సమయంలో సరైన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. వైఎస్సార్ సీపీ నిత్యం ప్రజలతోనే ఉంటుందని, ప్రజల పక్షాన తమ పోరాటాలను కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ కోరాబు అనూష దేవి, జడ్పీటీసీ పోతురాజు బాలయ్య, మండల పార్టీ అధ్యక్షులు పాంగి గణబాబు, వైస్ ఎంపీపీ సాగేని వెంగళరావు, స్థానిక సర్పంచ్ కొర్ర రమేష్ నాయుడు, స్థానిక ఎంపీటీసీ బచ్చేల మచ్చుమ్మ, జిల్లా అధికార ప్రతినిధి కూడా సురేష్ కుమార్, ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జల్లి సుధాకర్, రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి భూసారి కృష్ణారావు, సీనియర్ నాయకుడు సాగిన గంగన్న పడాల్ ,మండల సోషల్ మీడియా అధ్యక్షులు పసుపులేటి వీరన్న పడల్, క్రిస్టియన్ మండల మైనారిటీ అధ్యక్షులు కొర్ర సత్యనారాయణ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మరియు జిల్లా మండల వివిధ అనుబంధ విభాగాల నాయకులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మె నోటీసును ఇచ్చిన వి.ఓఏలు

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 02, ప్రభాత వార్త



ఈనెల 12 తేదీన దేశ వ్యాప్తంగా చేపడుతున్న సమ్మె పై నోటీసులను వి.ఓఏలు రాజవొమ్మంగి మండల వెలుగు ఏ.పి.యం. రామాం జనేయులుకు సోమవారం కార్యాలయంలో సి.ఐ.టి.యు. మండల కన్వీనర్ తాటితూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వి.ఓ ఏల అధ్యక్షురాలు దబ్బకోట చిన్నతల్లి అందజేశారు. ఈ సందర్బంగా శ్రీనివాస్ మాట్లాడుతూ లేబర్ కోడ్లతో కార్మికులకు తీవ్ర నష్టం వాటిల్లుతోందన్నారు. పని గంటలను పొడిగించడం దారుణమన్నారు. సమ్మెలో పెద్ద సంఖ్యలో కార్మికుల పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివోఎ ల నాయకులు అచ్చియమ్మ,చిన్ని, లావణ్య, నూకరత్నం, బేబీ, సత్యవేణి, ఆదిలక్ష్మి, రమణ, నాగమణి, గంగ పాల్గొన్నారు.

## గ్రంథాలయం సంస్థ ఆధ్వర్యంలో బుక్ డిపో సెంటర్ ప్రారంభం...!



కూనవరం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో జగ్గవరం గ్రామానికి నూతనంగా మంజూరైన పుస్తక నిక్షిప్త కేంద్రం (బుక్ డిపో సెంటర్ )ను ఆ గ్రామ సర్పంచ్ కారం పార్వతి , మాజీ జడ్పిటిసి ఎడవల్లి కన్యకా పరమేశ్వరి ప్రారంభించారు. సోమవారం రోజున సరస్వతీ దేవి చిత్రపటానికి పూల మాలలు వేసి, కొబ్బరికాయలు కొట్టి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గ్రామాలలో గ్రంథాలయాలు ఏర్పాటుచేయడం శుభపరిణామమన్నారు. స్మార్ట్ ఫోన్ యుగంలో కూడా పిల్లలకు పుస్తక పఠనం అలవాటు చేయడం భవిష్యత్ తరానికి ఎంతో అవసరమన్నారు. గ్రామస్తులు కుంజ శోభారాణి, గుజ్జా కల్పన, కూనవరం శాఖ గ్రంథాలయం లైబ్రేరియన్ గోవిందరాజులు, నాగరాజు, రిటైర్డ్ ఉపాధ్యాయులు నోముల వెంకటస్వామి, మహిళా పోలీస్ మార్త, వెల్ఫేర్ అసిస్టెంట్ నాగమణి, సర్వేయర్ తిరుమల, డిజిటల్ అసిస్టెంట్ ప్రసాద్, ఉపాధ్యాయులు కామేశ్వరరావు, కేర్ టేకర్ వాసం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గుడివాడ సి.శంకులమ్మ అమ్మవారి ఆలయం వార్షికోత్సవం

### భారీ అన్నసంతర్పణ -అమ్మవారి పల్లకీ ఊరేగింపు



పాడేరు, ఫిబ్రవరి2, ప్రభాతవార్త



పాడేరు జిల్లా కేంద్రం గుడివాడ వీధిలో వెలసిన శ్రీ శంకులమ్మ అమ్మవారి ఆలయం వార్షికోత్సవశీ వేడుకలు సోమ వారం ఆలయ నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శశీకులమ్మ అమ్మవారి నీ భక్తులు అధిక సంఖ్యలో ఫ్భక్తులు దర్శించుకుని అమ్మవారి పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం వార్షికోత్సవం సందర్భంగా అమ్మవారి ఆలయం ప్రాంగణంలో భారీ అన్న సంతర్పణ ఏర్పాటు చేయగా వందలాది మంది భక్తులు హాజరై అమ్మవారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయం వార్షికోత్సవశీ పురస్కరించుకుని సశీఖులమ్మ అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని పల్లకీలో పెట్టి పాడేరు పట్టణంలో అమ్మవారి పల్లకీ ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. గుడివాడ గ్రామ పెద్దలు వర్తన లక్ష్మయ్య దొర, మాజీ సర్పంచ్ వర్తన పిన్నయ్య దొర,పాడేరు వైస్ ఏంపీపి గంగపూజారి శివకుమార్, పీసా కమిటీ అధ్యక్షులు బోనంగి వెంకటరమణ, కూడి పోతురాజు, బిమ్మల పూజారి సింహాచలం,గంగ పూజారి బాలయ్య దొర, గుడెపు దేవసదనం, కొంతెలి బాబురావు,పాలసీ బాబురావు కొట్టగుల్లి రామారావు, గుడివాడ గ్రామస్తులు,మహిళలు పాల్గొన్నారు.

## వీబీజీఆర్ఎంఎం జీని వెంటనే రద్దు చేయాలి :సిపియం డిమాండ్

చింతూరు ఫిబ్రవరి 2 ప్రభాతవార్త.



కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కొత్తగా తీసుకు వచ్చిన బీవీజీ ఆర్ఏఎంజీ రద్దు చేయాలని కోరుతూ సి పి యం ఆధ్వర్యంలో చింతూరు మండలంలో గ్రామ సచివాలయాల వద్ద ఉపాధి హామీ కార్మికులు ఆందోళన నిర్వహించారు. చింతూరు మండల కమిటీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయాలని, నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా చింతూరు మండల వ్యాప్తంగా చింతూరు, కల్లేరు, చదలవాడ, ఏడుగురాళ్లపల్లి చిదుమూరు సచివాలయాల పరిధిలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం పార్టీ జిల్లా నాయకులు సీసం సురేష్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు పోడియం లక్ష్మణ్, మల్లం సుబ్బమ్మ, మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి లేక పేదలు శ్రమ దోపిడీకి గురై కనీసం జీవనోపాధికి దూరమై ఇబ్బందులు పడుతుంటే వామ పక్ష పార్టీల పట్టుదలతో ఆనాటి యూపీఏ 1 కాంగ్రెస్ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం తీసుకువచ్చిందని, ఈ పథకం ద్వారా కూలీలు పేదలు తమ శ్రమకు తగిన ఫలితాన్ని డిమాండ్ చేసి గౌరవమైన కుటుంబ జీవితాన్ని జీవిస్తున్నారని పట్టణాలకు వలసల బోయి శ్రమ దోపిడీ కి గురవుతున్నారని, దానికి వ్యతిరేకంగా పేద ప్రజలకు న్యాయం చేసే ఉపాధి హామీ చట్టాన్ని మార్చి ఇపుడు కేంద్రం చట్టాన్ని నీరుగారుస్తూ రాష్ట్రాలపై భారాలు మోపుతుందని, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో వెనుకబడిన రాష్ట్రాలకు నిధులు కేటాయించకపోతే పేదలకు పని కల్పించే పరిస్థితి లేదని, పేదలు మళ్లీ వలస బాట పట్టి శ్రమదోపిడికి గురయ్యే రోజులు మొదలవుతాయని అన్నారు. కేంద్రంలోని బడ్జెట్ కూడా గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయం మరియు వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిపై వివక్షత కనిపిస్తుందని వ్యవసాయశీ ఆధారపడి జీవిస్తున్న పేదలకు సబ్సిడీలు లేకుండా రాయితీలను దూరం చేస్తూ దోపిడీకి అవకాశం కల్పించిందని తక్షణమే ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధరపై స్పష్టత ప్రకటించాలని అలానే ఏజెన్సీ ప్రాంతంలోని అభివృద్ధికి నిధులు కేటాయించి వెనుకబడిన ప్రాంతాలకు అభివృద్ధి దిశగా ప్రణాళికల రూపొందించాలని అన్నారు ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన వీబీ జీ ఆర్ఏఎంజీ పథకాన్ని రద్దుచేసి ఉపాధి హామీ పథకం గా కొనసాగించాలని రాష్ట్ర వాటాలతో సంబంధం లేకుండా కేంద్ర ప్రభుత్వమే 90% ఉపాధి హామీ గ్రాండ్స్ ద్వారా మిషనరీ లేకుండా మ్యాన్ పవర్ కు మాత్రమే నిధులు కేటాయించే విధంగా చర్యలు చేపట్టాలని 125 రోజులు ఉపాధి కల్పిస్తున్నామని చెప్పడం ఉపాధి హామీ నిధులను తగ్గిస్తే ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు సవలం కన్నయ్య, మడకం చిన్నయ్య పట్రా రమేష్, ముర్రం పిడగయ్య కలుముల మల్లేష్ మరియు, సోడే రాగవయ్య రెడ్డి కమలమ్మ రాములమ్మ జోగమ్మ పోడియం జానీ, కారం మనోజ్, పాండు నాగార్జున తదితరులు పాల్గొన్నారు

## వికసిత్ భారత్ పేరుతో ఆదివాసీ ప్రాంతాలను కార్పొరేట్‌లకు మైనింగ్ అనుమతి సరికాదు

### ఆదివాసీ గిరిజన సంఘం

పాడేరు,ఫిబ్రవరి2,ప్రభాతవార్త:




కేంద్ర ప్రభుత్వం 2026-27 సంవత్సర బడ్జెట్‌లో 53 లక్షల కోట్లు పైగా కేటాయింపులో ఆదివాసులకు 8.8 శాతం జనాభ ప్రాతిపదికన 6 లక్షల కోట్లకు పైగా నిధులు కేటాయించాల్సి ఉండగా కేవలం 1 లక్ష 41 వేలకోట్లు రుపాయిలు మాత్రమే కేటాయించారని అదికూడ వివిధ శాఖలకు(టీఎస్పీ )కింద కేటాయించారు తప్ప నేరుగా( మినిస్టర్ ఆఫ్ ట్రైబల్ అఫైర్స్ కు) కేటాయించింది కేవలం 15,421 కోట్లు రూపాయలు మాత్రమే గత ఏడాది కన్నా స్వల్ప కేటాయింపులు పెంచినట్లు కనిపించిన కేటాయించిన నిధులుకూడ పూర్తి స్థాయిలో ఖర్చు జరగడంలేదని కేటాయించిన నిధులకూడ దారిమళ్లిస్తున్నారని ఆదివాసీ జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించాలని ఆదివాసీ గిరిజన సంఘం అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ అధ్యక్షులు ఎస్ ధర్మన్నపడాల్ డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంట్ లో కేంద్ర బడ్జెట్ కేటాయింపులో ఆదివాసులకు తీవ్ర అన్యాయం జరిగిందని అంకెల గారడీ చేసి ఆదివాసీ ప్రాంతాల్లో మైనింగ్, టూరిజం పేరుతో ఆదివాసీ హక్కులు చట్టాలు ఉల్లంఘించి బడా కార్పొరేట్ సంస్థలకు కట్టనెడుతున్నారని (పివిటిజి)లకు పీఎం జన్మన్ యోజనకు 24 వేల కోట్లు రూపాయలు కేటాయింపులు చేసినట్లు చెప్పిన నిధులు లేక నిర్మాణంలో ఉన్న వేలాది ఇళ్ళలకు నిధులు లేక మధ్యలో నిలిచిపోయిందని జన్ మాన్ యోజన ఇల్లు యూనిట్ ఖరీదు 2,లక్షల 39 వేల రూపాయలు ఇల్లనిర్మాణనికి నిధులు సరిపోవడం లేదని బడ్జెట్ కేటాయింపులో పీఎం జన్మన్ ఇల్లు నిర్మాణానికి యూనిట్ ఖరీదు 10 లక్షలు రూపాయలు నిధులు పెంచాలని డిమాండ్ చేశారు గిరిజన యూనివర్సిటీ నిర్మాణానికి 800 కోట్లు రూపాయలు నిధులు అవసరం ఉండగా కేటాయింపులో స్పష్టత లేదని తాత్కాలిక భవనంలో యూనివర్సిటీ నడుస్తున్న పరిస్తితి నిధులులేనందున నిర్మాణాలు మధ్యలో నిలిచిపోయినది తక్షణమే నిధులు కేటాయించి యూనివర్సిటీ నిర్మాణం పూర్తి చేయాలని డిమాండ్ చేశారు ఏకలవ్య పాఠశాల వసతిగృహాలకు అభివృద్ధికి బడ్జెట్ కేటాయింపులు పెంచినట్టు తెలిపిన నిధులులేక నిర్మాణంలో ఉన్న భవనాలు మధ్యలో నిలిచిపోయిం దని ఎస్సీ ఎస్టీ బ్యాగ్ లాగ్ పోస్టుల భర్తీ పై బడ్జెట్ కేటాయింపులో ఎటువంటి ప్రస్తావన లేదని ఏజెన్సీ ప్రాంతాల్లో టూరిజం,మైనింగ్ కోసం ఘనంగా ప్రాధాన్యత ఉందని ప్రకటన వెనకల ఏజెన్సీలో అపారమైన సహజవనరులు,అడవులు,భూములు కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకు ప్రభుత్వం సిద్ధమైందని ఆదివాసీలకు జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించాలని గిరిజన సంక్షేమశాఖకు ప్రాధాన్యత ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.

## చాగంటి సభా ఏర్పాట్లు సక్రమంగా ఉండేటట్లు చూడాలి

### -పరిశీలించిన టీడీపీ నేతలు



(నక్కపల్లి, ప్రభాతవార్త)

మండలంలోని ఉపమాక వెంకటేశ్వర స్వామి ఆలయ ఆవరణ లో ఈ నెల5 సాయంత్రం 5 గంటలకు జరగ నున్న ప్రముఖ ప్రవచనచక్రవర్తి చాగంటి కోటేశ్వరరావు పాల్గొని సభా ఏర్పాట్లు సక్రమం గా ఉండాలని, జనసమీకరణను దృష్టిలో వుంచు కుని పక్కా ఏర్పాట్లు చేయాలని హోం మంత్రి అనిత ఆదేశించడంతో పార్టీ శ్రేణులు ఆ దిశగా కసరత్తు చేస్తున్నాయి. సోమవారం ఉపమాక ఆలయంలో చాగంటి వారి ఆధ్యాత్మిక సభకు సంబంధించి చేపట్టనున్న ఏర్పాట్లపై హోం మంత్రి వ్యక్తిగత కార్యదర్శి వేణు, ఆలయ మాజీ చైర్మన్ కొప్పిశెట్టి కొండబాబు, టీడీపీ నియోజకవర్గం కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేశ్, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కురందాసు నూకరాజు, పీఏ సీఎస్ పర్సన్ ఇన్చార్జిలు కొప్పిశెట్టి బుజ్జి, వెలగా శ్రీను, సర్పంచ్ ప్రగడ వీరబాబు, ఆధ్యాత్మికవేత్త పేకేటి రాజారావు, టీడీపీ మండలశాఖ అధ్యక్షుడు గింజాల లక్ష్మణరావు, గోసల శ్రీకాంత్ తదితరులు చర్చించారు. సభావేదిక ముందు మహిళలు వుంటారని, ఆ వెనుక పురుషుల కోసం కార్పెట్లతో పాటు, కుర్చీలు ఏర్పా టు చేయాలని టీటీడీ పలుశాఖలకు చెందిన అధికారులకు సూచించారు. సౌండ్ సిస్టమ్, ఎస్ఈడీ స్క్రీన్లు, కూడా ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. వచ్చిన భక్తులకు హోం మంత్రి అనిత ఆధ్వర్యంలో ప్రసాదాలను తయారు చేసి పంపిణీ చేసే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నామని కొప్పిశెట్టి బుజ్జి చెప్పారు. చాగంటి ప్రవ చనాలకు 5 వేలమంది వస్తారని అంచనావేస్తున్నామని, వారందరికీ వాటర్బటిల్స్‌ను అంద జేస్తావమని చెప్పారు.


**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

అడ్డరోడ్డు ఎస్. రాయవరం బ్రాంచ్, డి నెం.1-124, మెయిన్ రోడ్డు, అడ్డరోడ్డు, పెదగుమ్ములూరు, ఎస్. రాయవరం మం, అనకాపల్లి, ఆం.ప్ర-531083.

**బంగారు నగల వేలం ప్రకటన**

ఈ క్రింద ఉదహరించిన ఖాతాదారు మా బ్యాంకు నందు బంగారు నగలు తనఖా పెట్టి అప్పు తీసుకున్నారు. రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా ఋణగ్రహీతలకు పంపిన నోటీసు వారి తీసుకోని కారణంగా బ్యాంకు వారికి తిరిగి వచ్చినవి. **తేది.10.02.2026 లోపు** వారు తమ బకాయిలను తిరిగి చెల్లించి తాకట్టు పెట్టిన బంగారు ఆభరణములను విడిపించుకొనవలసినదిగా కోరడమైనది. లేనిచో **తేది.11.02.2026 మ॥ 12.00 గం॥ల నుండి 02.00 గం॥ల వరకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అడ్డరోడ్డు ఎస్. రాయవరం బ్రాంచ్** ఆవరణలో బహిరంగ వేలం వేయబడును. వేలము వేయగా వచ్చిన సొమ్ముతో సదరు అకౌంటు పూర్తిగా చెల్లుబాటు కాని యెడల వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకొని మిగిలిన బకాయి వసూలు చేయబడును. ఈ దిగువ ఖాతాదారులు ఎవరైనా మరణించి యున్నచో వారి వారసులకు ఈ నోటీసు వర్తిస్తుంది. అప్పు నోటీసులు అందని వారికి మరియు నోటీసులను తిరస్కరించిన వారికి పత్రికా ముఖమున చివరిసారిగా ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| క్ర.స | బ్రాంచ్ పేరు | ఋణగ్రహీత పేరు & చిరునామా | ఖాతా నెం. | లోన్ యొక్క తేది |
|---|---|---|---|---|
| 1 | అడ్డ రోడ్డు - ఎస్. రాయవరం ఫోన్: 99488 28785 | శ్రీ కూనుమంచి సతీష్, తండ్రి : కె. నూకయ్యశెట్టి, 0, కొరుప్రోలు, అడ్డ రోడ్డు, ఎస్. రాయవరం మండలం, అనకాపల్లి జిల్లా-531083. | 191616540007618 | 27.06.2024 |

నియమ నిబంధనలు: (1) వేలంలో పాడిన సొమ్మును అంగీకరించుటకు లేక తిరస్కరించుటకు బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. (2) ఏ స్థితిలోనైనా వేలం రద్దు చేయుటకు గాని, నిలుపుదల చేయుటకు గాని, నియమ నిబంధనలు మార్చుటకు గాని బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు.

తేది : 02.02.2026 సం/- బ్రాంచ్ మేనేజర్

స్థలం: అడ్డరోడ్డు ఎస్. రాయవరం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## వైస్సార్ టీచర్స్ అసోసియేషన్ డైరీ డీఈఓ ఆవిష్కరణ



పాడేరు,ఫిబ్రవరి2,ప్రభాతవార్త

అల్లూరి జిల్లా విద్యాశాఖ అధికారి రామకృష్ణ రావును వైస్సార్ టీచర్స్ అసోసియేషన్ అల్లూరి జిల్లా అధ్యక్షులు చొక్కాకుల సూర్యనారాయణ, ప్రధాన కార్యదర్శి కమిడి సుబ్బారావు, రాష్ట్ర నాయకులు మర్యాద పూర్వకంగా సోమవారం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా వైఎస్సార్ టీచర్స్ డైరీని డి ఈఓ రామకృష్ణారావు చేతుల మీదుగా ఆవిష్కరణ చేయించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై డిఈఓ రామకృష్ణారావు దృష్టికి వైస్సార్ టీచర్స్ అసోసియేషన్ ప్రతినిధులు తీసుకువెళ్లారు.

## రహదారులు.. విద్యుత్ సమస్యలపై పెదగర్రంగి గిరిజనులు జిల్లా జాయింట్ కలెక్టర్‌కు అర్జీ

### (20 గిరిజన గ్రామాల రహదారి సమస్య తీర్చండి

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త



చికిలింత పంచాయితీ చికిలింత నుండి పెద గర్రంగి వరకూ రహదారిపై రాళ్లు లేచి అంబు లెన్సు కూడా రాలేని పరిస్థితి ఉందని జనసేన నాయకులు కొచ్చా లోకేష్, టిడిపి నేత కొచ్చా రాంబాబు ఆధ్వర్యంలో సోమవారం పోలవరం జిల్లా కేంద్రమైన రంపచోడవరం ఐ.టి.డి.ఏ. గ్రీవెన్స్‌లో జిల్లా జాయింట్ కలెక్టర్ స్మరణ్ రాజ్‌కు అర్జీని ఇచ్చారు. ఇదే గ్రామంలో సీసీ రోడ్లు, విద్యుత్ స్తంబాలు అవసరమని పేర్కొన్నారు. చికిలింత పంచాయితీ కరుదేవపాలెం నుండి జడ్డంగి వరకూ రహదారి సౌకర్యం మెరుగు పర్చాలని మరొక అర్జీని ఇచ్చారు. ఈ రహదారి ఆదారంగా చికిలింత, వంచంగి, మారేడుబాక పంచాయితీలకు చెందిన 20 గ్రామాలవారు తక్కువ దూరంలో ప్రధాన రహదారికి చేరుకొంటారని కోరారు. మద్దిబందల.. దుర్గానగర్ రహదారి సమస్య ను పరిష్కరించాలని వివరించారు. కొచ్చా లోకేష్, కొచ్చా రాంబాబు, యాట్ల బాలకృష్ణ, వేట్ల వెంకటరమణ యాట్ల పెద్దబ్బాయి యాట్ల సత్తిబాబు బూసరి నాగరాజు, పెదగర్రంగి గ్రామస్తులు పాల్గొన్నారు.

## వైస్సార్సీపీ జిల్లా కార్యదర్శిని పలువురు పరామర్శ



రాజవొమ్మంగి, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త

రిపబ్లిక్ డే రాత్రి కింద్ర జంక్షన్ నుండి లబ్బర్తి వైపు కారులో ఎంపిపి వెంకటలక్ష్మీతో కలిసి వెళు తుండగా గుర్తు తెలియని వ్యక్తులు కారు ఆపి వెంకటేష్ రాజును తీవ్రంగా గాయపర్చిన విషయం తెలిసిందే. రాజవొమ్మంగిలో ఇంటి వద్దే ఉన్న వెంకటేష్ రాజును సోమవారం వాతంగి పంచాయితీ ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు పరామర్శించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ బిమిరెడ్డి సుబ్బలక్ష్మి, ఉపసర్పంచ్ రాళ్ళగడ్డ అర్జున్, వార్డు మెంబర్స్ కుడుములరాణి, భాస్కర్ రావు, జమితి పుష్పలత, పెద్దిరాజు, కార్యకర్తలు, శెట్టిపల్లి హనుమంత రావు, ఎల్లం గోవింద్, దారా ఏసుబాబు, రూంజా జోగిరాజు, బుదమ శకుంతల, కుడుముల వెంకటలక్ష్మి, గడుతూరి గంగ, జుర్రా నిర్మలజ్యోతి, కుడుముల వెంకటలక్ష్మి, రాజు, కొక్కుల. సుజాత పాల్గొన్నారు.

## ప్రభుత్వ భవనాలున్నా చీకట్లోనే సేవలు.. విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలని ఐటిడిఏ పీవోకు విజ్ఞప్తి

అడ్డతీగల ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



గొండోలు గ్రామ ప్రజల చిరకాల వాంఛ అయిన ప్రభుత్వ భవనాల విద్యుదీకరణపై అరకు పార్లమెంట్ టిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీ వై. రత్నకుమారి ఆమె స్వగ్రామంలో ప్రకటన విడుదల చేశారు. గ్రామంలో సుమారు కోటి రూపాయల వ్యయంతో నిర్మించిన సచివాలయం, రైతు సేవా కేంద్రం, మరియు ఆరోగ్య కేంద్రాలు కేవలం విద్యుత్ కనెక్షన్ లేకపోవడం వల్ల రెండేళ్లుగా నిరుపయోగంగా ఉండటం పట్ల ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. విద్యుత్ సౌకర్యం కోసం అవసరమైన రూ.3.10 లక్షల నిధులను గ్రామ పంచాయతీ భరించలేక పోతోందని, గతంలో కలెక్టర్ హామీ ఇచ్చిన విధంగా ఈ పనులను పీఎం-దేవ్ ఐ ఎన్ ఈ (లేదా సంబంధిత ప్రభుత్వ పథకం) కింద చేర్చి పూర్తి చేయాలని ఆమె కోరారు. ఈ విషయమై రంపచోడవరం ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంటనే స్పందించి, అడ్డతీగల విద్యుత్ ఏఈ కి అవసరమైన ఉత్తర్వులు జారీ చేయాలని, తద్వారా 12 గ్రామాల ప్రజలకు ఈ ప్రభుత్వ సేవలు అందుబాటులోకి తీసుకురావాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## రెండేళ్లుగా నోచుకొని కొత్త పెన్షన్లు, రేషన్ కార్డులు



గూడెం కొత్తవీధి ఫిబ్రవరి 2ప్రభాతవార్త

జిల్లాలో అర్హులైన నిరుపేదలకు కొత్త పెన్షన్లు. కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని డిసిసి కార్యదర్శి కారే శ్రీనువాసు కోరారు. సోమవారం ఆయన స్థానిక పత్రిక విలేకరులతో మాట్లాడుతూ రెండు సంవత్సరాలుగా కొత్త పెన్షన్లు కోసం కొత్త రేషన్ కార్డులు కోసం అభ్యర్థులు సచివాల యాల చుట్టూ తిరుగుతున్నప్పటికీ ప్రభుత్వ అధికారులు కొత్త రేషన్ కార్డులు కొత్త పెన్షన్లు మంజూరు చేయడంలేదని అన్నారు దీనివల్ల వృద్ధులు, వికలాంగులు కొత్తగా వివాహం చేసుకున్న వారు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు పేద ప్రజలకు మేలు జరిగే విధంగా అర్హులైన పెన్షన్ దారులకు పెన్షన్లు అర్హులైన రేషన్ కార్డుదారులకు రేషన్ కార్డులు మంజూరు చేసి పేద ప్రజలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

## ఉపాధి హామీ పథకానికి వి.బి.జి రాంజీ పేరు తొలగించాలి : సిపిఎం

వి.ఆర్.పురం,ఫిబ్రవరి 2,ప్రభాతవార్త



కార్మిక, రైతాంగ రంగాలను ప్రమాదంలో నెట్టే విధంగా నరేంద్ర మోదీ ప్రభుత్వం, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చి, దాని స్థానంలో అమల్లోకి తీసుకొని వచ్చిన వి.బి.జి రాంజీ పథకం పేరును తొలగించా లని, సోమవారం సిపిఎం నాయకులు సచివాలయాల ఎదుట నిరసనలు తెలిపారు. వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాలను వారు సచివాలయాల సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం రంపచోడవరం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పులి.సంతోష్ కుమార్ మాట్లాడారు. కొత్త పథకంలో భాగంగా అమలు చేస్తున్న కూలీల రెండు పూటల ఫేస్ మాస్ (హాజరు విధానాన్ని) వెంటనే రద్దు చేయాలన్నారు. ఉపాధి హామీ కూలీలకు కనీస వేతనం రూ. 600లు ఇవ్వాలన్నారు. అంతే కాకుండా ఉపాధి హామీ పథకానికి కేంద్రమే నిధులు ఇవ్వాలన్నారు. ఎంపిటిసి ప్రదీప్ కుమార్, సిపిఎం మండల నాయకులు గుండిపుడి. లక్ష్మణ్ రావు, సోడే.మల్లయ్య, నాళ్ళవరపు.ప్రకాష్ రావు, గొర్రె.వెంకటేశ్వర్లు, సారా.పాండురాజు తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతిక పరిజ్ఞానంతో అనేక ఉపాధి అవకాశాలు

### రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ మిరియాల శిరీషాదేవి



రాజవొమ్మంగి, ఫిబ్రవరి 02, ప్రభాత వార్త

సాంకేతిక పరిజ్ఞానంలో నైపుణ్యం కలిగిన నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని రంపచోడవరం ఎమ్మెల్యే రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్పర్సన్ మిరియాల శిరీషాదేవి అన్నారు. సోమవారం మారేడుమిల్లి యువత శిక్షణ కేంద్రంలో డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్ శిక్షణ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఐటిడిఏ రంపచోడవరం, 21 సెంచరీ సాఫ్ట్ వేర్ సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థల సంయుక్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం సమావేశంలో ఆమె మాట్లాడుతూ నిరుద్యోగుల ప్రభుత్వ ప్రయివేట్ రంగంలో ఉద్యోగాలు సాధించాలంటే ప్రాముఖ్యతగా సాంకేతిక పరిజ్ఞానం చాలా అవసరమన్నారు. ప్రస్తుత సమాజంలో కంప్యూటర్ పరిజ్ఞానం ఎంతో అవసరమని, దానిని దృష్టిలో పెట్టుకుని ఉచితంగా ప్రభుత్వం శిక్షణ ఇస్తుందన్నారు. 15 రోజులు పాటు శిక్షణ అనంతరం తర్ఫీదు పొందిన ధృవీకరణ పత్రం అందజేస్తామని పేర్కొన్నారు. ప్రస్తుతం 50 మందికి ఈ శిక్షణలో ఉచిత భోజనం, రాత్రి బస వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. నిర్వాహకులు చాలా మంచిగా గిరిజన నిరుద్యోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తర్ఫీదు ఇవ్వాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ సుభాని, మండల పార్టీ అధ్యక్షులు గురుకు శేషు కుమార్, జనసేన మండల పార్టీ అధ్యక్షులు మల్లా దుర్గ ప్రసాద్, మండల ఉపాధ్యక్షులు దూడ సువర్ణ రాజ్ కుమార్, నియోజకవర్గ ఐటిడిపి అధ్యక్షులు పాము రాంబాబు, సర్పంచ్ సార్ల రమాదేవి, గుజ్జుమామిడి వలస ఎంపీటీసీ కొరగాని సువర్ణరాజు, మాజీ సర్పంచ్ లు మంగిరెడ్డి, సోమిరెడ్డి, యూత్ అధ్యక్షులు మల్ల బలరామ్, యూనిట్ ఇంచార్జి అందాల సూర్య నారాయణరెడ్డి, మండల కార్యదర్శి రేవుల జానకిరెడ్డి, జనసేన యూత్ అధ్యక్షుడు శీశెట్టి సత్య, మాజీ మండల అధ్యక్షుడు శీశెట్టి అప్పారావ్, గిరిజన సంక్షేమ డిప్యూటీ డైరెక్టర్ రుక్మాంగదయ్య, మారేడుమిల్లి ఎంపిడిఓ కిషోర్, వై. టి. సి.మేనేజర్ సుదీప్, ప్రసన్న, వెలుగు వి. డి. వి. కె. డి. పి. యం.దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

## అల్లూరి జిల్లాలో పర్యాటక అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయింపుపై హర్షం

గూడెం కొత్తవీధి ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



స్వదేశీ స్వావలంబన దిశగా అడుగులు వేసేందుకు నిర్మలా సీతా రామన్ ప్రవేశపెట్టిన తొమ్మిదవ బడ్జెట్ ఎంతగానో ఉపయోగపడుతుందని మాట్లాడుతూ వికసిత భారత్ వైపు మోడీ వేస్తున్నా అడుగులకు సంపూర్ణ సహకారం అందించే బడ్జెట్ ఇదని బీజేపీ మండల కార్యదర్శి కాకురి శేఖర్ అన్నారు. ముఖ్యంగా పర్యాటక రంగానికి అత్యంత ఊతమిచ్చేదని అరకలోయలో పర్యావరణ పర్యాటక అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయించడం హర్షణీయమని చెప్పారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా ఈ బడ్జెట్లో నిధులు కేటాయించడం శుభ పరిణామం అన్నారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్లో పర్యాటక ప్రకృతి వారసత్వం కాపాడేం దుకు ప్రత్యేకంగా నిధులు కేటాయించడం గొప్ప విషయం అన్నారు. మన రాష్ట్రానికి కేంద్ర పన్నుల వాటాగా రూ. 64,362.16 కోట్లు ఈ బడ్జెట్‌లో కేటాయించినట్లు చెప్పారు. మన అల్లూరు జిల్లా పూర్తిగా పర్యాటక ప్రకృతి రమణీయ ప్రదేశాలలో టూరిజం అభివృద్ధికి ఈ బడ్జెట్ లో సరికొత్త ఊతమిచ్చిందన్నారు. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హాస్పిటాలిటీ ఏర్పాటుకు, 20 పర్యాటక ప్రాంతాల్లో 10,000 మంది గైడ్లను నైపుణ్య శిక్షణకు నిధులు కేటాయించిందన్నారు. అన్ని పర్యాటక ప్రదేశాల్లో డిజిటల్ డాక్యుమెంటేషన్ ఉండేలా ప్రత్యే కంగా చర్యలు తీసుకోబోతుందని వారు వెల్లడించారు. ట్రెక్కింగ్ కోసం, పర్వత ప్రాంతాల అభివృద్ధి, తీరప్రాం తాల పక్షుల వీక్షణ కోసం ప్రత్యేక మార్గాలు, 15 పురావస్తు ప్రదేశాల ఆధునీకరణ వంటివి బడ్జెట్లో ప్రత్యేకం గా కేటాయించారన్నారు. స్టెమ్ విద్యను అభ్యసించే బాలికల కోసం జిల్లాకు ఒక హాస్టల్ ను మంజూరు చేయబోతుందని, మహిళలు, దివ్యాంగుల సామాజిక సంక్షేమం కోసం వారికి ఉపాధి, మానసిక ఆరోగ్యం కోసం ప్రత్యేక నిధులు కేటాయించిందని బిజెపి మండల కార్యదర్శి కాకురి శేఖర్ అన్నారు.

## అక్రమ విద్యుత్ కనెక్షన్ తగిలి కాల్వ పూడిక పనులు చేస్తున్న గిరిజనుడు దుర్మరణం

### కాల్వ పూడిక పనుల్లో ఉన్న వ్యక్తికి షాక్‌తో మృతి



పాడేరు,ఫిబ్రవరి2, ప్రభాతవార్త:

పాడేరు జిల్లా కేంద్రం పాడేరు డివిజన్ అటవీ శాఖ కార్యాలయం సమీపంలో కాలువ పూడికలు తీస్తున్న బక్కల పనుకు గ్రామానికి చెందిన కిల్లో కృష్ణ అనే గిరిజనుడుకు విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. వివరాల్లోకి వెళితే..పాడేరు పట్టణం బక్కల పనుకు గ్రామానికి చెందిన కిల్లో కృష్ణ 1500 రూపాయలకు కాల్వ పూడిక పనులు నిమిత్తం ఒప్పందం కుదుర్చుకుని సోమవారం ఉదయం పని ప్రారంభించే సమయంలో అక్రమంగా విద్యుత్ కనెక్షన్ పెట్టిన విద్యుత్తు వైర్ కృష్ణ పట్టుకోవడంతో అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. సమాచారం తెలుసుకున్న విద్యుత్ శాఖ,పోలీసులు ప్రమాద స్థానానికి చేరుకుని సంఘటనా ప్రదేశాన్ని పరిశీలించారు.సంఘటన సమీపంలో ఉన్న ఓ హోటల్ వద్ద నుండి అనుమతి లేకుండా పెట్టిన విద్యుత్ వైర్ జాయింట్లు కారణంగానే షాక్ తగిలి కృష్ణ మృతి చెందినట్లుగా నిర్ధారించారు. విద్యుత్ వైర్ ను స్వాధీనం చేసుకుని అక్రమ విద్యుత్ కనెక్షన్ పెట్టిన వ్యక్తితో పాటు పనులు పురమాయించిన వ్యక్తులను పోలీసులు అదుపులోకి విచారిస్తున్నారు.

## ఆకాశం నీ హద్దురా.. అవకాశం వదలొద్దురా..!

### గ్రూప్ 2 అధికారి సన్మాన సభలో యువతను ఉద్దేశించి మాజీఎంపీటీసీ శివరామరాజు

కొయ్యూరు ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



యువత తమకు తాముగా హద్దులు పెట్టుకోకుండా, ఇష్టమైన, తమకు అభి రుచిగల రంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు ఆకాశమే హద్దుగా ముందుకెళ్లి, అవకాశాలను సద్వినియోగ పరుచుకోవాలని మంప మాజీ ఎంపీటీసీ బి.శివరామరాజు అభిప్రాయపడ్డారు. ఇటీవల గ్రూప్ 2 నియామకాల్లో భాగంగా ఉన్నత ఉద్యోగాన్ని సాధిం చిన మంప గ్రామ సచివాలయ కార్యదర్శి రవిని సోమవారం దుస్సాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ శివరామరాజు మాట్లాడుతూ ఘాఎ వ్యాఖ్యానించారు. నిత్యం విధి నిర్వహణలో అంకిత భావంతో వ్యవహరించే రవి గ్రూప్ 2 ఉద్యోగం సాధించడం ఎంతో అభినందనీయం అన్నారు. గ్రూప్ 2 ఉద్యోగాన్ని సాధించిన పంచాయతీ కార్యదర్శి రవి మరో 10 మందికి ఆదర్శంగా నిలిచారని, కృషి ఉంటే ఋషులవుతారని నిరూపించారని కొని యాడారు. ఆయన జీవితంలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జర్త రాజబాబు, ఆగూరు సత్తిబాబు, విఆర్ఓ మరియమ్మ, స్థానికులు కోసూరి రాంబాబు, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## స్టాప్‌లో మహిళలు ఉంటే చాలు.. బస్సులకు 'హై స్పీడ్' గేర్!

**మహిళలను చూడగానే ఆగని ఆర్టీసీ బస్సు -క్షేత్రస్థాయిలో అపహాస్యం అవుతున్న మహిళలకు ఉచిత బస్సు పథకం - నడిరోడ్డుపై మహిళా ప్రయాణికులకు అవమానం.. పరుగు తీయించిన డ్రైవర్ -అనకాపల్లి డిపో డ్రైవర్ అత్యుత్సాహంపై భగ్గుమన్న మహిళా ప్రయాణికులు**



ముంచంగిపుట్టు, ఫిబ్రవరి 2,ప్రభాతవార్త

ప్రభుత్వం ఎంతో ఆశయంతో ప్రవేశ పెట్టిన 'మహిళలకు ఉచిత బస్సు' పథకం క్షేత్రస్థాయిలో అపహాస్యం పాలవుతోంది. టికెట్ డబ్బులు రావని మహిళలను చూస్తే చాలు కొందరు ఆర్టీసీ డ్రైవర్లు ముఖం చాటేస్తున్నారు. బస్సులు ఆపకుండా వెళ్తూ వారిని నడిరోడ్డుపై అవమానిస్తున్నారు. తాజాగా ముంచంగిపుట్టులో అనకాపల్లి డిపోకు చెందిన ఓ డ్రైవర్ ప్రదర్శించిన తీరుపై సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతోంది.

**అసలేం జరిగిందంటే..**

సోమవారం ముంచంగిపుట్టు పోలీస్ స్టేషన్ సమీపంలోని రిక్వెస్ట్ బస్టాప్ వద్ద కొంతమంది మహిళలు బస్సు కోసం వేచి ఉన్నారు. జోలాపుట్టు నుంచి పాడేరు వైపు వెళుతున్న అనకాపల్లి డిపోకు చెందిన ఏపీ 35 జెడ్ 0100 అనే నెంబరు గల బస్సు సర్వీసు రాగానే చేతులు ఊపి ఆపమని కోరారు. అయితే, అక్కడ ఉన్నది మహిళలే అని గమనించిన డ్రైవర్, బస్సును ఆపకుండా వేగంగా ముందుకు పోనిచ్చాడు. దీంతో బస్సును ఆపాలని ప్రయాణికులు గట్టిగా అరవడంతో, తప్పనిసరి పరిస్థితుల్లో బస్సును కొంత దూరంలో నిలిపాడు. దీంతో ఆ మహిళలు ఆయాసపడుతూ బస్సు వెనుక పరుగు తీయాల్సి వచ్చింది.

**డ్యూటీ చేస్తున్నాడా? పెత్తనం చేస్తున్నాడా?**

బస్సు ఎక్కాక.. "రిక్వెస్ట్ స్టాప్ ఉన్నా ఎందుకు ఆపలేదు?" అని ప్రయాణికులు ప్రశ్నించగా డ్రైవర్ చెప్పిన సమాధానం అతని అహంకారానికి అద్దం పట్టింది. "నేను గత 30 ఏళ్లుగా ఈ రూట్లో బండి నడుపుతున్నా.. నాకు రూల్స్ చెప్పొద్దు.. ఎక్కడ ఆపాలో అక్కడ ఆపుతా.. ఇక్కడ స్టాప్ లేదు" అంటూ బుకాయించాడు. 30 ఏళ్ల అనుభవం ఉన్న డ్రైవర్‌కు రిక్వెస్ట్ స్టాప్ తెలియకపోవడం విడ్డూరమని, కేవలం మహిళలు ఉచితంగా ఎక్కుతారనే అక్కసుతోనే ఇలా చేశాడని ప్రయాణికులు మండిపడ్డారు.

**అధికారులూ.. నిద్రలేవండి!**

రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారత కోసం నిధులు వెచ్చిస్తుంటే, మీ సిబ్బంది మాత్రం ఆ పథకానికి తూట్లు పొడుస్తున్నారు. ఇలాంటి ఘటనలు పున:రావృతం కాకుండా ఉండాలంటే సదరు డ్రైవర్‌పై తక్షణమే శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి. లేదంటే ఆర్టీసీపై, ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చే ప్రమాదం ఉంది. అనకాపల్లి డిపో మేనేజర్ దీనిపై వెంటనే స్పందించాలని స్థానికులు, మహిళా ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు.

## ఆందోళన ఉధృతం... హైవేపై వైసీపీ, సిపిఐ రాస్తారోకో..!

### గంటల తరబడి నిలిచిపోయిన రాకపోకలు.. పోలీసులతో ఎంపీపీ వాగ్వాదం

కొయ్యూరు ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



మండలంలోని నడిం పాలెం హైవే రోడ్డు నుండి ఎం. మాకవరం వరకు కిలోమీటర్ మేర సిసి రోడ్డు నిర్మించాలని కోరుతూ గత వారం రోజులుగా సిపిఐ ఆధ్వర్యంలో జరుగుతున్న నిరసన కార్యక్రమం సోమవారం ఉధృతం దాల్చింది. వైసిపి ఎంపీపీ బడుగు రమేష్ బాబు, స్థానిక ఎంపీటీసీ, సర్పంచ్ ఇతర శ్రేణులు సిపిఐ నేతలకు మద్దతు పలుకుతూ వారితో కలిసి రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు. దీనితో గంటలు తరబడి వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. మండలంలోని అనేక గ్రామాలకు రోడ్లు లేవని, మారుమూల గ్రామాలకు ఇంకా డోలిమోతలు తప్పడం లేదని, స్థానికులు సమస్యలు పరిష్కరించాలని కోరినా కూటమి ప్రభుత్వం స్పందించడం లేదని, వారం రోజులుగా జరుగుతున్న నిరసన దీక్ష లను ఏ ఒక్క అధికారి గాని, కూటమి నేతలు గాని సందర్శించలేదని ఎంపీపీ బడుగు రమేష్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. రాకపోకలకు అంతరాయం కలిగించవద్దని మంప ఎస్సై సీదరి శ్రీనివాస్, అలాగే కేడీపేట ఎస్సై, ఇతర పోలీస్ సిబ్బంది ఆందోళనకారులను వారించ ప్రయత్నించారు. ఈ సందర్భంగా పోలీసులకు, ఎంపీపీ బడుగు రమేష్ బాబుకు మధ్య కొంతసేపు వాగ్వాదం చోటుచేసుకుంది. అటుపై పోలీసుల విన్నపంతో ఆందోళనను విరమింప చేశారు. కార్యక్రమంలో సిపిఐ నేతలు బాలేపల్లి వెంకటరమణ, పొట్టిక సత్యనారాయణ, ఉల్లి సూరిబాబు, ఇరువాడ దేముడు, ఇరువాడ సత్యవేణి, ధన్యంరాజు కనకరాజు, వియ్యపు నానాజీ, మాదల సత్తిబాబు, వైసిపి నేత ధూపం శ్రీను తదితరులు పాల్గొన్నారు.




## విజన్ బిల్డింగ్ పై మూడో విడత శిక్షణ ప్రారంభం



రాజవొమ్మంగి, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త

గ్రామ మహిళా సమాఖ్యలు పరిధిలో రాబోయే కాలంలో వ్యక్తి, కుటుంబం, గ్రామాభివృద్ధికి ఏవిధం గా చేస్తే అభివృద్ధి సాధ్యమనే 10 అంశాలపై రాజవొమ్మంగి మండల మహిళా సమాఖ్య కార్యాల యంలో అధ్యక్షురాలు పప్పుల బాలమ్మ అధ్యక్షతన విజన్ బిల్డింగ్ మూడో శిక్షణా కార్యక్రమం సోమ వారం ప్రారంభమైంది. విద్య, వైద్యం, మౌళిక సౌకర్యాలులో భాగంగా గ్రామాల్లో బడి బయట విద్యార్థులు లేకుండా చేయాల్సిన ప్రణాళిక, ప్రసవాలు, కిషోర బాలికల చట్టాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తల వాటిపై డి. పి.యం ఐ. బి. కనకారావు, ఏ. పి. యం. ఐ. బి. మధుబాబు వివరించారు. 5 తేదీ వరకూ శిక్షణ కొనసాగుతుందని రాజవొమ్మంగి ఏ. పి. యం. రామాంజనేయులు అన్నారు. ఈకార్యక్రమంలో మండల సమాఖ్య ప్రతినిధులు సాగిన దేవి, కోసూరి లక్ష్మీ, ఎల్లం మంగ, డి. పి. యం. ఐ. బి కనకారావు, ఏ. పి. యం. ఐ. బి మధుబాబు, ఏ. పి. యం లు రామాంజనేయులు, నీలి సూరిబాబు, స్వామి, రాజవొమ్మంగి, దేవిపట్నం, వి. ఆర్ పురం, ఎటపాక, అరకువెలి, గూడెం కొత్తవీధి మండలాల ఇ. సి. మెంబర్లు, సీసీలు, రాజవొమ్మంగి మండల 59 వి. ఓ. ల ప్రతినిధులు పాల్గొన్నారు.

## గంగవరంలో తాటాకిల్లు దగ్ధం.. రూ. లక్ష ఆస్తి నష్టం

కొయ్యూరు ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



మండలంలోని మంప పంచాయతీ, గంగవరం గ్రామంలో సోమవారం తెల్లారు జామున జరిగిన ఒక అగ్నిప్రమాదంలో గ్రామానికి చెందిన జర్త లోవరాజు తాటాకిల్లు పూర్తిగా దగ్ధమైంది. ఈ అగ్ని ప్రమాదంలో సాగు భూమి పట్టాలు, పదవ తరగతి సర్టిఫికెట్లు, పలు గృహోపకరణ సామాగ్రి, రూ. 50వేల నగదు కాలి బూడిదయ్యాయి. కర్రల పొయ్యి దగ్గర నుండి మంటలు చెలరేగి ఈ ప్రమాదం సంభవించినట్లు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. కాగా బాధితుడు జర్త లోవరాజును ప్రభుత్వం ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

## ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ వినియోగించండి ప్రాణాలను కాపాడుకోండి : సీఐ హిమగిరి



డుంబ్రిగూడచ ఫిబ్రవరి 02, ప్రభాతవార్త

ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెంట్ ను వినియోగించుకొని ప్రాణాలను కాపాడుకోవాలని అరకులోయ సర్కిల్ ఇన్స్పెక్టర్ హిమగిరి సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని మూడు రోజుల జంక్షన్ వద్ద సోమవారం సాయంత్రం ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ వినియోగంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ద్విచక్ర వాహ దారులు వారి వారి పనులపై నిమగ్నం అవుతూ ప్రయాణాలను సాగిస్తుంటారని ఈ తరుణంలో హెల్మెంట్ను ఉపయోగించకపోవడం వల్ల ప్రమాదాలు వాటిల్లితే ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని ఆయన చెప్పారు. ఏ టువంటి అత్యవసర పనులు ఉన్నప్పటికీ ద్విచక్ర వాహనం ద్వారా ప్రయాణించేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ను వినియోగించుకోవాలని ఆయన చెప్పారు. ఇటీవల కాలంలో హెల్మెంట్ ధరించకుండా ప్రయాణాలు సాగించిన 11 మందిపై ఎండి ఫైన్లు కు సంబంధించి రెండు ద్విచక్ర వాహనదారులకు ఎం వి చలానా వాట్సఅప్ ద్వారా డుంబ్రిగూడ పోలీస్ స్టేషన్ ద్వారా ఫైన్ కట్టించడమైనదని, సిఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో డుంబ్రిగూడ పోలీస్ సిబ్బంది ధర్మ ద్విచక్ర వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

## అరకు చలి ఉత్సవాల్లో సేవలు అందించిన అధికారులు, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు

అరకులోయ,ఫిబ్రవరి2, ప్రభాతవార్త



అరకు చలి ఉత్సవాల్లో నాలుగు రోజుల పాటు వివిధ రూపాల్లో ఉత్సవాలు విజయవంతానికి భాగస్వాములై సేవలు అందించిన వివిధ ప్రభుత్వ శాఖల అధికారులకు,పోలీస్ అధికారుల కు ముగింపు రోజు రాత్రి జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్,జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్,ఇంచార్జి జిల్లా జాయింట్ కలెక్టర్, ఐటిడిఏ పీ.ఓ తిరుమణి శ్రీ పూజ,అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు.

## సైబర్ సెక్యూరిటీపై ఐదు రోజుల వర్క్‌షాప్ ప్రారంభం




కొయ్యూరు ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

పీఎం-ఉషా పథకంలో భాగంగా, మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థినుల కోసం సైబర్ సెక్యూరిటీపై ఐదు రోజుల వర్క్‌షాప్ సోమవారం విజయవంతంగా ప్రారంభమైంది. ఈ వర్క్‌షాప్‌ను పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.వి.చిట్టబ్బాయి ఆధ్వర్యంలో నిర్వహిం చారు. కళాశాల ప్రిన్సిపల్ డా.కె.సుధ మాట్లాడు తూ నేటి డిజిటల్ యుగంలో సైబర్ సెక్యూరిటీపై అవగాహన ప్రతి విద్యార్థినికి అత్యంత అవసరమన్నారు. ఈ వర్క్‌షాప్‌ను విద్యార్థినులు సద్వినియోగం చేసుకొని నూతన సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటున్నారని తెలిపారు. భవిష్యత్‌లో మెరుగైన ఉపాధి అవకాశాలను పొందేందుకు ఈ తరహా శిక్షణ కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని ఆమె పేర్కొన్నారు. ఈ వర్క్‌షాప్‌కు కోఆర్డినేటర్‌గా కామర్స్ లెక్చరర్ బోండ్ల శేఖర్ వ్యవహరించగా, కంప్యూటర్ ట్రైనర్ సుర శరత్ బాబు సైబర్ సెక్యూరిటీకి సంబంధించిన వివిధ అంశాలపై శిక్షణ అందించారు. సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, డేటా భద్రత, సోషల్ మీడియా భద్రత, సైబర్ ప్రమాదాలు, వాటి నివారణ చర్యలపై విద్యార్థినులకు విస్తృత అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పాల్గొని విద్యార్థినులను ప్రోత్సహించారు. ఐదు రోజుల పాటు కొనసాగనున్న ఈ వర్క్‌షాప్ ద్వారా విద్యార్థినుల్లో సాంకేతిక నైపుణ్యాలు, డిజిటల్ భద్రతపై అవగాహన మరింత పెరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

## మూడు గ్రామాల్లో ప్రభుత్వ సంచార వైద్యసేవలు

### కుష్టివ్యాధిపై అవగాహన

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త

బడదనాంపల్లి పంచాయితీ అమ్మిరేకుల కిమ్మలగడ్డ గ్రామాల్లో రాజవొమ్మంగి పి.హెచ్.సి డా.సుష్మ ఆధ్వర్యంలో వైద్య శిభిరాన్ని నిర్వహించారు. 45 మంది రోగులకు డా.సుష్మ వైద్య పరీక్షలను చేసి మందులను ఇచ్చారు. కుష్టివ్యాధిపై హెచ్.వి అప్పల నర్స ప్రజలకు అవగాహన కల్పించారు.. వ్యాధి లక్షణాలు, నివారణ పై వివరించారు. చర్మంపై తేలికపాటి లేదా ముదురు రంగు మచ్చలు, ఆ మచ్చల చుట్టూ స్పర్శ (సంచలనం) లేకపోవడం, నరాల వాపు, దట్టమవ్వడం, చేతులు, కాళ్ళలో తిమ్మిరి, కండరాల బలహీనత జరుగుతుం దన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో మల్టీడ్రగ్ థెరపీ ఉచితంగా లభిస్తుందన్నారు. చర్మంపై అనుమానాస్పద మచ్చలు ఉండి, అక్కడ స్పర్శ లేకపోతే వెంటనే సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించా లన్నారు. డా.సుష్మ, హెచ్.వి.అప్పలనర్స, యం.ఎల్.హెచ్.పి. సంపత్, ఏ.ఎన్. యం.లు మహేశ్వరి, సుబ్బ లక్ష్మి, 104 డి.ఇ.ఓ శ్రీనివాస్, పైలట్ శివ కనకరాజు, ఆశలు సీత, సత్యవతి పాల్గొన్నారు.



## ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి ముందే పదవీవిరమణ నిర్దేశించబడుతుంది : జేడీ త్రినాథ్ స్వామి



శ్రీకాకుళం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :

ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి ముందే పదవీవిరమణ నిర్దేశించబడుతుందని జిల్లా వ్యవసాయ శాఖ జేడీ కె.త్రినాథ్ స్వామి తెలిపారు. సోమవారం జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయంలో సుదీర్ఘ కాలంగా డ్రైవర్ గా పనిచేసి ఇటీవల పదవీవిరమణ పొందిన కేశిరెడ్డి రమణమూర్తికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జేడీ త్రినాథ్ స్వామి పాల్గొని మాట్లాడుతూ డ్రైవర్ రమణమూర్తి తన ఉద్యోగ బాధ్యతలు సక్రమంగా నిర్వర్తిస్తూ ఇటు అధికారులు అటు సిబ్బందితో కలిసి మెలిసి ఉండేవారని అలాంటి వ్యక్తి పదవీవిరమణ పొందడం బాధాకరంగా ఉందన్నారు. రమణమూర్తి తన ఉద్యోగ ప్రయాణంలో ఎటువంటి మచ్చ లేకుండా బాధ్యతగా బాధ్యతలు చేపట్టారని ఆయన కొనియాడారు. ఏడీ కె.రవీంద్ర భారతి మాట్లాడుతూ పదవీ విరమణ పొందిన డ్రైవర్ రమణమూర్తి ఇక తన శేష జీవితం మంచి ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులతో ప్రశాంతంగా గడపాలని కోరుకుంటున్నామని ఆమె తెలిపారు. కార్యక్రమం అనంతరం రమణమూర్తి అలాగే ఆయన సతీమణి ఆదిలక్ష్మికు శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కెసిహెచ్.శర్మ, జిల్లాతో పాటు విజయనగరం,పార్వతీపురం జిల్లాల వ్యవసాయ శాఖ సిబ్బంది, కుటుంబ సభ్యులు, మిత్రులు పాల్గొన్నారు.

## న్యాయవాదిని కోల్పోవడం బాధాకరం



శ్రీకాకుళం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:

పలాస కోర్టులో గత 20 సంవత్సరాల నుంచి న్యాయవాదిగా పని చేస్తూ కిడ్నీ వ్యాధితో ఆకస్మికంగా మృతి చెందిన యువకుడు, ఉత్సాహవంతులు కొర్ల మన్మధ మృతి చెందడం ఎంతో బాధాకరమని అధ్యక్షులు సీనియర్, జూనియర్ న్యాయవాదులు అన్నారు. గత బుధవారం పలాస కిడ్నీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మన్మధరావు మృతి చెందారు. ఈ సందర్భంగా పలాస కోర్టులో సోమవారం బార్ అసోసియేషన్ హాల్‌లో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గని (ఫజాబ్ అహ్మద్) ఆధ్వర్యంలో సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ జూనియర్ న్యాయవాదులు మాట్లాడుతూ కోర్ల మన్మధరావు విభేదాలు దూరంగా అందరితో స్నేహంతో మెలిగే వారని, ఇంత చిన్న వయసులో ఆయన మృతి చెందడం ఎంతో బాధాకరమని అన్నారు. ఒక స్థిరవం తుడిగా ఒక సామాజిక వర్గంలో పెద్దగా ఆయన గ్రామంలో ఎన్నో అభివృద్ధి పనులు చేస్తూ అందరికీ ఎన్నో సేవలు అందించి ఎంతో మంది పేదలకు ఉచితంగా న్యాయ సేవలు కూడా అందించారని అటువంటి వ్యక్తి మన మధ్యలో లేకపోవడం బాధాకరమని ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని దేవుణ్ణి ప్రార్థిస్తూ ప్రగాఢ సంతాపాన్ని వారి కుటుంబ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఆయన ఆత్మ శాంతికి న్యాయవాదులు రెండు నిమిషాలు మోనం పాటించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు కోశాధికారి పలువురు సీనియర్ జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## మెప్మా సిబ్బందికి ఘన సన్మానం



కవిటి, ఫిబ్రవరి 2 (ప్రభాతవార్త)

మున్సిపాలిటీ మెప్మా సిబ్బందికి సోమవారం ఘనంగా సన్మాన కార్యక్రమాలు ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్ చేతుల మీదుగా జరగడం విశేషం. గత నెలలో డ్రగ్స్ వద్దు బ్రో అనే కార్యక్రమంలో వీరంతా చక్కగా పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. దీంతో సోమవారం నాడు ఇచ్ఛాపురం సిఐ చిన్నమనాయుడు ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్‌కు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ సాడి సహదేవరెడ్డి, బెందాళం సురేష్, సర్పంచ్ ప్రతినిధి కుమార్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ హరికృష్ణ బిసాయితో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

## చంద్రయ్య వరి పొలంలో లైన్ షోయింగ్



కంచిలి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:

సోంపేట డివిజన్‌లో కంచిలి మండలం బొగాబెణి పంచాయతీలో గల జెన్నాగాయి గ్రామంలో రైతు కొల్లి చంద్రయ్య వరి పొలంలో 0.50 సెంట్లు మడిలో లైన్ షోయింగ్ చేయడం జరిగినది. ముందుగా తయారు చేసుకున్న100 కేజీల ఘన జీవామృతం వేసుకొని 12 గంటల ముందు తయారు చేసుకున్న బీజామృతంతో నారు శుద్ధి చేసుకుని వరి చేను లైన్ షోయింగ్ వేయడం జరిగినది. ప్రస్తుతం గాలులు ప్రభావం వలన ఉత్తర దక్షిణానికి లైన్ షోయింగ్ చేయడం జరిగినది. ఈ విధంగా చేయడం వలన ఎటువంటి చీడపీడలు పురుగులు, తెగుళ్ల రాకుండా నశిస్తుంది. ఈ కార్యక్రమంలో హాజరైన యూనిట్ ఇన్‌చార్జ్ మద్దిల చిట్టిబాబు బొగాబెణి పంచాయతీలో పనిచేస్తున్న ఐసీఆర్‌పి విజయలక్ష్మి, కొల్లి శ్రీను, వాసు, పిలక జయలక్ష్మి రంభ, రైతులు హాజరయ్యారు.

## ముండల-కుంబరి నౌగాం గ్రామానికి ఆర్టీసీ బస్సు పునరుద్ధరణ



కంచిలి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:

సోంపేట కేసరపడ మీదుగా ముండల కుంబరి నౌగాం గ్రామానికి ఆర్టీసీ బస్సు పునరుద్ధరణ సందర్భంగా కంచిలి మండల మాజీ ఎంపీపీ ఇప్పిలి కృష్ణారావు, ఎస్ఆర్‌సి పురం సర్పంచ్ డొక్కరి తులసి బలరాం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కంచిలి కంచమ్మ తల్లి ఆటో యూనియన్ అధ్యక్షులు రాపాక జగ్గారావు కూడా పాల్గొన్నారు.

## ఆరికివలస పాఠశాలను ఎంఈఓ ఆకస్మిక తనిఖీ



సంతబొమ్మాళి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:

సంతబొమ్మాళి మండల విద్యాశాఖ అధికారి జలుమూరు చిన్నవాడు ఆరికివలస ప్రాథమిక పాఠశాలను సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా జీఎస్ఎల్ఎన్, విద్యార్థుల విద్యా ప్రమాణాలను పరిశీలించిన ఆయన, అనంతరం ఉపాధ్యాయుడి అవతారమెత్తి విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించారు. పాఠశాల ప్రగతి బాగుందని ఉపాధ్యాయ బృందాన్ని కొనియాడారు. మధ్యాహ్న భోజన పథకం, పాఠశాల పరిసరాల పరిశుభ్రత పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎం.లలితా వెంకటరమణ, ఉపాధ్యాయులు తంగుడు హరిప్రియ పాల్గొన్నారు.

## పాత ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్దరించాలి

### సీపీఎం వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్



కొత్తూరు, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం 2005ను యధాతథంగా పునరుద్ధరించాలని, కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన జీఆర్ఎంజీ 2025) చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాద్, సీఐటీయూ కన్వీనర్ పనస రమేష్ డిమాండ్ చేస్తూ సోమవారం కొత్తూరు మండల సచివాలయ అధికారులకు ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో వామపక్ష పార్టీల ఒత్తిడితో వచ్చిన 2005 ఉపాధి హామీ చట్టాన్ని మోదీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు. కార్పొరేట్ సంస్థలకు చౌకగా శ్రామికులను అందించేందుకే ఈ మార్పులు చేస్తున్నారని ఆరోపించారు. గ్రామీణ ప్రాంతాల్లో పనులు తగ్గించి, కూలీలను వలస బాట పట్టించడం ద్వారా పట్టణాల్లో తక్కువ వేతనానికే శ్రమ దోపిడీ చేయాలన్నదే కేంద్ర ప్రభుత్వ దురాలోచన అని మండిపడ్డారు. 2021లో రూ.1.11 లక్షల కోట్లు ఉన్న బడ్జెట్ కేటాయింపులను, 2024-25 నాటికి రూ.86 వేల కోట్లకు తగ్గించారు. గతంలో కేంద్రం 90 శాతం నిధులు ఇస్తే, ఇప్పుడు దానిని 60 శాతానికి తగ్గించి, రాష్ట్రాలపై 40 శాతం భారం వేశారని, ఇది పథకాన్ని ఎత్తివేసే కుట్ర అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బసవల వసంతరావు, జవరాజు, మోహన్, శ్రీను, పుణ్యవతి, లత, పుష్ప, కుమారి, లక్ష్మి తదితరులు పాల్గొని నిరసన తెలిపారు.

## తెలుగు యువత అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలియజేసిన సైలాడ సతీష్



పాతపట్నం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:

పాతపట్నం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన అంపిలి పోలినాయుడును పాతపట్నం టిడిపి పట్టణ అధ్యక్షుడు సైలాడ సతీష్ మర్యాదపూర్వకంగా సోమవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ నీలమణి దుర్గ అమ్మవారి ఆలయం వద్ద పోలినాయుడును సతీష్ ప్రత్యేకంగా అభినందించి సన్మానించారు. తనకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తూ, పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని అంపిలి పోలినాయుడు ఈ సందర్భంగా తెలిపారు. ఈ అవకాశం కల్పించిన ఎమ్మెల్యే మామిడి గోవిందరావుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెలియాపుట్టి టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు సంబాన వెంకటరావు, హిరమండలం జెడ్పీటీసీ పొగిరి బుచ్చిబాబు, మహిళా అధ్యక్షురాలు జయమ్మ, కళింగ క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ శాసనపురి మధుబాబు, హిరమండలం పిఏసిఎస్ డైరెక్టర్ మాతల గాంధీ, బోను వెంకటరావు, మరియు శాసనపురి వెంకటరమణ, డోల కుమార్ తదితరులు పాల్గొని నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపారు.

## కెనరా బ్యాంకు ద్వారా రూ.152 కోట్లు లావాదేవీలు..మేనేజర్ బగ్గు తాతారావు



వీరఘట్టం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:

పాలకొండలోని కెనరా బ్యాంకు ద్వారా 152 కోట్ల రూపాయలతో లావాదేవీలు జరుగుతున్నాయని ఇందుకు ఖాతాదారుల సహాయ సహకారాలే కారణమని మేనేజర్ బగ్గు తాతారావు అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తమ బ్రాంచ్‌లో పదివేలకు పైగా వివిధ రకాల ఖాతాదారులు ఉన్నారని ఆయన చెబుతూ, వారందరి విశ్వాసాన్ని పొందుతూ అంచెలంచెలుగా తమ బ్రాంచ్ ఎదుగు తుందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. తమ శాఖ ద్వారా ఎక్కువగా వ్యాపార, వ్యవసాయ రుణాలతో పాటు బంగారు ఆభరణాలపై ఎక్కువగా రుణాలను అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. తమ బ్యాంక్‌లో డిపాజిట్ చేస్తే సాధారణ వ్యక్తులకి 6.5, సీనియర్ సిటిజన్‌లకు 7 శాతం వడ్డీని అందజేస్తున్నట్లు అని తెలిపారు. అలాగే బంగారు ఆభరణ రుణాలపై 8.8 వడ్డీని అమలు చేస్తున్నట్టు ఆయన చెబుతూ, వ్యవసాయ రుణాలపై ఏడు శాతం వడ్డీని అమలు చేయగా, ప్రభుత్వం సబ్సిడీ ఇస్తే కేవలం నాలుగు శాతంకు మాత్రమే పరిమితం అవుతుందని ఆయన వివరించారు. అలాగే తమ బ్రాంచ్ ద్వారా వాహనాలు కొనుగోలుకు, గృహ నిర్మాణ రుణాలు, ఉన్నత చదువులు అభ్యసించేందుకు విద్యా రుణాలు, వ్యక్తిగత రుణాలను అందజేస్తున్నట్లు మేనేజర్ తాతారావు తెలిపారు. అలాగే డ్వాక్రా సంఘాలకు విరివిగా రుణ సదుపాయాలను అందజేస్తున్నమన్నారు. తమ బ్రాంచ్‌లో ఎటువంటి రుణ కార్యక్రమా లైనా ఖాతాదారులకు అనుగుణంగా ఆలస్యం లేకుండా వెనువెంటనే నిబంధనలకనుగుణంగా మంజూరు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఖాతాదారుల్లో తమ శాఖ పట్ల పూర్తి విశ్వాసం ఉందని, తమ శాఖలో నిర్వహిస్తున్న కార్యకలాపాలే ఇందుకు నిలువెత్తు నిదర్శమని ఆయన అన్నారు.

## ఐటిడిఏ ప్రజా గ్రీవెన్స్‌కు 35 వినతులు



సీతంపేట, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:

ఐటీడీఏ ఎస్సార్ శంకరన్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా గ్రీవెన్స్‌కు 35 వినతలు వచ్చినట్లు ఏపీవో జి.చిన్నబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఈ పి.రమాదేవి, డిప్యూటీ డిఇఓ పి.నారాయుడు, డిప్యూటీ డిఎంహెచ్ఓ విజయ పార్వతి, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్ దేశాభివృద్ధికి దిశానిర్దేశం చేస్తోంది

### ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్



ఆమదాలవలస, ఫిబ్రవరి 2 (ప్రభాతవార్త)

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ దేశ భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని రూపొందించిన సమగ్ర బడ్జెట్‌గా ఎమ్మెల్యే, పి యు సి కమిటీ చైర్మన్ కూన రవికుమార్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దేశాభివృద్ధికి కీలకమైన మౌళిక సదుపాయాలు, విద్య, వైద్య, ఆరోగ్యం, వ్యవసాయం, రక్షణ రంగాలకు ఈ బడ్జెట్‌లో పెద్దపీట వేయడం అభినందనీయమని తెలిపారు. దేశ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేసి, ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక శక్తిగా భారత్‌ను నిలబెట్టే దిశగా ఈ బడ్జెట్ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ముఖ్యంగా ఉత్పత్తి రంగాన్ని ప్రోత్సహించడంలో ఎంఎస్ఎం ఈ రంగాన్ని బలోపేతం చేయడంలో కేంద్ర బడ్జెట్ స్పష్టమైన దృష్టిని చూపిందని పేర్కొన్నారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు రుణ సౌలభ్యం, ఉపాధి అవకాశాల పెంపు ద్వారా యువతకు భవిష్యత్ భరోసా కల్పించేలా బడ్జెట్ ఉందన్నారు. వ్యవసాయ రంగానికి సంబంధించి రైతుల ఆదాయం పెంచే లక్ష్యంతో తీసుకున్న చర్యలు, ఆధునిక వ్యవసాయ పద్ధతులు, సాగునీటి ప్రాజెక్టులకు నిధుల కేటాయింపులు రైతులకు మేలు చేస్తాయని తెలిపారు. అలాగే వైద్య, ఆరోగ్య రంగాల్లో మౌలిక వసతుల విస్తరణ, నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకువచ్చేలా బడ్జెట్ రూపకల్పన చేయడం ప్రశంసనీయమన్నారు. హెరిటేజ్ టూరిజం విస్తరణకు బడ్జెట్‌లో ఇచ్చిన ప్రాధాన్యం దేశ సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచానికి పరిచయం చేసే అవకాశంగా మారుతుందని అన్నారు. చారిత్రక కట్టడాలు, దేవాలయాలు, వారసత్వ ప్రాంతాల అభివృద్ధి ద్వారా పర్యాటకం పెరిగి, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని ఎమ్మెల్యే రవికుమార్ స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి రూ.64,362 కోట్ల నిధుల కేటాయింపు రాష్ట్ర అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని తెలిపారు. ఈ నిధులతో మౌలిక వసతులు, పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, రాష్ట్ర ఆర్థిక ప్రగతికి ఇది మైలురాయిగా నిలుస్తుందన్నారు. దేశం, రాష్ట్రం రెండింటి సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్‌కు ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర ఆర్థిక మంత్రికి నిర్మలా సీతారామన్‌కు ఎమ్మెల్యే రవికుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామాలకు మెరుగైన రోడ్డు సౌకర్యాలు :మాజీ జెడ్పీటీసీ బెందాళం రమేష్



కవిటి ఫిబ్రవరి 2 (ప్రభాతవార్త)

గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన రోడ్డు సౌకర్యాలు కల్పించే ఘనత కూటమి ప్రభుత్వానిదని మాజీ జెడ్పిటిసిలు బెందాళం రమేష్, పొందల కృష్ణారావు అన్నారు. ఈ మేరకు సోమవారం ఎస్ కే ఈ రోడ్డు నుండి పుట్టుగ మీదగా జాడుపూడి రోడ్డుకు ఒక కోటి 55 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణానికి గాను శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ మారుమూల గ్రామాలకు సైతం మెరుగైన రోడ్డు సౌకర్యాలు కల్పించాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ధ్యేయమనిఅన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బెందాళం శ్రీరామ్ ప్రసాద్, పిఎసిఎస్ అధ్యక్షులు వాసుదేవ ప్రధాన్, రైల్వే మెంబర్ శ్రీనివాస రౌళో, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ బర్ల చిన్నబాబులతో పాటు పలువురు గ్రామ పెద్దలు, యువకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పోస్టల్ బాధితుల ఆందోళన



ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

ఇచ్ఛాపురం పోస్టాఫీసు వద్ద సోమవారం ఖాతాదారులు ఆందోళనకు దిగారు. గత ఏడాది జూలైలో పోస్టల్ శాఖలో భారీ అవినీతి వెలుగు చూసింది. 33 మంది ఖాతాదారులకు సంబంధించి నగదు రూ.2.86 కోట్లు గల్లంతయ్యింది. ఆన్లైన్లో సైబర్ నేరస్థులతో చేతులు కలిపిన సిబ్బంది చేతివాటం ప్రదర్శించడం సంచలనంగా మారింది. ప్రతి ఖాతాదారుడికి పరిహారంతో సహా చెల్లింపులు చేస్తామని పోస్టల్ ఉన్నతాధికారులు హామీ ఇచ్చారు. కానీ 33 మందిలో 20 మందికే చెక్కులు అందించారు. అది కూడా పూర్తిస్థాయిలో నగదు చెల్లింపులు లేకపోవడంతో బాధిత ఖాతాదారులంతా సోమవారం కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు. సిబ్బంది తాళాలు తీయకుండా అడ్డుకున్నారు. దీంతో అక్కడ గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడకు చేరుకున్నారు. టౌన్ ఎస్సై ముకుందరావు వారిని వారించినప్పటికి ఖాతాదారులు వినలేదు. దీంతో రూరల్ పోలీస్ స్టేషన్‌లో సీఐ చిన్నంనాయుడు ఖాతాదారులు పోస్టల్ అధికారులతో చర్చలు జరిపారు. పోస్టల్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్ ద్వారా పోస్టల్ ఎస్పీతో ఫోన్‌లో మాట్లాడారు. ప్రతిఒక్క బాధితుడికి పూర్తిస్థాయిలో నగదు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఖాతాదారులలో నలుగురుతో కూడిన బృందానికి విశాఖపట్నం పి ఎం జి కార్యాలయం వద్దకు తీసుకుని వెళ్తామని పి ఎం జి ఎదుట మూసివేసిన ఖాతాలు కొనసాగించడానికి లేదా ఈరోజు వరకు పూర్తి స్థాయి వడ్డీ చెల్లించడానికి చర్చిస్తామని చెప్పారు. దీంతో బాధితులు శాంతించారు. అప్పట్లో పోస్టల్ ఉన్నతాధికారులు దర్యాప్తు చేసి ఐదుగురు ఉద్యోగులను సస్పెన్షన్ చేశారు. మరో 9 మందిని అనుమానితులుగా చేర్చారు. అయితే దాదాపు ఏడు నెలలు గడుస్తున్నా. మరోవైపు బాధితుల్లో ఓ 20 మందిని పిలిచి చెక్కులు ఇచ్చారు. కానీ అప్పట్లో చెప్పినట్టుగా కాకుండా నగదులో కోత విధించారు. దీంతో వారు చెక్కులను తీసుకునేందుకు ఒప్పుకోలేదు. ఆందోళనకు దిగడంతో మరోసారి ఉన్నతాధికారులు, పోలీసులు సముదాయించారు. సమస్యకు పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. కాగా బాధితుల ఆందోళనకు జనసేన నేతలు దాసరి రాజు సంఘీభావం తెలిపారు.

## ఉత్సాహంగా క్రికెట్ పోటీలు

ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:

వెచ్చ జయంతి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా ఇచ్ఛాపురం ఐ సి సి శ్రీకాకుళం ఎస్ ఏ అర్ అకాడమీ మధ్య జరిగిన మ్యాచ్‌లో నిర్ణీత 20 ఓవర్లలో 139 పరుగులకి 6 వికెట్లు కోల్పోగా దిలీప్ 48 పరుగులు చేశారు. వాసు 2 వికెట్లు తీసుకోగా 140 పరుగుల విజయ విజయలక్ష్యంతో ఐ సి సి జట్టు విజేతగా నిలిచింది. లవన్‌కు మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అందించారు. వెచ్చా కేశవరావు బత్తిన కృష్ణయ్య, కాళ్ళ దిలీప్ యాదవ్‌లు పాల్గొన్నారు.

## మంత్రి అచ్చెన్నాయుడును మర్యాదపూర్వకంగా కలిసిన లోతుగెడ్డ సోదరులు



కొత్తూరు, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:

రాష్ట్ర వ్యవసాయ, సహకార మరియు మార్కెటింగ్ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడును లోతుగెడ్డ సోదరులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు సిఫార్సు మేరకు, కొత్తూరు మండలం జూనియర్ సివిల్ కోర్టుకు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా లోతుగెడ్డ శ్రీరామ దూతంను ప్రభుత్వం నియమించింది. ఈ నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, లోతుగెడ్డ శ్రీరామ దూతం తన సోదరులు, నియోజకవర్గ సీనియర్ నాయకులు లోతుగెడ్డ తులసీ వరప్రసాద్‌రావు, లోతుగెడ్డ లక్ష్మీనారాయణ నాయుడులతో కలిసి మంత్రి అచ్చెన్నాయుడుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు టీడీపీ నేతలు కోయిలాపు శ్రీనివాసరావు, తంగి అప్పన్నతో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## 40 లీటర్ల నాటు సారాతో ఇద్దరు వ్యక్తులు అరెస్ట్



వీరఘట్టం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :

మండలంలోని బూరుగ గ్రామ జంక్షన్ వద్ద సోమవారం 40 లీటర్లు నాటు సారాతో ఇద్దరు వ్యక్తులు పట్టుబడినట్లు స్థానిక ఎస్సై షణ్ముఖరావు విలేకరులకు తెలిపారు. ఈ ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి, అరెస్టు చేసి వారిని పాలకొండ మెజిస్ట్రేట్ కోర్టుకు రిమాండ్‌కు పంపినట్లు ఎస్ఐ తెలిపారు.

# శ్రీకాకుళం వార్త



## పూర్వ విద్యార్థి సాయి కిషోర్‌కు ఘన సన్మానం



సంతబొమ్మాళి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

మండలంలోని వల్లేవలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థి, మనబడి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుడు, సాఫ్ట్వేర్ ఇంజనీర్ వారణాసి సాయి కిషోర్‌ను ఆ పాఠశాల ఉపాధ్యాయులు సోమవారం ఘనంగా సన్మానం చేశారు. ఇదే పాఠశాలలో చదివిన సాయి కిషోర్ పాఠశాలకు, సమాజానికి చేసిన సేవలకు గాను పాఠశాల సిబ్బంది, అలాగే మనబడి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. అసోసియేషన్ అధ్యక్షులు రెడ్డి సూరిబాబు మాట్లాడుతూ తాను చదువుకున్న పాఠశాల పట్ల అలాగే తాను జన్మించిన గ్రామం పట్ల మమకారంతో వారణాసి సాయి కిషోర్ చేస్తున్న సేవలు మరువలేనివని అన్నారు. ఒక సాఫ్ట్వేర్ ఉద్యోగిగా బిజీగా ఉంటూనే తన ఊరు కోసం చదువుకున్న పాఠశాల కోసం కొంత సమయాన్ని వెచ్చించడం నేటి యువతకు ఆదర్శమని ప్రధానోపాధ్యాయులు కృష్ణారావు అన్నారు. ఈ కార్యక్రమంలో మనబడి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు రెడ్డి సూరిబాబు మాస్టర్,ఇప్పిలి అప్పన్న, గేదెల శివారెడ్డి, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంఎస్‌పల్లి పీఎం శ్రీ ఏపీమోడల్ స్కూల్‌ను సందర్శించిన రిషి, పృథు



కంచిలి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:

క్వెస్ట్ అలయన్స్‌కు చెందిన రిషి, పృథు ఇటీవల ఎంఎస్‌పల్లి పీఎం శ్రీ ఏపీమోడల్ స్కూల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా, గత సంవత్సరం హాకథాన్‌లో ఎంపికైన విద్యార్థులను కలుసుకొని, వారు రూపొందించిన మూ కేర్ ప్రాజెక్ట్ గురించి పూర్తి వివరాలను తెలుసుకున్నారు. ఆ ప్రాజెక్ట్‌ను భవిష్యత్తులో మరింత అభివృద్ధి చేసి ముందుకు తీసుకెళ్లేందుకు అవసరమైన విలువైన సూచనలు, సలహాలు విద్యార్థులకు అందజేశారు. అలాగే, ఈ పాఠశాలలో ప్రస్తుతం నిర్వహిస్తున్న కృత్రిమ మేధ (ఏఐ) సెషన్లపై విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి, వారి అభిప్రాయాలు మరియు నేర్చుకుంటున్న విషయాలను తెలుసుకున్నారు. ఈ సందర్శన ద్వారా విద్యార్థుల్లో సాంకేతిక విద్య, ఆవిష్కరణాత్మక ఆలోచనలపై మరింత ఉత్సాహం పెరిగిందని పాఠశాల యాజమాన్యం తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలను ఇంకా విస్తృతంగా నిర్వహించేందుకు ఇది దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్.శివప్రసాద్, వోకేషనల్ ట్రైనర్ ఒరియా సత్యనారాయణ, కంప్యూటర్ టీచర్ కె.శివకుమార్, కళాశాల సిబ్బంది,మహేష్ పాల్గొన్నారు.

## అభివృద్ధిలో వీరఘట్టం మండలం ముందంజలో ఉండాలి..ప్రత్యేక అధికారి విజయశాంతి



వీరఘట్టం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

అభివృద్ధిలో వీరఘట్టం మండలం ముందుండాలని, ఇందుకు మండల స్థాయి అధికారులు, సిబ్బంది దృఢ సంకల్పంతో పని చేయాలని ఐటిడిఏ డిడి మరియు మండల ప్రత్యేక అధికారి విజయశాంతి అన్నారు. సోమవారం స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నిర్వహించిన పిజిఆర్ఎస్ గ్రీవెన్స్‌లో ఆమె పాల్గొని మాట్లాడారు. అన్ని రంగాల్లో ఈ మండలం జిల్లాకే ఆదర్శంగా నిలవాలని అన్నారు. ఈ సందర్భంగా మండలంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులపై సమీక్షించారు. అంతేకాకుండా అవి ఏ స్థాయిలో ఉన్నాయి, వాటి పురోగతి, ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి.వెంకటరమణ డిప్యూటీ ఎంపీడీవో సిహెచ్. శంకర్రావు డిప్యూటీ ఎంపీడీవో ఎస్.శాంతారావుతో పాటు మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కేంద్ర బడ్జెట్..బిజెపి నాయకులు మాచర్ల మహేష్



వీరఘట్టం ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన 2026-27 బడ్జెట్ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఉందని బిజెపి నాయకులు మాచర్ల మహేష్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రైతులు, యువకులు, మహిళలు, అణగారిన వర్గాల ప్రజలకు అనుగుణంగా బడ్జెట్లో పెద్దపీట వేశారన్నారు. దేశంలో ఎక్కువ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న ఎంఎస్ ఎంఈల మీద దృష్టి పెట్టి ప్రత్యేక నిధి కేటాయించడం వల్ల చిన్న తరహా పరిశ్రమలు అభివృద్ధి పొందడంతో పాటు ఉపాధి అవకాశాలు మెండుగా లభిస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. గతంలో 36 క్యాన్సర్ సంబంధిత డ్రగ్స్‌పై కస్టమ్స్ ద్యూటీ తగ్గించారని, అయితే ప్రస్తుత బడ్జెట్లో మరో 17 పై కూడా తగ్గించడం పట్ల ప్రభుత్వానికి ఎంతటి చిత్తశుద్ధి ఉందో ఇట్టే అర్థమవుతుందని ఆయన అన్నారు. ముఖ్యంగా పన్ను చెల్లింపుదారులకు ఆదాయపు పన్ను లాభాలు, సులభమైన పన్ను నిబంధనలతో మధ్యతరగతికి పెద్ద ఉపశమనం లభించినట్లు అయిందన్నారు. మొత్తంగా ఈ బడ్జెట్ దేశ సమగ్ర అభివృద్ధికి బలమైన పునాది వేస్తుందని మహేష్ అన్నారు.

## జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షునిగా మెట్ట




కోటబొమ్మాళి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:

భారతీయ జనతా పార్టీ జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షునిగా మండలంలోని హరిశ్చంద్రపురం పంచాయతీ చిన్న హరిశ్చంద్రపురం గ్రామానికి చెందిన మెట్ట తిరుమలరావు నియమింపబడ్డారు. ఈ మేరకు సోమవారం బీజేపీ జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు నుండి నియామకపత్రాన్ని అందుకున్నారు. ఈ పదవి వచ్చినందుకు గాను జిల్లా అధ్యక్షులకు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పైడి వేణుగోపాలరావుకు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కిల్లి లక్ష్మణరావుకు, రాష్ట్ర స్పోర్ట్స్ పర్సన్ పూడి తిరుపతిరావుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ అన్ని వర్గాలకు ఆనందదాయకంగా ఉందని ఆయన తెలిపారు.

## అంబటి రాంబాబు అక్రమ అరెస్టు రాజకీయ కక్ష సాధింపులో భాగమే..!


### ఆమదాలవలస నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్




ఆమదాలవలస, ఫిబ్రవరి 2 (ప్రభాతవార్త)

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ కాపు నాయకులు, మాజీ మంత్రి అంబటి రాంబాబు కూటమి ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని ఆమదాలవలస నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్ తీవ్రంగా ఖండించారు. సోమవారం రవికుమార్ మాట్లాడు తూ ప్రభుత్వ తీరు పూర్తిగా అప్రజాస్వామికమని, రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే ముం దస్తు ప్రణాళికతో ఈ అరెస్టులు చేస్తున్నారని, ఇది ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని మండి పడ్డారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్నారనే భయంతోనే వైఎస్సార్ సీపీ నాయకులపై అక్రమ కేసులు బనాయించి వారి గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. దీనికి నిదర్శనం అక్రమ అరెస్టులకు పాల్పడుతున్నారని విమర్శించారు. తక్షణమే అంబటి రాంబాబుపై పెట్టిన అక్రమ కేసులను ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. వైఎస్సార్సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బొడ్డేపల్లి రమేష్ కుమార్, బూర్జ వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షులు ఖండాపు గోవిందరావు, సరుబుజ్జిలి మండల వైఎస్సార్సీపీ అధ్యక్షులు బెవర మల్లేశ్వరరావు తదితర వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా సాగుతున్న వైఎస్ఆర్సీపీ గ్రామ కమిటీల ఏర్పాటు



కొత్తూరు, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం ప్రతి గ్రామంలో కమిటీల ఏర్పాటు ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని పార్టీ మండల నాయకులు పిలుపునిచ్చారు. పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆదేశాల మేరకు, ఈనెల 10వ తేదీలోపు మండలంలోని అన్ని గ్రామాల్లో కమిటీల నిర్మాణం పూర్తి కావాలని వారు స్పష్టం చేశారు. సోమవారం కొత్తూరు మండలం గులివిందలపేట గ్రామంలో పార్టీ ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ కమిటీల ఎంపికపై ముమ్మరంగా చర్చలు జరిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ పీఏసీఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ, ఎంపీపీ ప్రతినిధి రమేష్, మాజీ సర్పంచ్ పిల్లంగి కృష్ణమోహన్ మాట్లాడుతూ పార్టీ అధిష్టానం నిర్దేశించిన గడువు ప్రకారం ఈనెల 10లోగా గ్రామ కమిటీల ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. నిబద్ధత కలిగిన కార్యకర్తలకు కమిటీల్లో ప్రాధాన్యత కల్పిస్తూ, పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు. కమిటీల ఏర్పాటులో ప్రతి కార్యకర్త చురుగ్గా పాల్గొని, పార్టీ అభివృద్ధికి సహకరించాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బిట్టు 2 సర్పంచ్ ధర్మారావు, మురుపాక శంకర్ మరియు ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## బొద్దాంలో పట్టపగలే భారీ చోరీ

### 40 తులాల బంగారం 25 తులాలు వెండి చోరీ -ఆందోళనలో ప్రజలు

వేపాడ (విజయనగరం జిల్లా) ఫిబ్రవరి2, ప్రభాతవార్త



జిల్లా లోని వేపాడ మండలం బొద్దాం గ్రామంలో జనపరెడ్డి వెంకటరమణ ఇంట్లో పట్టపగలే భారీ చోరీ జరిగింది. ఈ సంఘటన ఈ ప్రాంతంలో తీవ్ర కలకలం రేపుతోంది.వివరాలు ఇలా ఉన్నాయి . బొద్దాం జంక్షన్ నుండి రామస్వామి పేట వెళ్లే రహదారిలో సచివాలయం సమీపంలో ఉన్న వెంకటరమణ భార్యతో కలిసి పొలంలో పెసర మొక్కల తీత పనికి ఆదివారం ఉదయం ఏడు గంటలకు వెళ్లి మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఇంటికి వచ్చారు. తలుపులు బార్ల తెరచి ఉండడంతో ఇంట్లోకి వెళ్లి చూడగా గోడ అలమరాల్లోని బట్టలన్నీ చిందరావందరగా పడి ఉన్నాయి. బట్టల మధ్యలో దాచుకున్న సుమారు 40 తులాల బంగారు ఆభరణాలు, 25 తులాల వెండి పట్టీలు అపహరణకు గురైనట్టు గుర్తించి లబోదిబోమంటూ వల్లంపూడి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు శృంగవరపుకోట రూరల్ సీఐ అప్పలనాయుడు ఆధ్వర్యంలో విజయనగరం నుంచి డాగ్ స్క్వాడ్, క్లూస్ టీం బృందాలు సంఘటన స్థలానికి హుటాహుటిన చేరుకొని దర్యాప్తు ముమ్మరం చేశాయి. ఆ మేరకు సీఐ పర్యవేక్షణలో వల్లంపూడి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అభివృద్ధి, సంక్షేమమే చంద్రబాబు సర్కారు ధ్యేయం

### వైఎస్ఆర్సిపిని ఎన్నికల కమిషన్ రద్దు చేయాలి..చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి

గరివిడి ఫిబ్రవరి,2 ప్రభాతవార్త



అభివృద్ధి, సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ధ్యేయమని టిడిపి రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యులు, చీపురుపల్లి శాసన సభ్యులు కిమిడి కళా వెంకట రావు అన్నారు. 15 కిలోమీటర్లు పొడవుగల గరివిడి నుండి గర్భాము గ్రామానికి మూడు కోట్ల వ్యయం తో నిర్మాణం చేపట్టనున్న రహదారి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు.వేద పండితులు మంత్రోచ్చారణ మధ్య ప్రజలు హర్షధ్వానాలు మధ్య శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కళా వెంకట రావు మాట్లాడుతూ19 నెలల కూటమి పాలనలో 60 వేల కోట్ల రూపాయలు ఎన్టీఆర్ సామాజిక పింఛన్లు అభాగ్యులకు అందించామన్నారు. 4 వేల రూపాయలు పింఛను దేశంలో అందించే ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని ఆయన పేర్కొన్నారు. వెయ్యి రూపాయలు పింఛను పెంచేందుకు జగన్మోహన్ రెడ్డి కి 5 ఏళ్ళు పట్టిందని ఆయన ఎద్దేవా చేశారు. దుర్భాషలాడిన వ్యక్తి ని జగన్మోహన్ రెడ్డి సమర్ధించడం దారుణమన్నారు. అంబటి రాంబాబు భాష పై కళా ధ్వజమెత్తారు. 11 సీట్లు కి పరిమితం చేసినా వైకాపా నాయకుల్లో మార్పు రాలేదని ఆయన ఆక్షేపించారు. కాంగ్రెస్, వైకాపా రెండూ ఒకటే నని, ఒకే తాను కానీ గుడ్డ ముక్కలు వేరని ఆయన అన్నారు.దుర్మార్గపు వ్యక్తులు, దుర్భాష మాట్లాడే సంస్కృతి గల వైకాపా ని ఎన్నికల కమీషన్ తక్షణమే రద్దు చేసి ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. అంబటి రాంబాబు భాషకు కులానికి ఏమిటి సంబంధమని ఆయన అన్నారు. కాంగ్రెస్ నుండి వైకాపా లో కొనసాగే వారు అంతా దుర్భాష మాట్లాడుతూ ఉండటం విచారకరం అన్నారు.కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గద్దే బాబూరావు, చీపురుపల్లి నియోజకవర్గ మాజీ టిడిపి ఇంచార్జి కుచ్చర్లపాటి త్రిమూర్తులు రాజు, మాజీ ఎంపీపీ లు పైల బలరాం, తాడ్డే సన్యాసి నాయుడు, రౌతు కామునాయుడు,కోట్ల మోతీలాల్ నాయుడు, టిడిపి నాయకులు ఎస్.సురేష్,బి.వెంకట రావు, తూట శ్రీను, శీరపు శ్రీను, దుక్క రామకృష్ణ, గొట్టిముక్కల సత్తిరాజు,దౌర,మహంతి రమణ మూర్తి, జనసేన నాయకుడు విసినిగిరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి సేద్యం ప్రోత్సాహనికి జన కళ్యాణ సమాఖ్య ఆధ్వర్యంలో గిరిజనులకు వేప పిండి పంపిణీ

పాచిపంట ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



గిరిజన గ్రామాలలో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో జన కళ్యాణ సమాఖ్య సంస్థ ఆధ్వర్యంలో 30 ఎకరాల కు సుమారు 25 మంది రైతులకు వేపపిండి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కె.తిరుపతిరావు మాట్లాడుతూ గిరిజన గ్రామాలలో మొక్కజొన్న పంట వలన నష్టమే తప్ప లాభం ఉండదని గిరిజన రైతులను మొక్కజొన్న పంటకు బదులుగా చిరుధాన్యాల సాగును పెంచాలని చిరుధాన్యాలకు మద్దతు ధర ఇచ్చి ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని తెలిపారు. రసాయన వ్యవసాయాన్ని చేపట్టడం వలనే తేనెటీగలు నశించి ప్రస్తుతం గిరిజన గ్రామాలలో తేనె దొరకడం లేదని తేనెటీగలు అంతరించిపోతే ఆహార ధాన్యాల ఉత్పత్తి తగ్గిపోతుందని తెలిపారు. జన కళ్యాణ సమాఖ్య ఫీల్డ్ కోఆర్డినేటర్ ఈ. మహేష్ మాట్లాడుతూ జే కే ఎస్ సంస్థ ఆధ్వర్యంలో రైతుల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టనున్నామని ప్రకృతి వ్యవసాయ విస్తరణకు ప్రోత్సాహాన్ని అందిస్తామని నీటి వనరుల సద్వినియోగం ద్వారా స్థిరమైన ఆయకట్ట ఉండేటట్లుగా చిన్న చిన్న చెక్ డ్యాములను మరమ్మతులు నిర్వహిస్తామని తెలిపారు. గ్రామంలో 14 మంది రైతులకు పెరటి కూరగాయల సాగుకు విత్తనాలు పంపిణీ చేశామని తెలిపారు. రైతులకు చిరుధాన్యాల అభివృద్ధికి మరిన్ని సమావేశాలు నిర్వహించాలని సర్పంచ్ తోడు పిల్లి సుందర రావు అన్నారు. క్లస్టర్ ఇంచార్జ్ విజయ్ మరియు రైతులు పాల్గొన్నారు.

## కల్తీ నెయ్యి క్లీన్ చిట్ ఇచ్చిన టిడిపి పార్టీ నాయకులు కలహాలను రేపు తున్నారు : మాజీ ఎమ్మెల్యే

బొబ్బిలి జనవరి 2 ప్రభాతవార్త





సుప్రీం క్లీన్ చిట్ ఇచ్చిన కల్తీ నెయ్యిపై టిడిపి పార్టీ రాద్ధాంతం చేస్తుందని మాజీ ఎమ్మెల్యే ఎస్ వెంకట్ చిన్నప్ప నాయుడు అన్నారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో కల్తీ నెయ్యి పై వైయస్సార్ పార్టీని వివిధమైన ఆరోపణలు చేయడంపై బొబ్బిలి మాజీ ఎమ్మెల్యే వెంకట చిన్నప్పలనాయుడు విలేకరులతో మాట్లాడుతూ సుప్రీం కోర్ట్ క్లీన్ చిట్ ఇచ్చిన మా పార్టీ అధినేతను పార్టీ మాజీ మినిస్టర్ల లకు తీవ్ర ఆరోపణ తో పాటు నేరారూపణ మోపుతూ ఇళ్లపై కార్యకర్తలపై తీవ్రమైన ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని వారు అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు కోట్లు స్కిల్ డెవలప్మెంట్ కేసులో ఉన్న వాటిపై మాట్లాడకుండా మా పార్టీ మాజీ మంత్రులు ఇంటిపై నిప్పు పెట్టడం మా వారిని బజారుకీడుస్తూ భయభ్రాంతులకు గురి చేస్తే మేమేమైనా చూస్తూ ఊరుకుంటామని అనుకోవద్దు అని అన్నారు. టిడిపి పార్టీ ఎంత అరాచకానికి వడిగడుతుందో ప్రజలకు అర్థమవుతుందని అన్నారు. ఇట్టే అర్థమవుతుందని అన్నారు భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా లడ్డుపై విడ్డూరంగా ఇట్టే నేరారూపణ చేయడంపై ఆయన తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తరు. పార్టీకు ఏ విధమైన హాని తలపెడితే మేమంతా ఊరు కొన్నది లేదని ఆయన అన్నారు. స్థానిక ఎమ్మెల్యే కూడా అనుచితమైన వ్యాఖ్యానాలు చేస్తున్నారని దీనిపై ఇలాంటి వాటిపై మున్ముందు ఫిర్యాదులు చేయడానికి వెనుకాడమని అన్నారు. ఈ కార్యక్రమంలో తమ్మిరెడ్డి దామోదర్ రావు ఇంటి గోపాలరావు చోడిగంజి రమేష్ నాయుడు సత్యనారాయణ నారాయణ సత్యం తదితరులు పాల్గొన్నారు అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్లో టిడిపి అధిష్టానం పై ఫిర్యాదు చేస్తూ ఇకముందు ఎలాంటి అరాచకాలు జరగకుండా చూడాలని సే నారాయణరావు ఫిర్యాదును అందజేశారు.

## అసంపూర్తిగా పాఠశాలభవన నిర్మాణం ఆందోళనలో గిరిజన విద్యార్థులు తల్లిదండ్రులు



### భవన నిర్మాణం పూర్తి చేయాలి సిపిఎం డిమాండ్

పాచిపెంట ఫిబ్రవరి 2 ప్రభాత వార్త

ఏజెన్సీ గిరిజన గ్రామీణ మైన గొట్టూరు పాఠశాల భవనాన్ని నిర్మాణం అసంపూర్తిగా నిలిపివేయడంతో విద్యార్థులు తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారని మండల సిపిఎం నాయకులు కోరడఈశ్వర రావు అన్నారు. గొట్టురూ వైస్ సర్పంచ్ సేబి రామయ్య మాట్లాడుతూ 45 మంది ఈ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్నా రని స్లాబ్ వరకు పవన్ నిర్మాణం గోడలు ఏర్పాటు చేసి స్లాబ్ నిర్మాణం చేయకపోవడం వలన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని ఆయన అన్నారు. అధికారుల కు ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించుకున్నా పట్టించుకోకపోవడం వలన స్కూల్లో రేకులు ఏర్పాటు చేసి రేకుల కింద చదువుకోవడమనేది జరుగుతోందని అన్నారు. ప్రమాదంలో రేకులు పడితే ప్రాణాపాయం జరిగే పరిస్థితి ఉంటుందని ఇప్పటికైనా అధికారులు స్పందించి స్లాబ్ నిర్మాణం చేపట్టాలని కోరారు.



## మారు జాతరకు సర్వం సిద్ధం

మక్కువ ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:

సంబర పోలమాంబ అమ్మవారి మారు జాతర సందర్భంగా సంబరకు వచ్చే భక్తులు కు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా సర్వం సిద్ధం చేశామని ఆలయ కార్యనిర్వాహక అధికారి బి శ్రీనివాసరావు తెలిపారు. సినిమానోత్సవం తర్వాత మొదటి మంగళవారం జరిగే మారు జాతరకు అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉందని క్యూలైన్లు చదురు గుడి వనం గుడి ల వద్ద అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.

### 170 మందితో బందోబస్తు:

సంబర పోలమాంబ జాతరకు అధిక సంఖ్యలో భక్తులు వనం గుడి చదురు గుడిల వద్ద అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున 170 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని సాలూరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ తెలిపారు.

### 20 ఆర్టీసీ బస్సులు:

సంబర పోలమాంబ మారు జాతరకు సాలూరు ఆర్టీసీ డిపో నుండి 20 ప్రత్యేక సర్వీసులను తిప్పనున్నట్లు డిపో మేనేజర్ పి ఆచారి తెలిపారు. సాలూరు డిపో నుండే కాకుండా పార్వతీపురం డిపో నుండి కూడా సర్వీసులు నడపనున్నట్లు తెలిపారు.

### ప్రత్యేక ఆకర్షణ కానున్న ప్రోగ్రాం:

సంబర పోలమాంబ జాతరకు ప్రతి ఏడాది మొదటి వారంలోనే సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయే ఇప్పటివరకు మారు జాతరలో సాంస్కృతిక కార్యక్రమాలు పెట్టిన దాఖలాలు లేవు. నూతనంగా ఏర్పడిన ట్రస్ట్ బోర్డు చైర్మన్ నైదాన చిన్న తిరుపతిరావు విభిన్నంగా ఆలోచించి మంగళవారం రాత్రి డి ప్రోగ్రాం లో పాల్గొన్నటువంటి ఆర్టిస్టులను జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో ప్రోగ్రాం ఘనంగా నిర్వహించనున్నారు.



## క్రాష్ ప్రోగ్రాం ప్రారంభిస్తున్న ఎంపీపీ

బొబ్బిలి ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

వేసవి నీటి ఎద్దడి నిర్మూలించడానికి ప్రభుత్వం క్రాష్ ప్రోగ్రాం సమకూర్చిందని మండలంలో అన్ని గ్రామాల ప్రజలు వినియోగించుకోవాలని ఎంపీపీ ఎస్ లక్ష్మి వేణుగోపాల్ నాయుడు అన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో లాంఛనంగా క్రాష్ ప్రోగ్రాం కార్యక్రమాన్ని జండా ఊపి ప్రారంభించారు. దానికి ఎంపీలు రవికుమార్ డిఈ ఏఈలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ మాట్లాడారు. వేసవి నీటి ఎద్దడి నిర్మూలించితే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని బోర్లు ఎక్కడైనా రిపేర్లో ఉంటే వాటిని తక్షణమే రిపేర్ చేయించాలని ప్రజాప్రతినిధులు దీనికి బాధ్యత వహించాలని అన్నారు కార్యాలయం నుంచి ఒక వ్యాన్ బోర్డులకు సంబంధించిన పరికరాలతో పంపిస్తున్నామని వీటిని అన్ని గ్రామాల ప్రజలు వినియోగించుకొని నీటి ఎద్దడి రాకుండా చూడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి భాస్కరరావు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడుపై అంబటి రాంబాబు చేస్తున్న అనుచితమైన వ్యాఖ్యానాలపై తీవ్ర అభ్యంతరాలు

బొబ్బిలి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త





రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై మాజీ మంత్రి వైసిపి నాయకులు అంబటి రాంబాబు వాడినటువంటి హేయమైన భాషలు పత్రికాముఖంగా తీవ్రస్థాయిలో ఖండిస్తున్నాం అని బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కే కే రంగారావు అన్నారు. అంబటి రాంబాబు తో సహా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇతర నాయకులు పే షరతుగా క్షమాపణ చెప్పాలని ఆయన కోరారు. అంబటి రాంబాబు పై బొబ్బిలి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తున్నమని ఆయన అన్నారు ఈ వారి లడ్డూ విషయంలో వైసీపీ నాయకులు చేస్తున్నటువంటి అసత్య ప్రచారాలను తిప్పికొట్టిన బేబీ నాయన ఆ ఏడుకొండల వెంకన్న స్వామికి రాష్ట్ర ప్రజలకు వైసీపీ వర్గీయులు పేషెంట్గా క్షమాపణ చెప్పాలని అన్నారు. గత ప్రభుత్వం శ్రీవారి లడ్డుతో సహా అన్నప్రసాదాలను కలుషితం చేసిందని దీనిపై ఆ వెంకన్న స్వామి వీరికి తగిన శిక్ష వేస్తారని అన్నారు షిట్ మరియు సిబిఐ ఎంక్వైరీ జరుగుతుంది తప్పు చేసినవారికి శిక్ష తప్పదని హెచ్చరించారు. ప్రజలు ఈ విషయంపై నిశితంగా ఆలోచిస్తున్నారని దీని విషయంగా లేదని ఆమె తెలియజేశారు.

## త్రాగునీరు ఎద్దడి ఇబ్బందులు లేకుండా చూడాలి

### -సమ్మర్ క్రాష్ ప్రోగ్రాంను ప్రారంభించిన ఎంపిపి చొక్కాపు లక్ష్మానరావు

రామభద్రపురం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



ప్రజలకు త్రాగునీరుకి ఇబ్బందులు లేకుండా చూడాలని ఎంపిపి చొక్కాపు లక్ష్మానరావు తెలిపారు. ఈ మేరకు సోమవారం రామభద్రపురం మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు 2026 సంవత్సరమునకు సమ్మర్ క్రాష్ ప్రోగ్రామ్ ఎంపిపి చొక్కాపు లక్ష్మానరావు ప్రారంభించారు. అనంతరం స్థానిక ఎంపీపీ చేతుల మీదుగా జండా ఊపి ప్రారంభించడమైనది. అందు నిమిత్తం ఆటో ద్వారా మండలంలో అన్ని గ్రామ పంచాయతీలు షెడ్యూల్ ప్రకారంగా బోర్ మెటీరియల్, బోరు మెకానికల్ తో రిపేర్లు నిమిత్తం కార్యక్రమం జరుగుతుందని ఎంపిడిఓ యం రత్నం తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ వెంకటరమణ ఆర్ డ్య.సీ.డి ఇ పి. గుణస్వరవుసీనియర్ అసిస్టెంట చొక్కాపు శ్రీరాముల్నాయుడు మెకానిక్లు తిరుపతి.అప్పారావు పాల్గొన్నారు.

## ఉపాధి హక్కు తొలగించే విబిజి రాంజీని రద్దు చేయాలి

కురుపాం, ఫిబ్రవరి 2ప్రభాతవార్త



మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించి, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విబిజి రాంజీ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని సీపీఎం నాయకులు, ఎం. రమణ, మండంగి అడ్డమేశ్వరరావు డిమాండ్ చేశారు.సోమవారం నీలకంఠపురం, వబ్బంగి సచివాలయాల్లో సీపీఎం ఆధ్వర్యంలో వినతులు సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టం గ్రామీణ కూలీలకు పని హక్కును గ్యారెంటీ చేసిన చట్టమని, కానీ కొత్తగా తీసుకొచ్చిన విబిజి రాంజీ చట్టంలో ఆ గ్యారెంటీనే తొలగించారనిన్నారు.గత చట్టం ప్రకారం ఉపాధి పనులకు కావాల్సిన నిధుల్లో 90 శాతం కేంద్ర ప్రభుత్వం భరించేదని, కొత్త చట్టంలో కేంద్రం కేవలం 60 శాతం మాత్రమే ఇవ్వడం వల్ల మిగిలిన 40 శాతం రాష్ట్ర ప్రభుత్వాలపై భారం పడుతుందనిన్నారు .దీంతో రాష్ట్రాలు నిధులు సమకూర్చలేని పరిస్థితుల్లో కూలీలకు ఉపాధి దొరికే అవకాశమే లేకుండా పోతుందనిన్నారు. గ్రామీణ ప్రజల జీవనాధారాన్ని దెబ్బతీసే ఈ చట్టాన్ని రద్దు చేసి, పేదలకు భరోసా ఇచ్చే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యథావిధిగా కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు బిడ్డిక వెంకటరావు, ఎం. సన్యాసిరావు, పాండు, వి.వాసు, పాల్గొన్నారు.

## గ్రామాల్లో నీరు సమస్య రాకుండా చేయాలి

### క్రాష్ ప్రోగ్రాం ఆటోను జెండా ఊపి ప్రారంభించిన ఎంపీపీ

దత్తిరాజేరు ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



మండల పరిధిలోగల 56 గ్రామాల్లో రానున్న వేసవి కాలంలో భూగర్భ జలాలు ఇకీకడం వల్ల నీరు సమస్య ఏర్పడుతుందని ఆ సమస్య రాకుండా గ్రామాల్లో పోయిన బోర్లు బాగు చేసి ప్రజలకు నీరు అందించాలని ఎంపీపీ సింహాద్రి అప్పలనాయుడు అన్నారు మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీడీవో కిషోర్ కుమార్ ఆర్డబ్ల్యూఎస్ జేఈ నవీన్ తో కలిసి క్రాష్ ప్రోగ్రాం ఆటోను జెండా ఊపి ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండో తేదీ రెండో నెల ప్రారంభించి నాలుగోనెల తొమ్మిదో తేదీ వరకు క్రాష్ ప్రోగ్రామ్ ద్వారా అధికారులు గ్రామాల్లో పనులు చేస్తారు కావున గ్రామంలో ఎంపీటీసీలు సర్పంచులు సిబ్బందికి సహకరించి ప్రజలకు నీరు సమస్య లేకుండా చేయాలన్నారు 56 గ్రామాల్లో 5శ3 బోర్లుఉన్నాయని ఎక్కడైనా బోరు సమస్య ఉంటే వెంటనే సిబ్బందికి ఫోన్ చేసి బాగు చేయించుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మిత్తిరెడ్డి రమేష్ నాయుడు ఏ.వో శివాజీ సీనియర్ అసిస్టెంట్ నాగేశ్వరరావు .రంభ చంద్రశేఖర్ నాయకులు చప్ప సత్యనారాయణ శంకర్ బాబురావు పాల్గొన్నారు.

## దివ్యాంగులు వృద్ధులకు చేతికర్రలు దుప్పట్లు వితరణ

సాలూరు ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



సాలూరు పట్టణంలో మథర్ తెరిసా దివ్యాంగ సంస్థ స్పాన్సర్ చేసిన చేతికర్రలు దుప్పట్లు పండ్లు మాజీ కౌన్సిలర్ పిరిడి.రామకృష్ణ ఆయన కుమారుడు రాహుల్ ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా డాక్టర్ గణేశ్వరావు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏపీ గవర్నర్ మీట్ ఎట్ స్టేట్ ప్రోగ్రాంలో పాల్గొన్నందుకు గణేష్ డాక్టర్ కు రామచంద్ర మిషన్ ప్రతినిధులు ఇంకా చిన్న బజారు వ్యాపారస్తులు అభినందనలు తెలియజేస్తూ దుశ్శాలువతో సత్కారం చేశారు.అనంతరం ఆయన చేతుల మీదుగా దివ్యాంగులకు వృద్ధులకు, దుప్పట్లు,పండ్లు అందజేసారు. స్ఫూర్తి మహిళ మండలి డైరెక్టర్ రాధ,జిల్లెల్ల సీతారాం,మాదేటి వెంకట్రావు, సీహెచ్ రామకృష్ణ పాల్గొన్నారు.

## ప్రతి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు ..ప్రభుత్వ విప్ జగదీశ్వరి

కొమరాడ, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



కురుపాం నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు జరగాలన్నదే తన లక్ష్యమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే జగదీశ్వరి అన్నారు. సోమవారం కొమరాడ మండలం కొట్టు గ్రామంలో 1.5 కోట్ల రూపాయలతో ఆధునీకరించిన విద్యుత్ సబ్ స్టేషన్ ఆమె ప్రారంభించారు. అలాగే కొట్టు తోడుము గ్రామాల మధ్య మంజూరైన బిటి రహదారి పనులకు ఆమె కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో అభివృద్ధి కార్యక్ర మాలు జరగాలన్న లక్ష్యంతో పనిచేయడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే బిటి రహదారులు, సిసి కాలువలు, రోడ్లు,చెక్ డ్యామ్ ల నిర్మాణాలకు నిధులు మంజూరు చేయించడం జరిగిందన్నారు. గ్రామాలలో అభివృద్ధి సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఆమె తెలిపారు. అనంతరం తులసవలస గ్రామంలో డిఆర్ డిపో ను ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమం మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ ఉదయ శేఖర్ పాత్రుడు అధ్యక్షతన జరిగాయి. కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నీటి ఎద్దడి నివారించేందుకు క్రాష్ ప్రోగ్రాం

మెరకముడిదాం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



రానున్న వేసవికాలంలో నీటి ఎద్దడి నివారించేందుకు సోమవారం మండల కేంద్రంలో క్రాష్ ప్రోగ్రామ్ ప్రారంభోత్సవం జరిగింది. మండల అధ్యక్ష ప్రతినిధి తాడ్డి వేణుగోపాలరావు జెండా ఊపి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండలంలో 29 పంచాయతీల్లో ఫిబ్రవరి 2వ తేదీ నుండి మార్చి 30వ తేదీ వరకు 479 హ్యాండ్ బోర్స్ రిపేర్ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇందులో భాగంగా సోమవారం బైరిపురంలో బోర్ రిపేర్ల కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జీ భాస్కరరావు ఏవో సుధాకర్ పట్నాయక్, ఆర్ డబ్ల్యు ఎస్ జె ఈ శివ బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25

## రైతుల భూహక్కులకు శాశ్వత భద్రత కల్పించడమే ప్రభుత్వ ధ్యేయం

### ఏపీ మార్క్ ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగారు రాజు

నెల్లిమర్ల, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



భూముల రీ-సర్వే ద్వారా రైతుల భూ హక్కులకు శాశ్వత భద్రత కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఏపి మార్క్ ఫెడ్ చైర్మన్, టీడీపీ నెల్లిమర్ల నియోజకవర్గ ఇంచార్జి కర్రోతు బంగార్రాజు అన్నారు. మండలం లోని కొండగుంపాం గ్రామంలో గ్రామ సచివాలయం వద్ద సోమవారం నిర్వహించిన పాస్ పుస్తకాల పంపిణీ కార్య క్రమానికి బంగార్రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నెల్లిమర్ల తహసీల్దార్ కె. శ్రీకాంత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బంగార్రాజు మాట్లాడుతూ పారదర్శకంగా సాగుతున్న ఈ ప్రక్రియ రైతులకు ఎంతో ఉపయోగకరంగా మారుతుందని తెలిపారు. భూ వివాదాలకు ముగింపు పలికి, రైతులకు న్యాయం చేకూర్చేలా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని అన్నారు.వైస్ ఎంపీపీ పతివాడ సత్యనారాయణ, సర్పంచ్ పతివాడ అప్పన్న, జనసేన పార్టీ సీనియర్ నాయకుడు చనమళ్ళ వెంకటరమణ, కొండవెలగాడ పిఎసిఎస్ డైరెక్టర్ పతివాడ గోవిందరావు, టిడిపి నాయకులు పతివాడ శంకరరావు, పోతునాయుడు, గోవింద, కాళ్ల రాజశేఖర్, రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్ సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి లెంక తవుడు, వీఆర్వో రైతులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కి ఆకర్షితులై తెదేపాలో చేరిక

కొమరాడ, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



మండలంలో చోళ పదం పంచాయతీ రెబ్బ వనధార గ్రామాలకు చెందిన సుమారు 50 కుటుంబాలు వైకాపాను వీడి తెదేపాతీర్థం తీసుకున్నారు సోమవారం మండల తెదేపా కన్వీనర్ శేఖర్ పాత్రుడు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జగదీశ్వరి తెదేపా కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు గ్రామాలలోకి కార్యకర్తలు విస్తృతంగా తీసుకువెళ్లాలని సూచించారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గిరిశిఖర గ్రామాలకు రహదారులు జరుగుతున్నాయి అన్నారు. ఈ సందర్భంగా రెబ్బ,వనధార గ్రామస్తులు మాట్లాడుతూ ఎమ్మెల్యే జగదీశ్వరి చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులైనట్లు తెలిపారు.

## అవంతీస్ సెయింట్ థెరిస్సా కళాశాలలో 12 నుండి జాతీయ సాంకేతిక సదస్సు



### పోస్టర్ ని ఆవిష్కరించిన ముత్తంశెట్టి

గరివిడి ఫిబ్రవరి,2 ప్రభాత వార్త

స్థానిక అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో ఈ నెల 12 ,13 తేదీల్లో ప్రగ్యాన్ -2కె26 పేరిట జాతీయ సాంకేతిక సదస్సు గరివిడి అవంతీస్ కళాశాలలో నిర్వహిస్తున్నట్లు కళాశాల యాజమాన్యం వెల్లడించింది. ఈమేరకు జాతీయ సాంకేతిక సదస్సు కి సంబంధించిన పోస్టర్ని అవంతీ విద్యా సంస్థ ల వ్యవస్థాపక చైర్మన్, మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస రావు కళాశాలలో ఆవిష్కరించారు. జాతీయ సాంకేతిక సదస్సు ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ముత్తంశెట్టి కోరారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె. బాల భాస్కర రావు మాట్లాడుతూ సి ఎస్ ఈ, ఏ ఐఎం ఎల్, ఈ సి ఈ, ఈ ఈ ఈ ,మెకానికల్ విభాగాలకు చెందిన విద్యార్థులకు టెక్నికల్ క్విజ్,పోస్టర్ ఆవిష్కరణ, పవర్ పాయింట్ ప్రెజంటేషన్,టెక్నికల్ ఈవెంట్స్ పై పోటీలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. విజయనగరం, శ్రీకాకుళం,విశాఖపట్నం జిల్లాలకు చెందిన ఇంజనీరింగ్ కళాశాలల విద్యార్థులు సదస్సు లో పాల్గొంటారని ఆయన తెలిపారు.. ఈ నెల 10 వ తేదీ లోగా 9505518247 నెంబర్ కి ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపాల్ బి.వి.రమణ, పరిపాలనా ధికారి గరికపాటి అనీల్ కుమార్ ,కళాశాల డైరెక్టర్ ఆకుల,వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో గ్రీవెన్స్

పార్వతీపురం, ఫిబ్రవరి2, ప్రభాతవార్త:



ప్రజలు అందించిన ప్రతి వినతిని పరిశీలించి ఆ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మున్సిపాలిటీలో గల 30 వార్డుల నుంచి పలు సమస్యలపై ప్రజలు వినతులు అందించారు. ప్రధానంగా కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని, ఇళ్ల స్థలాలు, గృహ రుణాలు మంజూరు చేయాలని, కాలువలు, రోడ్లు ఏర్పాటు చేయాలని, తాగు నీటి పైపులు వేయించాలని ప్రజల కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మీరు ఇచ్చే ప్రతి వినతి ని పరిశీలించడం జరుగుతుందని, సమస్యను త్వరగా పరిష్కరించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. 30 వార్డుల్లో ఇప్పటికే 100 పనులకు శంకుస్థాపన చేయడానికి శ్రీకారం చుట్టామని, దశలవారీగా మున్సిపాలిటీలో అన్ని సమస్యలు పరిష్కరించడానికి ప్రణాళిక రూపొందించడం జరిగిందని అన్నారు. పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి మున్సిపల్ అధికారులు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే రాబోయే వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా తగిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పావని, వివిధ విభాగాల అధికారులు,పాల్గొన్నారు.



## 60 లీటర్ల జీలుగు కల్లు ధ్వంసం

కురుపాం, ఫిబ్రవరి 2ప్రభాతవార్త

60లీటర్ల జీలుగు కల్లు ధ్వంసం చేసినట్లు కురుపాం ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. శ్రీనివాస రావు తెలిపారు. సోమవారం జీలుగు కల్లు అమ్మకాలపై కురుపాం ఎక్సైజ్ సర్కిల్ పరిధి లో నిర్వహిస్తున్న స్పెషల్ డ్రైవ్ లో భాగంగా గుమ్మ లక్ష్మీపురం మండల పరిధిలో గల కొత్తవలస , దుడ్డుఖల్లు , జియ్యమ్మ వలస మండలం లో గల చినబుడ్డిడి, పెదబుడ్డిడి గ్రామాలలో జీలుగు కల్లు అమ్ముతున్న వారికి జీలుగు కల్లు సేవించడం వలన కలిగే అనర్థాలను గూర్చి అవగాహన కల్పించి వారి వద్ద ఉన్న సుమారు 60 లీటర్ల జీలుగు కల్లు ధ్వంసం చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో , కురుపాం ఎస్ ఐ రాజశేఖర్ , సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పథకం పనులు మంజూరు చేయకపోవడంపై ఎంపీడీవో కార్యాలయం వద్ద ధర్నా

రామభద్రపురం, ఫిబ్రవరి 2 (ప్రభాత వార్త )



మండల పరిధిలోని పాతరేగ గ్రామంలో ఉపాధి హామీ పథకం పనులు మంజూరు చేయక పోవడంపై ఆ గ్రామానికి చెందిన వేతనదారులు సోమ వారం ఎంపీడీవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ గ్రామంలో 2025 మార్చిలో ఫీల్డ్ అసిస్టెంట్ మృతిచెందడంతో అప్పటి నుంచి పనులు మంజూరు చేయలేదని, దీనివల్ల ఉ పాధిలేక వేతనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామంలో సుమారు 400 మంది జాబ్కార్డులు కలిగి ఉన్నారని, సుమారు 10 నెలలు కావస్తున్నా ఎం దుకు పనులు మంజూరు చేయలేదని ప్రశ్నించారు. మండలంలో ఈ ఏడాది అన్ని గ్రామాల్లో పనులు జరుగుతున్నాయని, పాతరేగ గ్రామానికే ఎందుకు పనులు పెట్టలేదని ప్రశ్నించారు. దీంతో తాము ఉపాధి కోసం వలసలు పోవడం ఒకటే ఆస్కారం ఉందని స్పష్టం చేశారు. ఇప్పటికైనా ఉపాధిహామి పథకం అధికారులు స్పందించి వెంటనే పనులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పక్కనే ఉన్న కొత్తరేగ ఫీల్డ్ అసిస్టెంట్ను ఇక్కడ ఇన్చార్జ్ నియమించి పనుల కోసం ప్రతిపాదనలు పంపాలని కోరారు. అనంతరం ఎంపీడీవో రత్నంకు వినతిప త్రం అందించారు. దీనిపై ఆమె మాట్లాడుతూ ఉపాధిహామి పథకం అధికారులతో మాట్లాడి పనుల మంజూరుపై మాట్లాడతానన్నారు. ఈ ఆందోళనా కార్యక్రమంలో కిలపర్తి కన్నమ్మ, గొట్టాపు అన్నపూర్ణ, కొండవర్తి సత్యనారాయణ, లోకారపు నాగమణి, నగర పుష్ప పాల్గొన్నారు.

## తల్లి కొడుకు అదృశ్యం

కురుపాం, ఫిబ్రవరి2ప్రభాతవార్త.

మండలంలో బియ్యాల వలసకు చెందిన పువ్వుల రేవతి (24సం.) ఆమె కుమారుడు పత్తిక జస్విక్ ను తీసుకుని పార్వతిపురం వెళ్తాననిఇంటి వద్ద చెప్పివెళ్ళి అదృశ్యం అయినట్లు ఎస్ఐ నారాయణరావు చెప్పారు.సోమవారం ఆయన అందించిన వివరాలు ప్రకారం ఈ నెలబయలుదేరి 21 న బియ్యాల వలస నుండి వెళ్లిందని వారి బంధువులు పిర్యాదు చేశారు. తర్వాత ఆమె తిరిగి ఇంటికి రాలేదని వారి ఆచూకీ కోసం బంధువులతో కలిసి వెతికారని ఆమె ఆచూకీ తెలియలేదని కురుపాం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దీనిపై కురుపాం ఎస్ ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

**CHANGE OF NAME**

I, DANDU SRIKAYANA RAJU W/o D N SATYANARAYANA RAJU, resident of D.No.11-101, Teachers Colony, Behind SBI, Garividi (Vill & Mandal), Vizianagaram Dist, Andhra Pradesh, have changed my name from **DANDU SRIKAYANA RAJU** to **DANDU SRIKANYA**. I shall henceforth be known as **DANDU SRIKANYA** for all future purposes.

## నేడే నల్లమారమ్మ జాతర

### జాతరకు భారీ ఏర్పాట్లు చేసిన నిర్వాహకులు



అనకాపల్లి రూరల్ ఫిబ్రవరి 2 (ప్రభాతవార్త)

అనకాపల్లి మండలం పిసినిగాడ పంచాయతీ పరిధిలో ఉన్న బిఆర్ టి కాలనీ, కొత్తూరు పంచాయతీ పరిధిలో ఉన్న రామాపురం కాలనీ, కృష్ణాపురం, రాంబద్రపురం ఇలా తదితర ప్రాంతాల్లో కొలువై ఉన్న నల్ల మారమ్మ జాతర మంగళవారం అత్యంత వైభవంగా జరగనుంది. ఆయా ప్రాంతాల్లో ఆలయం నిర్వహకులు అమ్మవారి ఆలయాలను విద్యుత్ దీపాలంకరణలతో సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దారు. మంగళవారం ఉదయం నుండి అమ్మవారిని భక్తులు ధూప దీప నైవేద్యాలతో దర్శించుకోనున్నారు. బి ఆర్ టి కాలనీ ప్రజల సహాయ సహకారాలతో ఈ ఏడాది నూతనంగా నిర్మించిన అమ్మవారి ఆలయాన్ని ప్రారంభించి అత్యంత వైభవంగా జాతర నిర్వహించేందుకు ఏర్పాటు చేశారు. బి ఆర్ టి కాలనీ ప్రధాన మార్గంలో భారీ విద్యుత్ లైటింగ్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. రాత్రికి పలు సాంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

## స్కిల్ కేసులో కడిగిన ముత్యంలా పైకి వచ్చిన చంద్రబాబు

### మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీష్



అనకాపల్లి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

నిప్పుకు చెద పట్టదు, నీతికి కాలం చెల్లదు, స్కిల్ డెవలప్మెంట్ కేసులో ఇదే ఋజువైందని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ఎలాంటి సంబంధం లేని కేసును నాడు జగన్ రెడ్డి అన్యా యంగా ఇరికించి 53 రోజులు జైల్లో నిర్బంధించిన, ఏసీబీ, ఈడి విచారణలో ఎటువంటి ఆధారాలు లేవని, ఈడి కుండ బద్దలు కొట్టి చెప్పడం, చంద్రబాబు నాయుడు నీతి నిజాయితీకి అద్దం పట్టిందని, కడిగిన ముత్యశీ లా పైకి వచ్చారని మాజీ శాసన మండలి సభ్యులు బుద్ద నాగ జగదీశ్వరరావు సోమవారం హర్షం ప్రకటించారు. చంద్రబాబు నాయుడు ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు గత తెలుగుదేశం ప్రభుత్వంలో అక్రమాలు జరిగాయని వైసిపి ప్రభుత్వం ఇసుక మద్యం అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు, స్కిల్ డెవలప్మెంట్, అంగళ్ల కేసులు పెట్టిన అన్ని కేసులు కూడా ఎటువంటి ఆధారాలు లేవని, కేవలం రాజకీయ కక్ష సాధింపులతోనే నాడు చంద్రబాబును వేధించారని నాగ జగదీష్ అన్నారు.

## అర్జీదారుల సమస్యలపై అధికారులు నిర్లక్ష్యం వహించరాదు

### డి.అర్వో వై.సత్యన్నారాయణ రావు



అనకాపల్లి ఫిబ్రవరి 2: (ప్రభాత వార్త) భూ సంబంధిత సమస్యలను రెవిన్యూ క్లినిక్ ద్వారా సత్వరమే పరిష్కరించడం జరుగుతుందని. పిజిఆర్ఎస్‌కు వచ్చే అర్జీదారుల సమస్యలను అధికారులు వ్యక్తిగతంగా క్షేత్ర స్థాయిలో పర్యటించి అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కరించాలని వివిధ శాఖల జిల్లా అధికారులను జిల్లా రెవెన్యూ అధికారి వై.సత్యన్నారాయణ రావు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరం-1,2లో నిర్వహించిన పి.జి.అర్.ఎస్, రెవెన్యూ క్లినిక్ ల కార్యక్రమలలో జిల్లా రెవిన్యూ అధికారి వై.సత్యనారాయణ, బి జె ఆర్ ఎస్ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ రామమణి లు జిల్లాలో వివిధ మండలాల నుండి వచ్చిన ప్రజల నుండి 491 అర్జీలు స్వీకరించారు. ప్రజల నుండి తీసుకున్న అర్జీల గూర్చి వెంటనే సంబంధిత అదికారులను వివరాలు అడిగి తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా అధికారులతో మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన అర్జీలను సకాలంలో పరిష్కరించాలని తెలిపారు. అదేవిధంగా డివిజను, మండల, గ్రామస్థాయిలలో నిర్వహించే పిజిఆర్ఎస్ కార్యక్రమానికి సంబంధిత అధికారులు హాజరయి ఆయా స్థాయిలోనే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కె ఆర్ ఆర్ సి, బి జె ఆర్ ఎస్, ఎన్ఎటబి, ఎ పి ఐ ఐ సి, ప్రత్యేక ఉప కలెక్టర్లు ఎస్ సుబ్బలక్ష్మి, మనోరమ, రామ మాణి, అనిత, డి ఆర్డి ఎ, మెప్మా, ఐ సి డి ఎస్, శచి దేవి, కె సరోజినీ, సూర్య లక్ష్మి, జిల్లా ఎక్సయిజ్ అధికారి వి సుదీర్, జిల్లా రవాణా శాఖ అధికారి జి మనోహర్, జిల్లా సర్వే , భూ రికార్డుల సహాయ సంచాలకులు గోపాల్ రాజా తదితరులు పాల్గొన్నారు.

## కాగితలో రీ -సర్వే భూములకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ

(ఘ్వాదచిఎ భృఘ్భ,వ్దోాసిబ్బ్యిఖ్బా)



గత ప్రభుత్వంలో భూ సురక్ష పథకంలో నిర్వహించిన రీ- సర్వే చేసిన భూములకు అర్హులైన రైతులందరికీ పట్టాదార్ పాస్ పుస్తకాలను పంపిణీ చేయడం జరిగిందని ఆ గ్రామ సర్పంచ్ పోతంశెట్టి రాజేష్ అన్నారు .సోమవారం కాగిత సచివాలయంలో సర్పంచ్ పోతంశెట్టి రాజేష్,వీఆర్వో సత్యనారాయణ లు కాగిత గ్రామ సచివాలయంలో గ్రామసభ నిర్వహించి రైతుల సమక్షంలో పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులకు వారి చేతుల మీదుగా అందజేశారు. పాస్ పుస్తకాలు తీసుకునే రైతులకు కేవైసీ నిర్వహించి పాస్ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజేష్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లగా రైతులకు సంబంధించిన భూములకు సరైన రికార్డు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే వారన్నారు. ఎప్పుడో బ్రిటిష్ కాలంలో నిర్వహించిన సర్వేతో ఇబ్బందులు పడుతున్న రైతులకు వైసీపీ ప్రభుత్వంలో జగనన్న భూ సురక్ష పథకం ద్వారా సమగ్ర భూ సర్వే నిర్వహించి ఎంతోకాలంగా అపస్మృతంగా ఉన్న భూములకు రీ -సర్వేలో రైతుల పేరున రికార్డ్ నమోదు చేయడం జరిగిందన్నారు. వీటికి సంబంధించిన పట్టాదారుపాసు పుస్తకాలను పంపిణీ చేయడం జరిగిందని రాజేష్ తెలిపారు. కొంతమంది రైతుల యొక్క పాసు పుస్తకాలు ఇంకా ప్రింటింగ్ అవనందున త్వరలోనే వాటిని కూడా పంపిణీ చేయడం జరుగుతుందని రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని వీఆర్వో సత్యనారాయణ వివరించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ ఉమా తదితరులు ఉన్నారు.

## ఆకట్టుకున్న కోలాటాలు



(నక్కపల్లి, ప్రభాతవార్త)

పద్మశాలీల కులదైవం శ్రీ భావనాఋషి శూళాల సంబరం సందర్భంగా భక్తమార్కొండేయ కమిటీ ఏర్పాటుచేసిన పలు కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆలయంలో మహోత్సవాన్ని పురస్కరించుకొని భజన మండలి మహిళా సభ్యులు అలరించిన కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఇదిలా ఉండగా, చలువ పందిరి క్రింద భక్తమార్కొండేయ స్వామి, భావనాఋషిస్వామి రూపాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. పెద్దఎత్తున భక్తులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పురవీధుల్లో మహిళల కోలాటాలు భక్తులను ఆనందభరితులను చేసింది. ఆలయ నిర్వాహకులు మాడెం రాజు, గొడుగుల బంగారు రాజు, శ్రీను, సొసైటీ చైర్మన్ గిడుతూరి నాగబాబు, గీత బాబ్జి, త్రిమూర్తులు, బాల సోదరుడు, త్రిమూర్తులు, తదితరులు పాఠశాల కమిటీ చైర్మన్ పెద్దిరెడ్డి రమేష్ ను స్వామివారి చిత్రపటం అందజేసి సత్కరించారు.

## కొత్తకోట గ్రామం రహదారి సమస్యకి పరిష్కారం

### రాజు చొరవతో సమస్య పరిష్కారం

చోడవరం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:



చోడవరం నియోజక వర్గ పరిధిలో గల కొత్తకోట రహదారి నిర్మాణపు పనులకు మార్గం సుగమం అయింది. ఈ ఈ మేరకు చోడవరం జనసేన పార్టీ ఇంచార్జ్ పివిఎస్ఎస్ రాజు సోమవారం ప్రారంభించారు. ముందుగా కనకదుర్గ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి తదుపరి గ్రామ నాయకులతో కలసి యంత్రముల దగ్గర పూజ చేసి పనిని మొదలు పెట్టారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ సుమారు ఒకటిన్నర కిలోమీటర్ల ఈ రహదారిని పూర్తిస్థాయిలో పునర్ నిర్మించి పది రోజుల్లో ప్రజలకు అందుబాటులోకి రానుందని చెప్పారు అనేక ఏళ్ల నుండి ఈ రహదారి పై ప్రయాణించే ప్రయాణికులతో పాటు ఈ గ్రామ ప్రజలు ఈ పడుతున్న తీవ్ర ఇబ్బందులు తొలగిపోతాయని అన్నారు. ఈ సంవత్సరం శివరాత్రి మహోత్సవాలకు చక్కని రహదారి ఈ గ్రామానికి ఏర్పడుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఈ పనులకు సహకరించిన స్థానిక శాసనసభ్యులు కె ఎస్ ఎన్ రాజు కి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ కి కృతజ్ఞతలు తెలుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి సెక్షన్ ఇంజనీర్ నాయుడు, కాంట్రాక్ట్ సంస్థ ప్రతినిధులు, కొత్తపేట పంచాయతీ వార్డు సభ్యులు గట్రేడ్డి దివాకర్ ,సీత శ్రావణ గిరి, చోడవరం మార్కెట్ కమిటీ డైరెక్టర్ దాసరి చిన్న అబ్బాయి,పార్టీ నాయకులు చింతల కిషోర్, లొట్ల శివ , పాశపు నాగేష్ ,సోమిరెడ్డి రాజు, నక్కరాజు, గొంప చంటి , కలం వాసు,కూటమి నాయకులు కోట గోవిందరావు, వేప రామకృష్ణ కిషోర్, ఉగ్గిన శ్రీనివాస, రాజు తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సమ్మెలోకి భోజన కార్మికులు



చోడవరం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:

ఫిబ్రవరి 12వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెలో భాగంగా మధ్యాహ్న భోజన కార్మికులు, సానిటేషన్ కార్మికులు సమ్మెలో పాల్గొంటారని యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గూనూరు వరలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం డిఈఓ ఆఫీసులో సమ్మె నోటిస్ అందజేశారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనాలు అమలు చేయాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించడంతోపాటు ప్రైవేటీకరణకు పథకాన్ని అప్పగించరాదని డిమాండ్ చేస్తున్నారు. అలాగే రాజకీయ వేధింపులు, తొలగింపులు ఆపాలని, కేంద్ర బడ్జెట్లో మధ్యాహ్న భోజన పథకానికి ఎక్కువ బడ్జెట్ ని కేటాయించాలని, శానిటేషన్ కార్మికులకు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనాలు అమలు చేయాలని, ఫస్ట్ ఎయిడ్ కిడ్స్ స్కూల్లో ఏర్పాటు చేయాలని, ప్రమాదాలు జరిగినప్పుడు కనీసం ప్రమాద బీమా సౌకర్యం లేదని ప్రమాద బీమా సౌకర్యం కూడా కల్పించాలని తదితర సమస్యల పరిష్కారం కోసం సమ్మెలోకి వెళుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ కే బి బి జిల్లా కోశాధికారి, ఎం శ్రీదేవి జిల్లా అధ్యక్షురాలు, సూర్యలక్ష్మి, సానిటేషన్ కార్మికుల జిల్లా కార్యదర్శి జానకి, అధ్యక్షురాలు శివలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కొండకర్ల ఆవను పర్యావరణ హితంగా ఉంచాలి ..

### ఆవ పరీవాహక ప్రాంతంలో ప్రకృతి ఆధారంగా పంటలు పండించాలి -ఇళ్ళ వ్యర్థాలు ఆవ లోనికి రానీయకూడదు -ఆవలో ఆక్రమణలు తొలగించాలి -జనసేన రాష్ట్రపర్యావరణ ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి సత్యన్నారాయణ

అనకాపల్లి, పిబ్రవరి 2, ప్రభాతవార్త



ప్రముఖ పర్యాటక కేంద్రం కొండకర్ల ఆవను పర్యావరణ హితంగా ఉంచాలి అని జనసేన పార్టీ రాష్ట్ర పర్యావరణ ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి సత్యన్నారాయణ పిలుపునిచ్చారు. ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవం సందర్భంగా సోమవారం ఉదయం అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండలం లోని కొండకర్ల ఆవను సందర్శించిన తర్వాత ఆయన ప్రజలతో మాట్లాడారు. ఆవ విస్తీర్ణం సుమారు 1,863 ఎకరాలను పరిరక్షణ బాధ్యత ప్రభుత్వానిది, దాని మీద ఆధారపడి జీవనం సాగిస్తున్న ప్రజలదీ అన్నారు. అలాగే ఆవ పరీవాహక ప్రాంతం సుమారు 2,538.19 హెక్టార్లలో ప్రకృతి ఆధారంగా పంటలు పండించేలా ప్రభుత్వం కృషి చేయాలి అని కోరారు. ఇళ్ళ నుండి, గ్రామాలు, పట్టణాలు, పారిశ్రామిక వ్యర్థాలు ఆవలోనికి రానీయకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాల ని కోరారు. ఆవలో ఆక్రమణలు తొలగించాలని, కొత్త ఆక్రమణలు జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. అనకాపల్లి జిల్లాలోని ఈ కొండకర్ల ఆవ ఆంధ్రప్రదేశ్‌లో కొల్లేరు సరస్సు తర్వాత రెండవ అతిపెద్ద సహజ మంచినీటి సరస్సుగా దీనికి ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. అచ్యుతాపురం, మునగపాక మండలాల్లో విస్తరించి ఉన్న ఈ సరస్సును వన్యప్రాణి సంరక్షణ చట్టం కింద రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా "సంరక్షిత ప్రాంతం"గా ప్రకటించిందని అన్నారు."ఆవ" అంటే తెలుగులో చిత్తడి నేల లేదా సరస్సు అని అర్థం. ఇది కేవలం నీటి వనరు మాత్రమే కాదు, చుట్టుపక్కల ప్రాంతాలకు వరద ముప్పును తగ్గించే సహజ సంతులన కర్త అని కొండకర్ల ఆవ అత్యధికంగా కార్బన్ డయాక్సైడ్ తీసుకుని ఆక్సిజన్ ను విడుదల చేస్తుందని వివరించారు. మనిషికి కిడ్నీ ఎంత ముఖ్యమో భూమికి ఈ ఆవ అంత ముఖ్యమైనది అని పేర్కొన్నారు.

## సీఐ ప్రేమ్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపిన వైసీపీ నాయకులు



అనకాపల్లి ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

పట్టణంలో ఈ నెల 31 శనివారం జరిగిన గవరపాలెం గౌరీ పరమేశ్వరి పండగ విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా పండుగ విజయవంతం కావడానికి అన్ని రకాలుగా సహకరించిన పోలీస్ అధికారులకు 80 వ వార్డ్ వైసిపి ఇంచార్జ్ కె ఎం నాయుడు ఆధ్వర్యంలో వైసిపి నాయకులు పట్టణ స్టేషన్ కి సోమవారం వెళ్ళి పట్టణ సీఐ ప్రేమ కుమార్ కి కృతజ్ఞతలు తెలిపి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో 81 వ వార్డ్ ఇంచార్జ్ బొడ్డెడ శివ, ఎల్లపు దివాకర్, 81 వ వార్డ్ ప్రధాన కార్యదర్శి పెంటకోట సంతోష్, ట్రేడ్ యూనియన్ ప్రెసిడెంట్ మారిశెట్టి శ్రీను, కాండ్రేగుల రాము, సరగడం హేమా, మైపాల నూక రాజు, కాండ్రేగుల రాము, పెంట కోట ఈశ్వర్, ఎల్లపు గాంధీ పాల్గొన్నారు.

## అంబటి వ్యాఖ్యలు నీచమైనవి


### తప్పు చేసిన వ్యక్తి అందుకు తగ్గ శిక్ష అనుభవిస్తుంటే కులం ఎందుకు వస్తుంది

అనకాపల్లి, పిబ్రవరి2, ప్రభాతవార్త



నెయ్యిలో కల్తీ చేయలేదు అని అలిపిరి మెట్ల మీద వైసీపీ నేతలు ప్రమాణం చేయగలరా...? అని జనసేన అనకాపల్లి అసెంబ్లీ నేతలు సోమవారం స్తానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రశ్నించారు ఇది అంతా తిరుమల తిరుపతి నెయ్యి కల్తీ అంశం నుండి ప్రజల దృష్టి మరల్చడానికేనని వారు పేర్కొన్నారు. జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మాజీ మంత్రి అనకాపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆదేశాల మేరకు అనకాపల్లి జనసేన పార్టీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని ఉద్దేశించి మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన నీచమైన వ్యాఖ్యలు, దాని అనంతరం వైసీపీ ఈ మొత్తం అంశాన్ని కాపు , బీసీ కులాలపై దాడి అంటూ తప్పుదారి పట్టిస్తున్న అంశం పై వారు మాట్లాడారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ అనకాపల్లి పార్లమెంటరీ నియోజకవర్గ అధికార ప్రతినిధి దూలం గోపి, 83వ వార్డు ఇంచార్జి మంగా ఈశ్వర్, సి.హెచ్.ఎన్.అగ్రహారం పిఎసిఎస్ బ్యాంకు చైర్మన్ బంటు రవి, అనకాపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కర్రి సత్యనారాయణ తదితరలు మాట్లాడుతూ అంబటి రాంబాబు నీచంగా చంద్రబాబు నాయుడు తల్లి ని తిడితే తప్పు అయిందిని క్షమాపణ చెప్పకుండా దానిని కాపు కులం మీద జరిగిన దాడి అంటూ వైసీపీ నీచమైన వాదన చేస్తుందని వారు పేర్కన్నారు. విల్లూరి హరికృష్ణ,చదరం నాగేశ్వరావు, ఆళ్ల రామచంద్ర రావు, బుద్ధ శ్రీను, బర్నికానా రాము, గంగుపాం జగదీశ్, సింహాద్రి, కొణతాల మాధవ్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి...




ఎలమంచిలి, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త

మండలంలోని పెద్దపల్లి కాలనీ (శ్రీరామ్ నగర్ కాలనీ) కి చెందిన గగనం సుజయ్ కుమార్ ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు రూరల్ ఎస్సై ఉపేంద్ర తెలిపారు. రూరల్ ఎస్సై ఉపేంద్ర తెలిపిన వివరాలు ప్రకారం మండలంలోని పెద్దపల్లి కాలనీ శ్రీరామ్ నగర్ కి చెందిన గగనం సుజయ్ కుమార్ (27) ఆదివారం రాత్రి తన స్నేహితుడైన బోడపాటి కృప అకేష్, ఇంటి వద్ద దింపడానికి స్కూటీపై రేగుపాలెం హైవే మీదుగా వెళుతుండగా అర్ధరాత్రి 12 15 గంటల సమయంలో రేగుపాలెం జంక్షన్ వద్దకు వచ్చేసరికి స్కూటీ నడుపుతున్న బోడపాటి కృప అకేష్ స్కూటీని అతివేగంగా నడిపి స్పీడ్ బ్రేకర్ పైనుంచి అదుపుతప్పి పడిపోవడంతో స్కూటీ వెనక కూర్చున్న గగనం సంజయ్ కుమార్ తలకు బలమైన గాయాలు తగలగా అతనిని వెంటనే అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రి తరలించి అక్కడ నుండి మెరుగైన చికిత్స నిమిత్తం విశాఖపట్నం తరలించుగా అక్కడ చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మరణించినట్లు మృతిని తండ్రి అయిన గగనం వెంకటరమణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు తెలిపారు.

## వాహనాల తనిఖీల్లో కఠినత్వం - పోలీసుల విస్తృత తనిఖీలు

(రాంబిల్లి ఫిబ్రవరి 2 ప్రభాతవార్త)



రాంబిల్లి గ్రామ జంక్షన్ వద్ద పోలీస్ సిబ్బంది ఉదయం వాహన తనిఖీలు నిర్వహించారు, తనిఖీల్లో భాగంగా ఓవర్ స్పీడ్ తో వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని గుర్తించి ఆపి పత్రాలను పరిశీలించారు, వాహన దారుడు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడుపుతున్నట్లు గుర్తించారు, లైసెన్స్ లేకుండా మరియు ఓవర్ స్పీడ్ తో అజాగ్రత్తగా వాహనం నడపడం నేరమని తెలియజేసి చట్టపర్యమైన చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు, ప్రజలు రోడ్డు భద్రత దృశ్య వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ , రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, పొల్యూషన్ సర్టిఫికెట్ మొదలగు పత్రాలన్నీ కలిగి ఉండాలని, అధిక వేగంతో నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడపరాదని అన్నారు, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై ప్రత్యేక నిఘ ఉంటుందని అన్నారు, అటువంటి వారిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు, హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడపరాదని సిఐ సిహెచ్. నర్సింగరావు కోరారు, ఈ వాహన తనిఖీల్లో ఎస్సై డి. నాగేంద్ర మరియు సిబ్బంది పాల్గొన్నారు.




## ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల బాకీ పడ్డ బకాయిలు చెల్లించండి - ఉద్యోగ సంఘాలు



చోడవరం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు బాకీ పడ్డ బకాయిలు చెల్లించాలని చోడవరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం సాయంత్రం ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ రాజుకు ఉద్యోగ సంఘాలు వినతిపత్రం ఇచ్చారు. హక్కుగా సంక్రమించి ఇప్పటికే బకాయి పడ్డ ఆర్థిక ప్రయోజనాలు 35 వేల కోట్లకు చేరిందని ఇంకనూ మంజూరు కాబడిన వేతన సవరణ, నాలుగో విడత డి ఏ, సరెండర్ లీవులు తదితర ప్రయోజనాలు ఇప్పటికే వేల కోట్లు అయ్యాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఉద్యోగ సంఘ నాయకులు వివరించారు. రాబోయే ఫిబ్రవరి 14 బడ్జెట్లో విశిష్టమైన కేటాయింపులు చేసే విధంగా ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాలని అభ్యర్థించారు. ఇప్పటికే ప్రభుత్వంపై ఆర్థిక భారం ఉన్నందున ప్రత్యామ్నాయమైన మార్గాన్ని చూపే విధంగా ప్రభుత్వానికి తెలియజేయాలని ఉద్యోగ సంఘాలు ఎమ్మెల్యేకు విన్నవించారు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్తానని ఉద్యోగ సంఘ నాయకులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి ఆలయం 4వ వార్షికోత్సవం

కసింకోట, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



కశింకోట గ్రామంలో గుర్రం జాషువా కాలనీలో లిశ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి నాల్గొవ వారిషికోత్సవం సందర్భంగా స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారి హోమంలో పాల్గొన్నారు. అంతకుముందు ఆలయ కమిటీ సభ్యులు వారికీ ఘన స్వాగతం పలికి, సత్కరించారు. రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ , టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు గొంతిన శ్రీనివాసరావు, మాజీ వైస్ ఎంపీపీ వేగి గోపి కృష్ణ, తాకాసి కృష్ణ, కందాల జగన్నాదం, వేగి వెంకట రావు, దాడి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎస్ఐ రామారావు

గొలుగొండ, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



మండలంలో సైబర్ నేరాలకు పాల్పడే వ్యక్తులు కొంతమంది చంచరిస్తున్నట్లుగా తమకు సమాచారం వచ్చిందని ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని ఉండాలని ఎస్ఐ పి.రామారావు తెలిపారు. మండలంలో పలు గ్రామాల్లో సైబర్ నేరగాళ్లు బ్యాంక్ అప్డేట్ పేరు తో ఆధార్ లింక్ చేస్తామని పిల్ల వద్దకు వస్తున్నారని అటువంటి వారిని అమ్మ వద్దన్నారు. తప్పుడు యాల్ తో నమ్మబలికే ప్రయత్నం చేసి మీ మొబైల్ కు ఓటిపి వచ్చేలా చేస్తారని లింకులు అప్డేట్ చేస్తామంటూ మాయమాటలకు నమ్మవద్దన్నారు. పోలీసు వారి హెచ్చరికను తూచా తప్పకుండా పాటించాలని అటువంటి వారు ఎవరైనా ఇళ్ల వద్దకు వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ప్రజలకు పోలీస్ శాఖ నుండి పలు సూచనలు అందజేశారు. మీ మొబైల్‌లోని వ్యక్తిగత సమాచారం, బ్యాంక్ ఖాతా వివరాలు, ఓటీపీలు, పాస్‌వర్డ్లు, డబ్బు వివరాలు సైబర్ నేరగాళ్ల చేతికి వెళ్లే ప్రమాదం ఉందన్నారు. కనుక ప్రజశ్రీబ పోలీసుల సూచనలు ఏ బ్యాంక్ కూడా ఏకేపీ ఫైళ్ల ద్వారా ఆధార్ అప్‌డేట్ చేయమని పంపదు. తెలియని లింకులు, ఏకేపీ ఫైళ్లను ఎట్టి పరిస్థితుల్లోనూ క్లిక్ చేయవద్దు, డౌన్‌లోడ్ చేయవద్దు. బ్యాంక్ సంబంధిత పనుల కోసం కేవలం అధికారిక వెబ్‌సైట్ లేదా బ్యాంక్ బ్రాంచ్‌ను మాత్రమే సంప్రదించాలన్నారు. అటువంటి ప్రమాదంలో ఎవరైనా నగదు పోగొట్టుకున్న ఇతర వివరాలు సైబర్ క్రైమ్ నేరస్తులు హ్యాక్ చేసిన వెంటనే 1930 నెంబర్‌కు కాల్ చేయాలని సూచించారు. అలాగే డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.సైబర్‌క్రం.జివోవి.ఇన్ లో ఫిర్యాదు చేయాలన్నారు. ఇలాంటి మోసపూరిత సందేశాలను మీ కుటుంబ సభ్యులు, స్నేహితులకు, బంధువులకు తెలియజేయాలని, ప్రజలు అప్రమత్తంగా ఉంటే సైబర్ నేరాలను అరికట్టవచ్చని ఎస్ ఐ అన్నారు.

## కేశవ స్వామి వారికి ఘనంగా పుష్పయాగం



చోడవరం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

చోడవరంలో గల అతి పురాత శ్రీదేవి భూదేవి సమేత శ్రీశ్రీశ్రీ కేశవ స్వామివారి 753వ వార్షిక కళ్యాణ ఉత్సవంలో భాగంగా సోమవారం సాయంత్రం స్వామివారికి ఘనంగా పుష్పయాగ కార్యక్రమం నిర్వహించారు. అంతకుముందు ఉదయం సుగంధ ద్రవ్యాలతో పంచామృత అభిషేకాలు నిర్వహించారు. పుష్పయాగ కార్యక్రమంలో భాగంగా దంపతులకు పసుపు కుంకుమ సుమంగళి ద్రవ్యాలు అందజేశారు భాగవతులు రాత్రి 9 గంటల నుండి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమం దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఫిబ్రవరి నాలుగో తేదీ వరకు ఈ ఉత్సవాలు నిర్వహిస్తారు.

## డయాలసిస్ రోగికి బెడ్ వద్దే కొత్త పింఛన్ పంపిణీ

గొలుగొండ ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

డయాలసిస్‌తో బాధపడుతూ విశాఖపట్నం కేజీహెచ్ లో వైద్యం పొందుతున్న రోగికి బెడ్ వద్దే నూతనంగా మంజూరైన పింఛన్లు సోమవారం అందజేశారు. మండలంలో పుత్తడి గైరంపేట సచివాలయం కంతవరం పంచాయతీ పెసరాడ గ్రామం చెందిన తుబే వెంకటేశ్వర్లు కొంతకాలం గా డైయలిసిస్ బాధపడుతున్నారు అయితే కొత్త పింఛన్ దరఖాస్తు స్వీకరించి ఈ నెలలో పింఛన్ మంజూరు చేసింది. కొత్తగా మంజూరైన పింఛను గ్రామ సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ సాయి విశాఖపట్నంలో చికిత్స పొందుతున్న వెంకటేశ్వర్లుకు బెడ్ వద్ద అందజేశారు. ప్రభుత్వం ప్రజల వద్దకే సేవ కార్యక్రమంలో భాగంగా పెంచిన దారులు వద్దకే అధికారులు వెళ్లి పింఛన్లను పంపిణీ చేస్తున్నారు. డయాలసిస్‌తో బాధపడుతున్న రోగికి ప్రభుత్వం పదివేల రూపాయలు పింఛన్లు మంజూరు చేయడంతో సోమవారం విశాఖపట్నం కేజీహెచ్ వెళ్లి అందజేశారు.

